20-10Pg1exHMNWJQE.qxd:20-10Pg1exHMNWJQE.qxd 01/01/01 9:41 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

ఒంగోలు fb.com/vaartha

Published from Ongole, Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

20-10-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 262 పేజీలు: 10+2 వెల: 8.00

ఇండియా కూటమికి సీట్ల కేటాయింపులు

కిమ్ రాజ్యంలోకి ద.కొరియా డ్రోన్ 5లో

# విశాఖను ఆర్థిక రాజధాని చేస్తా



శనివారం చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న లంకా దినకర్

## స్వర్ణాంధ్ర 2047 విజన్ లక్ష్యాలతో 20 సూత్రాల కార్యక్రమం

### - చైర్మన్ లంకా దినకర్

**విజయవాడ అక్టోబరు 19 ప్రభాతవార్త ప్రతినిధి:** కేంద్ర ప్రభుత్వం చేపట్టిన వికసిత్ భారత్ 2047 అమల్లో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పర్చాలనే లక్ష్యంతో రూపొందిస్తున్న స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్ లక్ష్యాల సాధన దిశగా 20సూత్రాల కార్యక్రమం అమలు చేయడం జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ 20 సూత్రాల కార్యక్రమం అమలు చైర్మన్ లంకా దినకర్ తెలిపారు. శనివారం రాష్ట్ర సచివాలయంలో ఆంధ్రప్రదేశ్ 20 సూత్రాల కార్యక్రమం అమలు చైర్మన్‌గా >>2

## అమరావతిని విశ్వనగరంగా తీర్చిదిద్దుతా

## ఒక చరిత్రను తిరిగి రాస్తున్నాం

## సిఆర్‌డిఎ బిల్డింగ్ పనులను పునఃప్రారంభించిన సిఎం చంద్రబాబు



శనివారం అమరావతి నిర్మాణ పనుల పునః ప్రారంభ కార్యక్రమంలో పూజలు చేస్తున్న చంద్రబాబు

**విజయవాడ అక్టోబరు 19 ప్రభాతవార్త ప్రతినిధి:** అమరావతిలో రాజధాని నిర్మాణ పనులను సిఎం చంద్రబాబు పునఃప్రారంభించారు. సిఆర్‌డీఎ ఆఫీసు పనులను ప్రారంభించి ఈ కార్యక్రమాన్ని మొదలుపెట్టారు. తుళ్లూరు మండలం ఉద్దండ రాయుని పాలెం వద్ద పనులు ప్రారంభించారు. భవన ప్రాంగణంలో సిఎం చంద్రబాబు మంత్రి నారాయణ పూజా కార్యక్రమం నిర్వహించారు. రూ.160 కోట్లతో గతంలో టిడిపి హయంలో ఏడంతస్తుల్లో సిఆర్‌డిఎ కార్యాలయ పనులు చేపట్టారు. ప్రాజెక్టు కార్యాలయ నిర్మాణాన్ని 2017లో ప్రారంభించారు. వైఎస్సార్సీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ పనులను నిలిపేశారు. మొత్తం 3.62 ఎకరాల్లో జీ ప్లస్ 7 భవనాన్ని ఇక్కడ ప్రభుత్వం నిర్మిస్తోంది. అదనంగా పార్కింగ్, ల్యాండ్ స్కేపింగ్‌కు 2.51 ఎకరాల విస్తీర్ణం కేటాయించారు. ఆర్కిటెక్చరల్ పినిషింగ్స్ , ఇంటీరియర్స్, ఎలక్ట్రిక్ పనులు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చంద్రబాబు మాట్లాడారు. చరిత్రను తిరగరాసేందుకు మనమంతా ఇక్కడ సమావేశ మయ్యాం. రాష్ట్ర విభజన సమయంలో అనేక ఇబ్బందులు పడ్డాం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో హైదరాబాద్ నగరాన్ని తీర్చిదిద్దిన ఘనత మాదే. శంషాబాద్ విమానాశ్రయానికి 5వేల ఎకరాలు ఎందుకని అందరూ ప్రశ్నించారు. అభివృద్ధికి అడ్డు పడే వారు ప్రతిచోటా ఉంటారు. అమరావతి రైతులను ఒప్పించి భూమి సేకరించాం. రాజధాని సమాజహితం కోసం మీరంతా భూములు ఇచ్చారు. అమరావతి కోసం 54 వేల ఎకరాలు సేకరించాం. మహిళా రైతులు వైఎస్సార్సీ ప్రభుత్వంపై గట్టిగా పోరాడారు. రాష్ట్రానికి మధ్యలో >>2

## ఇసుక సినరేజి విధానం రద్దు: సిఎం

**విజయవాడ అక్టోబరు 19 ప్రభాతవార్త ప్రతినిధి:** ఉచిత ఇసుక విధానాన్ని పక్కాగా అమలు చేసేందుకు లభ్యత పెంచేందుకు సినరేజి రద్దు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు ఎక్స్ వేదికలో ప్రకటించారు. ట్రాక్టర్లు, ఎడ్లబళ్లలో నదులు, వాగులు, వంకల నుంచి ఎవరైనా ఎంత ఇసుక కావాలంటే అంత తీసుకుని వెళ్లవచ్చని స్పష్టంచేశారు. సినరేజి రద్దు వల్ల ప్రభుత్వానికి రూ.200 కోట్ల నష్టం వస్తుందని కానీ ప్రజలకు ఉచితంగా ఇవ్వాలనే లక్ష్యం ముందు ఆ భారం చిన్నదేనని ఆయన పేర్కొన్నారు. పైగా ఇసుక బాధ్యత లభ్యత పెరిగితే నిర్మాణరంగం వేగం పుంజుకుంటుందన్నారు.
సినరేజి వల్ల ప్రభుత్వానికి ఏర్పడే నష్టం నిర్మాణరంగ కార్యకలాపాలు పెరగడం వల్ల వచ్చే జీఎస్టీ రూపంలో భర్తీ అవుతుందని తెలిపారు. లారీల్లో 40 టన్నులకు మించి ఇసుక తీసుకెళుతున్నా అధిక లోడ్ పేరుతో జరిమానాలు విధజంచబోమని తెలిపారు. శుక్రవారం టిడిపి కార్యాలయంలో జరిగిన పార్టీ ప్రజాప్రతినిధుల సమావేశంలో ఆయన పలు అంశాలపై స్పష్టత ఇచ్చారు. ఇసుక, మద్యంలో ఎవరూ వేలు పెట్టవద్దని ఆయన మరోసారి స్పష్టంచేశారు. సహకార సంఘాలకు ఆరు నెలల్లోగా ఎన్నికలు నిర్వహిస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. అప్పటి వరకు రాష్ట్ర స్థాయి నుంచి క్షేత్ర >>2

# పాఠశాల విద్య జిఒ 117 రద్దు

## వచ్చే విద్యా సంవత్సరంనుంచి అమలు

## ప్రతి మేజర్ పంచాయతీలో ఒక మోడల్ ప్రాథమిక పాఠశాల

**విజయవాడ అక్టోబరు 19 ప్రభాతవార్త ప్రతినిధి:** వైకాపా హయాంలో పాఠశాల విద్యలో అల్లకల్లోలం సృషించిన జిఒ-117ను వచ్చే విద్యా సంవత్సరం నుంచి రద్దు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. తరగతుల విలీనం, ఉపాధ్యాయుల సర్దుబాటు టీచర్లకు వారానికి 42 పీరియడ్ల బోధన, ప్రాథమిక స్థాయిలో 20 మందికి ఒక టీచర్ లాంటి వాటిని అమలు చేసేందుకు తీసుకొచ్చిన ఈ జిఒతో పాఠశాల విద్య సర్వనాశనమైంది. గత ఎన్నికల సమయంలో ఈ జిఒను రద్దు చేస్తామని ఎన్డీయే కూటమి హామీ ఇచ్చింది. ఈ నేపథ్యంలో వచ్చే విద్యా సంవత్సరం నుంచి దీన్ని రద్దు చేసి, ఎలాంటి చర్యలు తీసుకోవాలో తెలుసుకునేందుకు ఉపాధ్యాయ సంఘాల నాయకులతో డైరెక్టర్ విజయరామరాజు శుక్రవారం ప్రత్యేకంగా చర్చలు జరిపారు. ముఖ్యంగా గత ప్రభుత్వంలో విలీనం చేసిన 3,4,5 తరగతులను వెనక్కి తీసుకుంటే విద్యార్థులు, ఉపాధ్యాయులకు కలిగే ఇబ్బందులు తల్లిదండ్రులనుంచి వచ్చే అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని నిర్ణయించారు. ప్రతి మేజర్ పంచాయతీలోనూ ఒక మోడల్ ప్రాథమిక పాఠశాలలను ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్లు డైరెక్టర్ వెల్లడించారు. యాప్‌లను వీలైనంత వరకు సరళీకరించి ఇబ్బందులు లేకుండా చేస్తామన్నారు. నవంబరు 11న రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డుల దినోత్సవం, నవంబరు 14న ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రుల మెగా సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్యమంత్రి చంద్రబాబు సహా మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు హాజరవుతారని వెల్లడించారు.

**విద్యాహక్కు చట్టం 2009 పటిష్టంగా అమలు చేయాలి**

రాష్ట్రంలో విద్యాహక్కు చట్టం 2009 అమలుకు సంబంధించి గత ప్రభుత్వ జిఒ నెంబర్ 24 రద్దు చేస్తూ హైకోర్టు ఉత్తర్వులు సంబంధించి నూతన రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించాలని ఎపి తల్లిదండ్రుల సంఘం అధ్యక్షుడు మలిరెడ్డి కోటా రెడ్డి, అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు ఎస్,నరహరి, జి.ఈశ్వరయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు.పేద మధ్యతరగతి విద్యార్థులకు ఉచిత విద్య అందించే విద్య హక్కు చట్టం 2009 రాష్ట్రంలో పకడ్బందీగా అమలు చేసేందుకు పూనుకోవాలని ఇందుకు సంబంధించి వెంటనే ప్రకటన చేయాలని డిమాండ్ చేస్తున్నాము. విద్యా హక్కు చట్టం 2009 ని రద్దు చేస్తున్నట్లు విద్యార్థి తల్లిదండ్రులు ఫీజులు చెల్లించాలని హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చినట్లు ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు చేస్తున్న బూటకపు ఈ ప్రచారాన్ని విద్యార్థి తల్లిదండ్రులు గమనంలో ఉంచుకోవాలని డబ్ల్యూఆర్‌ఐటి పెటిషన్ నెంబరు. 5264 ,5333 ఆఫ్ 2023 రాష్ట్ర హైకోర్టు సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పులో అడ్మిషన్లు పొందిన పిల్లలకు తల్లిదండ్రులను పీజులు చెల్లించమని ఎక్కడ ఆదేశించలేదు. ఏ ప్రైవేటు విద్యా సంస్థ అయినా విద్యార్థి తల్లిదండ్రులను బలవంతం, ఒత్తిడి, చేస్తే సంబంధిత డిఇఒ ఎంఇఒలకు చైల్డ్ ప్రొటెక్షన్ యాక్ట్ క్రింద ఫిర్యాదు చేయాలని విద్యార్థి తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేస్తున్నాము.
గత ప్రభుత్వం విద్యా హక్కు చట్టం 2009 పథకం రాష్ట్రంలో అమలుకు రాష్ట్ర హైకోర్టు ఉత్తర్వులు విద్యార్థి తల్లిదండ్రుల ఒత్తిడితో అమలుకు పూనుకుంది. నూతన ప్రభుత్వాన్ని విద్యార్థి తల్లిదండ్రులుగా మా విన్నపం ప్రభుత్వం రంగ విద్య సంస్థలను బలోపేతంచేయాలని, పాఠశాల విద్యాశాఖ, విద్య హక్కు చట్టం 2009 నిబంధనలకు వ్యతిరేకంగా ట్రస్టు సొసైటీ యాక్ట్ విరుద్ధంగా వేల రూపాయల పీజులు వసూలు చేస్తూ పాఠశాలలు నడుపుతున్న, లేబర్ యాక్ట్ విరుద్ధంగా వ్యవహరిస్తున్న ప్రైవేటు విద్యా సంస్థలపై ఉక్కుపాదం మోపాలని విద్య హక్కు చట్టం 2009 ద్వారా పేద మధ్యతరగతి పిల్లలకు ఉచిత విద్య చట్టాన్ని పకడ్బంధీగా ప్రభుత్వం అమలు చేయాలని కోరుతున్నామన్నారు.

## మానవ వనరుల సృష్టి ఎన్డీఎ లక్ష్యం

### జాతీయ అభ్యాస సప్తాహ సభలో ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, అక్టోబరు 19:** జాతీయ అభ్యాస వారోత్సవాల సందర్భంగా శిక్షార్థులు కొత్తకొత్త ఆలోచనలు, ఒరవడులను సృష్టించుకోవాలని, మిషన్ కర్మయోగి ద్వారా దేశ అభివృద్ధికి చోదకశక్తిగా మారే మానవవనరులను సృష్టించడమే ఎన్డీయే ప్రభుత్వ లక్ష్యమని ప్రధానిమోడీ అన్నారు. వారంరోజులపాటు కొనసాగే అభ్యాస సప్తాహం ద్వారా వికసిత్‌భారత్ లక్ష్యసాధనకు అనువైన ఒరవడులను అలవరుచుకోవాలని 2047 నాటికి అభివృద్ధిచెందిన దేశంగా భారత్ నిలవాలన్న ఆకాంక్ష ప్రతి ఒక్కరిలో నిలవాలని ఆయన సూచించారు. సృజనాత్మక ఆలోచనలు, ప్రజా ప్రయోజనాల వైఖరికి ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన అభ్యాసకులకు సూచించారు.
పౌరసేవల శిక్షణా సంస్థలు అంటే సివిల్ సర్వీసెస్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూషన్‌లు తాము నేర్చుకున్న అంశాలను ప్రతి ఒక్కరికి అందించాలని, ప్రపంచంలోనే అత్యుత్తమమైన కార్యాచరణలు అమలు చేయాలనికోరారు. ప్రపంచాన్ని ఏలుతున్న కృత్రిమ మేధను వినియోగించుకోవాలని, స్ఫూర్తిప్రదాయక భారత్ నిర్మాణానికి కృత్రిమ మేథ అవసరమన్నారు. ప్రపంచానికి నేడు ఒక్కటే ఎఐ అయితే భారత్‌కు మాత్రం రెండు ఎఐలని అన్నారు. ఒకటి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కాగా రెండోది యాస్పిరేషనల్ ఇండియా అని రెండింటినీ సమన్వయం చేసుకుంటూ ఆధునిక పరిజ్ఞానం అలవరుచుకోవాలన్నారు. అంబేద్కర్ అంతర్జాతీయ కేంద్రంలో జరిగిన కర్మయోగి సప్తాహ్ కార్యక్రమంలో ఆయన ప్రధాన ప్రసంగంచేసారు. అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తే మన దేశ పురోగతిని ఆపడం ఎవరి తరం కాదన్నారు. పదేళ్లలో ప్రభుత్వ ఆలోచనా విధానం మార్చేందుకు అనేక చర్యలు తీసుకున్నామని, ఆప్రభావం ఇపుడు ప్రజల్లో కనిపిస్తోందన్నారు. డిజిటల్ విప్లవం, సోషల్‌మీడియా ప్రభావం వల్ల సమాచార సమానత్వం అనివాయితీ అయిందని ప్రధాని అన్నారు.
కృత్రిమ మేధలో సమాచార ప్రాసెసింగ్‌కూడా పౌరులకు సమాచారం అందించడం కూడా అంతే సులువుగా మారుతోందన్నారు. పెరుగుతున్న అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా సివిల్ సర్వెంట్‌లు తమను తాము ఆధునిక సాంకేతిక పరిణామాలకు అనుగుణంగా తీర్చిదిద్దుకోవాలన్నారు. ఇందుకోసం మిషన్ కర్మయోగి ఎంతో సాయపడుతుందని చెప్పారు. మిషన్ కర్మయోగి ప్లాట్‌ఫామ్‌పై ప్రారంభించిన ఐగాట్ ప్లాట్‌ఫామ్‌ను ప్రశంసించారు. 40 లక్షలమందికిపైగా ప్రభుత్వ ఉద్యోగులు ప్లాట్‌ఫామ్‌లో నమోదు చేసుకున్నారని, 1400కిపైగా కోర్సులు అందు >>2

## కర్నూలు జిల్లాలో విద్యార్థినిపై ప్రేమోన్మాది ఘాతుకం

### బాలికచేత పురుగుల మందు తాగించి యువకుడు పరార్

### ఆస్పత్రికి తరలిస్తుండగా బాలిక మృతి, దర్యాప్తు చేస్తున్న పోలీసులు



అశ్విని(ఫైల్)

**ఆదోని,అక్టోబరు 19, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రెండు చోట్ల మహిళలపై దాడి జరగడం దారుణం. ఒకటి కడప జిల్లాలో ఇంటర్ విద్యార్థినిపై విఘ్నేష్ అనే విద్యార్థి పెట్రోల్ పోసి నిప్పంటించాడు. మరొకటి కర్నూలు జిల్లా ఆదోని డివిజన్‌లోని ఆస్పరి మండలం నగరూరు గ్రామంలో విద్యార్థినికి పురుగుల మందు పట్టించి ప్రేమోన్మాది హత్య చేసిన సంఘటన శనివారం చోటుచేసుకుంది. వివరాల మేరకు ఇలా వున్నాయి. నగరూరు గ్రామానికిచెందిన అశ్విని అనే అమ్మాయి పత్తికొండ మోడల్ స్కూల్‌లో ఇంటర్ మొదటి సంవత్సరంచదువుతుంది. దసరా పండుగ విద్యార్థిని ఇంటికి వచ్చింది. ఆ విద్యార్థినిని సన్నీ అనే విద్యార్థి ప్రేమపేరుతో వేధించేవాడని కుటుంబ సభ్యులు తెలిపారు. గతంలో కూడా ఆ విద్యార్థిని నేను చదువుకోవాలి ప్రేమించనని స్పష్టంగా చెప్పి పలుమార్లు మందలించడం జరిగింది. దీంతో కోపంతో రగిలిపోయిన విద్యార్థి అదునుచూసి దారుణా నికి పాల్పడ్డాడు. ఆ శనివారం విద్యార్థిని తల్లిదండ్రులు పొలం పనులకు వెళ్లడంతో ఇంట్లో విద్యార్థిని ఒంటరిగా ఉందని తెలుసుకుని సన్నీ ఆమె ఇంట్లోకి ప్రవేశించి నన్ను ప్రేమించకపోతే చంపేస్తానని వెంటతెచ్చుకున్న పురుగుల మందు డబ్బాతో బెదిరించాడని అప్పటికీ ఆ విద్యార్థిని ఆ ప్రేమోన్మాది మాటలు లెక్కచేయకపోవడంతో ఆమె నోట్లో బలవంతంగా పురుగుల మందుపోసి అక్కడి నుంచిపరారయ్యాడు. తల్లిదండ్రులు ఇంటికి వచ్చి చూసేసరికి కుమార్తె చావుబతుకుల్లో అపస్మారక స్థితిలో పడిఉంది. జరిగిన సంఘటన గురించి విద్యార్థిని తల్లిదండ్రులకు సన్నీ అనేవాడు బలవంతంగా పురుగుమందు తాగించాడని చెప్పింది. దీంతో తమ కూతురిని వైద్యం కోసం తల్లిదండ్రులు ఆదోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలిం చగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు.
విద్యార్థిని మృతదేహాన్ని పరిశీలించేందుకు వచ్చిన సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్‌తో విద్యార్థిని తండ్రి వీరేష్ మాట్లాడుతూ తమ కూతురు అశ్వినిని సన్నీ అనే విద్యార్థి గత కొద్దిరోజులుగా ప్రేమించాలని వేధించేవాడని తమ కూతురు ప్రేమించకపోవడంతో ఈ సంఘటన జరిగిందని వివరించాడు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని నిందితుని పోలీసులు గాలిస్తున్నారు.

## కడప జిల్లాలో బాలికకు నిప్పంటించిన యువకుడు 3లో

## దేవుని దర్శనాలకు ధోకా లేదు!

### ఇక వారంలో ఆరు రోజులు సిఫార్సులే

### ఎమ్మెల్యే లేఖలకు టిటిడిలో మరింత ప్రాధాన్యత 6లో

# కొండపై 'దారి'లేని వాహనాలు



### ఎక్కడ నిలపాలో తెలియక భక్తుల అవస్థలు

### ప్రతిపాదనల్లోనే పదేళ్లుగా మల్టీలెవెల్‌పార్కింగ్ నిర్మాణం

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనం కోసం దేశం నలుమూలల నుండి ప్రతిరోజూ వస్తున్న భక్తుల సంఖ్య లక్షమందికిపైగా చేరింది.ఇదే సమయంలో కొండపైకి చేరుతున్న యాత్రికుల వాహనాలు రెట్టింపవుతున్నాయి. ఎప్పుడో మూడుదశాబ్దాల క్రిందట తిరుమలలో పార్కింగ్ ప్రాంతాలే నేటికీ అరకొరగా ఉండటంతో వాహనాల సంఖ్యకు తగ్గట్లు పార్కింగ్ స్థలాలు లేకపోతోంది. దీంతో ఉన్న నిర్ధేశిత స్థలాల్లోనే యాత్రికులు వాహనాలు పార్కుచేస్తే ఆ తరువాత వచ్చే వాహనాలను రోడ్లపైనే నిలిపి దర్శనాలకు వెళ్లడం, వసతి కోసం విచారణ కార్యాలయాల వద్ద వేచివుండటం జరుగుతుంది. దీనివల్ల ప్రధాన ప్రాంతాల్లో నిత్యం వాహనాల అడ్డదిడ్డపార్కింగ్‌తో అటు యాత్రికులేగాక ఇటు టిటిడి అధికారులు కూడా రాకపోకలు సాగించేందుకు తలనొప్పి ఎదుర్కోవాల్సి వస్తోంది. ఈ నేపథ్యంలో తిరుమలకొండపైకి యాత్రికుల రద్దీని దశాబ్దకాలం క్రిందటే (2013వ సంవత్సరంలోనే)గుర్తించిన అప్పటి టిటిడి ధర్మకర్తలమండలి చైర్మన్ కనుమూరి బాపిరాజు తిరుమలలో మల్టీలెవల్‌పార్కింగ్ సదుపాయం కల్పించాలని ప్రతిపాదించారు. దీనిపై అప్పటి టిటిడి ఇంజనీర్లు కూడా కార్యాచరణ రూపొందించి ప్రణాళికలు సిద్ధంచేశారు. ఆ తరువాత ఆ ధర్మకర్తలమండలి రద్దవ్వడంతో ఈ ప్రతిపాదనలు చెత్తబుట్టలోకి వెళ్లాయి. ఆ తరువాత వచ్చిన టిటిడి ధర్మకర్తలమండళ్లు ఎవరూ కూడా యాత్రికుల వాహనాల పార్కింగ్ పై దృష్టి సారించలేదు. దీంతో యధాతధంగా కొండపై ట్రాఫిక్ సమస్యతోబాటు పార్కింగ్ సమస్య కూడా యాత్రికులు ఎదుర్కొంటున్నారు. అప్పట్లోనే యాత్రికుల రద్దీని బట్టి తిరుమలలో సప్తగిరి విశ్రాంతి భవనం, పిఎసి 1ప్రాంతం, ఏటిసి, ముళ్లగుంట, మేదరమిట్ట, పాపవినాశనం మార్గంలో మల్టీలెవల్ పార్కింగ్ నిర్మాణం చేయాలని ప్రతిపాదనలు చేశారు. ఆ తరువాత ఇదేమీ కార్యరూపం దాల్చలేదు.

**సరైన పార్కింగ్ ప్రాంతాలే కరువు!:**

తిరుమల ప్రపంచప్రసిద్ధ పుణ్యక్షేత్రం, యాత్రాస్థలం కూడా. ఇక్కడకు దేశవిదేశాలనుండి భక్తులు నిత్యం సాధారణ రోజుల్లోనూ ఒకలక్షమంది వరకు వస్తున్నారు. ప్రత్యేక పర్వదినాల్లో,విశేషమైన రోజుల్లో 1.30లక్షలమందివరకు వస్తుంటారు. తిరుమలకువస్తున్న భక్తులు తమ మొక్కుబడుగా కానుకల రూపంలో హుండీకి నగదు, నగలు సమర్పించుకుంటారు. భక్తుల కానుకల ద్వారానే ఏటా టిటిడి వార్షిక ఆదాయం బడ్జెట్ రూపొందిస్తారు. ఏటా 5వేలకోట్ల పైమాటగానే ఉన్న టిటిడిబడ్జెట్‌లో యాత్రికుల అవసరాలకు >>2

## విశాఖ శారదాపీఠం స్థలం అనుమతి రద్దు

**విజయవాడ,అక్టోబరు19,ప్రభాతవార్తప్రతినిధి:** విశాఖ శారదా పీఠాన్ని ఎపి ప్రభుత్వం దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ పీఠానికి గత ప్రభుత్వంలో కేటాయించిన 15 ఎకరాల స్థలం అనుమతిని రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.విశాఖలో 15 ఎకరాల స్థలాన్ని శారదా పీఠానికి అప్పటి ప్రభుత్వం నామ మాత్రపు ధరకు అందించింది. అక్కడ 15 ఎకరాల స్థలం విలువ మార్కెట్ రేటును బట్టి రూ.15లక్షల నామమాత్రపు ధరకు శారదా పీఠానికి జగన్ ప్రభుత్వం ఇచ్చింది.అప్పట్లో ఈ వ్యవహారంపై తీవ్ర విమర్శలు తలెత్తాయి.ఈ క్రమంలో ఎన్‌డిఎ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఈస్థలంపై దర్యాప్తుచేపట్టింది. దర్యాప్తు అధికారులు ఇచ్చిన నివేదిక ఆధారంగా స్థలం అనుమతులను ప్రభుత్వం రద్దు చేసింది.ఈ అనుమతులు రద్దుతో పాటు తిరుమల కొండపై నిబంధనలకు విరుద్ధంగా శారదా పీఠం చేపట్టిన నిర్మాణంపై చర్యలు తీసుకోవాలని టిటిడి ఆదేశించింది.

## బద్వేలు దుర్ఘటనపై సిఎం ఆగ్రహం

**విజయవాడ,అక్టోబరు19,ప్రభాతవార్తప్రతినిధి:** బద్వేల్‌లో ఇంటర్ విద్యార్థినిపై పెట్రోల్‌తో దాడి ఘటనపై సిఎం చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారు.ఈ ఘటనకు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. డిజిపితోను, బద్వేలు పోలీసు అధికారులతో సిఎం చంద్రబాబు ఫోన్లో మాట్లాడారు. దాడిలో గాయపడిన విద్యార్ధిని ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని, నిందితుడిని వెంటనే అరెస్ట్ చేయాలన్నారు.ఈ ఘటనలో ఇంకా ఎవ్వరి ప్రమేయం ఉన్నా వదిలి పెట్టవద్దన్నారు. బద్వేల్‌లో ఇంటర్ విద్యార్థినిపై పెట్రోలు పోసి తగలబెట్టిన ఘటన పట్ల >>2



శనివారం మలావిలోని రాధాకృష్ణ మందిరంలో ప్రత్యేక పూజలు చేస్తున్న రాష్ట్రపతి ముర్ము

## బీమాపై జిఎస్టీ హేతుబద్ధీకరణకు
# జిఒఎం సిఫారసు
### జిఎస్టీ మండలిదే ఇక తుదినిర్ణయం

**న్యూఢిల్లీ, అక్టోబరు 19:** జీఎస్టీ పన్నుశ్లాబుల హేతుబద్ధీకరణపై నియమించిన మంత్రుల బృందం(జిఒఎం) సుదీర్ఘ అధ్యయనంతర్వాత తన నివేదికను అందచేసింది. ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన ఉన్న జీఎస్టీ మండలి ఈ నివేదికను వచ్చే సమావేశంలో చర్చించి తుదినిర్ణయం ప్రకటిస్తుంది. ఐదులక్షల కవరేజీ వరకూ ఉన్న బీమా ప్రీమియంపై జీఎస్టీని మినహాయించాలని నిర్ణయించారు. అలాగే 20 లీటర్ల ప్యాకేజ్ తాగునీటి సీసాలు, సైకిళ్లపై పన్నురేట్లు తగ్గించాలనిసూచించింది. అలాగే పాఠశాల విద్యార్థులు వినియోగించే ఎక్సర్‌సైజ్ నోట్‌బుక్స్‌పై జీఎస్టీని ఐదుశాతానికి తగ్గించాలని సూచించింది. అలాగే హైఎండ్ రిస్ట్‌వాచీలు, ఖరీదైన బూట్లపై 28శాతం జీఎస్టీ విధించాలని సూచించింది. బీహార్ డిప్యూటీ సిఎం సామ్రాట్ చౌదరి అధ్యక్షతన ఉన్న మంత్రుల బృందం కొన్ని ఉత్పత్తులపై పెంచాలని, మరికొన్నింటిని హేతుబద్ధీకరించాలని సూచించింది. ఈ ప్రకారంగా సుమారు 22 వేల కోట్ల రాబడి మిగులు ఉంటుందని అంచనా వేసింది. ఆరోగ్యబీమా ఐదులక్షల కవరేజీ ఉన్న ప్రీమియంలపై పూర్తిగా తొలగించాలని సూచించిన జిఒఎం సీనియర్ సిటిజన్లకు ఉన్న బీమా ప్రీమియంలపై ఎలాంటి పన్నులు వేయకూడదని వెల్లడించింది. తుదినిర్ణయం మాత్రం జీఎస్టీ మండలి తీసుకోవాలి. అలాగే జీవితబీమా ప్రీమియంలపై 18శాతం జీఎస్టీని వసూలుచేస్తున్నారు. మంత్రుల బృందంలోని ప్రతిసభ్యుడు కూడా ప్రజలకు పన్నులనుంచి ఉపశమనం కల్పించాలని చూస్తున్నారని సీనియర్ సిటిజన్లపై ఎక్కువ ఫోకస్ పెంచామన్నారు. ఇందుకు సంబంధించి జీఎస్టీ మండలికి సమగ్ర నివేదిక ఇచ్చామని, నిర్ణయం మండలిదేనన్నారు. రూ.15వేలకుపైబడి ఉన్న పాదరక్షలు ప్రత్యేకించి మాలాపై జీఎస్టీని పెంచాలనిసూచించింది. అలాగే 25 వేలకు పైబడిన రిస్ట్ వాచ్‌లపై 18నుంచి 28శాతానికి జీఎస్టీని విధించాలని సూచించింది. ఇక ప్యాకేజ్ డ్రింకింగ్ వాటర్ 20 లీటర్ల సీసాలపైవాటికి కేవలం ఐదుశాతంమాత్రమే విధించాలని, ప్రస్తుతం ఉన్న 18శాతాన్ని కుదించాలని సూచించింది. సైకిళ్లపై ఉన్న 12శాతం రేటు నుకూడా ఐదుశాతానికి తగ్గించాలని, అయితే ఆ సైకిల్‌ధర పదివేలరూపాయలకు మించకూడదని సూచించింది. ఇక విద్యార్థులు ఎక్కువగా వినియోగించే నోట్‌పుస్తకాలపై 12 శాతంనుంచి ఐదుశాతానికి జీఎస్టీని కుదించాలని కూడా జీవోఎం సూచించింది. గత జీఎస్టీ మండలి సమావేశంలో 13 మంది సభ్యుల జీవోఎంను ఏర్పాటుచేసారు. జీవితబీమా,ఆరోగ్యబీమా ప్రీమియంలపై జీఎస్టీ విధానాన్ని హేతుబద్ధీకరణ చేయడం ఈ కమిటీ అధ్యయనంచేసింది. జీవోఎంకు కన్వీనర్ బీహార్ ఉపముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరికాగా ప్యానెల్‌లో యుపి, రాజస్థాన్, పశ్చిమబెంగాల్, కర్నాటక, కేరళ, ఆంధ్రప్రదేశ్, గోవా, గుజరాత్, మేఘాలయ, పంజాబ్, తమిళనాడు, తెలంగాణలనుంచి ఆర్థికమంత్రులు సభ్యులుగా ఉన్నారు. ఈనెలాఖరునాటికి సమగ్ర నివేదిక అందిస్తామని జీవోఎం వెల్లడించింది. ఐదు శాతం, 12శాతం, 18శాతం, 28శాతంగా ఉన్నాయి. వీటిని కొన్ని ఉత్పత్తులపై విధించేందుకు హేతుబద్ధీకరించినట్లు మంత్రులకమిటీ కృషిచేసింది.

# ఆర్థిక రాజధాని చేస్తా

>> ఉండే ప్రాంతం అమరావతి ఒక రాష్ట్రం ఒక రాజధాని అని ప్రతిచోటా చెప్పాను. విశాఖను ఆర్థిక రాజధానిగా చేస్తాం. కర్నూలులో హైకోర్టు బెంచ్ పరిశ్రమలను ఏర్పాటు చేస్తాం అని చంద్రబాబు వెల్లడించారు. అమరావతికి విట్ ఎస్ఆర్ఎం, అమృత్ వర్సిటీలు వస్తున్నాయి. దేశంలోని టాప్ 10 విద్యాసంస్థలు బ్రాంచ్‌లు ఇక్కడికి రావాలి. బుల్లెట్ రైలు ఇవ్వాలని కేంద్రాన్ని కోరా. హైదరాబాద్ బెంగళూరు, చెన్నై అమరావతి మీదుగా బుల్లెట్ రైలు కావాలి. అమరావతి నిర్మాణానికి రుణం ఇచ్చేందుకు ప్రపంచబ్యాంకు అంగీకరించింది. అమరావతిలో నిర్మాణ పనులు జెట్ స్పీడ్‌తో జరగాలి అని చంద్రబాబు అన్నారు. నేను హైదరాబాదులో డబ్బులు ఖర్చు పెట్టలేదు. సంపద సృష్టించాను. 30వేల కోట్లు రాష్ట్రానికి ఆదాయం వస్తుందని చెప్పాను. సెల్ఫ్ ఫైనాన్సింగ్ మోడల్, ఉపాధికి ఒక కేంద్రం అన్నారు చంద్రబాబు. 1631 రోజులు ఇక్కడి రైతులు ఉద్యమించారు. ఎక్స్ఎల్ఆర్ఐ లా యూనివర్సిటీ బిట్స్ పిలానీ కూడా ఇక్కడికి వస్తాయి 10 టాప్ బెస్ట్ స్కూల్స్, 10 టాప్ బెస్ట్ తేవాలని చెప్పాం అన్నారు. 52 వేల కోట్ల రూపాయలు వస్తున్నాయి. కేంద్రం సహకారానికి అభినందిస్తున్నామన్న బాబు, ముఖ్యమైనటవర్లు బిల్డింగ్‌లు ప్రారంభిస్తాం. మంత్రి నారాయణ, సీఆర్డీఏ కమిషనర్ భాస్కర్ మీన మేషాలు లెక్కేవేయవద్దు, జెట్ స్పీడుతో పనులు జరగాలని ఆదేశించారు. త్వరలో మొత్తం అంతా గ్రీన్ ఎనర్జీ వినియోగంలోకి తేవాలని చూస్తున్నా మూడు సంవత్సరాలలో పూర్తవ్వాలి ఆ తరువాత ఒక్క క్షణం కూడా ఎదురు చూడను. దేశంలో ఏపీని నంబర్ వన్ రాష్ట్రంగా తయారు చేయాలని నేను చూస్తున్నా అన్నారు. వంశధార, గోదావరి, కృష్ణా పెన్నా నదులను అనుసంధానం చేస్తాం. 1631 రోజులు పాటు రాజధానిని కాపాడుకోవడం కోసం రైతులు ఉద్యమం చేశారు. విధ్వంసం పోయింది నిర్మాణం ప్రారంభమైంది. విధ్వంసం శాశ్వతం కాదు. అరాచకంశాశ్వతం కాదు మనం చేసే మంచి పనులే శాశ్వతం.

దేశ చరిత్రలో అమరావతి ఒక్కటే సుందరంగా ఉంటుంది. గత పాలకులు చేసిన విధ్వంసంతో నిలిచిన పనుల వల్ల రూ.7వేల కోట్లు అదనంగా భారం పడుతోంది. రూ.52 వేల కోట్లతో పనులు ప్రారంభిస్తాం. కేంద్రం రూ.15వేల కోట్లు అందించేందుకుముందుకొచ్చింది. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఆల్ ఇండియా అధికారులు, న్యాయమూర్తుల కోసం రెసిడెన్షియల్ టవర్స్ పూర్తి చేస్తాం. 8603 కి.మీ సీఆర్డీయే 217 చ.కిమీ పరిధిలో కోర్ కేపిటల్ ఉంటుంది. ఇదంతా అభివృద్ధి చేసేందుకు అమరావతి ప్రాంతంలో 183 కి.మీ.తో ఓఆర్ఆర్ వస్తుంది. పోలవరం 72 శాతం పూర్తి చేస్తే వాళ్లొచ్చాక డయాఫ్రం వాల్ దెబ్బ తీశారు.

గోదావరి కృష్ణా పెన్నా నదులను అనుసంధానం చేస్తాం. రాష్ట్ర భవిష్యత్తుకు 2047 విజన్ డాక్యుమెంట్ తయారు చేస్తున్నాం. 2000 సంవత్సరం కంటే ముందు విజన్ 2020 అంటే ఎగతాళి చేసి 420 అన్నారు. కానీ విమర్శించిన వాళ్లే 420లు అయ్యారు. నా విజన్ ఏంటో 420 లకు అర్థం కాదు. తెలీదు, ప్రపంచంలోనే తెలుగు వారు అగ్రగామిగా ఉండాలన్నది నా ధ్యేయం. మీ ఆదాయాలు పెంచుతాం. ప్రతి ఇంటి నుండి ఒక పారిశ్రామిక వేత్త రావాలి. ఒకప్పుడు థింక్ గ్లోబల్ యాక్ట్ లోకల్ ఇప్పుడు థింగ్ గ్లోబల్ యాక్ట్ గ్లోబల్‌గా ఉండాలి. ప్రజలు ఇచ్చిన గెలుపుతో రాష్ట్ర పరపతి పెరిగింది. టీడీపీ. జనసేన, బీజేపీ కలిసి పోటీచేశాయి. మేం ఆలోచించింది కేవలం రాష్ట్రాన్ని పరిరక్షించుకోవాలని. నా రాజకీయ జీవితంలో చూడని విజయాన్ని ప్రజలు ఇచ్చారు అని సీఎంచంద్రబాబు వ్యాఖ్యానించారు.

## జమ్ముకాశ్మీర్‌కు తక్షణమే రాష్ట్రహోదా కల్పించాలి
### కేంద్రానికి ఒమర్ అబ్దుల్లా కేబినెట్ తొలి తీర్మానం
### లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ఆమోద ముద్ర

**శ్రీనగర్, అక్టోబరు 19:** జమ్ముకాశ్మీర్‌కు రాష్ట్ర హోదాను పునరుద్ధరించాలని కేంద్రాన్ని కోరుతూ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా మంత్రివర్గం చేసిన తీర్మానాన్ని లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ఆమోదం తెలిపారు. ఈ అంశాన్ని ప్రధానితోపాటు కేంద్రం దృష్టికి తీసుకెళ్లేందుకు కేబినెట్ సమావేశంలో ఒక అంగీకారం కుదిరింది. రాష్ట్రహోదా పునరుద్ధరణపై ప్రధాని మోడీ, కేంద్ర మంత్రులతో భేటీ అయ్యేందుకు సిఎం ఒమర్ త్వరలోనే ఢిల్లీ వెళ్లనున్నట్లు అధికారులు వెల్లడించారు. మొట్టమొదటి అసెంబ్లీ సమావేశం నవంబరు నాలుగో తేదీ జరుగుతుందని కేబినెట్ తెలిపింది. కొత్తగా ఎన్నికైన అసెంబ్లీ ఎమ్మెల్యేలతోప్రమాణం చేయిం చేందుకు ముబారిక్ గుల్‌ను ప్రొటెం స్పీకర్‌గా నియమిస్తూ గవర్నర్ ఉత్తర్వులు జారీచేసారు. కాగా ఒమర్ అబ్దుల్లా సీఎంగా ప్రమాణంచేసారు. 2009నుంచి 2014వరకూ ముఖ్యమంత్రిగా ఉన్న ఒమర్ అబ్దుల్లా మళ్లీ ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసారు. 2019లో అధికరణం 370తోపాటు జమ్ముకాశ్మీర్‌రాష్ట్ర ప్రత్యేక హోదాను కేంద్రం రద్దుచేయడంతో అప్పటినుంచి తొలిసారిగా ఎన్నికలు జరిగాయి. ఎన్సీ కాంగ్రెస్‌కూటమి అధికారంలోకి వచ్చింది.



శనివారం న్యూఢిల్లీలో జార్ఖండ్ సిఎం సోరెన్‌తో భేటీ అయిన కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే, ఎంపి రాహుల్

# 20 సూత్రాల కార్యక్రమం

>> బాధ్యతలు చేపట్టిన అనంతరం పాత్రికేయులతో మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర బిజెపి పెద్దల సహకారంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో ఈ బాధ్యతలను చేపట్టడం జరిగిందంటూ వారికి కృతజ్ఞతలు తెలిపారు. దేశ ప్రధాని నరేంద్రమోడీ 2047 నాటికి 5 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ దేశంగా భారత దేశాన్ని అభివృద్ధి పర్చాలనే లక్ష్యంతో వికసిత్ భారత్ 2047 కార్యక్రమాన్ని చేపడితే 2.40 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దే లక్ష్యంతో నారా చంద్రబాబు నాయుడు అమలుచేయాలనే లక్ష్యంతో ఉన్నారన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల డబుల్ ఇంజన్ సర్కార్ కృషితో ఈ లక్ష్య సాధనను ఎంతో సునాయాసంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సాధిస్తారు అనే ఆశా భావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

ఇందుకై కేంద్ర ప్రాయోజిక పథకాలను పూర్తి స్థాయిలో వినియోగించుకునేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారన్నారు. ఈ లక్ష్య సాధనకు అనుగుణంగా రాష్ట్రంలో 20 సూత్రాల కార్యక్రమాన్ని అందరి సహకారంతో అమలు చేసే దిశగా తాను ముందుకు అడుగులు వేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## ఎన్డీఏ లక్ష్యం

>> బాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. ఇప్పటికే వివిధ కోర్సుల్లో 1.5 కోట్లకుపైగా సర్టిఫికేట్లు పంపిణీ చేసామన్నారు. కొత్త ఆలోచనలు, లక్ష్యాలు సాధించేందుకు స్టార్టప్‌లు రీసెర్చి ఏజెన్సీలు యువకులనుంచి మద్దతు పొందాలన్నారు. ఫీడ్‌బ్యాక్ యంత్రాంగాన్ని మరింతగా ఏర్పాటుచేసుకోవాలని కోరారు. సివిల్ సర్వెంట్ల వ్యక్తిగత సంస్థాగత సామర్థ్యాల పెంపుదలకోసం అవసరమైన కొత్త పరిజ్ఞానం పొందేందుకే మిషన్ కర్మయోగిని 2020 సెప్టెంబరులోప్రారంభించారు. జాతీయ లక్ష్యాలతో మిషన్ కర్మయోగి కార్యాచరణ ఆశించినఫలితాలిస్తోందని ప్రధానిమోడీ అన్నారు.

## తెలంగాణలో సిసిఎస్‌కు చిక్కిన చీటర్ దంపతులు

**హైదరాబాద్, అక్టోబరు 19, ప్రభాతవార్త:** తమ పరిశ్రమలో పెట్టుబడులుపెడితే దండిగా లాభాలు ఇస్తామని నమ్మించి అనేక మందిని మోసం చేసిన చీటర్ దంపతులను సిసిఎస్ పోలీసులు అరెస్టు చేశారు. చిక్కడపల్లికి చెందిన హెచ్ దినేష్ (50), అతని భార్య జ్యోతి (47) అనే దంపతులు సికింద్రాబాద్‌లోని మోండా మార్కెట్‌లో శ్రీరామా ఇంటర్ పేరుతో హోల్‌సేల్ కిరాణా దుకాణం వుంది. దీంతో పాటు కీసరలో అభినవ్ ఇండస్ట్రీస్ పేరుతో పేపర్ తయారీ పరిశ్రమ కూడా వుంది, అయితే తమ వ్యాపారాలలో పెట్టుబడులు పెట్టాలని తెలిసిన వారిని బురుడి కొట్టించి పది కోట్ల రూపాయలకు పైగా వీరు దండుకున్నారు. వీరిని నమ్మి సికింద్రాబాద్‌కు చెందిన లక్ష్మణ్ అనే వ్యాపారి కోటీ పది లక్షల రూపాయలు పెట్టుబడిగా పెట్టి మోసపోయాడు. తమకు డబ్బులు ఇచ్చిన వారికి ఈ దంపతులు చెక్కులుఇవ్వగా అవన్నీబౌన్స్ అయ్యాయి. దీంతో బాధితులు సిసిఎస్‌లో ఫిర్యాదు చేశారు. దీనిపై కేసు నమోదు చేసిన సిసిఎస్ పోలీసులు చీటర్ దంపతులను అరెస్టు చేసి రిమాండుకు తరలించారు. ఈకేసులో బాధితులకున్యాయం జరిగేలా చూస్తామని సిసిఎస్ పోలీసులు తెలిపారు.

## సిఎం ఆగ్రహం

>> హోంమంత్రి వంగలపూడి అనిత తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసారు.ఈ ఘటనలో నిందితుడిని, అతనికి సహకరించిన వారిని వదిలి పెట్టేది లేదన్నారు.ఆడపిల్లలపై దాడులకు పాల్పడే వారిని కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు. పోలీసులు ఇటువంటి ఘటనలు జరుగకుండా నిఘా పెంచాలన్నారు.

THE GOVERNMENT OF BODOLAND
Results of 19/10/2024
M.R.P. ₹.2/-

Bodoland Territorial Council Secretariat KOKRAJHAR

FUTURE SERIES Dr No:16
1st Prize Rs.100000/- 895313
2nd Prize Rs.7000/- 35257
3rd Prize Rs.3500/-
01570 28859 33887 51154 59810
68548 73128 74654 86282 87785
4th Prize Rs.200/-
0027 0432 1944 2426 2899
3695 5410 5582 6568 8427
5th Prize Rs.100/-
0384 0579 0608 3005 3268
4762 5091 6998 9599 9977
6th Prize Rs.50/-
0126 1988 4246 5989 7723 8976
0155 2157 4277 5999 7747 8989
0202 2429 4434 6236 7927 9144
0626 2528 4559 6437 7951 9173
0644 2598 4610 6567 8047 9177
0864 2778 4828 6763 8156 9226
1031 3055 4910 6950 8196 9231
1059 3103 4945 7066 8208 9280
1093 3413 5013 7144 8320 9390
1297 3470 5075 7164 8387 9592
1423 3518 5205 7188 8477 9791
1424 3816 5260 7197 8482 9884
1425 3947 5279 7320 8543 9945
1636 3970 5441 7347 8655 9957
1666 4082 5442 7462 8670 9998
1674 4217 5671 7625 8908
1764 4223 5956 7647 8959

SINGAM SERIES Dr No:16
1st Prize Rs.100000/- 156785
2nd Prize Rs.7000/- 13139
3rd Prize Rs.3500/-
09608 11720 23374 25723 33212
36896 54934 73991 84254 91641
4th Prize Rs.200/-
0079 0448 1183 3786 3806
4808 5500 5956 6755 8081
5th Prize Rs.100/-
0409 2518 2738 4961 5505
5635 6123 6153 7648 8975
6th Prize Rs.50/-
0011 1909 3530 5786 7875 9088
0039 1972 3768 5906 8021 9157
0251 2143 3842 6229 8115 9202
0468 2160 4097 6449 8128 9257
0572 2337 4115 6581 8230 9268
0586 2520 4220 6659 8329 9302
0737 2748 4266 6802 8369 9319
0786 2805 4442 7067 8447 9341
0839 2897 4468 7169 8509 9396
0852 3008 4537 7288 8787 9404
0909 3057 4741 7346 8790 9553
0923 3095 5163 7501 8840 9799
1145 3100 5259 7661 8868 9845
1156 3207 5460 7715 8907 9912
1291 3335 5508 7749 8949 9993
1541 3365 5655 7759 8971
1630 3391 5770 7840 8995

KUIL SERIES Dr No:16
1st Prize Rs.100000/- 994669
2nd Prize Rs.7000/- 69973
3rd Prize Rs.3500/-
03325 40103 42744 49458 64301
84929 85371 86465 92401 93139
4th Prize Rs.200/-
0532 2747 3732 3861 4554
5335 6791 6848 9337 9462
5th Prize Rs.100/-
0662 2633 3741 4926 5025
5029 6041 6387 6936 8110
6th Prize Rs.50/-
0018 1604 2859 5033 6634 8282
0025 1710 2870 5261 6701 8379
0056 1813 2981 5442 6761 8551
0166 1877 3067 5477 6919 8676
0235 1945 3201 5627 7113 8912
0276 1978 3228 5677 7242 9128
0744 2169 3750 5800 7248 9213
0750 2220 3928 5873 7351 9316
0957 2248 3972 5895 7360 9464
1174 2249 4024 5974 7418 9542
1264 2448 4099 5992 7449 9743
1292 2607 4161 6146 7634 9804
1374 2628 4176 6271 7637 9902
1401 2687 4312 6303 7716 9922
1407 2742 4524 6398 7836 9952
1412 2782 4552 6525 8092
1518 2793 4934 6537 8160

ROSA SERIES Dr No:16
1st Prize Rs.100000/- 334520
2nd Prize Rs.7000/- 77782
3rd Prize Rs.3500/-
03938 25174 32409 37005 55855
57384 62304 67306 76930 93127
4th Prize Rs.200/-
1104 1499 1543 2019 3184
4040 5939 6163 8717 9310
5th Prize Rs.100/-
0012 0184 0931 1763 3554
7991 8791 9021 9030 9578
6th Prize Rs.50/-
0040 2094 3671 4940 6862 8793
0043 2128 3701 4947 7002 8858
0123 2137 3851 5016 7189 8936
0132 2190 3962 5099 7242 9055
0247 2202 4047 5111 7373 9081
0411 2458 4065 5272 7620 9124
0566 2513 4085 5365 7891 9145
0601 2544 4160 5474 7953 9171
0790 2759 4193 5546 8039 9333
0812 2815 4237 5549 8053 9391
0862 2890 4333 5615 8144 9405
1110 2967 4351 5824 8161 9558
1304 3197 4358 5889 8175 9567
1309 3225 4506 6363 8352 9748
1448 3338 4535 6458 8541 9762
1482 3485 4737 6654 8691
1563 3670 4881 6762 8771

THE GOVERNMENT OF BODOLAND
Results of 19/10/2024
M.R.P. ₹.2/-

Bodoland Territorial Council Secretariat KOKRAJHAR

DEAR SERIES Dr No:16
1st Prize Rs.100000/- 485441
2nd Prize Rs.7000/- 68171
3rd Prize Rs.3500/-
11895 13446 18915 45515 46900
61908 65554 75508 88566 93813
4th Prize Rs.200/-
0331 0453 0720 1250 3758
4875 5905 6779 7525 9999
5th Prize Rs.100/-
1489 2242 2893 2979 4228
4297 5445 5617 7324 8615
6th Prize Rs.50/-
0173 1106 2723 4461 5906 7868
0195 1172 2767 4538 5941 8040
0280 1189 2908 4574 6122 8087
0406 1210 2920 4693 6167 8525
0416 1326 2921 4740 6213 8593
0445 1517 2922 4862 6588 8682
0481 1785 2937 4956 6686 8903
0598 1933 2965 5099 7012 9015
0640 2005 3320 5122 7041 9130
0653 2133 3359 5344 7113 9365
0879 2158 3414 5364 7411 9608
0923 2209 3430 5476 7540 9773
0930 2222 3459 5518 7562 9821
1022 2232 3476 5639 7615 9970
1037 2287 3798 5700 7620 9976
1069 2360 4285 5715 7652
1097 2656 4385 5743 7659

THANGAM SERIES Dr No:16
1st Prize Rs.100000/- 171868
2nd Prize Rs.7000/- 94802
3rd Prize Rs.3500/-
09821 13715 24514 39690 48474
72952 73450 76304 87657 92598
4th Prize Rs.200/-
0260 1925 2435 3079 4605
6960 7348 8710 9419 9985
5th Prize Rs.100/-
1223 3435 4458 4929 5797
8352 8557 9390 9434 9898
6th Prize Rs.50/-
0163 2087 3083 4782 6197 8151
0185 2127 3401 4786 6301 8409
0275 2131 3447 4854 6424 8726
0320 2137 3570 4879 6501 8765
0468 2151 3583 4883 6886 8931
0533 2186 3604 4909 7011 8969
0551 2329 3708 4936 7015 9057
0984 2372 3845 5427 7025 9075
1144 2571 3847 5477 7222 9094
1162 2673 3906 5595 7500 9211
1253 2702 4108 5607 7732 9525
1317 2716 4205 5619 7791 9681
1390 2845 4497 5682 7869 9686
1729 2863 4553 5871 8011 9783
1820 2869 4582 5883 8031 9900
1987 2878 4638 5989 8058
2051 3036 4697 6052 8131

ABBLE SERIES Dr No:16
1st Prize Rs.100000/- 963683
2nd Prize Rs.7000/- 47230
3rd Prize Rs.3500/-
01586 09162 15992 16002 26148
28123 33593 41485 54044 60600
4th Prize Rs.200/-
0272 2931 3879 5196 5602
6828 7068 7787 8041 9855
5th Prize Rs.100/-
0310 1149 3967 5665 5690
7193 7730 8047 9252 9300
6th Prize Rs.50/-
0044 1397 3055 5450 7059 8687
0082 1519 3349 5465 7295 8928
0097 1677 3465 5625 7310 8997
0240 1705 3716 5926 7351 9041
0592 1825 3897 5979 7564 9053
0624 1830 3951 6067 7724 9163
0672 1833 4049 6078 7731 9244
0795 1872 4387 6241 7785 9423
0809 1873 4395 6282 7856 9429
0913 2291 4402 6343 7974 9628
0947 2376 4643 6379 8011 9666
0973 2636 4645 6660 8159 9695
1112 2659 4678 6839 8262 9815
1115 2737 4798 6854 8409 9939
1245 2823 4849 6893 8620 9975
1258 2917 4913 6962 8621
1335 3010 5404 7042 8630

NALLANERAM SERIES Dr No:16
1st Prize Rs.100000/- 712143
2nd Prize Rs.7000/- 29257
3rd Prize Rs.3500/-
02266 19951 26920 36266 51277
57265 60806 67681 83673 89652
4th Prize Rs.200/-
0270 0536 0956 1193 1529
2279 3931 4228 6515 7733
5th Prize Rs.100/-
0743 1435 1887 2739 2960
4360 4386 5208 7992 8303
6th Prize Rs.50/-
0004 1792 3558 4723 6491 8025
0090 1863 3569 5055 6562 8306
0139 1986 3603 5068 6634 8352
0298 2042 3637 5148 6812 8544
0309 2191 3754 5246 6818 8922
0437 2218 3866 5373 6854 8952
0552 2381 3914 5611 6872 9003
0561 2446 4108 5636 6875 9016
0599 2531 4139 5644 6879 9056
0843 2566 4237 5846 6993 9109
0902 2601 4276 5945 7015 9209
0962 2614 4314 6205 7111 9447
1014 2737 4334 6336 7484 9488
1197 2849 4337 6423 7577 9498
1433 2857 4520 6441 7582 9945
1635 3069 4645 6448 7866
1787 3165 4670 6469 8013

SWARNALAXMI SERIES Dr No:16
1st Prize Rs.100000/- 475718
2nd Prize Rs.7000/- 97572
3rd Prize Rs.3500/-
18652 29533 31407 31986 42795
53296 53932 64650 64994 86317
4th Prize Rs.200/-
1358 2488 3534 4760 5625
7189 7249 7464 8324 8707
5th Prize Rs.100/-
0349 2007 2101 2824 3564
6093 7368 7764 9297 9562
6th Prize Rs.50/-
0008 1190 2745 4498 6576 8759
0113 1286 2937 4517 6585 8816
0133 1319 2960 4679 6613 8905
0146 1456 3075 4706 6738 9101
0162 1490 3080 4785 6751 9123
0271 1597 3095 4811 6836 9222
0326 1929 3196 4967 7174 9512
0360 1975 3283 5216 7235 9554
0462 1998 3406 5237 7255 9579
0710 2036 3454 5268 7340 9680
0739 2042 3490 5516 7355 9810
0740 2165 3754 5650 7633 9834
0842 2298 3770 5692 7929 9862
0865 2377 3785 5772 8129 9889
0872 2466 4105 6197 8207 9900
1100 2468 4196 6447 8328
1184 2657 4367 6529 8669

LION SERIES Dr No:16
1st Prize Rs.100000/- 863634
2nd Prize Rs.7000/- 96322
3rd Prize Rs.3500/-
17322 28533 39375 39757 41486
52291 63415 74156 74427 85647
4th Prize Rs.200/-
0037 0559 2829 4370 4468
5960 6326 6753 6825 8253
5th Prize Rs.100/-
0779 1577 4140 5044 5067
6506 6561 6920 7060 8364
6th Prize Rs.50/-
0065 1025 3105 5433 6915 8513
0128 1189 3129 5440 7050 8545
0131 1458 3272 5565 7063 8739
0182 1839 3411 5653 7071 8825
0259 1968 3418 5774 7185 8828
0303 2032 3484 5835 7192 9171
0316 2231 3612 5854 7273 9327
0337 2285 3698 5904 7290 9343
0345 2345 4492 6003 7312 9351
0366 2500 4590 6138 7336 9411
0563 2644 4689 6220 7769 9421
0596 2715 4797 6369 7782 9632
0616 2790 4905 6378 8105 9806
0785 2806 4913 6645 8217 9866
0867 2817 5130 6710 8290 9930
0882 3007 5294 6855 8301
1016 3008 5314 6898 8378

THE GOVERNMENT OF BODOLAND
Results of 19/10/2024
M.R.P. ₹.2/-

KUMARAN SERIES Dr No:16
1st Prize Rs.100000/- 328444
2nd Prize Rs.7000/- 29154
3rd Prize Rs.3500/-
07930 15889 21976 24803 33665
41325 56783 61194 75771 86973
4th Prize Rs.200/-
1183 1366 1549 1854 5349
6254 6640 7926 8170 9917
5th Prize Rs.100/-
0552 1661 2646 3158 6090
6639 8073 9353 9671 9938
6th Prize Rs.50/-
0206 1705 3662 5429 7358 8569
0314 1786 3936 5441 7376 8586
0485 1812 3958 5448 7394 8635
0496 1828 4038 5632 7494 8673
0518 2040 4099 5741 7507 8716
0526 2285 4236 5824 7662 8913
0572 2477 4237 5997 7791 9056
0691 2526 4238 6005 7824 9082
0854 2542 4315 6257 7850 9156
0988 2787 4384 6573 7960 9172
1012 2977 4751 6635 7998 9311
1116 3196 4892 6644 8017 9390
1286 3208 4917 6654 8131 9446
1307 3284 4977 6835 8218 9737
1477 3321 5202 6891 8242 9996
1597 3572 5293 6933 8414
1693 3647 5297 6957 8430

VISHNU SERIES Dr No:16
1st Prize Rs.100000/- 467688
2nd Prize Rs.7000/- 38975
3rd Prize Rs.3500/-
11339 17399 19233 21875 21909
27598 50586 51463 53300 78601
4th Prize Rs.200/-
0889 1223 2261 2903 3580
3873 4112 8386 8618 9081
5th Prize Rs.100/-
1198 1399 1614 2787 4238
6487 7510 8648 9393 9918
6th Prize Rs.50/-
0009 1997 3695 5674 7140 8280
0039 2208 3726 5675 7252 8326
0064 2240 3770 5901 7293 8397
0141 2387 4020 5941 7382 8483
0161 2410 4094 5954 7479 8831
0213 2454 4104 6064 7529 8982
0674 2663 4342 6109 7585 9126
0738 2734 4379 6137 7754 9340
0740 2832 4671 6161 7810 9397
0962 2951 5040 6353 7852 9726
1212 3057 5045 6469 7886 9731
1301 3258 5085 6475 7908 9742
1390 3310 5177 6513 7948 9745
1613 3366 5311 6569 8069 9807
1637 3392 5326 6570 8132 9904
1653 3447 5543 6694 8184
1872 3599 5628 6845 8274

## ఇజ్రాయెల్ ప్రధాని లక్ష్యంగా
# లెబనాన్‌నుంచి డ్రోన్‌దాడి

**జెరూసలెం, అక్టోబరు 19:** పశ్చిమాసియాలో తీవ్రఘర్షణ వాతావరణం నెలకొంది. ఈ క్రమంలోనే ఒక సంచలన సంఘటన చోటుచేసుకుంది. ఇజ్రాయెల్‌ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు ఇంటిపైకి డ్రోన్ దూసుకువచ్చింది. సిజేరియాలోని ఆయన నివాసం లక్ష్యంగా జరిగిన ఈ దాడిలో ఎవరూ గాయపడలేదని ఇజ్రాయెల్‌ప్రభుత్వం ప్రకటించింది. ఆసమయంలోప్రధాని, ఆయన సతీమణి ఆ నివాసంలో లేరని వెల్లడించింది. శనివారం ఉదయం లెబనాన్‌వైపునుంచి డ్రోన్లు దూసుకొస్తున్న తరుణంలో ఇజ్రాయెల్‌లో సైరన్లు మోగాయి. ఇపుడు ఇజ్రాయెల్ హమాస్, హెజ్‌బొల్లా గ్రూప్‌ల అంతమే లక్ష్యంగా దాడులు చేస్తోంది. హమాస్ అగ్రనేత యాహ్యాసిన్వర్‌తో సహా నాయకత్వ హోదాలో ఉన్న పలువురిని నెతన్యాహు దళాలు హతమార్చాయి. లెబనాన్‌లోని హెజ్‌బొల్లా చీఫ్ హసన్ నస్రల్లా సహా పలువురు కీలక కమాండర్లనుమట్టుబెట్టింది. సిన్వర్‌మృతి తర్వాత స్పందించిన హెజ్‌బొల్లా తమ పోరాటదశను మార్చేలా ప్రణాళికలున్నాయని తెలిపింది.

క్షిపణులు, డ్రోన్లతో దాడులు తీవ్రం చేసానతమని తెలిపింది. ఈ క్రమంలో హెజ్‌బొల్లా కేంద్రమైన లెబనాన్‌వైపునుంచి మూడుడ్రోన్లు దూసుకువచ్చాయనిఇజ్రాయెల్ సైనికదళాలు వెల్లడించాయి. సిజేరియాలోకి వచ్చిన ఒక డ్రోన్ ఒకభవనాన్ని ఢీకొట్టినట్లు తెలిపాయి. మరో రెండింటిని అడ్డుకున్నట్లు సైనికదళాలు తెలిపాయి.

# సినరేజి విధానం రద్దు

>> స్థాయి వరకు సహకారం సంఘాలకు ముగ్గురు సభ్యులతో కమిటీలను నియమిస్తామన్నారు. సాగునీటి సంఘాల ఎన్నికల్ని కూడా త్వరలోనే నిర్వహిస్తామని తెలిపారు. టిడిపి సభ్యత్వ నమోదు ఈ నెల 26 నుంచి మొదలవుతుందని చంద్రబాబు తెలిపారు. ప్రతి నలుగురు ఓటర్లలో ఒకర్ని సభ్యులుగా చేర్పించాలనేది లక్ష్యంగా పెట్టుకోవాలని సూచించారు. ఈ ఏడాది నుంచి కొత్తగా జీవితకాల సభ్యత్వాన్ని ప్రవేశపెడుతున్నామని రూ.లక్ష రుసుంగా నిర్ణయించామని తెలిపారు. పార్టీ సభ్యులు ప్రమాదవశాత్తు మరణిస్తే ఇచ్చే బీమా మొత్తాన్ని రూ.2 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంచుతున్నట్లు తెలిపారు. చనిపోయిన కార్యకర్తల అంత్యక్రియలకు రూ.10వేలు చొప్పున తక్షణ సాయం అందిస్తామని తెలిపారు. సాధారణ మరణం పొందిన కార్యకర్తలకూ బీమా వర్తింపజేయాలని కొందరు ఎమ్మెల్యేలు కోరారు. అలాంటివారిని పార్టీపరంగా ఆదుకుంటామని, గతంలో బీమా రాని 73 మందికి రూ. రెండు లక్షల చొప్పున అందించాలని నిర్ణయించామని పేర్కొన్నారు.

ఇప్పటివరకు ప్రమాద బీమా కింద రూ.102 కోట్లు సహజ మరణం, ఇతర సమస్యలకు రూ.18 కోట్లు, విద్యార్థుల చదువు కోసం రూ. 2.35 కోట్లు అందించినట్టు గుర్తుచేశారు.

# 'దారి'లేని వాహనాలు

>> సౌకర్యాలు కల్పించడంపై ఆలోచన చేయడంలేదు. తిరుమలలో ప్రధానంగా ఉన్న పార్కింగ్ ప్రాంతాల్లో 4వేలునుండి 5వేలవాహనాల వరకు పార్కింగ్ చేసే సదుపాయం మాత్రమే ఉంది. ఆ పై వాహనాలు వచ్చినా ఇష్టానుసారంగా, భక్తుల అవసరాలకు తగ్గట్లు పద్మావతివిచారణ కార్యాలయం, ఏటిసి, ఎంబిసి, మేదరమిట్ట, రాంభగీచా విశ్రాంతి భవనాలు,సిఆర్ఓ ప్రాంతాల్లో రోడ్లపైనే వాహనాలు ఆపేయాల్సిన పరిస్థితి ఉంది. పూర్తిగా ఉచిత పార్కింగ్‌నే టిటిడి అమలుచేస్తోంది. రోజూ 8వేలవరకు యాత్రికుల వాహనాలు తిరుమలకు వస్తుంటాయి. ఇదేగాక తిరుమల-తిరుపతి మధ్య తిరిగే 4వేల వరకు ట్యాక్సీలు, తిరుమలలోనే 1,500వరకు ట్యాక్సీలు స్థానికంగా తిరుగుతుంటాయి.ఇవన్నీ సరైన ప్రాంతాల్లో పార్కింగ్ చేసే వీలులేదే. ఈ నేపథ్యంలో తిరుమలలో నిత్యం పద్మావతి విచారణ కార్యాలయం, ఏటిసి, రాంభగీచా ప్రాంతాల్లో వాహనాలు రద్దీ ఎక్కువైంది. దీన్ని గుర్తించిన టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి కొంత చొరవచూపుతున్నారు. తిరుమలలో భక్తులకు సరైన పార్కింగ్ వసతి కల్పించాలని ధృఢసంకల్పంతో నిర్ణయించారు. తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, టిటిడి సివిఎస్ఒ శ్రీధర్, సిఇ సత్యనారాయణతో సమీక్షించి, మల్టీలెవల్ పార్కింగ్ ఏర్పాటుపై సాధ్యాసాధ్యాలు, ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. రాబోయే రోజుల్లో యాత్రికులకు పార్కింగ్ సమస్య లేకుండా చూసేందుకు అదనపు ఇఒ తీసుకున్న ఆలోచనపై అధికారులేగాక యాత్రికులు కూడా ఒకింత సదభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. తిరుమలలో యాత్రికుల అవసరాలకు తగ్గట్లు ఖచ్చితంగా వాహనాలకు పార్కింగ్ సదుపాయం కల్పించాలని కోరుతున్నారు.

## వారం - వర్జ్యం

తేది : 20-10-2024, ఆదివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆశ్వయుజమాసం, దక్షిణాయనం,
శరదృతువు, కృష్ణపక్షం,
తదియ ఉ.6.47.
చవితి తె.4.16, కృత్తిక ఉ.8.31
వర్జ్యం : 11.23-12.52
దు.సా.4.14-5.01
శుభసమయం: ఉ.7.50-8.30, (2) 4.30-5.30
రాహుకాలం - సా.4.30-6.00

## వారఫలం

**మేషం :** ముఖ్యమైన పనులలో ఆటంకాలు ఎదురై చికాకు పరుస్తాయి. బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకొంటారు.

**వృషభం :** కోర్టుకేసుల నుండి బయట పడతారు. ఆర్థికపరిస్థితి మెరుగు పడుతుంది.

**మిథునం:** ఉద్యోగాల్లో పదోన్నతులు పొందుతారు. రాజకీయ, కళారంగాల వారికి అనుకూల పరిస్థితులు.

**కర్కాటకం :** సంతానం నూతన ప్రయత్నాలలో విజయం సాధిస్తారు. పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు.

**సింహం:** సంగీత, సాహిత్యాలపై ఆసక్తి చూపుతారు. జీవిత భాగస్వామి నుండి సహాయ సహకారాలు అందుతాయి.

**కన్య :** వివాహ యత్నాలు అనుకూలిస్తాయి. వీసా, పాస్‌పోర్ట్ వంటి అంశాలు అనుకూలిస్తాయి.

**తుల :** ఆదాయ మార్గాలు పెరుగుతాయి. ఎంతోకాలంగా ఎదురు చూస్తున్న అవకాశాలు పొందుతారు.

**వృశ్చికం:** శ్రమాధికంతో కార్యక్రమాలు పూర్తికాగలవు. భాగస్వామ్య వ్యాపారాలలో అభివృద్ధి సాధిస్తారు.

**ధనుస్సు:** ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు అవకాశాలున్నాయి. నూతన భూముల క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు.

**మకరం:** ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి. నూతన మిత్రులు పరిచయమై కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**కుంభం:** దైవకార్యక్రమాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి స్త్రీలతో విభేదాలు రాకుండా జాగ్రత్త వహించండి.

**మీనం :** ముఖ్యమైన వ్యవహారాలలో ఆటంకాలు ఎదురైన సన్నిహితుల సాయంతో పూర్తిచేస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# పివి సింధుకు మరో యేడాది ఆన్‌డ్యూటీ

**విజయవాడ,అక్టోబరు19,ప్రభాతవార్త ప్రతినిధి:**ఏపీ ప్రభుత్వంలో డిప్యూటీ కలెక్టర్ హోదాలో ఉన్న ప్రఖ్యాత షటిల్ క్రీడాకారిణి పీవీ సింధుకు ఆన్ డ్యూటీ సదుపాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం మరో ఏడాది పొడిగించింది. ఆసియా, కామన్వెల్‌న క్రీడలతో పాటు 2025-26లో వివిధ అంతర్జాతీయ పోటీల్లో పాల్గొనేందుకు శిక్షణ నిమిత్తం ఆమె విధుల్లో పనిచేస్తున్నట్లుగానే అవకాశం కల్పించారు. ఈ అవకాశం ఆమెకు సెప్టెంబరు 30వరకు పొడిగిస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. సింధు ప్రస్తుతం హైదరాబాద్‌లో ఏపీ ప్రభుత్వ ఆధీనంలో ఉన్న లేక్‌వ్యూ అతిథి గృహం ఎస్డీగా విధులు నిర్వహిస్తున్నారు.

# 21 న కర్నూలులో ట్రాన్స్ కో స్టేట్ కో - ఆర్డినేషన్ ఫోరమ్ సమావేశం

**విజయవాడ అక్టోబరు 19 ప్రభాతవార్త ప్రతినిధి:** ఈ నెల 21న కర్నూలులో ఏపి ట్రాన్స్‌కో స్టేట్ కో -ఆర్డినేషన్ ఫోరమ్ సమావేశం నిర్వహిస్తున్నట్లు ఏపి ట్రాన్స్ కో సీఎండీ కె.విజయానంద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ఏ.పి.ఈ.ఆర్.సి చైర్మన్ జస్టిస్ నాగార్జున రెడ్డి అధ్యక్షతవహిస్తారని, ఈ సదస్సులో ఏపీ జెన్ కో ఎండి చక్రధర్ బాబు ఏపి ట్రాన్కోృ జేఎండీ కీర్తి చేకూరి, డిస్కమ్‌ల సీఎండీలు పట్టన్ శెట్టి రవి, పృధ్వి తేజ్ ఇమ్మడి, సంతోష్ రావు, ఎన్టీపీసీ, సెకీ తదితర సంస్థలకు సంబంధించిన ఉన్నతాధికారులు హాజరవుతారని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో స్టేట్ ఎలెక్ట్రిసిటీ ప్లాన్ ఆమోదం కోసం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. చైర్మన్ అనుమతితో ఇంకా ఏమైనా ఇతర అంశాలు చర్చించ వచ్చని ఏపీ ట్రాన్స్కో సీఎండీ, స్టేట్ కో-ఆర్డినేషన్ ఫోరమ్ మెంబర్ కన్వీనర్ పేర్కొన్నారు.

# అగ్నివీర్ ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ

**అనంతపురం, అక్టోబర్ 19 ప్రభాతవార్త బ్యూరో** ఆర్మీ రిక్రూటింగ్ ఆఫీస్, అగ్నివీర్ జనరల్ డ్యూటీ, అగ్నివీర్ టెక్నికల్, అగ్నివీర్ ఆఫీస్ అసిస్టెంట్/స్టోర్ కీపర్ టెక్నికల్, అగ్నివీర్ 10వ ట్రేడ్స్‌మన్, అగ్నివీర్ 8వ ట్రేడ్స్‌మన్ సంబంధించి నవంబర్ 10 నుండి 15వతేదీ వరకు గుంటూరు డిఎస్ఎ స్టేడియంలో కడప రిక్రూట్‌మెంట్ ర్యాలీ నిర్వహించనున్నారు. అగ్నివీర్ ట్రేడ్స్‌మన్ 8వ తరగతి ఉత్తీర్ణత, సబ్జెక్ట్ ర్యాలీకి అడ్మిట్ కార్డులు పొందిన కర్నూల్, శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు. అనంతపురం, వైఎస్ఆర్ కడప, గుంటూరు, ప్రకాశం, చిత్తూరు. బాపట్ల, పల్నాడు, నంద్యాల, తిరుపతి, అన్నమయ్య, సత్యసాయి జిల్లాల అభ్యర్థులు తప్పనిసరిగా తీసుకరావాలన్నారు. వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయబడిన 12 ఫిబ్రవరి 2024 నాటి ర్యాలీ నోటిఫికేషన్ ప్రకారం ర్యాలీ సైట్‌కు సంబంధించిన అన్ని పత్రాలు, రిక్రూట్‌మెంట్ ప్రక్రియ పూర్తిగా ఆటోమెటిక్, ఫెయిర్, పారదర్శకంగా వుంటుందని, అభ్యర్థులు ఎవరైనా ఉత్తీర్ణత సాధించడానికి లేదా నమోదు చేసుకోవడానికి సహాయం చేయగలరని క్లెయిమ్ చేసి టౌట్స్/మోసగాళ్ల నుండి జాగ్రత్తగా వుండాలి, హార్డ్‌వర్క్, ప్రిపరేషన్ మాత్రమే మెరిట్ ప్రకారం వారి ఎంపికను నిర్ధారిస్తుంది. టౌట్‌లు, ఏజెంట్లకు ఎలాంటి పాత్ర వుండదు. అభ్యర్థులు అటువంటి ఏజెంట్లు/ఏజెన్సీల ద్వారా ఆకర్షించబడవద్దని సూచించారు.



ఐఐటిలో మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటేశ్వరన్

# తిరుపతి జిల్లా విజన్ డాక్యుమెంట్ తయారీలో గ్రోత్ 15శాతం ఉండాలి

## ఐఐటిలో కన్సల్టేటివ్ వర్క్ షాప్‌లో కలెక్టర్ వెంకటేశ్వరన్

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 19 ప్రభాతవార్త:** స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్ తయారిలో జిల్లా గ్రోత్‌రేట్ 15శాతం పైన ఉండేలా ఇంజనీర్లతో ఆచరణాత్మక జిల్లా ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వరన్ అన్నారు. శనివారం ఏర్పేడులోని తిరుపతి ఐఐటిలో జిల్లా కలెక్టర్ ప్రముఖ యనివర్శిటీలు విషయ పరిజ్ఞానం ఉన్న నిష్ణాతులతో సమావేశం నిర్వహించారు. ప్రముఖుల సూచనలు ఎంతో అమూల్యమైనవని అవి ఫలవంతమైన జిల్లా విజన్ డ్యాక్యుమెంట్ తయారికి ఎంతగానో ఉపయోగపడతాయని జిల్లా కలెక్టర్ అభిప్రా యపడ్డారు. కన్సల్టెటివ్ వర్క్ షాప్‌ను డైరెక్టర్ సత్యనారాయణ సారధ్యంలో 'మేధో మథనం' నిర్వహించారు.

**ఆచరణాత్మక జిల్లా విజన్ డాక్యుమెంట్ తయారు చేయాలి: కలెక్టర్:** శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని ఏర్పేడు పుణ్యక్షేత్రంలో ఏర్పడ్డ తిరుపతి ఐఐటిలో ఏర్పాటు చేసిన విజన్ 2047 కు సంబందించి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వరన్ మాట్లాడుతూ జిల్లా గ్రోత్‌రేట్‌ను 15శాతానికి తగ్గకుండా మన జిల్లా పొటెన్షియల్ గ్రోత్ రేట్ ఉండేలా పలు అంశాలపైన పర్యాటక ఆతిధ్య రంగం, విద్యా, పరిశ్రమలు, మ్యానుఎ ఫ్యాక్చరింగ్ యూనిట్స్ ప్రమోషన్,ఎలక్ట్రానిక్ హాబ్‌గా ఇన్‌ఫ్రాక్చర్,లిథియం బ్యాటరీ, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు జిల్లా లోని వెంకటగిరి చీరలు, శ్రీకాళహస్తి కలంకారి ఎంతగానో ప్రసిద్ధి చెందినవని తదితర అంశాలపై నిపుణులు ఇచ్చిన సలహాలు పూర్తి స్థాయిలో ఆచరణాత్మక జిల్లా విజన్ డాక్యుమెంట్ తయారికి ఎంతగానో ఉయపోగపడతాయని కలెక్టర్ వెంకటేశ్వరన్ అన్నారు. మైస్ టూరిజం, స్పిరిచ్యువల్ టూరిజం, లీజర్ టూరిజం, జిల్లాలోని ట్రెక్కింగ్, జలపాతాలు, పులికాట్ లేక్, పులికాట్ బర్డ్ అభయ్యారణ్యంలో ఫ్లేమింగో పక్షులు ఎంతగానో ఆకట్టుకుంటున్నాయన్నారు. నేలపట్టు అభయారణ్యం గ్రే ఫెలికాన్ తదితర వలస పక్షులు ప్రకృతి ప్రేమికులకు కనువిందు చేస్తున్నామని ఇరకందీవి, హిస్టారికల్ చంద్రగిరి కోట వంటివి పర్యటకంగా ఎంతగానో మెరుగైన అవకాశాలున్నాయని తెలిపారు. పలువురు నిపుణులు పై అంశాలపై మాట్లాడుతూ ఉత్పత్తి చేసిన వాటికి మార్కెటింగ్ లింకేజ్ ఉండాలని కోరారు. జిల్లా వెబ్‌సైట్‌లో పూర్తి సమాచారం అందుబాటులో ఉండేలా చూడాలని సూచించిన మేరకు మరింత అభివృద్ధి చేస్తామని కలెక్టర్ తెలిపారు.ప్రభుత్వం వ్యవసాయంపై పూర్తి స్థాయి రైతులకు అవగాహన కల్పిస్తూ వారికి వ్యవసాయశాఖ అధికారులు అందుబాటులో ఉంటూ సూచనలు సలహాలు అందిస్తారని తెలిపారు.

**పరిశ్రమల ఏర్పాటుకు సాంకేతిక నైపుణ్యం అవసరం:** ఐఐటి డైరెక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ పరిశ్రమల అవసరాలకు సరిపడా టెక్నికల్ నైపుణ్యం ఎందులో అవసరమో వాటిని గుర్తించి అందులో నిపుణులను తయారు చేసేలా కృషి చేయాల్సి ఉందన్నారు.కళాశాలలకు పరిశ్రమలకు లింకేజెస్ అవసరం అని అభిప్రాయపడ్డారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాల ద్వారా పరిశ్రమల అవసరాల మేరకు నిపుణులను తయారు చేయాల్సి ఉంటుందన్నారు. అలాగే గ్రామాలు, విద్యాసంస్థలకు లింకేజ్ చేయటం ద్వారా ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని డైరెక్టర్ సత్యనారాయణ వివరించారు.ఈ కార్యక్రమాల్లో అసిస్టెంట్ ప్రొఫేసర్ అరవింద్‌కుమార్‌పాండే, రాహుల్ సిరోహి, చంద్రశేఖర్, హేమంత్‌కుమార్, ఉమాశంకర్, సత్య, క్రియా యూనివర్శిటి సిఎఓ నాగరాజారామారావు, విసి మోహన్ బాబు యూనివర్శిటి వైస్ చాన్సలర్, పద్మావతి మహిళా యూనివర్శిటి వైస్ ఛాన్సలర్ ఉమా, ఎస్‌వి యూనివర్శిటి విసి అప్పారావు, ఐజర్ డైరెక్టర్ అనిల్‌కుమార్, ఎస్ఆర్‌సి యూనివర్శిటీ బలరామన్,రజని, త్రిపుర సుందరి, కే.త్రిపాఠి, శ్రీకాళహస్తి ఆర్‌డిఓ భానుప్రకాష్‌రెడ్డి, జిల్లా ప్రణాళికా అధికారి వెంకటేశ్వరులన, జిలాన్ల తదితరులు పాల్గొన్నారు.

# బాలికకు నిప్పంటించిన యువకుడు

## ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్న బాలిక

## ఘటనపై దర్యాప్తు చేస్తున్న ఎస్పీ



విలేకరులతో మాట్లాడుతున్న ఎస్పీ

**బద్వేలు , అక్టోబర్ 19 ప్రభాతవార్త:** కడప జిల్లా , గోపవరం మండలం సెంచరీ ప్లైవుడ్ పరిశ్రమ సమీపంలోని అటవి ప్రాంతంలో దస్తగిరమ్మ అనే మైనర్ బాలికకు నిప్పంటించిన ఘటన శనివారం చోటు చేసుకుంది. వివరాలలోకెళితే బద్వేలు పట్టణంలోని రామాంజనేయనగర్‌కు చెందిన దస్తగిరమ్మ పట్టణంలోని ఓ ప్రైవేటు కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతోంది. అదేవీధికి చెందిన విఘ్నేష్ అనే యువకుడితో కొన్ని సంవత్సరాల నుంచి పరిచయముంది. కొన్ని నెలల క్రితం విఘ్నేష్ మరో అమ్మాయిని ప్రేమ వివాహం చేసుకున్నాడు. ఈ మధ్యకాలంలో దస్తగిరమ్మతో మాట్లాడి నేను పెళ్లి చేసుకున్న మాట వాస్తవమే ఆమెను వదిలేస్తాను, నువ్వురావాలని పట్టుబట్టినట్లు దస్తగిరమ్మ తన వాంగ్మూలంలో తెలిపింది. ఈ మధ్య తరచూ దస్తగిరమ్మతో మాట్లాడుతూ రమ్మని చెప్పేవాడని, శుక్రవారం సాయంత్రం ఫోన్ చేసి శనివారం కలవాలని తెలిపాడు. ఈ మేరకు దస్తగిరమ్మ శనివారం ఉదయం 11 గంటల సమయంలో ఆటో తీసుకుని వెళ్లి పాలిటెక్నిక్ కళాశాల వద్ద విఘ్నేష్‌ను ఎక్కించుకుని ఇరువురు సెంచరీ ప్లైవుడ్ సమీపంలోని అటవి ప్రాంతంలోకి వెళ్లారు. వీరిరువురి మధ్య ఎలాంటి సంఘటన చోటు చేసుకుందో తెలియదు గాని కొంతసేపటి తర్వాత అక్కడినుంచి అరుపులు వినిపించడంతో సెంచరీప్లైవుడ్‌లో పనిచేసే కొంతమంది అక్కడికి వెళ్లి పరిశీలించగా దస్తగిరమ్మ కాలుతూ మంటల్లో ఉంది. వెంటనే మంటలు ఆర్పి పోలీసులకు సమాచారం ఇచ్చారు. హుటాహుటీన పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని బద్వేలు ప్రభుత్వాసుపత్రికి తరలించగా తనకు విఘ్నేష్ నిప్పంటించి నట్లు పోలీసులకు ఇచ్చిన వాంగ్మూలంలో తెలిపింది. ఈ మేరకు బాలిక పరిస్థితి విషమంగా ఉండడంతో కడప రిమ్స్‌కు తరలించారు. 80 శాతం గాయాలతో ప్రాణాలతో కొట్టుమిట్టాడుతోందని బాలిక బంధువులు తెలిపారు. విషయం తెలుసుకున్న వెంటనే ఎస్పీ హర్షవర్ధన్‌రాజు బద్వేలుకు చేరుకుని సంఘటనపై ఆరా తీశారు. అలాగే ఘటనా స్థలాన్ని పరిశీలించారు. పోలీసు ఉన్నతాధికారులతో చర్చించారు. సెంచరీ ప్లైవుడ్ సమీపంలో దస్తగిరమ్మపై జరిగిన ఘటన గురించి ఎస్పీ హర్షవర్ధన్ రాజు మాట్లాడుతూ ఇంటర్మీడియట్ చదువుతున్న దస్తగిరమ్మను విఘ్నేష్ అనే వ్యక్తి అడవిలోకి తీసుకెళ్లి నిప్పంటించిన విషయంపై ఆరా తీస్తున్నామన్నారు. ఈ ఘటనలో అతను మాత్రమే ఉన్నాడా, ఇంకెవరైనా ఉన్నారా అనేది తేలాల్సి ఉందన్నారు. నిందితుడి కోసం 4 పోలీసు బృందాలుగా గాలింపు చర్యలు చేపట్టినట్లు , త్వరలో పూర్తి వివరాలు తెలియజేస్తామన్నారు. ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఆరా : ఇంటర్మీడియట్ విద్యార్థి దస్తగిరమ్మపై నిప్పంటించిన ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఆరాతీశారు. విద్యార్థినికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. అలాగే ఘటనకు పాల్పడిన నిందితుడిని అరెస్టు చేయాలని ఎస్పీకి ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం.



వర్చువల్ సమావేశంలో సీఎస్ నీరబ్‌కుమార్

# అమరావతి డ్రోన్ సమ్మిట్-2024 కోసం విస్తృత ఏర్పాట్లు

**విజయవాడ అక్టోబరు 19 ప్రభాతవార్త ప్రతినిధి:** ఈ నెల 22,23 తేదీల్లో మంగళగిరి సీకే కన్వెన్షన్‌లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్న అమరావతి డ్రోన్ సమ్మిట్ 2024 విజయవంతానికి విస్తృతమైన ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వం ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఈమేరకు డ్రోన్ సమ్మిట్ ఏర్పాట్లపై శుక్రవారం రాష్ట్ర సచివాలయం నుండి వివిధ శాఖల కార్యదర్శులు, ఎన్టీఆర్, కృష్ణా ,గుంటూరు జిలాల్లల కలెక్టర్లు, ఎస్పీలు, జేసీలు, విజయవాడ నగర పోలీస్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా కేంద్ర పౌర విమానయాన శాఖ సహకారంతో డ్రోన్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా కాన్ఫరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ సమన్వయంతో ఆంధ్రప్రదేశ్ డ్రోన్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో తొలిసారిగా పెద్ద ఎత్తున డ్రోన్ సమ్మిట్‌ను నిర్వహించడం జరుగుతోందని అన్నారు. కావున ఈ రెండు రోజుల డ్రోన్ సమ్మిట్‌ను పూర్తిగా విజయవంతం చేసేందుకు వివిధ శాఖల కార్యదర్శులు వెంటనే సదస్సు ప్రాంతాన్ని పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సదస్సుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన 400 మంది వరకు వక్తలు ,ప్రతినిదులు, పాల్గొంటారన్నారు.

# తిరుమల సమాచారం

## నవంబర్ 4నుండి కార్తీకమాస ప్రత్యేక అభిషేకాలు

### - కపిలేశ్వరస్వామి ఆలయం ముస్తాబు



**తిరుమల,అక్టోబర్ 19ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్ర కార్తీకమాసం సందర్భంగా తిరుపతి కపిలేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించనున్నారు. నవంబర్ 4వతేదీ నుండి కార్తీకమాసం సోమవారాలు ప్రారంభమవుతున్నాయి. నవంబర్ 4,11,18,25తేదీలు కార్తీకమాస సోమవారాలు కావడంతో తెల్లవారుజామున 2గంటలకు సుప్రబాతంతో స్వామివారిని మేల్కొలిపి అభిషేకం నిర్వహిస్తారు. ఉదయం 5గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు ,సాయంత్రం 4.30గంటల నుండి రాత్రి 9గంటల వరకు భక్తులకు దర్శనం కల్పిస్తారు. మధ్యాహ్నం2.30గంటల నుండి సాయంత్రం 4.30గంటల వరకు అభిషేకం, సహస్రనామార్చన నిర్వహించనున్నారు. డిసెంబర్ 1న మధ్యాహ్నం 12గంటల నుండి 1గంట వరకు చండికేశ్వరస్వామికి అభిషేకం, త్రిశూల స్నానం జరుగుతుంది. సాయంత్రం 6గంటలకు లక్షదీపారాధన, పంచమూర్తులు విఘ్నేశ్వరస్వామి, వల్లీదేవసేనసమేత సుబ్రమణ్యస్వామి, కపిలేశ్వరస్వామి, కామాక్షిఅమ్మవారు, చండికేశ్వరస్వామికి ఆరాధన నిర్వహిస్తారు. ఆ తరువాత పంచమూర్తులను పురవీధుల్లో ఊరేగిస్తారు. కార్తీకమాసంలో కపిలేశ్వరస్వామిని ఆవు పాలతో అభిషేకించి,జాజిపూలతో అర్పించినట్లయితే శివస్థానాన్ని పొందుతారని పురాణప్రశస్తి.

## శ్రీవారి దర్శనంతో మనసు సంతోషం

### - సఫారీ కర్మచారీస్ కమిషన్ చైర్మన్ వెంకటేశన్



**తిరుమల,అక్టోబర్ 19ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనంతో మనసు ఎంతో ఆనందంగా ఉందని, అందరికీ మంచి జరగాలని స్వామివారిని వేడుకున్నట్లు జాతీయ సఫారీస్‌కరమచారీస్ కమిషన్ ఛైర్మన్ వెంకటేశన్ హోనార్బుల్‌తెలిపారు. శనివారం ఉదయం ఆయన రుమలకు వచ్చి విఐపి బ్రేక్‌లో స్వామివారి దర్శనం చేసుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని నాశనం చేశారు!

## - వైఎస్సార్సీని తీవ్రంగా విమర్శించిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్



**విజయనగరం, అక్టోబరు 19 ప్రభాతవార్త ప్రతినిధి** ఐదేళ్ళ వైసీపీ పాలన రాష్ట్ర గ్రామీణ వ్యవస్థను సర్వ నాశనం చేసిందని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆరోపించారు. వైసీపీ పాలనలో గ్రామాల్లోని తాగునీటి సరఫరా, పారిశుద్ధ్య వ్యవస్థ నిర్వీర్యమైందని విమర్శించారు. జిల్లాలోని గుర్ల మండలం గుర్ల గ్రామంలో ప్రబలిన డయేరియా విషయంలో వైసీపీ నాయకులు చేస్తున్న విమర్శలు, ఆరోపణలపై ఆయన తీవ్రంగా స్పందించారు. ఈమేరకు శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గుర్ల గ్రామంలో డయేరియా గురించి ప్రతిపక్ష పార్టీలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని విమర్శించారు. పదే పదే అవాస్తవాలు చెబుతూ అబద్ధాని ్న నిజమని నమ్మించే ప్రయత్నం చేస్తున్నారని ఆక్షేపించారు. గుర్లలో ప్రబలిన డయేరియాను అరికట్టేందుకు ప్రభుత్వం చేపట్టిన చర్యలను మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఈ సందర్భంగా వివరించారు. గ్రామంలో డయేరియా వ్యాధిని గుర్తించగానే ప్రభుత్వం అప్రమత్తమై నియంత్రించే దిశగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుందని ఆయన స్పష్టం చేశారు. సంబంధిత అధికారులందర్నీ గ్రామానికి పంపి వ్యాధి ప్రబలడానికి కారణాలను తెలుసుకున్నామన్నారు. ప్రత్యేక పారిశుద్ధ్య కార ్యక్రమాలు చేపట్టడంతో పాటు చీపురుపల్లి నుంచి టా ్యంకర్ల ద్వారా తాగునీటిని తెప్పించి సరఫరా చేశామన్నారు. 201 మందిలో డయేరియా లక్షణాలు కనిపించిన వెంటనే చికిత్స అందించామని, ప్రస్తుతం నలభై మంది మాత్రమే స్వల్ప లక్షణాలతో చికిత్స పొందుతున్నారని ఆయన వివరించారు. వీరిని కూడా ఆదివారం సాయంత్రం లోపు డిశ్చార్జ్ చేస్తామన్నారు. తాగునీటి పథకం నీటిని పరీక్ష చేయించామని, ఆ నీటిలో ఎలాంటి వ్యాధి కారకాలు లేవని నిర్ధా రణ అయిందన్నారు. గ్రామంలో భూగర్భ జలాలు కలుషితం కావడం వల్లనే వా ్యధి వ్యాప్తి చెందినట్లుగా ప్రాథమికంగా గుర్తించామని ఆయన చెప్పారు. గ్రామంలోని 277 బోర్ల నీటి వాడకాన్ని నిలిపివేశామని, కొన్ని బోర్లకు విద్యుత్ సరఫరా కూడా నిలిపివేశామని స్పష్టం చేశారు. సుమారు 27 బోర్లలో నీరు కలుషితం అయినట్లు గుర్తించి వాటిని సూపర్ క్లోరినేషన్ చేశామని తెలిపారు. గుర్ల గ్రామంలో సంభవించిన మరణాలకు కేవలం డయేరియానే కారణం కాదని, ఇతరత్రా వ్యాధులతో జరిగినవేనని ఆయన స్పష్టం చేశారు. మొత్తం ఎనిమిది మంది మరణించారని, అయితే వీరిలో కేవలం ఒక్కరు మాత్రమే డయేరియాతో మరణించారని, మిగిలిన ఏడుగురు ఇతర అనారోగ ్య కారణాల వలన మృతి చెందారని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ విస్పష్టంగా పేర్కొన్నారు. జలజీవన్ మిషన్ కింద కేంద్ర ప్రభుత్వం పధ్నాలుగు వేల కోట్లు మంజూరు చేస్తే గత ప్రభుత్వం దీనిలో కేవలం మూడు వేల కోట్లు మాత్రమే ఖర్చు చేసిందని విమర్శించారు. చెత్త పన్ను వేసి కూడా రాష్ట్రవ్యాప్తంగా సుమారు ఎనభై వేల టన్నుల చెత్తను పేర్చారని, దీని వలన వ్యాధులు ప్రబలుతున్నాయని ఆయన అన్నారు.

# డిఎంహెచ్ఓ కార్యాలయంపై విజిలెన్స్ పంజా

## - 2019 నుండి 2024 వరకు నియమించిన ఉద్యోగాలపై విచారణ

## - రికార్డులు సీజ్ చేసి పట్టుకెళ్లిన విజిలెన్స్ అధికారులు

**చిత్తూరు, అక్టోబర్ 19 ప్రభాతవార్త:** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంపై విజిలెన్స్ అధికారులు పంజా విసిరారు. గత ప్రభుత్వ హయాంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉద్యోగ నియామ కాలపై విజిలెన్స్ విచారణ ముమ్మరం చేసింది. జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో జరిగిన ఉద్యోగ అక్రమాలపై విజిలెన్స్ విచారణ ప్రారంభం కావడంతో అప్పట్లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో కీలకమైన ప్రదేశాల్లో విధులు నిర్వర్తించిన అధికారులు, సిబ్బందికి ఈ వ్యవహారం మెడకు చుట్టుకోనుంది. గత ప్రభుత్వ హయాంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో చేపట్టిన ఉద్యోగ నియామకాలపై విచారించి నివేదిక ఇవ్వాలని ఇటీవల ప్రభుత్వం విజిలెన్స్ అధికారులను ఆదేశించిన విషయం విదితమే. ఈ మేరకు విజిలెన్స్ అధికారులు రంగంలోకి దిగారు. 2019 నుండి 2024 సంవత్సరం వరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో సుమారు 600 ఉద్యోగాలు మేరకు అధికారులు ఇచ్చారు. అప్పట్లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా విధులు నిర్వర్తించిన ఓ అధికారి అక్రమంగా ఉద్యోగాలు ఇవ్వడానికి నిరాకరిస్తే ఆయనను సెలవుపై వెళ్ళాలని ఒత్తిడి తీసకువచ్చి తమకు అనుకూలంగా వున్న అధికారికి డిఎంహెచ్ఓ కుర్చీలో కూర్చొబెట్టి అనర్హులైన వారికి ఉద్యోగాలు ఇప్పించినట్లు అప్పట్లోనే ఆరోపణలు తీవ్రంగా వుండేవి. జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో ముఖ్యంగా స్టాఫ్ నర్సుల నియామకాలకు సంబంధించి ఎలాంటి రోస్టర్ పాటించకుండా, మార్కులతో నిమిత్తం లేకుండా, ఎలాంటి ఇంటర్వ్యూలు నిర్వహించకుండా పోస్టింగ్‌లు ఇవ్వడం అప్ప ట్లోనే దూమారం లేపింది. ఇదే తరహాలో పారా మెడికల్, ల్యాబ్ టెక్నిషియన్లు, ఆఫీసు సబార్డినేట్ల నియామకాల్లో సైతం భారీగా అక్రమాలు జరిగాయని అప్పట్లోనే వార్తలు వచ్చాయి. ఈ వ్యవహారంపై అప్పట్లోనే విచారణ నిర్వహించి తప్పులు చేసిన వారిపై చర్యలు తీసుకుని అర్హులకు ఉద్యోగాలు ఇచ్చివుంటే బాగుండేది. అయితే అప్పట్లో విధులు నిర్వర్తించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పోస్టింగ్స్ విషయంలో అన్ని తానై వ్యవహరించారు. అలాగే జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో అప్పట్లో ఏఓగా విధులు నిర్వర్తించిన అధికారి, అప్పట్లో డిసిహెచ్ఎస్‌గా విధులు నిర్వర్తించిన డాక్టర్‌తో పాటు అప్పట్లో డిఎంహెచ్ఓగా విధులు నిర్వర్తించిన అధికారికు విజిలెన్స్ అధికారులు విచారణకు హాజరు కావాలని నోటీసులు జారీ చేశారు. ఈ మేరకు ఉద్యోగుల నియామక కుంభకోణంలో విజిలెన్స్ అధికారులు విచారణ ముమ్మరం చేశారు.

# వైఎస్సార్సీలో మళ్లీ సీనియర్లకే జిల్లాలను రాసిచ్చిన జగన్

## - ఓటమికి బాధ్యులను చేయకుండా వారికే పెత్తనం..

**ఒంగోలు, ప్రభాతవార్త** వైఎస్సార్‌సీపీలో పరిస్థితులను చక్కబెట్టాలని జగన్ అనుకుంటున్నారు. ప్రతిపక్ష పార్టీగా పూర్తి స్థాయిలో వెళ్లేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇందులో భాగంగా జిల్లా అధ్యక్షులను నియమించారు. చాలా చోట్ల సీనియర్లకు అవకాశం కల్పించారు. తాజాగా ఆరుగురు సీనియర్ నేతలకు ఆ బాధ్యతలు ఇచ్చారు. వారు కొత్తవారు కాదు. గత ఎన్నికల్లో కీలకంగా వ్యవహారించిన వారే. వాళ్ళ వల్ల జిల్లాలో ఘోరంగా ఓటములు తెచ్చిపెట్టిన వాళ్లే. జిల్లాలు మార్చిన మళ్లీ వారికే బాధ్యతలు ఇవ్వడంతో వైసీపీ కేడర్‌లో నమ్మకం ఏర్పడటం లేదు. ఆంధ్రప్రదేశ్ నుండి ఏడుగా విభజించి ఏడుగురు కోఆర్డినేటర్లకు జగన్ బాధ్యతలు ఇచ్చారు. ఉమ్మడి అనంతపురం, నెల్లూరు జిల్లాలకు పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, ఉమ్మడి ప్రకాశం జిల్లాకు కారుమూరి నాగేశ్వరరావు, ఉమ్మడి కడప, కర్నూలు జిల్లాలకు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఉమ్మడి చిత్తూరు, గుంటూరు జిల్లాలకు వైవీ సుబ్బారెడ్డి, ఉమ్మడి కృష్ణఆళ్ల ఆయోధ్యరామిరెడ్డి, ఉభయగోదావరి జిల్లాలు బొత్స సత్యనారాయణ, విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం కోఆర్డినేటర్‌గా విజయసాయిరెడ్డిని నియమించింది. వైసీపీ పార్టీ తాజా నియామకాలు పార్టీ వ్యవస్థలో కీలకమార్పులు స్థానికంగా సమన్వయం పెంపొందించడానికి తీసుకున్న ప్రాధాన్యతను సూచిస్తున్నాయి. ఇన్‌ఛార్జీల జాబితా ప్రకటన తరువాత పార్టీని పాతళలోకంలోకి నెట్టింది వీరే. అయినా మళ్లీ వీళ్ళకే ఎందుకు ఛాన్స్ ఇచ్చారన్న ప్రశ్నలు కేడర్ నుంచి వస్తున్నారు. పెద్దిరెడ్డి, ఆయన కుమారుడు మిథున్‌రెడ్డి గత ఎన్నికల్లో బాధ్యతలు తీసుకున్న జిల్లాల్లో వైసీపీ తుడిసి పెట్టుకుపోయింది. చిత్తూరు, అనంతపురం జిల్లాల ఇన్‌ఛార్జిగా ఉన్న పెద్దిరెడ్డి రెండు సీట్లలో మాత్రమే పార్టీని గెలిపించగలిగారు. అందులో ఆయన ఒకటి. ఒయన సోదరుడు మరొకటి గెలిచారు. మిథున్‌రెడ్డి రెండు ఉభయగోదావరి జిల్లాలకు ఇన్‌ఛార్జిగా వ్యవహారించారు. కాని ఒక్కటి గెలవలేదు. ఉత్తరాంధ్రకు వైవీ సుబ్బారెడ్డి, బొత్స సత్యనారాయణలు ఇన్‌ఛార్జీలుగా నియమించారు. రెండు ఎస్టీ రిజర్వ్‌డ్ నియోజకవర్గాలు తప్ప దిగ్గజాలు కూడా గెలవలేదు. అంటే ఇప్పుడు జిల్లాలో బాధ్యతలు తీసుకున్నవారంతా గత ఎన్నికల ఫలితాలకు బాధ్యత వహించాల్సిన వారే. కానీ అందరికి మళ్లీ పెత్తనం వచ్చింది. పార్టీ కేడర్‌లోనే కాదు.. బయట కూడా అన్ని ఒక వర్గానికే అన్న చర్చ జరుగుతుంది. మొత్తం ఏడుగురు ఇన్‌ఛార్జీల్లో ఐదుగురు ఒకే సామాజిక వర్గానికి చెందిన వారు. ఒక బొత్స సత్యనారాయణ, కారుమూరి నాగేశ్వరరావు ఇతర వర్గాలకు చెందిన వారు. ఇప్పుడు పార్టీలో కూడా జిల్లాల అధ్యక్షులుగా ఇతర వర్గాలను నియమించినా కోఆర్డినేటర్లుగా ఒకే వర్గం వారిని పెట్టడంతో ఇక వారిదే పెత్తనం అవుతుందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. అయితే జగన్ మాత్రం వారిపైనే నమ్మకం పెట్టుకున్నారు. సమర్థత, శక్తివంతమైన మేనేజ్‌మెంట్, విభిన్న జిల్లాల్లో వివిధ సామాజిక రాజకీయ సమీకరణలు ఉంటాయి. పార్టీ ముందుకు తీసుకెళ్లే నేతలుగా ఈ కోఆర్డినేటర్లకు బాధ్యత ఇవ్వడం ద్వారా వైసీపీ ఎన్నికల సమరంలో మరింత సమర్థవంతంగా పోరాడ గలదు అని జగన్ నమ్మకం. స్థానిక అభ్యర్థుల ఎంపిక, ప్రచారం ప్రజలకు చేరువగా ఉండే విధానాలపై దృష్టి పెట్టడం అంశాలను పర్యవేక్షిస్తారు. గతంలో కూడా వీరే పర్యవేక్షించారు.



# డయేరియా మరణాలు ముమ్మాటికీ ప్రభుత్వ వైఫల్యమే

## - మాజీ మంత్రి సీదిరి అప్పల రాజు

**గుర్ల (విజయనగరం జిల్లా) అక్టోబర్ 19 ప్రభాతవార్త :** గుర్ల గ్రామంలో డయేరియా వ్యాధి మరణాలు ముమ్మూటికీ ప్రభుత్వ వైఫల్యమేనని మాజీ మంత్రి సిదిరి అప్పలరాజు, జిల్లా పరిషత్ చైర్మన్ చిన్న శ్రీను ఆరోపించారు. గుర్ల గ్రామంలో గత వారం రోజులుగా వ్యాధి ప్రబలి వరస మరణాలు సంభవిస్తున్న నేపథ్యంలో వారు శనివారం గ్రామంలో వైద్య శిబిరాన్ని సందర్శించి బాధితులకు అందుతున్న వైద్య సదుపాయాలు గురించి రోగులతో, వైద్యాధికారులతో మాట్లాడి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ రోగులకు అందుతున్న వైద్య సదుపాయాలు తమకు దిగ్భ్రాంతి కలిగించేలా ఉన్నాయన్నారు. రోగులకు బెడ్లు లేకుండా బెంచీలపై వైద్యం అందించడం చూసి నివ్వెరపోయామన్నారు. గ్రామంలో డయేరియాతో 11 మంది మరణించడం తమకెంతో బాధ కలిగించిందన్నారు. ఇలాంటి విషమ పరిస్థితి ఉన్నప్పుడు ఐటి శాఖ మంత్రి నారా లోకేష్, ఆరోగ్యశాఖ మంత్రి, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కనీసం ఇక్కడ ఏం జరుగుతోందో చూసిన పాపాన పోలేదని దుయ్యబట్టారు. ప్రభుత్వానికి మద ్యం, ఇసుక పాలసీపై ఉన్న శ్రద్ధ ప్రజారోగ్యంపై లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నేతలు శీర అప్పలనాయుడు, పొట్నూరు సన్యాసినాయుడు, బెల్లాన బంగారునాయుడు, తోట తిరుపతిరావు, బొల్లమని, జమ్ము స్వామినాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఏ గ్రామంలో చూసినరైతుల ముఖాల్లో విషాదఛాయలతో కాలం గడుపుతుంటారు. ఇలాంటి పరిస్థితి ప్రతి సంవత్సరం ఎదుర్కొంటూనే ఉంటారు. ముఖ్యంగా చింతూరు, కూనవరం దాదాపుగా నీటమునిగిపోతుంది. ఇక ధవళేశ్వరం బ్యారేజీకి వరద నీరు ముంచెత్తుతుంది. ధవళేశ్వరం నుంచిసుమారు 12 నుంచి 15లక్షల క్యూసెక్కుల నీరు ప్రవహిస్తుంది. బ్యారేజీ గేట్లు ఎత్తివేయడంతో ఆ నీరు తూర్పు గోదావరి జిల్లాలోని పలు ప్రాంతాలను ముంచెత్తుతూ సముద్రంలో కలుస్తుంటుంది. ఈ నీటిని సంరక్షించుకునే మార్గం లేకపోవడంతో వరదనీరు వృథాగా సముద్రంలో కలుస్తుంది. ఈ పరిస్థితివల్ల ముఖ్యంగా కోనసీమ ప్రాంతంలోని లంక గ్రామాలు నీట మునుగుతూ ఉంటాయి. లక్షలాది మంది నిరాశ్రయులు కావడం ప్రతి ఏటా కనిపిస్తుంది. ముఖ్యంగా పౌర్ణమి సమయంలో వరదలు, తుఫానులు వచ్చినప్పుడు తీరప్రాంతాల పరిస్థితి మరింతదారుణంగా ఉంటుంది. సముద్రం పౌర్ణమి రోజున ముందుకురావడంతో బయట నుంచి వస్తున్న వరదనీటిని లోనికి తీసుకోవడానికి వ్యతిరేకిస్తుంది. దీనితో ఎగువ నుంచి వస్తున్న వరదనీరు సముద్రంలోకి వెళ్లడానికి అవకాశం లేకపోవడంతో లంక గ్రామాలను ముంచెత్తుతుంది. ఈప్రభావం చెరువు గట్లపై పడటంతో అవిదెబ్బతిని గ్రామాలనుముంచెత్తుతుంది. లక్షలాది మందిని పునరావాస కేంద్రాలకు తరలించి వారికినీరు, ఆహారం అందించడం జరుగుతుంది. తీరప్రాంత గ్రామాల్లో సహాయక చర్యలు చేపట్టడానికి సంవత్సరంలో రెండు మూడు నెలలురెవెన్యూయంత్రాంగం ప్రత్యేక విధుల్లో కొనసాగాల్సి వస్తుంది. ఈ సమయంలో ఇతర అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాలు కొనసాగించే అవకాశంకలగడంలేదు. ఈప్రాంత ప్రజలు దైనందిన జీవితాన్ని కొనసాగించలేకపోవడంతో ఉపాధికోల్పోతున్నారు. రాష్ట్రానికి తరచూ కలిగే ఈ ముప్పులనుంచి సంరక్షించేందుకు శాశ్వత పథకాలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది.

# ఆంధ్రాకు తుఫాను, వరదల ముప్పు

**మురళీధర్ శ్రీవాస్తవ**

ఆంధ్రప్రదేశ్‌కు తరచూ వరదలు, తుఫాన్ ముప్పు ఉండటంతో అనేక సమస్యలు ఏర్పడుతున్నాయి. వాస్తవానికి ఆంధ్రప్రదేశ్‌కు ప్రకృతిపరంగా ఏర్పడ్డ జలవనరులు ఒక వరంగా భావించవచ్చు. అయితే ప్రయోజనాలతో పాటు వీటి వల్ల ముప్పు కూడా పొంచి ఉండటంతో ప్రజలు, రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రతి సంవత్సరం కనీసం రెండు మూడు సార్లు బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడటం వల్ల భారీ వర్షాలు, వరదలు వస్తున్నాయి. దీనికి తోడు తెలంగాణ, మహారాష్ట్ర, కర్ణాటక వంటి ఎగువ రాష్ట్రాల్లో అధిక వర్షాలు కురిస్తే ఆ ప్రభావం కూడా ఆంధ్రప్రదేశ్‌పై చూపుతోంది. ఒకపక్క వరదలు, మరోపక్క తుఫానులు ఆంధ్రరాష్ట్రాన్ని తరచూ అతలాకుతలం చేస్తున్నాయి. దీనికి తోడు పోలవరం సకాలంలో పూర్తి కాకపోవడం, కాఫర్ డ్యామ్‌లో లోపాలు కూడా ప్రజలకు శాపాలుగా మారాయి. అదేవిధంగా నదీపరివాహక ప్రాంతాలు, చెరువు శిఖం భూములు కబ్జాకు గురికావడంతో పరవళ్లు తొక్కుతూ వస్తున్న వరదనీరు కాలనీలను, గ్రామాలను ముంచెత్తుతున్నాయి. ప్రకృతిపరంగా వస్తున్న వైపరీత్యాల వల్ల ఒకపక్క సమస్యలు ఎదుర్కొంటూ ఉంటే మానవతప్పిదాలు ఇబ్బందులను మరింత జటిలం చేస్తున్నాయి. రాష్ట్రంలో విస్తారమైన సముద్ర తీరం, జీవనదులు, వాటికి చెందిన ఉపనదులు, అటవీప్రాంతం, పర్వతశ్రేణులు వంటివి రాష్ట్రంలో ఎక్కువగా ఉన్నాయి. వీటికి తోడు ప్రకృతివైపరీత్యాలు కూడా వెంటాడుతున్నాయి. వెయ్యి కిలోమీటర్లకు పైగా సముద్రతీరంతో పాటు కృష్ణా, గోదావరి, పెన్నా, వంశధార, తుంగభద్ర, నాగావళి, కుందూ, స్వర్ణముఖి, హంద్రి, చిత్రావతి, శబరి, చంపావతి, పాపాగ్ని, శారదా, పెన్‌గంగా, దిండి, ఝంజావతి, ప్రాణహిత, సీలేరు వంటి నదులు రాష్ట్రం మీదుగా ప్రవహిస్తున్నాయి. వీటిలో ప్రధానంగా, గోదావరి, కృష్ణానదులకు ఉపనదులు కూడా ఉన్నాయి. ఇవి వివిధ జిల్లాల మీదుగా ప్రవహిస్తుంటాయి. దీనికి తోడు నెల్లూరు జిల్లా నుంచి ప్రకాశం, గుంటూరు, కృష్ణా, ఉభయగోదావరి, విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం వరకు సుమారు వెయ్యి కిలోమీటర్లకుపైగా బంగాళాఖాతం సముద్ర తీరంఉంది. దేశం మొత్తంమీద పరిశీలిస్తే ఆంధ్రప్రదేశ్‌లోనే ఎక్కువగా తుఫానులు, వరదలు వస్తుంటాయి. నెల్లూరు జిల్లాలో అయితే రుతుపవనాల కంటే తుఫానుల వల్ల వచ్చే వర్షాలపై ఆధారపడి పంటలు సాగుచేస్తారు. రాష్ట్రంలో రాయలసీమలోని నాలుగు జిల్లాలు మినహా మిగిలిన అన్ని జిల్లాలకు సముద్రతీరం ఉంది. బంగాళాఖాతంలో తరచూ వాతావరణ మార్పులతో అల్పపీడనం ఏర్పడటం, అది వాయుగుండంగా తీవ్రతరం కావడం సర్వసాధారణంగా



మారింది. తుఫానులు వచ్చినప్పుడు తీరప్రాంత గ్రామాల్లో అతి భారీ వర్షాలు కురుస్తాయి. ఈ వర్షాలు కొన్ని సందర్భాల్లో వారం నుంచి పదిరోజుల పాటు నిరవధికంగా కురుస్తాయి. ఈ సమయంలో సాధారణ జనజీవనం స్తంభించిపోతుంది. పంటలు నీటమునిగి భారీ నష్టం కలుగుతుంది. రోడ్లు దెబ్బతింటాయి. వాటిని మరమ్మత్తు చేసేలోగా మళ్లీ తుఫాను వచ్చి రోడ్లు గుంతలమయంగా మారుతూ ఉంటుంది. ముఖ్యంగా హుదూద్ వంటి తుఫానులు ఉత్తర ఆంధ్ర ప్రాంతాన్ని అస్తవ్యస్తం చేస్తున్నాయి. ఉభయగోదావరి, ప్రకాశం, నెల్లూరు జిల్లాకు తుఫానుల బెడద అధికంగా ఉంటోంది. లక్షలాది ఎకరాల్లో పంట దెబ్బతింటోంది. ముఖ్యంగా నెల్లూరు, ఉభయగోదావరి జిల్లాల తీర ప్రాంతంలో చేపలు, రొయ్యల చెరువులు ఉన్నాయి. భారీ వర్షాల వల్ల ఆక్వా రైతులు నష్టపోతున్నారు. ప్రతి సంవత్సరం ఏదో ఒక ఉపద్రవం ఆక్వా రైతాంగాన్ని దెబ్బతీస్తోంది. ఈ సంవత్సరంలో జూలై నెలలో భారీగా వరదలు రాష్ట్రాన్ని చుట్టుముట్టాయి. ముఖ్యంగా కృష్ణాజిల్లాలో అధిక ప్రభావం చూపించాయి. విజయవాడ నగరం వరదల తాకిడికి చిగురుటాకులా విలవిల్లాడింది. చాలా కాలనీల్లో మొదటి అంతస్తు వరకు వరద నీరు చేరింది. బుడమేరు వాగుకు ఆకస్మికంగా వచ్చిన వరదలతో ప్రజలు తమను తాము రక్షించుకునే పరిస్థితి లేకుండా పోయింది. అధికార యంత్రాగం, ప్రజా ప్రతినిధులు క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించి ప్రజలను ఆదుకున్నారు. ముఖ్యంగా రాష్ట్రముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వరద తాకిడి ప్రాంతాల్లోనే మకాంవేసి వరదబాధితులను ఆదుకున్నారు. ఎన్‌డిఆర్‌ఎఫ్, ఎస్‌డిఆర్ ఎఫ్ బలగాలు రంగంలో దిగి సహాయక చర్యలు చేపట్టాయి. ఇక తరచూ కృష్ణా, గోదావరి నదులకు వరదలు వస్తున్నాయి. గోదావరి నది పొంగినప్పుడు ఖమ్మం జిల్లాను ఆనుకొని ఉన్న ఆంధ్రా ప్రాంతం వరదల బారిన పడుతోంది. ముఖ్యంగా భారీ వరదలతో గోదావరి నది ఉగ్రరూపం దాల్చినప్పుడు కూనవరం-వి. ఆర్.పురం మధ్య ఉన్న గోదావరి-శబరి సంగమం వద్ద శబరి నది, శబరినదికి ఉప నదులైన అనేక వాగులు, నదుల్లోకి వరదనీరు ఎగబాకుతుంది. దాని కారణంగా ముంపు మండలాల్లోని దాదాపు 30 గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకుంటూ ఉంటాయి. రహదారుల మీదుగా వరద నీరు ప్రవహించడంతో బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోతుంటాయి. ఆటోలు, బస్సులు, ఇతర వాహనాలు, బండ్లు తిరిగే రోడ్లపై పడవలు తిరుగుతుంటాయి. కమ్ముకుంటున్న కారుమబ్బులు, పెరుగుతున్న గోదావరి వరద పరిస్థితి ప్రజలకు కంటిమీద కునుకులేకుండా చేస్తుంది. నాట్లేసిన వరి పొలాలు నీటమునిగిపోతాయి. నారు కుళ్లిపోయే పరిస్థితి దాపురించింది. దాంతో ఏగ్రామంలో చూసిన రైతుల ముఖాల్లో విషాదఛాయలతో కాలం గడుపుతుంటారు. ఇలాంటి పరిస్థితి ప్రతి సంవత్సరం ఎదుర్కొంటూనే ఉంటారు. ముఖ్యంగా చింతూరు, కూనవరం దాదాపుగా నీటమునిగిపోతుంది. ఇక ధవళేశ్వరం బ్యారేజీకి వరద నీరు ముంచెత్తుతుంది. ధవళేశ్వరం నుంచి సుమారు 12 నుంచి 15 లక్షల క్యూసెక్కుల నీరు ప్రవహిస్తుంది. బ్యారేజీ గేట్లు ఎత్తి వేయడంతో ఆనీరుతూర్పు గోదావరి జిల్లాలోని పలు ప్రాంతాలను ముంచెత్తుతూ సముద్రంలో కలుస్తుంటుంది. ఈ నీటిని సంరక్షించుకునే మార్గం లేకపోవడంతో వరద నీరు వృథాగా సముద్రంలో కలుస్తుంది. ఈ పరిస్థితివల్ల ముఖ్యంగా కోనసీమ ప్రాంతంలోని లంక గ్రామాలు నీట మునుగుతూ ఉంటాయి. లక్షలాది మంది నిరాశ్రయులు కావడం ప్రతి ఏటా కనిపిస్తుంది. ముఖ్యంగా పౌర్ణమి సమయంలో వరదలు, తుఫానులు వచ్చినప్పుడు తీరప్రాంతాల పరిస్థితి మరింత దారుణంగా ఉంటుంది. సముద్రం పౌర్ణమి రోజున ముందుకు రావడంతో బయట నుంచి వస్తున్న వరద నీటిని లోనికి తీసుకోవడానికి వ్యతిరేకిస్తుంది. దీనితో ఎగువ నుంచి వస్తున్న వరద నీరు సముద్రంలోకి వెళ్లడానికి అవకాశం లేకపోవడంతో లంక గ్రామాలను ముంచెత్తుతుంది. ఈ ప్రభావం చెరువు గట్లపై పడటంతో అవి దెబ్బతింటాయి. గండ్లు పడటంతో చెరువుల్లోని నీరు గ్రామాలను ముంచెత్తుతంది. లక్షలాది మందిని పునరావాస కేంద్రాలకు తరలించి వారికి నీరు, ఆహారం అందిండం జరుగుతుంది. తీరప్రాంత గ్రామాల్లో సహాయక చర్యలు చేపట్టడానికి సంవత్సరంలో రెండు మూడు నెలలురెవెన్యూ యంత్రాంగం ప్రత్యేక విధుల్లో కొనసాగాల్సి వస్తుంది. ఈ సమయంలో ఇతర అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాలు కొనసాగించే అవకాశం కలగడం లేదు. ఈ ప్రాంత ప్రజలు దైనందిన జీవితాన్ని కొనసాగించలేకపోవడంతో ఉపాధికోల్పోతున్నారు. రాష్ట్రానికి తరచూ కలిగే ఈ ముప్పుల నుంచి సంరక్షించేందుకు శాశ్వత పథకాలు ఏర్పాటుచేయాల్సిన అవసరం ఉంది. ●


జమ్ము- కాశ్మీర్

పదేళ్ల తర్వాత జరిగిన ఎన్నికలు కాశ్మీర్‌లో ప్రజాస్వామ్యానికి మళ్లీ ఊపిరులూదాయి. అది కాశ్మీరేనా! అని అందరు ఆశ్చర్యపోయేంత ప్రశాంతంగా ఎన్నికలు కూడా జరిగాయి. గత పదేళ్లలో ఆర్టికల్ 370 రద్దు, తర్వాత కేంద్ర పాలిత ప్రాంతంకావడం జమ్ము-కాశ్మీర్‌లో చాలా మార్పులకు దారితీశాయి. రాజకీయ సమీకరణాలుకూడా మారాయి. ప్రాంతీయ పార్టీలను పక్కనపెట్టి బిజెపి అధికారంలోకి వస్తుందనే అంతా భావించారు. అయితే అందరి అంచనాలను తలకిందులు చేస్తూ నేషనల్ కాన్ఫరెన్స్ (ఎన్‌సి)అధికారంలోకి వచ్చింది. ఎన్‌సికిగాని, ఆపార్టీ అధినేతలైన ఫరూక్ అబ్దుల్లా, ఒమర్ అబ్దుల్లాకు అధికారం కొత్తకాకపోయినా, ఈ ఎన్నికల ద్వారా వచ్చిన అధికారం మాత్రం కొత్తదే, నిజంగా కత్తిమీద సాము వంటిదే. అసలే కేంద్రపాలిత ప్రాంతం. ఢిల్లీ తరహాలో అధికారం చెలాయించడానికేమీ ఉండదు. అన్నిటికీ కేంద్రంపై ఆధారపడవలసిందే. దానికితోడు గత జులైలో జెకె లెఫ్టినెంట్ గవర్నర్‌కు శాంతిభద్రతలకు సంబంధించి విశేషమైన అధికారాలు కట్టబెట్టారు. దానివల్ల జెకె సిఎం పాత్ర మరీ నామమాత్రంగా మిగిలిపోతుంది. అయినా 'సిఎం' హోదాలో లభించే మర్యాదలు, హక్కులకు ఇబ్బంది ఉండదు గనుక కొంత వరకు తృప్తి లభించవచ్చు. రాష్ట్రానికి గతంలో మాదిరిగా పూర్తిస్థాయి అధికారాలు లేకపోవడంతో పోటీ చేయడానికి కూడా ఒమర్ తొలుత ముందుకు రాలేదు. అయితే జెకెకు తిరిగి రాష్ట్ర హోదా సాధించడమే తమ లక్ష్యమని ఎన్నికల ప్రచారంలో ఎన్‌సి పేర్కొనడంతో, అది సిద్ధించాలంటే తాను సిఎం సీటు అధిష్టించాల్సిన అవసరం ఉన్నదని భావించి బరిలోకి దిగారు. దిగినందుకు ఎన్‌సి తిరిగి అధికారంలోకి వచ్చినా, అసలు సమస్యలు ఇప్పుడే మొదలయ్యాయని కూడా చెప్పాలి. గత జూన్‌లో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో బారాముల్లా నుంచి పోటీ చేసి ఓడిపోయిన ఒమర్ కేవలం కొద్దివారాల్లోనే తిరిగి అసెంబ్లీకి పోటీ చేసి ఘన విజయం సాధించడం కూడా ఆశ్చర్యకరమైన పరిణామమే. గతంలో 2009-14 మధ్య అధికార పీఠాన్ని అధిష్టించిన ఒమర్ తన తండ్రి ఫరూక్ అబ్దుల్లా తాతషేక్ అబ్దుల్లా మాదిరే ప్రజాదరణ అధికంగానే

# ఈత మొదలు..

**ఎ.వి.వి ప్రసాద్**

సాధించారు. 28 యేళ్ల వయసులోనే ఎంపిగా ఎన్నికై రికార్డు సృష్టించిన ఒమర్ కేంద్రంలో కూడా మంత్రి పదవి అలంకరించారు. 2009 వరకు అటు ఢిల్లీ, ఇటు కాశ్మీర్ మధ్య తిరిగినా, తొలిసారి సిఎం అయిన తర్వాత నుంచి రాష్ట్రం మీదేదృష్టిని కేంద్రీకరించారు. తొలిసారి కాంగ్రెస్‌తో కలిసి సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఒమర్ అబ్దుల్లా ఈసారి కూడా అదేబాట పట్టవచ్చనుకున్నారు గానీ, కాంగ్రెస్ అధికార చట్రంలోకి రాకుండా బయటే ఉండిపోయింది. అసెంబ్లీలోని మొత్తం90 సీట్లలో ఎన్‌సి కూటమికి 49సీట్లు వచ్చినా, దానిలో కాంగ్రెస్‌కు వచ్చినవి ఆరు మాత్రమే. 42 సీట్లతో ఎన్‌సి అన్నిపార్టీల కంటె ఆధిక్యంలో ఉండగా మరి కొందరు ఇండిపెండెంట్లు



ఒమర్ అబ్దుల్లా

కూడా మద్దతుఇవ్వడంతో తేలికగానే సింహాసనం అధిరోహించింది. మరో ప్రధానమైన ప్రాంతీయ పార్టీ పీపుల్స్ డెమొక్రటిక్ పార్టీ (పిడిపి) ఈసారి చాలా బలహీనపడిందనే చెప్పాలి. కేవలంమూడు సీట్లకే పరిమితమైన పిడిపిలో సీనియర్ నేతలు సైతం పలువురు పరాజితులయ్యారు. పిడిపిఅధ్యక్షురాలు, మాజీ ముఖ్యమంత్రి అయినమెహబూబా ముఫ్తీ కుమార్తె ఇల్తిజాముఫ్తీ కూడా ఓటమి పాలయ్యారు. 2014ఎన్నికల్లో 22.67 శాతం ఉన్న పిడిపి ఓట్లు తాజా ఎన్నికల్లో 8.87 శాతానికి పడిపోయాయి. అదే సమయంలో ఎన్‌సి ఓట్ల శాతం 20నుంచి 23శాతానికి పెరగడం విశేషం. అయితే 29సీట్లు మాత్రమే వచ్చిన బిజెపికి ఓట్ల శాతం మాత్రం ఎన్‌సి కంటె 2 శాతం ఎక్కువగా 25.64శాతం రావడం గమనించవలసినఅంశం. 370 అధికరణం రద్దు కారణంగా మెజారిటీ తప్పక రావచ్చని భావించిన బిజెపికి ఆశాభంగమే అయినా, ఓట్లశాతం గణనీయంగా పెరగడం కొంత ఊరట కలిగించింది. ఈ ఎన్నికల్లో ఒంటరిగా బరిలోకి దిగిన బిజెపి, కూటమిలో ఉన్న కాంగ్రెస్ కంటె మెరుగైన ఫలితాలే సాధించిందని చెప్పాలి. 2014లో ఆ పార్టీకి 25స్థానాలు మాత్రమే ఉండగా, ఇప్పుడు మరో నాలుగు పెరిగాయి. ఓట్లు 2శాతంపైగా పెరిగాయి. ఓట్లశాతం పెరిగినా, అధికారానికి అవసరమైన మెజారిటీ రాకపోవడంతో బిజెపిదూరంగా ఉండిపోయింది. కాంగ్రెస్‌కు 2014లో 12సీట్లు రావడంతో ఈసారి మరో అయిదారైనా ఎక్కువ రావచ్చని భావించింది. కానీ కాశ్మీర్ లోయలో 5సీట్లు, జమ్ముప్రాంతంలోఒక్క సీటు మాత్రమే రావడంతో ఆపార్టీ కూడా అధికారానికి దూరంగానే ఉండిపోయింది. ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ఒక్కస్థానంలో సాధించిన విజయం కూడా గమనింపదగ్గదే. జమ్ములో బిజెపికి అత్యధికంగా 29 సీట్లు వచ్చినా కాశ్మీర్‌లో ఒక్క సీటు కూడా లభించలేదు. అదేవిధంగా ఎన్‌సికి కాశ్మీర్‌లో 41 సీట్లురాగా, జమ్ములో 8సీట్లు మాత్రమే వచ్చాయి. దీనిని బట్టిచూస్తే జమ్ము ప్రాంతంలో బిజెపి గట్టి పట్టుసాధించినట్లుగా కనిపిస్తుంది. ఈ ఫలితాల సారాంశాన్ని పరిశీలిస్తే కాశ్మీర్‌కు రాష్ట్ర హోదా ఎంతఅవసరమో అర్థమవుతుంది. అన్నిపార్టీలప్రచారం ఆ అంశం చుట్టూనే తిరిగింది. బిజెపి కూడా రాష్ట్రహోదా విషయంలో వ్యతిరేకత చెప్పలేదు గనుక త్వరగా ఆ దిశలో చర్యలు తీసుకొంటుందనే భావించాలి. 32 స్థానాలకు పోటీచేసిన కాంగ్రెస్ ఆరుస్థానాలు మాత్రమే గెలిచిందంటే, ఆ పార్టీని ప్రజలు దాదాపు తిరస్కరించినట్లుగానే భావించాలి. గతంలో ఎన్‌సి, పిడిపి మధ్యమాత్రమే గట్టి పోటీకనిపించగా, ఈఎన్నికల్లో ఎన్‌సి, బిజెపి మధ్య ఆ పోటీ కనిపించింది. కాంగ్రెస్, పిడిపి కనుమరుగయ్యే పరిస్థితివచ్చింది. సంచలనాలు సృష్టిస్తానని ప్రకటించి సోదిలోకి కూడా రాకుండాపోయిన గులాంనబీ ఆజాద్‌కుఈ ఎన్నికలు చక్కనిగుణపాఠం నేర్పాయనికూడాచెప్పవచ్చు. ఇప్పుడు భారమంతా ఒమర్ పైనే ఉంది. జెకెకు ఆయనతిరిగి రాష్ట్రహోదా సాధించగలిగితే చరిత్రలో మిగిలిపోతారు. లేకుంటే మరో సిఎం మాత్రమే అనిపించుకుంటారు. చూడాలి. ●

ఉత్తర కొరియా

ఉత్తరకొరియా అధ్యక్షుడు కిమ్ జాంగ్ ఉన్‌కు దక్షిణ కొరియా అన్నా, అమెరికా అన్నా అసలు గిట్టదు. అటు చైనా ఇటు రష్యాతో దోస్తీ చేసేందుకే ఎక్కువ ఇష్టపడుతుంటాడు. ఆధునిక నియంతగా పేరున్న ఈ ఉత్తరకొరియా అధ్యక్షుడు ఏ నిమిషంలో ఏ నిర్ణయం ప్రకటిస్తాడో ఎవ్వరికీ అంతుబట్టదు. అందుకేనేమో కిమ్ ఏంచేస్తుంటాడన్న అంశంపైనే ఎక్కువదేశాలు ఫోకస్ పెడుతుంటాయి. ఈమధ్యకాలంలో పొరుగుననే ఉన్న దక్షిణ కొరియాను తమ శత్రుదేశంగా ప్రకటించాడు. అంతేకాకుండా ఆదేశానికి ఉన్న సరిహద్దు మార్గాలన్నింటినీ మూసివేసాడు. రైలు, రోడ్డు మార్గాలు పూర్తిగా బంద్ అయ్యాయి. నిస్సైనికీకరణ ప్రాంతంలో కూడా ఉత్తరకొరియా ఆధిపత్యాన్నే కొనసాగిస్తామన్నట్లుగా అతడి చర్యలున్నాయి. ఇక భవిష్యత్తులో ఎలాంటి ఒప్పందాలకు తావులేకుండా సరిహద్దులను పూర్తిగా బాంబులతో పేల్చివేసి ధ్వంసంచేసాడు. దీనితో ఇప్పుడు ఆ మార్గాలు పునరుద్ధరించాలన్నా కొన్ని దశాబ్దాలుపడుతుంది. అణ్వాయుధాల తయారీలో అందెవేసిన చేయిగా ఉన్నకిమ్ నిన్నమొన్నటివరకూ అమెరికానే పేల్చేస్తామని, అణుక్షిపణులు ప్రయోగిస్తామని హెచ్చరికలు చేసాడు. ఇప్పుడు తాజాగా దక్షిణ కొరియాపై అణ్వాయుధాలు ప్రయోగిస్తామని కూడా ప్రకటించి శత్రుదేశాల్లో భయం పుట్టించాడు. తమ దేశంపై దాడులకు పూనుకోవాలని చూస్తే అణ్వాయుధాలతో దక్షిణకొరియాను నాశనం చేస్తామని ఏకంగా ప్రతిజ్ఞచేసేసాడు. ఆయన హెచ్చరికలకు అనుగుణంగానే ఇటీవలికాలంలో యురేనియం నిల్వలున్న స్థావరాన్ని సందర్శించి అక్కడి అణ్వాయుధాలు, ఇతర అణుసంపత్తిని పరిశీలించాడని సమాచారం. ఉత్తరకొరియా సార్వభౌమత్వాన్ని దెబ్బతీయాలని చూస్తే దక్షిణకొరియాను అంతం చేసేందుకు అవసరమైన అన్నిశక్తులను వినియోగిస్తామని, వాటిలో అణ్వాయుధాలు కూడా ఉండవచ్చని వెల్లడించాడు. ఈపరిస్థితి అంటూ తలెత్తితే ఇక దక్షిణకొరియా ప్రపంచ చిత్రపటంలో కనిపించడం కష్టమేనని తేల్చేశాడు. ఇటీవలి కాలంలో ఉత్తరకొరియా అణ్వాయుధాల తయారీని పెంచింది. అంతేకాకుండా రష్యాతో తన సంబంధాలను మరింత పటిష్టం చేసుకుంటూ వస్తోంది. అనుకున్నదే తడవుగా రష్యాకు 1500దళాలను

# కయ్యానికి కాలుదువ్వుతున్న కిమ్

**గన్ని మోహన్**

ఉక్రెయిన్‌పై యుద్ధానికి పంపించింది. ఎలాంటి పరిస్థితి ఎదురైనా తనకు రష్యా వెన్నుదన్నుగా ఉంటుందనే కిమ్ ధీమా అని ఈ బంధాలు తెలియజేస్తున్నాయి. గతంలోకూడా రష్యా అధ్యక్షుడు పుతిన్ రెండుపర్యాయాలు ఉత్తరకొరియాలోపర్యటించి రక్షణరంగపరంగా ఒప్పందాలు చేసుకున్నాడు. మరోపక్క చైనాతో కూడా కిమ్‌దోస్తీకి ఆసక్తి చూపిస్తున్నాడు. అమెరికా అంటే మండిపడే దేశాలు కనిపిస్తే చాలు దోస్తీకి ఎగబడుతున్నట్లు ఇటీవలి కిమ్ ధోరణులు స్పష్టం చేస్తున్నాయి. అంతేకాకుండా పొరుగుదేశం దక్షిణ కొరియాను తనదైన చేష్టలతో కవ్విస్తుండటంకూడా జరుగుతోంది. చెత్తనింపిన బెలూన్లను దక్షిణకొరియా గగనతలంలోకి పంపించిన సంఘటనలు పదేపదే



కిమ్‌జాంగ్ ఉన్

జరిగాయి. చెత్తతోనింపిన బెలూన్లను పంపించడం ద్వారా దక్షిణకొరియాలో అనారోగ్యం ప్రబలేటట్లు చర్యలు తీసుకోవడమేనన్నది కిమ్‌లక్ష్యం. అయితే వీటన్నింటినీ చాకచక్యంగా ఎదుర్కొనడం దక్షిణ కొరియాకు అలవాటే. దక్షిణకొరియా తీరంలో మోహరించిన అమెరికా సేనలను పంపించేయాలన్నదే కిమ్ ప్రధాన డిమాండ్. అయితే అందుకు దక్షిణకొరియాకు కూడా సుతరాము ఇష్టంగాలేదు. అదే జరిగితే ఇక కిమ్ ఆగడాలకు అడ్డు అదుపు లేకుండాఉంటుందని ముందే తెలుసుకున్న దక్షిణ కొరియా కిమ్ హెచ్చరికలకు ధీటుగా బదులిచ్చింది. తమవద్ద ఉన్న బాలిస్టిక్ క్షిపణులు కిమ్ దేశం అంతానికి సరిపోతాయని హెచ్చరించింది. రెండు దేశాలు మళ్లీ ఏకం కావాలన్న చిరకాల ఆకాంక్ష ఇక నెరవేరదని కిమ్‌చేష్టలతో స్పష్టం కావడంతో దక్షిణకొరియా కూడా తనదైన శక్తివంతమైనరక్షణ వలయానికి ప్రణాళికలు వేసింది. అభివృద్ధిలో వేగంగా దూసుకుపోతున్న దక్షిణకొరియా వాణిజ్యం ప్రపంచదేశాల్లో అత్యధికంగా ఉంది. పొరుగుదేశం తనను శత్రుదేశంగా పరిగణించడంతో రానున్నముప్పును అధిగమించేందుకు అణు, ఆయుధ సంపత్తిని మరింతగా పెంచుకుంటూ వస్తోంది. హ్యూన్‌మో-5 బాలిస్టిక్ క్షిపణిని తయారుచేసింది. ఇప్పటికే దక్షిణకొరియా దేశ మిలిటరీ భాగస్వామిగా అమెరికా కొనసాగుతోంది. తమకు ఎలాంటి ముప్పుఎదురైనా అమెరికా తమకు కొండంత అండగా నిలుస్తుందని కొరియా పాలకుల ధీమా. రెండుదేశాల మధ్య కొనసాగుతున్న ఈ ఆయుధ కసరత్తులు ఏపరిస్థితులకు దారితీస్తాయోనని సర్వత్రా ఆందోళన పెరిగింది. ఈపరిస్థితులకు మరింత మద్దతు నిచ్చేవిధంగా అమెరికా బి-1బిబాంబర్ యుద్ధవిమానాన్ని కొరియాసాయుధ దళాల దినోత్సవం రోజున ఆదేశ గగనతలంలో విహరించింది. దీనితో ఉ.కొరియా అనుమానాలు మరింతపెరిగాయి. తనదైన వింతచేష్టలతో తరచూ వార్తల్లో నిలిచే కిమ్‌జాంగ్ ఇప్పుడు తన దృష్టినంతా దక్షిణకొరియాపైనే పెట్టినట్లుతెలుస్తోంది. అణ్వాయుధ సంపత్తిని పెంచుకునే దిశగా కసరత్తులుపెరిగాయంటే రెండుదేశాలు విలీనమై ఒకేఒక్కదేశంగా ఆవిర్భవించాలన్నచిరకాలఆకాంక్ష ఇప్పట్లో నెరవేరదని తేలిపోయింది. అసలు ఈ వివాదానికి కారణం కూడా ఈ రీయూనియన్ డిమాండ్ అనిచెప్పాలి. అమెరికాతో అంటకాగుతున్నదని దక్షిణకొరియాతో విలీనం కావడం కిమ్‌కు సుతరాము ఇష్టంలేదు. దీనికితోడు మిత్రపక్షాలుగా ఉన్న దేశాలు కూడా కిమ్‌ను సహజంగానే ఎగదోస్తున్నాయి. ఈపరిస్థితుల్లో మధ్యప్రాచ్యంలోని ఉద్రిక్తతలకు తోడు ఆసియా ఖండంలో కూడా ఉద్రిక్తతలు పెరిగేప్రమాదం పొంచిఉంది. అందుకు కారణం కూడా ప్రధానంగా కిమ్ వ్యవహారశైలి, ఆయన ప్రకటనలేనని నిస్సంకోచంగా చెప్పుకోవచ్చు. మొత్తంగా ఈ పరిస్థితులన్నింటినీ పరికిస్తే ఉత్తర, దక్షిణకొరియాలమధ్య కూడా యుద్ధప్రమాదం పొంచిఉందని చెప్పక తప్పదు. ప్రపంచదేశాలు ఈ రెండుదేశాలపైకఠినతర ఆంక్షలతో దారికి తీసుకురావాల్సిన అనివార్య పరిస్థితులు ఈ సరిహద్దుల్లో అలుముకున్నాయని చెప్పవచ్చు. ●

# అగ్రరాజ్యాల పెత్తనం..యుఎన్‌ఓ పతనం

**వి.వి.రమణ**

సత్తా లేని ఐక్యరాజ్యసమితి, పతనమంచున యుఎన్‌ఓ. కాలం చెల్లిన యుఎన్‌ఓ. ఈ మధ్యకాలంలో జరుగుతున్న పరిణామాలను చూస్తే, ఎవరికైనా యుఎన్‌ఓపై ఇలాంటి అభిప్రాయం కలగకమానదనిపిస్తుంది. ఎందుకంటే ప్రపంచ ప్రజానీకం యుఎన్‌ఓ వైపు ఆశగా చూస్తున్నది. కాని యుఎన్‌ఓ పనితనంలో పసలేని విధంగా ఉంటుంది. ఎన్నో విజయాలను చూసిన యుఎన్‌ఓ ప్రస్తుతం జరుగుతున్న యుద్ధాలలో పూర్తిస్థాయిలో జోక్యాన్ని చేసుకోలేకపోవటం ప్రపంచ ప్రజానీకానికి నిరాశానిస్పృహలను కలిగిస్తుందనే అభిప్రాయం కలుగుతుంది. యుద్ధ జ్వాలల నుంచి తమను తాము కాపాడుకోవటానికి, శాంతియుతమైన ప్రపంచ స్థాపనకు మానవులలో ఉన్న అకుంఠిత ఆశయాలే ఐక్యరాజ్యసమితి వంటి అంతర్జాతీయ సంస్థల స్థాపనకు దారితీశాయి. ఇది ప్రపంచ మానవులను శాంతిపథంలో నడిపేందుకు తన ఆయుధాలు అయిన శాంతియుత పరిష్కారం, సమష్టి భద్రత, దౌత్యనీతి లాంటి వాటిలో భాగంగా సంప్రదింపులు, పలుకుబడి, మధ్యవర్తిత్వం, విచారణ, ఒప్పందాలు, న్యాయ తీర్పులను అనుసరిస్తూ ఇలా ఎన్నో విషయాలను అందిపుచ్చుకొని పనిచేసే యుఎన్‌ఓ, నేడు జరుగుతున్న పరిణామాలకు పూర్తి బాధ్యతాయుతంగా పని చేయలేకపోతున్నదా? లేక తన ప్రయత్నాలలో సఫలీకృతం కాలేకపోతున్నదా? అనే అభిప్రాయం ప్రపంచ దేశాలకు కలుగుతుంది. గత మూలాలను గమనించినట్లయితే, శాంతి ప్రస్తావనలు ప్రాచీన కాలం నుండే ప్రబోధనలో ఉన్నాయి. ప్రాచీన గ్రీకు రాజనీతి తత్త్వవేత్తలైన ప్లేటో, అరిస్టాటిల్ సంప్రదింపులు, మైత్రి బంధాలు, హెచ్చరికలు, లంచాలు ఇవ్వటం వంటి పద్ధతుల ద్వారా దేశాలు పరస్పరం ప్రయోజనం పొందవచ్చని పేర్కొన్నారు. అలాగే మధ్యయుగ కాలంలో కూడా తత్త్వవేత్తలైన థామస్ అక్వినాస్ చైనా తత్త్వవేత్త కన్ఫ్యూసియస్, మోతి, డాంటే, అలేఘరి వంటి ఇటాలియన్ రచయితలు ఇలా చెప్పుకుంటూపోతే అహింసను ఆయుధంగా చేసుకొని పోరాడిన గాంధీజీ వరకు చాలా మంది యుద్ధాన్ని వ్యతిరేకించి శాంతిమార్గాన్ని ఆచరించాలని చెప్పినవారే. ఒక విషయాన్ని గమనించినట్లయితే, హేగ్ లాంటి ఎన్నోరకాల శాంతి సమావేశాలు ఎన్నోసార్లు నిర్వహిస్తున్న సమయంలో కూడా మొదటి ప్రపంచయుద్ధం ముంగిట ప్రపంచం తలదించుకోవాల్సిన పరిస్థితి ఎదురైంది. వీటిని ఆపటానికి వర్సాయిల్స్ సంధిలను నడపటం, పారిస్ శాంతి సమావేశాలను నిర్వహించటం, తదనంతరంగా ఉడ్రోవిల్సన్ కృషి వలన ప్రపంచ శాంతి పరిరక్షణార్థంగా నానాజాతి సమితి ఆవిర్భవించటం తెలిసిందే. అనగా ఇక్కడ జాగ్రత్తగా గమనిస్తే, ఒక యుద్ధం ముందు సభలు, సమావేశాలు, శాంతిపై చర్చలు జరుగుతుండగానే యుద్ధం తనపని తాను చేసుకుంటూపోతుంది. యుద్ధం ముగియగానే మళ్ళీ చర్చలు, సభలు, సమావేశాలు, సంధులు, శాంతిమార్గాలు అనుసరిస్తూ, యుద్ధ గాయాలతో ఏదో ఒక సమితిని గాని ఏదో ఒక సంస్థను గాని ఏర్పాటు చేసుకొని శాంతిమార్గం బాధ్యతను దానికి అప్పగించటం అనేది పరిపాటిగా మారిపోతుంది. దానిని నడిపించేది మాత్రం పెద్ద రాజ్యాలే. మొదటి ప్రపంచయుద్ధం ముగియటంతో నానాజాతి సమితిని ఏర్పాటు చేసుకొని ప్రపంచ శాంతి అనే బాధ్యతను తనకు కట్టిపెట్టాయి ఈ పెద్ద రాజ్యాలు. ఈసమితి ఎన్నోరకాల శాంతి మార్గాలను సూచిస్తూ, అందులో ముఖ్యమైనదిగా నిరాయుధీకరణను సూచించింది. ఇది చాలా అత్యవసరమని సమితి గగ్గోలు పెట్టింది. దానిని పెడచెవిన పెట్టిన ప్రపంచ దేశాలు ఆయుధాలను సమీకరించుకొని ఆధిపత్య పోరు మొదలుపెట్టి, రెండవ ప్రపంచయుద్ధం ముంగిట మరోసారి ప్రపంచం తలదించుకునేటట్లు చేశాయి. వైఫల్యాలుగా భావించటం, యుఎన్‌ఓ ప్రస్తావన రావటం, అది ఏర్పడటం ప్రపంచ శాంతి వచనంలో భాగంగా చకచకా జరిగిపోయాయి. ఇక్కడ గమనించవలసిన విషయం ఏమనగా, మొదటి రెండు ప్రపంచయుద్ధాల ముందు రాజ్యాలకు జరగబోయే పరిస్థితులు అవగతమై, శాంతిసభలు నిర్వహించటం, చర్చలు జరపటం జరిగినప్పటికీ రాజ్యాలు పోగేసుకున్న ఆయుధాల వలన ఆ రెండు యుద్ధాలు ఆగలేదు. యుద్ధం ఆగిన తర్వా



త మళ్లీ శాంతి వచనాలతో ఏదో ఒక సమితినో లేక ఏదో ఒక సంస్థనో ఏర్పాటు చేసుకొని శాంతిమార్గంలో అన్వేషించే బాధ్యతను వాటికి అప్పగిస్తున్నాయి ఈ పెద్ద రాజ్యాలు. యుద్ధ గాయాలు మానేంతవరకు ఆర్థిక పరిస్థితులు చక్కబడే వరకు, ఆయుధాలను పోగేసుకునేంత వరకు సమితి, సంస్థల మాటలను అగ్రరాజ్యాలు గౌరవిస్తున్నట్లుగా వాటి చాటున ఉండునట్లుగా ఉంటున్నాయి. ప్రస్తుత ఈ తరుణంలో గమనించినట్లయితే, జరుగుతున్న ఈ ఆధిపత్య యుద్ధాలను పరిశీలిస్తే బహుశా రాజ్యాలకు పూర్వ యుద్ధగాయాలు మానిపోయినట్లుగా, ఆయధ సామాగ్రి సమీకరణలు చేసుకున్నట్లుగా ఉన్నదని పరిశీలించే వారికి అనిపించక మానదేమో. ఎన్నో శాంతి ఒప్పందాలు, శాంతిసభలు నిర్వహిస్తూ, యుఎన్‌ఓ శాంతిమార్గాలు అనుసరించినప్పటికీ, అవిమొదటి, రెండవ ప్రపంచయుద్ధాల ముందు తలవంచాల్సిన పరిస్థితి వచ్చింది అప్పుడు. మరి ఇప్పుడు యుఎన్‌ఓలో సభ్యులుగా సుమారు 193దేశాలు, వీటో అధికారాలున్న అగ్రరాజ్యాలు, 25రకాలుగా పనిచేసే వివిధ రకాలసంస్థలు, న్యాయస్థానాలు అన్నీఉండి కూడా, కార్చిచ్చులా రగిలిపోతున్న ఈ నవ యుద్ధాలను ఆపలేకపోతున్నాయి అంటే వాటిముందు యుఎన్‌ఓ చతికిలపడినట్లుగా ఉన్నదనేఅభిప్రాయం కలగక తప్పదేమో అనిపిస్తుంది. అలాఅని యుఎన్‌ఓ సంస్థకు విజయాలు లేవనిచెప్పలేం. తన శాంతి సామర్థ్యంలో కొన్ని విజయాలు సాధించింది. దీనికి కొన్నికారణాలు లేకపోలేదు. అప్పుడప్పుడే ముగుస్తున్న రెండో ప్రపంచ యుద్ధంనుండి అలసిపోయిన దేశాలు వాటిముందు భయానక పరిస్థితులను నెలకొన్నప్పుడు ఆయుధ సంపత్తి కరిగిపోయే సమయంలో, శాంతి ఒప్పంద మార్గాలు ఉంటే బాగుంటుందనే పరిస్థితులు నెలకొన్నప్పుడు మాత్రమే ఎవరైనా శాంతిమార్గాన్ని అనుసరిస్తారు. అలిసిపోయిన ప్రతిదేశం, కొత్తగా పుట్టుకొచ్చే మరికొన్నిదేశాలు, అదేసమయంలో అగ్రరాజ్యాలు ఒకే తాటిపైకి వచ్చేలాగా నడిపించగల గటం, వీటోఅధికారం లాంటి పగ్గాలను చేత బూని అన్నిదేశాలు శాంతి ఒప్పంద సభ్యత్వాలు తీసుకునేటట్లు చేసి అగ్రరాజ్యాల మాట వినేటట్లు చేసుకోవటం ద్వారా ఆశాంతిసంస్థ ముందుకు కదిలింది. విజయాలు సాధించింది. ఫ్రాన్స్- సిరియా-లెబనాన్, ఇండోనేషియా సమస్య, ఈజిప్ట్, చెకోస్లా వేకియా, ట్రిస్టి అంశం ఇలా కొంతమేరకు యుఎన్‌ఓ శాంతి ఒప్పందాల ద్వారా సమస్యను పరిష్కరించటమే కాకుండా సుమారు 25 రకాల సంస్థల ద్వారా ప్రపంచ వెనకబడిన దేశాలకు అభివృద్ధి కొరకు సహాయసహకారాలను అందిస్తుంది. అన్ని విజయాలు సాధించినప్పటికీ, యుఎన్ ఓసంస్థ అగ్రరాజ్యాల జోలికి రానంతవరకే సంస్థకు గౌరవందక్కుతుంది. అంతర్జాతీయ శాంతికి అడ్డంకిగా మారిన అణ్వాయుధాలతయారీ, వినియోగానికి అగ్రరాజ్యాలుస్వస్తి పలకవలసిందిగాయుఎన్‌ఓ పలుసార్లు విజ్ఞప్తిచేసినప్పటికీ, అవిపెడచెవినపడుతున్నాయి. పైగాప్రస్తుత తరుణంలో అగ్రరాజ్యాల షాడో దేశాల మధ్య యుద్ధంమొదలై ఆయుధగోడౌన్ల తలుపులు తెరుచుకుంటున్నాయి. అగ్రరాజ్యాల ప్రోద్బలంతోనే ఇవి బరిలో దిగినప్పుడు ఇంకా యుఎన్‌ఓ సంస్థ మాటవినే పరిస్థితి లేదనిపించక మానదు. యుఎన్‌ఓ సెక్రటరీ జనరల్ అయిన ఆంటినియో గుటెరస్‌ను తమ దేశంలోకి రాకుండా బహిష్కరిస్తున్నాం అంటున్నా, ఇజ్రాయిల్‌కు అగ్రరాజ్యమైన అమెరికా, బ్రిటన్లు మద్దతుగా ఉన్న విషయం తెలిసిందే. గాజాను పూర్తిగా నేలమట్టంచేసి, లెబనాన్‌ను పావువంతు ఆక్రమించి, ఇరాన్‌పై పూర్తిస్థాయిలో యుద్ధానికి సిద్ధమవుతున్న ఇజ్రాయిల్‌ను అగ్రరాజ్యాలు నిలువరించలేకపోతున్నాయి. ఓ పక్క ఇరాన్ ఇజ్రాయిల్‌పై దాడిచేస్తూనే, అరబ్ కంట్రీస్‌ను ఏకం చేయటానికిముమ్మర ప్రయత్నాలు చేస్తుంటే, యుఎన్‌ఓ ఏమీచేయలేని నిస్సహాయస్థితిలో ఉండిపోవాల్సి వస్తుంది. అంతేకాకుండా, ఉక్రెయిన్ విషయంలో కూడా అగ్రరాజ్యాలు గ్రూపులుగా మారిపోతుంటే యుఎన్‌ఓ ఏమీచేయలేని విధంగా ఉండిపోతుంది. ఇలా అగ్రరాజ్యాలు దేనికవేషాడో దేశాలకుమద్దతు ఇచ్చుకుంటూ, యుద్ధాలకు సపోర్ట్‌చేస్తుంటే ఇక యుఎన్‌ఓ మాత్రం ఏం చేయగలదు? సంస్థకు తనకంటూ ఆయుధ సామాగ్రి, ప్రపంచంలో ఎదురులేని సైన్యం ఉండి ఉంటే, బహుశా అన్నిదేశాలను కంట్రోల్ చేయగలిగేదేమో. అలాంటి సత్తా లేనందున అగ్రరాజ్యాల ఎత్తుగడల ముందు అది చతికిలపడినట్లు అవుతుందనే అభిప్రాయం కలుగుతుంది. ●

## 20 సూత్రాల అమలు ఛైర్మన్‌గా లంకా దినకర్ బాధ్యతలు స్వీకరణ

**- అభినందించిన మ్యారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య, ఎస్ఎంఎస్ఈ ఛైర్మన్ శివశంకర్, ఏంఎల్సీ అశోక్‌బాబు, సీడాప్ ఛైర్మన్ దీపక్‌రెడ్డి, నూకసాని బాలాజీ**

**ఒంగోలుటౌన్, ప్రభాతవార్త**



ఇరవై సూత్రాల అమలు ఛైర్మన్‌గా లంకా దినకర్ శనివారం రాష్ట్ర సచివాలయంలో బిజెపి రాష్ట్ర సంఘటన మంత్రి మధుకర్ సమక్షంలో బాధ్యతలు స్వీకరించారు. కార్యక్రమంలో ఉమ్మడి ప్రకాశం, గుంటూరు, కృష్ణజిల్లాల నుండి బిజెపి, టిడిపి, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. అనంతరం లంకా దినకర్ మాట్లాడుతూ తనకు ఇరవై సూత్రాల కార్యక్రమాల అమలు ఛైర్మన్‌గా బిజెపి కేంద్ర పార్టీ పెద్దల సమన్వయంతో అవకాశం ఇచ్చిన సియం చంద్రబాబునాయుడు, రాష్ట్ర బిజెపి అధ్యక్షులు పురంధేశ్వరి లకు ధన్యవాదాలు తెలిపారు. వికసిత భారత్ ప్రధాని మోడి లక్ష్యమని.. స్వర్ణాంధ్రతో వికసిత ఆంధ్ర ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమన్నారు. నీతి ఆయోగ్ సూచించిన సమ్మిళిత అభివృద్ధి ఇండికేటర్లతో ఇరవై సూత్రాల కార్యక్రమాల అమలును అనుసంధానం చేయడం జరుగుతుంది. పేద మధ్యతరగతి ప్రజలకు గరీబ్ కళ్యాణ్ అన్న యోజన కింద రాష్ట్రంలో 2.67 కోట్లమందికి ఉచిత ఆహారం, పిఎంఎవై కింద గృహాలు 25 లక్షల గృహాలు, పిఎం సూర్యఘర్ కింద సబ్సిడిపైన సోలార్ పవర్ తదితర పధకాలను అంత్యోదయ స్ఫూర్తితో రాష్ట్రంలో అందుతున్నాయన్నారు. ఇప్పటికే పిఎంఎవై, జల్ జీవన్ మిషన్, ఉపాధి హామీ నిధులు, ఎస్సీ,ఎస్టీ, వెనుకబడిన వర్గాల నిధుల వినియోగం, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి, బిపిఎల్ కుటుంబాల సంఖ్య కోసం తదితర శాఖల సమీక్ష కోసం అవసరమైన సమాచారం సిద్ధం చేయమని అధికారులను కోరామన్నారు. ప్రధానిమోడి, సియం చంద్రబాబు సారధ్యంలో 2.40 బిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా నిలబెట్టడానికి బాధ్యతగా కృషిచేస్తామన్నారు.

## 68వ రాష్ట్రస్థాయి పోటీలకు వాలీబాల్ అండర్ 17 బాల బాలికల ఎంపిక

**ఒంగోలుటౌన్, ప్రభాతవార్త**



68వ రాష్ట్రస్థాయి అండర్-17 బాలబాలికల వాలీబాల్ పోటీలకు జిల్లా జట్లను త్రోవగుంట జడ్పీహెచ్‌స్కూల్‌లో నిర్వహించారు. ఈ ఎంపికలో ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని 12 నియోజకవర్గ స్థాయి బాలబాలిక జట్లు పాల్గొన్నారు. ఎంపిన క్రీడాకారులు ఈనెల 21 నుండి 23 వరకు సత్యసాయి జిల్లా హిందూపూర్‌లో పాల్గొంటారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ సూచనలు మేరకు క్రీడాకారులకు ఉచిత భోజన సౌకర్యాలు, పిటికి బోధన సౌకర్యాలను లక్ష్మీనారాయణ, చిరంజీవి, తిరుమలరావు కల్పించారు. కార్యక్రమంలో జిల్లా వాలీబాల్ అసోసియేషన్ కార్యదరి ఎం ఆంజనేయులు, హెచ్‌యం సిహెచ్ బ్రహ్మయ్య, గేమ్ కార్యదర్శి మహమ్మద్ హాజీరాబేగం, క్రీడల నిర్వాహుకులు వై సీనయ్య, ఎం చిరంజీవి, ఎం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కనిగిరిలో విద్యుత్ అధికారుల ఆకస్మిక తనిఖీలు

**కనిగిరి, అక్టోబర్ 19, ప్రభాతవార్త**




శనివారం నాడు కనిగిరిలో ఆకస్మిక విద్యుత్ తనిఖీలు జరిగాయి. అనధికార విద్యుత్ చౌర్యం కేసులు1, జరిమానా రూ.6వేలు, అదనపు లోడ్ కేసులు 45 జరిమానా మొత్తం రూ.1,92,000 రుసుం వేయడం జరిగింది. ఈ తనిఖీలో మొత్తం 25 బృందాలు పాల్గొనడం జరిగింది. ఈ తనిఖీలు జిల్లా విజిలెన్స్ విభాగం ఎగ్జిక్యూటీవ్ ఇంజనీరు హైమావతి, కనిగిరి డివిజన్ ఆపరేషన్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ ఏ.వీరయ్య సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ తనిఖీల్లో కనిగిరి టౌన్ డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ ఆర్.ఉమాకాంత్, పామూరు సబ్ డివిజన్ డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ వి.కృష్ణారెడ్డి, అసిస్టెంట్ ఇంజనీర్లు, కనిగిరి డివిజన్ సిబ్బంది పాల్గొన్నారు.

## వైఎస్సార్‌సీపీలో మళ్లీ ఆ సీనియర్లకే జిల్లాలను రాసిచ్చిన జగన్

**- ఓటమికి బాధ్యులను చేయకుండా పెత్తనం ఎందుకిస్తున్నారు..?**

**ఒంగోలు, ప్రభాతవార్త**



వైఎస్సార్‌సీపీలో పరిస్థితులను చక్కబెట్టాలని జగన్ అనుకుంటున్నారు. ప్రతిపక్ష పార్టీగా పూర్తి స్థాయిలో వెళ్లేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇందులో భాగంగా జిల్లా అధ్యక్షులను నియమించారు. చాలా చోట్ల సీనియర్లకు అవకాశం కల్పించారు. తాజాగా ఆరుగురు సీనియర్ నేతలకు ఆ బాధ్యతలు ఇచ్చారు. వారు కొత్తవారు కాదు. గత ఎన్నికల్లో కీలకంగా వ్యవహారించిన వారే. వాళ్ళ వల్ల జిల్లాలో ఘోరంగా ఓటములు తెచ్చిపెట్టిన వాళ్లే. జిల్లాలు మార్చిన మళ్లీ వారికే బాధ్యతలు ఇవ్వడంతో వైసీపీ కేడర్‌లో నమ్మకం ఏర్పడటం లేదు. ఆంధ్రప్రదేశ్ నుండి ఏడుగా విభజించి ఏడుగురు కోఆర్డినేటర్లకు జగన్ బాధ్యతలు ఇచ్చారు. ఉమ్మడి అనంతపురం, నెల్లూరు జిల్లాలకు పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, ఉమ్మడి ప్రకాశం జిల్లాకు కారుమూరి నాగేశ్వరరావు, ఉమ్మడి కడప, కర్నూలు జిల్లాలకు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఉమ్మడి చిత్తూరు, గుంటూరు జిల్లాలకు వైవీ సుబ్బారెడ్డి, ఉమ్మడి కృష్ణఆళ్ల ఆయోధ్యరామిరెడ్డి, ఉభయగోదావరి జిల్లాలు బొత్స సత్యనారాయణ, విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం కోఆర్డినేటర్‌గా విజయసాయిరెడ్డిని నియమించింది. వైసీపీ పార్టీ తాజా నియామకాలు పార్టీ వ్యవస్థలో కీలకమార్పులు స్థానికంగా సమన్వయం పెంపొందించడానికి తీసుకున్న ప్రాధాన్యతను సూచిస్తున్నాయి. ఇన్‌ఛార్జీల జాబితా ప్రకటన తరువాత పార్టీని పాతళలోకంలోకి నెట్టింది వీరే. అయినా మళ్లీ వీళ్ళకే ఎందుకు ఛాన్స్ ఇచ్చారన్న ప్రశ్నలు కేడర్ నుంచి వస్తున్నారు. పెద్దిరెడ్డి, ఆయన కుమారుడు మిథున్‌రెడ్డి గత ఎన్నికల్లో బాధ్యతలు తీసుకున్న జిల్లాల్లో వైసీపీ తుడిసిపెట్టుకుపోయింది. చిత్తూరు, అనంతపురం జిల్లాల ఇన్‌ఛార్జీగా ఉన్న పెద్దిరెడ్డి రెండు సీట్లలో మాత్రమే పార్టీని గెలిపించగలిగారు. అందులో ఆయన ఒకటి. ఒయన సోదరుడు మరొకటి గెలిచారు. మిథున్‌రెడ్డి రెండు ఉభయగోదావరి జిల్లాలకు ఇన్‌ఛార్జీగా వ్యవహారించారు. కాని ఒక్కటి గెలవలేదు. ఉత్తరాంధ్రకు వైవీ సుబ్బారెడ్డి, బొత్స సత్యనారాయణలు ఇన్‌ఛార్జీలుగా నియమించారు. రెండు ఎస్టీ రిజర్వుడ్ నియోజకవర్గాలు తప్ప దిగ్గజాలు కూడా గెలవలేదు. అంటే ఇప్పుడు జిల్లాలో బాధ్యతలు తీసుకున్నవారంతా గత ఎన్నికల ఫలితాలకు బాధ్యత వహించాల్సిన వారే. కానీ అందరికి మళ్లీ పెత్తనం వచ్చింది. పార్టీ కేడర్‌లోనే కాదు.. బయట కూడా అన్ని ఒక వర్గానికే అన్న చర్చ జరుగుతుంది. మొత్తం ఏడుగురు ఇన్‌ఛార్జీల్లో ఐదుగురు ఒకే సామాజిక వర్గానికి చెందిన వారు. ఒక బొత్స సత్యనారాయణ, కారుమూరి నాగేశ్వరరావు ఇతర వర్గాలకు చెందిన వారు. ఇప్పుడు పార్టీలో కూడా జిల్లాల అధ్యక్షులుగా ఇతర వర్గాలను నియమించినా కోఆర్డినేటర్లుగా ఒకే వర్గం వారిని పెట్టడంతో ఇక వారిదే పెత్తనం అవుతుందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. అయితే జగన్ మాత్రం వారిపైనే నమ్మకం పెట్టుకున్నారు. సమర్ధత, శక్తివంతమైన మేనేజ్‌మెంట్, విభిన్న జిల్లాల్లో వివిధ సామాజిక రాజకీయ సమీకరణలు ఉంటాయి. పార్టీ ముందుకు తీసుకెళ్లే నేతలుగా ఈ కోఆర్డినేటర్లకు బాధ్యత ఇవ్వడం ద్వారా వైసీపీ ఎన్నికల సమరంలో మరింత సమర్ధవంతంగా పోరాడగలదు అని జగన్ నమ్మకం. స్థానిక అభ్యర్థుల ఎంపిక, ప్రచారం ప్రజలకు చేరువగా ఉండే విధానాలపై దృష్టి పెట్టడం వంటిఅంశాలను వీరు పర్యవేక్షిస్తారు. గతంలో కూడా వీరే పర్యవేక్షించారు. అయినా 11 సీట్లకే పరిమితం అయిందని పార్టీలోని పలువురు నాయకులు అంటున్నారు.

## చౌటపల్లి ఆంజనేయస్వామి ఆలయంలో గుడి గంటలు చోరీ

**పుల్లలచెరువు, అక్టోబర్ 19, ప్రభాతవార్త**



మండల కేంద్రమైన పుల్లలచెరువు పట్టణ సమీపంలోని చౌటపల్లి ప్రసన్నాంజనేయస్వామి ఆలయంలో గుడి గంటలు చోరీకి గురయ్యాయి. శనివారం ఉదయం ఆంజనేయస్వామి గుడికి వెళ్లి పూజారి తలుపులు తెరిచి చూడగా గుడిలో గంటలు చోరీకి గురయ్యాయని, గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేశారని ఆలయ పూజారి కే.ఉమామహేశ్వర తెలిపాఉ. గుడికి ఉత్తర ద్వారం వైపు ఉన్న గడియ పగలగొట్టి లోనికి ప్రవేశించి ఒక పెద్ద గంట, దాదాపు ముప్పై చిన్న గంటలు చోరీకి గురయ్యాయన్నారు. వీటి విలువ రూ.30వేల ఉంటాయని ఆయన తెలిపారు. ఈ చోరీ సంఘటనపై స్థానిక పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు ఆలయ పూజారి కే.ఉమామహేశ్వశర్మ తెలిపారు.


# ప్రకాశం




తెలుగు జాతీయ దినపత్రిక

వార్త


## ఇరవై సూత్రాల అమలు ఛైర్మన్‌గా లంకా దినకర్ శుభాకాంక్షలు తెలిపిన బొద్దులూరి

**ఒంగోలు, ప్రభాతవార్త**



ఇరవై సూత్రాల అమలు ఛైర్మన్‌గా శనివారం బాధ్యతలు స్వీకరించిన లంకా దినకర్‌కు బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బొద్దులూరి ఆంజనేయులు మర్యాదపూర్వకంగా కలిశారు. పలువురు నాయకులతో కలిసి లంకా దినకర్‌ను ఘనంగా సన్మానించి, మొమోంటో అందజేశారు. లంకా దినకర్‌కు శుభాకాంక్షలు తెలిపిన వారిలో నాయకులు డాక్టర్ నామినేని కిరణ్,డాక్టర్ జయశేఖర్,డాక్టర్ సుందర్‌రావు,భాష్యం శ్రీనివాసరావు,బత్తిని తిరుపతిస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఏపీకి మళ్లీ వర్షం ముప్పు..

- *బంగాళఖాతంలో మరో వాయుగుండం*
- *మంత్రి, కలెక్టర్, ఎమ్మెల్యేలు వర్షాల్లో విస్తృత పర్యటన*
- *జిల్లాలో 4155 ఎకరాల్లో పంట నష్టం*







**ఒంగోలు, ప్రభాతవార్త**

ఏపీని వర్షాలు వణికిస్తున్నాయి. వరుస తుఫాన్‌లు వాయుగుండం ప్రభావంతో రాష్ట్రంలోని ప్రకాశం జిల్లాతో పాటు పలు జిల్లాల్లో దంచికొడుతున్నాయి. దీంతో లోతట్టు ప్రాంతాలు జలమయమై నదులు, వాగులు, వంకలు పొంగిపొర్లు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎడతెరిపి లేకుండా కురిసిన వరదలు కారణంగా పలువురు మృతి వాత పడుతున్నారు. పంటలు దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఆ నష్టాల నుంచి తేరుకోకముందే మరోసారి ఏపీలో శుక్రవారం రాత్రి నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. బంగాళాఖాతంలో ఉత్తర అండమాన్ ప్రాంతంలో ఆదివారం ఉపరితలా వర్తమానం ఏర్పడింది. దీంతో ప్రభావంతో మధ్య బంగాళఖాతంలో ఈనెల 22నాటికి అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. ఇది క్రమంగా వాయుగుండంగా బలపడే అవకాశాలు ఉన్నాయి. అయితే అల్పపీడనం ఏర్పడిన తరువాత దీనిపై స్పష్టత వస్తుందని వాతావరణ నిపుణులు అంటున్నారు. గతవారం రోజులుగా కురుస్తున్న వర్షాలతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రకాశం జిల్లాలో వర్షాల కారణంగా రైతులు సాగు చేసిన పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. జిల్లాలో 4155 ఎకరాల్లో పంట నష్టం జరిగిందని జిల్లా వ్యవసాయశాఖాధికారి శ్రీనివాసరావు తెలిపారు. గత రెండు రోజుల నుండి కురుస్తున్న వర్షాల కారణంగా ప్రకాశం జిల్లా సింగరాయకొండ మండలం బింగినపల్లి గ్రామ చెరువుకు నీరు అందించే సప్లయి ఛానెల్ కాలువకు శుక్రవారం గండి పడింది. వరద నీరు ఈ సప్లై ఛానెల్ కాలువ ద్వారా బింగనపల్లి చెరువుకు వచ్చి చేరుతుంది. కాలువకు గండి పడటంతో స్థానిక రైతులతో పాటు అధికారులు అప్రమత్తమయ్యారు. అక్కడికి చేరుకుని గండిని ఇసుక బస్తాలతో మూసివేసేందుకు ప్రయత్నిస్తున్నారు. నీరంతా వృధాగా పోతుంది.

**పొదిలి మండలం కొండాయపాలెంలో మంత్రి, కలెక్టర్, ఎమ్మెల్యే సందర్శనః**

ప్రకాశం జిల్లా పొదిలి మండలం కొండాయపాలెంలో వర్షాలకు దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించేందుకు శనివారం రాష్ట్ర మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి, జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి ఆ ప్రాంతాన్ని సందర్శించారు .అకాల వర్షాలతో పంటలు దెబ్బ తిని రైతన్నలు తీవ్రంగా నష్టపోయారని మంత్రి పేర్కొన్నారు. వర్షానికి జొన్న, సజ్జ, ఉద్యాన పంటలు, పొగాకు పంటలు దెబ్బ తిన్నాయని ఆయన పేర్కొన్నారు. ప్రకాశం జిల్లాలో సుమారు రూ.350 కోట్ల మేర రైతులు పంట నష్టం జరిగిందని, ఈ అంశాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి రైతులకు న్యాయం చేస్తానని ఆయన పేర్కొన్నారు. నష్టపరిహారం, ఇన్‌ఫుట్ సబ్సిడీ ఇచ్చి రైతులను ఆదు కుంటామన్నారు. కూటమి ప్రభుత్వం రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

# అభివృద్ధే ధ్యేయంగా ఎన్డీఏ ప్రభుత్వం కృషి

**- రూ.5కోట్ల నిధులతో సీసీ రోడ్ల పనులకు పామూరులో శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ఉగ్ర**

**పామూరు, అక్టోబర్ 19, ప్రభాతవార్త**



అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా నూతనంగా ఏర్పడిన ఎన్డీఏ ప్రభుత్వం కృషి చేస్తుందని కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి తెలిపారు. పామూరు పంచాయతీ పరిధిలో రూ.5కోట్లతో మంజూరైన సీసీ రోడ్లకు శనివారం నాడు ఆయన భూమి పూజ చేశారు. పంచాయతీ పరిధిలోని గోపాలపురం, తూర్పువీధిలోని వినాయక నగర్, నెల్లూరు రోడ్డు, సీఎస్‌పురం రోడ్డు, పేట, అంకాలమ్మ వీధి ప్రాంతాలతో పాటు విరాట్‌నగర్లోని ఆయా ప్రాంతాల బూత్‌కమిటీ ఇన్‌ఛార్జీలు, అధికారులు, స్థానిక నాయకులతో కలిసి పల్లె పండుగ సందర్భంగా అట్టహాసంగా పనులు ప్రారంభించారు. ఈసందర్భంగా ఉగ్ర మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో అధ్వాన్నంగా తయారైన రోడ్ల మరమ్మత్తులను గాలికి వదిలేయడం వలన ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను నివారించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నియోజకవర్గానికి మంజూరు చేసిన రూ.15కోట్లతో



పంచాతీకి రూ.5కోట్లతో సీసీ రోడ్లను మంజూరు చేయడం జరిగింది. అభివృద్ధి అంటేనే చంద్రబాబు అని తెలిపారు. రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టేసి వైసీపీ నాయకులు దోచుకుతిన్నారని విమర్శించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ప్రజారంజక పాలన కొనసాగిస్తున్నారని అభివర్ణించారు. పంచాయతీలోని ఏ ఒక్క ప్రాంతంలో కూడా రహదారులు లేవన్న మాట ఇకపై ఉండబోదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు కావిటి సుబ్బయ్య, డీవీ మనోహర్, పంచాయతీ ఫోర్‌మెన్ కమిటీ మెంబర్స్ ఇర్రి కోటిరెడ్డి, నబి సాహెబ్ గౌస్ భాషా, 8వ వార్డు మెంబరు ఉప్పలపాటి హరిబాబు, పందిటి హరీష్, లక్ష్మీనరసాపురం ఎంపీటీసీ బొల్లా నరసింహారావు, జిల్లా మైనార్టీ నాయకులు సయ్యద్ అమీన్‌బాబు, రెండో ఎంపీటీసీ ఆకుపాటి వెంకటేష్, ఆర్ఆర్‌రఫీ, జనసేన పార్టీ నియోజకవర్గ కన్వీనర్ యలమందల రహిముల్లా, నరసింగ సాంబయ్య, కొణిజేటి సుభాషిణి, పట్టణ అధ్యక్షుడు ఖాజారహంతుల్లా, గుత్తి మహేష్, ఇర్రి శ్రీనివాసులురెడ్డి, మస్తాన్, మల్లిఖార్జున, మండ్లా రమణయ్య, కావేరి రసూల్, అస్లాం, ఎంపీడీఓ బొల్లినేని సురేష్, ఈవోపీఆర్డీ శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి జే.అరవిందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సునీతకు ఎన్ని కష్టాల్లో

**- తొందరపడి రాజీనామా..?**

**ఒంగోలు, ప్రభాతవార్త**



ఒక తొందరపాటు నిర్ణయం ఖరీదు రాజకీయంగా ఏటైనా నడిపిస్తుంది. ఒక్కొక్క సారి దారులను ముసేస్తుంది. ఇప్పుడు అచ్చంగా ఇలాంటి పరిస్థితినే ఎదుర్కొంటున్నారు. పోతుల సునీత నాలుగు మాసాల కిందట వరకు వైసీపీలోనే ఉన్నా ఆమె ఎమ్మెల్సీగా కూడా వ్యవహారించారు. మాటకు కూడా వాల్యూ ఉండేది. అధికారులు కూడా ఆమె మాట వినేవారు. చెప్పిన పనులు కూడా జరిగిపోయేవి. అయితే ప్రస్తుతం సీన్ మారింది. టీడీపీలో ఛాన్స్ వస్తుందన్న ఆశతో ఆమె అనూహ్యంగా చెప్పా చేయకుండానే వైసీపీకి, ఎమ్మెల్సీ పదవికి కూడా రాజీనామా చేశారు. రాష్ట్రానికి చెందిన ఓ మంత్రి చెప్పారన్న కారణంగా ఆయన ఇచ్చిన హామీ మేరకు పోతుల సునీత ఈ సారి సాహసం చేశారు. రాజీనామ అయితే చేశారు కాని టీడీపీ నేతల అపాయింట్‌మెంట్లే ఇప్పుడు దక్కడం లేదు. రెండు రోజుల క్రిందట సదరు మంత్రిని కలిసి తన గోడును వెలుబోసుకునే ప్రయత్నం చేయగా తరువాత కలుద్దామంటూ కబురొచ్చిందని ఆయన దాటవేశారు. దీంతో ప్రస్తుతం పోతుల సునీత హైదరాబాద్‌కు మకాం మార్చినట్లు సమాచారం. ఎన్నికల్లో తనకు టిక్కెట్ ఇవ్వలేదన్న ఆవేదనతోనే, లేక అధికార పార్టీలో ఉంటే మేలు జరుగుతుందోనన్న దూరదృష్టితో మొత్తానికి సునీత అన్ని వదులుకుని టీడీపీలోకి చేరాలని అనుకున్నారు. కాని ఇప్పుడు ఆమె దారులు దాదాపు మూసుకుపోయాయి. పోయిన పదవి వచ్చే అవకాశం లేదు. వైసీపీ వెనక్కి పిలిచే ఛాన్స్ అంతకన్నా లేదు. పదవి ఖాళీ అయిన ఎమ్మెల్సీ స్థానాన్ని భర్తీ చేసేందుకు రంగం సిద్దమవుతుంది. దీంతో సునీత కష్టాలపై రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతుంది. ఆమె తొందర పడ్డారని ఎక్కువ మంది నాయకులు చెప్తున్నారు. అయితే సంస్థాగతంగా పెద్దగా బలం లేని నాయకురాలు కావడంతో సునీతను ఎవరు పట్టించుకోవడం లేదని కూడా అంటున్నారు. గతంలో టీడీపీలోనే ఉన్నా ఆమె స్వపక్షంలో విపక్షంలాగా వ్యవహారించారన్న ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపధ్యంలో సునీత చేరిక ప్రశ్నార్థంకగా మారింది. ఒక వేళ పార్టీ చేర్చుకోవాలని అనుకున్నా మరింత సమయం తీసుకునే అవకాశం ఉందని తెలుస్తోంది.

## నిమ్జ్ ప్రాంతంలో డిఫెన్స్ కారిడార్ ఏర్పాటుకు పరిశీలన

**పామూరు, అక్టోబర్ 19, ప్రభాతవార్త**



పామూరు మండలంలోని మాలకొండాపురం ప్రాంతంలో నిమ్జ్ పారిశ్రామిక కారిడార్‌కు కేటాయించిన 10వేల ఎకరాల స్థలంలో డిఫెన్స్ కారిడార్ ఏర్పాటుకు ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, రిటైర్డ్ కల్నల్ జయరావుతో కలిసి కారిడార్ పరిసర ప్రాంతాలను పరిశీలించారు. తెలుగుదేశం ప్రభుత్వం ఈ ప్రాంతంలో నిమ్జ్ కారిడార్‌ను ఏర్పాటు చేసి లక్షలాది మందికి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు తీవ్రంగా కృషి చేస్తుందన్నారు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో మండలంలోని బూదవాడ, మాలకొండాపురం పరిసర ప్రాంతాల్లో నిమ్జ్‌కు అవసరమైన భూములను సేకరించడం జరిగిందని, అనేక ఉత్పాదకత పారిశ్రామిక వాడలు తయారై ఈ ప్రాంతం నుంచి విదేశాలకు ఎగుమతులు జరిగేందుకు అనువైన ప్రదేశంగా పేర్కొన్నారు. డిఫెన్స్ కారిడార్‌కు ప్రభుత్వం స్థలం పరిశీలన గావించకపోవడం డిఫెన్స్ కల్నల్ శనివారం స్థలం పరిశీలించి అనువైన ప్రదేశంగా ప్రభుత్వానికి నివేదిక అందించనున్నారు. ఈ ప్రాంతంలో కారిడార్ ఏర్పడితే 3లక్షల మందికి ఉపాధి కల్పించడమే కాక మండలంతో పాటు కందుకూరు నియోజకవర్గంలోని అనేక గ్రామాలు అభివృద్ధి బాటలో పయనిస్తాయని ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి తెలిపారు.

# అన్నదాతలను ఆదుకుంటాం - మంత్రి డోలా

**తాళ్లూరు, అక్టోబర్ 19, ప్రభాతవార్త**

ఇటీవల కురిసిన వర్షాలకు పంట నష్టపోయిన రైతులను అన్ని విధాల ఆదుకుంటామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి అన్నారు. శనివారం మండలంలోని మాధవరం, రామభద్రాపురం గ్రామాల్లో పంట పొలాలను దర్శి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జీ గొట్టిపాటి లక్ష్మీ, కలెక్టర్ తమీమ్ అన్సారియాతో కలిసి వర్షాలకు దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించి నష్టపోయిన రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అకాల వర్షాలకు 17 మండలాలు ప్రభావితమయ్యాయన్నారు. ముఖ్యంగా పశ్చిమ ప్రాంత రైతులు భాగా నష్టపోయారన్నారు. జొన్న, సజ్జ, అలసందలు, పత్తి, వరి, మినుము పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయన్నారు. అదే విధంగా ఉద్యాన పంటలైన బొప్పాయి, కొంత మేర పొగాకు కూడా నష్టం జరిగిందన్నారు. ఈ అకాల వర్షాల వలన జిల్లాలో సుమారు 300 నుండి 400 కోట్ల రూపాయల మేర నష్టం వాటిల్లిందని మంత్రి అన్నారు. రైతులకు ఇన్‌ఫుట్ సబ్సిడీ ఇప్పించడంతో పాటు బ్యాంకులు ఇచ్చిన రుణాలను చెల్లించే విషయంలో రీషెడ్యూల్ చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. కౌలు రైతులను కూడా ఆదుకునేందుకు చట్టం తీసుకువస్తామన్నారు. రైతులకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లి రైతులకు పంటల ఇన్సూరెన్స్, నష్టపరిహారం సత్వరమే అందేలా చూస్తామన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 3749 హెక్టార్లలో పంటలు దెబ్బతిన్నాయని, 3231 మంది రైతులు నష్టపోయినట్లు వ్యవసాయశాఖ అధికారులు ప్రాథమిక అంచనాలు వేశారన్నారు. వాటితో పాటు 560 హెక్టార్లలో ఉద్యాన పంటలు దెబ్బతిన్నట్లు ఆమె చెప్పారు. ఈ మేరకు పంటనష్టం ప్రాథమిక అంచనాలను ప్రభుత్వానికి పంపించామన్నారు. గొట్టిపాటి లక్ష్మీ మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వ పరంగా అందాల్సిన సహాయాన్ని త్వరగా అందించేందుకు కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమలో ఆర్డీఓ లక్ష్మీ ప్రసన్న, జిల్లా వ్యవసాయాధికారి ఎస్.శ్రీనివాసరావు, ఉద్యానశాఖ అధికారి గోపిచంద్, మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్ హరికృష్ణ, టీడీపీ నాయకులు కడియాల లలిత్ సాగర్, ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షులు



బొమ్మిరెడ్డి ఓబుల్‌రెడ్డి, ఒంగోలు పార్లమెంట్ నియోజకవర్గ కార్యనిర్వాహక కార్యదర్శులు శాగం కొండారెడ్డి, మానం రమేష్‌బాబు, వల్లభనేని సుబ్బయ్య, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి గొల్లపూడి వేణుబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి మేడగం వెంకటేశ్వరరెడ్డి, ఉప సర్పంచ్ యత్తపు కాశిరెడ్డి, నాయకులు బడే, ఐ.శ్రీనివాసులురెడ్డి, పిన్నిక రమేష్, కే.రామ లక్ష్మయ్య, యాతం శ్రీనివాసురెడ్డి, మీరా మొహిద్దిన్, గోపిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి(చందన), జాష్టి శ్రీనివాసరావు, రాచకొండ వెంకటరావు, పుట్టా నరసింహారావు, వేడికోల నరసింహారెడ్డి, సుధాకర్‌రెడ్డి, తహశీల్దార్ కే.నాగలక్ష్మీ, ఎంపీడీఓ కే.సుందరరామయ్య, మండల వ్యవసాయాధికారి బి.ప్రసాదరావు, టీడీపీ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## దొంగలున్నారు జాగ్రత్త

### - ప్రజలు అప్రమత్తతతో ఉండండి - డీఎస్పీ నాగరాజు

**మార్కాపురం, అక్టోబర్ 19, ప్రభాతవార్త**

జిల్లాలో చెడ్డ గ్యాంగ్ కదలికలు ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మార్కాపురం డీఎస్పీ యు.నాగరాజు ప్రజలకు సూచించారు. శనివారం డీఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దొంగల కదలికలను జిల్లా పోలీసులు రెండు రోజుల ముందే పసిగట్టి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వీలైతే ప్రతి ఒక్కరూ గృహాలకు సీసీ కెమెరాలను అమర్చుకోవాలని, పెళ్లిళ్లకు, పండుగలకు వెళ్లేవారు ముందస్తుగా పోలీసు శాఖకు సమాచారం అందించాలన్నారు. కొత్త వ్యక్తులు, అనుమానస్పద వ్యక్తులు తారసపడితే తక్షణమే పోలీసులకు తెలపాలన్నారు. ముఖ్యంగా మహిళలు జాగ్రత్తలు పాటించి అప్రమత్తతతో మెలగాలన్నారు. తాళం వేసిన గృహాలు, దేవాలయాలు, వ్యాపార సంస్థలు టార్గెట్‌గా చేసుకుని దొంగతనాలు చేస్తున్నారని చెడ్డి గ్యాంగ్ చేసే తరహా దొంగతనాలను ఆయన వివరించారు. డివిజన్లోని ప్రజలు అప్రమత్తతతో మెలిగి పోలీసులకు సహకరించాలన్నారు.




## చెన్నకేశవ అధికారులకు మంచి బుద్ది ప్రసాదించు

### - చెవిలో పూలతో నిరసన తెలిపిన మున్సిపల్ కార్మికులు

**మార్కాపురం, అక్టోబర్ 19, ప్రభాతవార్త**

స్వామిచెన్నకేశవ మున్సిపల్ అధికారులకు మంచి బుద్ది ప్రసాదించి తొలగించిన 21 మంది కార్మికులను తిరిగి విధులలోకి తీసుకునేలా చూడు స్వామి అంటూ శనివారం మున్సిపల్ కార్మికులు చెవిలో పూలు పెట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. సీఐటీయు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు చేస్తున్న నిరసన దీక్షల కార్యక్రమంలో వినూత్న నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఐటీయు జిల్లా కార్యదర్శి డీకే మాట్లాడుతూ ఏ తప్పు చేయకుండా క్రమం తప్పకుండా విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను విధుల నుండి తొలగించడం అన్యాయమని అన్నారు. దీర్ఘ కాలంగా పని చేస్తున్న కార్మికుల కడుపు కొట్టే చర్యగా ఆయన అభివర్ణించారు. రాజకీయ పైరవీలు, ఒత్తిళ్ల కారణంగా అధికారులు కార్మికులను తొలగించారని సొంత నిర్ణయాలు తీసుకుంటే కార్మికుల ఉసురు తగలక మానదని అన్నారు. తిరిగి విధులలోకి తీసుకునే వారితో అలుపెరగని ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో కే.సుబ్బరాయుడు, సలాంఖాన్, షబ్బీర్, యూనస్, రమణ, సుబ్బారెడ్డి, శశిరెడ్డి, చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపల్ కార్యాలయం ఎదుట చిరు వ్యాపారులు ధర్నా

**మార్కాపురం, అక్టోబర్ 19, ప్రభాతవార్త**

కంభం రోడ్డులో రోడ్డుకు ఇరువైపులా ఉన్న బంకు యజమానులకు మున్సిపల్ అధికారులు నోటీసులు జారీ చేయడం పట్ల శనివారం వారు మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీపీఎం నాయకులు వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ కంభం రోడ్డులో గత 30 సంవత్సరాలుగా బంకులను ఏర్పాటు చేసుకుని చిరు వ్యాపారాలతో జీవనం కొనసాగించుకుంటున్నారని, అలాంటి వారికి బంకులు తొలగించమని మున్సిపల్ అధికారి నోటీసులు జారీ చేయడం అన్యాయమని అన్నారు. జీవనోపాధి కోసం ఏర్పాటు చేసుకున్న బంకుల నుండి మున్సిపల్ శాఖ వారు రోజు వారిగా డబ్బులు వసూళ్లు చేసుకుంటున్నారని శిస్తూగా డబ్బులు కడుతున్నప్పటికి నోటీసులు జారీ చేయడం వేధించడమేనని అన్నారు. ఈకార్యక్రమంలో బంకుల యజమానులు, వ్యాపారులు పాల్గొన్నారు.



## వర్షం పడితే వీధి అంతా అస్తవ్యస్తం

### - పేరుకుపోయిన చెత్తాచెదారం - దుర్వాసన వెదజల్లుతున్న వీధి

**అర్ధవీడు, అక్టోబర్ 19, ప్రభాతవార్త**

అర్ధవీడు మండలంలోని మొహిద్దిన్‌పురం గ్రామంలో గల బీసీ కాలనీ ఆవరణలో వీధిలో మొత్తం మురికి నీరు నిలబడి అసౌకర్యంగా ఉంది. అదే వీధిలో మంది రాలు ఉన్నందువల్ల అక్కడికి వచ్చే భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అదే వీధిలో పొలానికి పోవు రైతులు బడికి వెళ్ళు చిన్న పిల్లలు ఎన్నో సార్లు కింద పడినట్లు దాఖలు ఉన్నాయి. నివాస ప్రాంతంలో ఉన్నందున చెత్తాచెదారం పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతున్నందున ముక్కుమూసుకుని నడవాల్సిన పరిస్థితి నెలకొందని చెత్తాచెదారం బురద నిల్వ ఉండటం వలన దోమలు, ఈగలు విపరీతంగా వ్యాప్తి చెందుతున్నాయని గ్రామ ప్రజలు వాపోతున్నారు. దోమలు, ఈగలు వ్యాప్తి చెందడం వలన టైఫాయిడ్, మలేరియా వంటి విషజ్వరాల భారిన పడుతున్నామని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చెత్తాచెదారం నుండి వచ్చే దుర్వాసన ద్వారా శ్వాస సంబంధిత వ్యాధులు వ్యాప్తి చెందుతున్నాయని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కురుస్తున్న వర్షాలకు సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా జిల్లా స్థాయి అధికారులు ఎన్నో అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నప్పటికి అర్ధవీడు మండల అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహారించడం ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ వారు స్పందించి మురికి కూపంగా మారిన ప్రదేశాన్ని బాగు చేయాలని ప్రజలు వేడుకుంటున్నారు.



## సర్వేయర్‌గా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసరావు

**రాచర్ల, అక్టోబర్ 19, ప్రభాతవార్త**

రాచర్ల మండల సర్వేయర్‌గా వేటపాలెం శ్రీనివాసరావు శనివారం బాధ్యతలు చేపట్టారు. ఈయన పెద్దారవీడు మండల సర్వేయర్‌గా పని చేస్తూ బదిలీపై రాచర్లకు వచ్చారు. ఇక్కడ పని చేస్తున్న సర్వేయర్ సిలార్ కొమరోలు మండల సర్వేయర్‌గా బదిలీపై వెళ్లారు. బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరిస్తానని సర్వేలకు సంబంధించిన సమస్యలు ఏవైనా ఉంటే ప్రజలు తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. గ్రామ సర్వేయర్లు కూడా నిత్యం అందుబాటులో ఉంటారని అవసరాన్ని బట్టి ప్రజలు వారిని కూడా సర్వే పనుల కొరకు సంప్రదించాలని తెలిపారు. బాధ్యతలు చేపట్టిన ఆయనకు విలేజ్ సర్వేయర్లు అభినందనలు తెలియజేశారు.



## నీట మునిగిన ఎస్సీ కాలనీల గృహాలను పరిశీలించిన పంచాయతీ కార్యదర్శి

**కొనకనమిట్ల, అక్టోబర్ 19, ప్రభాతవార్త**

కొనకనమిట్ల ఎస్సీ కాలనీలో భారీ వర్షానికి నీట మునిగిన గృహాలను పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు శనివారం పరిశీలించారు. పొలాల్లో వర్షపు నీరు కాలనీలకు చేరడంతో పలు గృహాలు ముంపుకు గురయ్యాయి. సైడు కాలువలు లేకపోవడంతో ఎక్కడ నీరు అక్కడే నిలబడి గృహాల్లోకి చేరాయి. దీంతో కాలనీ వాసులు కార్యదర్శి శ్రీనివాసరావుకి కాలనీ పరిస్థితి గురించి విన్నవించారు. దీంతో కార్యదర్శి కాలనీని సందర్శించి అక్కడ పరిస్థితి తెలుసుకున్నారు. వర్షపు నీరు, వృధా నీరు పోయే వీలుగా ఇరువైపులా సైడు కాలువలు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.



## ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా

### - ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

**కొనకనమిట్ల, అక్టోబర్ 19, ప్రభాతవార్త**



ప్రతి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు తమ వంతు కృషి చేస్తానని మార్కా పురం ఎమ్మెల్యే కందుల నారా యణరెడ్డి అన్నారు. శనివారం నాయుడుపేట, పెద్దారికట్ల, సిద్దవరం గ్రామాల్లో పల్లె పండుగ- పంచాయతీ వారోత్సవాల్లో భాగంగా సిమెంటు రోడ్లు నిర్మాణానికి భూమి పూజ చేశారు. నాయుడుపేట ఎస్సీ కాలనీలో రూ.20లక్షలతో సీసీ రోడ్లు, సైడు కాలువల ఏర్పాటుకు, సిద్దవరం లో సీసీ రోడ్ల నిర్మాణాలు చేపట్టేందుకు ఆయా గ్రామాల నాయకులతో కలిసి భూమి పూజ చేశారు. అనంతరం శిలాఫలకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం గ్రామాల అభివృద్దిని విస్మరించిందని, టీడీపీ ప్రభుత్వం పంచాయతీల అభివృద్దికి పెద్దపీట వేస్తోందన్నారు. మండలంలోని అన్ని గ్రామాలను అభివృద్ది చేసే దిశగా నిధులు మంజూరుకు కృషి చేస్తానన్నారు. జనవరిలో కొత్త పింఛన్లను మంజూరు చేస్తామన్నారు. తొలుత ఆయా గ్రామాల్లో నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే నారాయణరెడ్డికి ఎదురేగి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ బి.ఈశ్వరమ్మ, ఈవోఆర్డి శ్రీదేవి, పీఆర్ ఏఈ శ్రీనివాసరెడ్డి, వెలుగు ఏపీఎం సుధాకరరావు, ఎంజీఎన్‌ఆర్‌ఈజీఎస్ బులెన్‌రావు, మండల టీడీపీ కన్వీనర్ మోరబోయిన బాబురావు, మాజీ ఏఎంసీ చైర్మన్ చప్పిడి రామలింగయ్య, మాజీ మండల కన్వీనర్ తాతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, వరికూటి వెంకట రామిరెడ్డి, సర్పంచ్ పెరికే సుఖదేవ్, నాయకులు పరిటాల సుబ్బయ్య, తిరుపతయ్య, పొదిలి వెంకటేశ్వర్లు, బాపతి కృష్ణారెడ్డి, కిలారి బొంతయ్య, వల్లూరి బ్రహ్మయ్య, పంచాయతీ కార్యదర్శులు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## సబ్ జైల్‌ని పరిశీలించిన జిల్లా జడ్జి - ఏ.భారతిదేవి

**దర్శి, అక్టోబర్ 19, ప్రభాతవార్త**

దర్శిలో ఉన్న సబ్ జైల్‌ని శనివారం పరిశీలించిన జిల్లా జడ్జి ఏ.భారతీదేవి. ఈ సందర్భంగా ఆమె స్వయంగా జైల్లో ఉన్న ఖైదీలతో మాట్లాడారు. అనంతరం భోజనాన్ని పరిశీలించారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆమె తెలిపారు. అనంతరం దర్శి సీనియర్ సివిల్ జడ్జి దర్శిలో ఉన్న హైస్కూల్‌ని, బీసీ కాలేజీ సందర్శించి భోజన సదుపాయాలని విద్యార్థులని అడిగి తెలుసుకున్నారు. హాస్టల్‌ని పరిశుభ్రంగా ఉందా లేదా అని పరిశీలించారు. విద్యార్థులకి మంచి భోజనం వస్తే కల్పించాలని మెనూని సక్రమంగా అమలు చేయాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో దర్శి సీనియర్ సివిల్ జడ్జి ఏ.శివశంకర్‌రెడ్డి, పొదిలి జూనియర్ సివిల్ జడ్జి వి.ప్రత్యూష, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.






## ప్రభుత్వం, నాయకులపై అబద్దపు ప్రచారాలు మానుకోవాలి

### - టీడీపీ మండల అధ్యక్షులు పయ్యావుల ప్రసాద్

**పుల్లలచెరువు, అక్టోబర్ 19, ప్రభాతవార్త**

నిన్న తాటిపర్తి చంద్రశేఖర్ నిర్వహించిన మీడియా సమావేశంలో తెలుగుదేశం పార్టీ కూటమి ప్రభుత్వంపై, అలాగే తమ నాయకులపై అబద్దాల ప్రచారాలు ఇప్పటికైనా మానుకోవాలని ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్‌కు పుల్లలచెరువు మండల టీడీపీ అధ్యక్షులు పయ్యావుల ప్రసాద్‌రావు హితవు పలికారు. ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్‌కు పయ్యావుల ప్రసాద్ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. పయ్యావుల ప్రసాద్ శనివారం ఈ సందర్భంగా విలేకర్లతో మాట్లాడారు. దమ్ముంటే అక్రమాలు, అవినీతి చూపించమంటూ సవాల్ విసిరారు. మచ్చుతునకైనా మీ నాయకుడి ఇసుక దోపిడిపై చర్చకు సిద్దమా అని ప్రశ్నించారు. నియోజకవర్గంలో వందల మందికి ట్రాన్స్ఫర్‌లు జరిగాయని, ఏ ఒక్కరి దగ్గర డబ్బు తీసుకున్నట్లు నిరూపించగలరా అని ప్రశ్నించారు. నీటి నిజాయితీకి కట్టుబడి ఉండే నాయకుడు మా ఇన్‌ఛార్జ్ అని అన్నారు. నియోజకవర్గంలో వైసీపీ హయాంలో మీ వైసీపీ నాయకులు చేసిన ఘన కార్యాలపై చర్చకు స్దిదమా అని సవాల్ విసిరారు. కావాలనే మా నాయకుడిపై అతస్య ఆరోపణలు చేస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేష్‌ని విమర్శించే స్థాయి నీది కాదని, నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని మండిపడ్డారు. నియోజకవర్గ సమస్యలపై మాట్లాడటం చేతకాదు కాని బురద రాజకీయం చేయడం మాత్రమే మీకు తెలుసనన్నారు. మచ్చుతునకైన మీ నాయకుడి ఇసుక దోపిడికిపై చర్చకు స్దిదమా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా మీ వైసీపీ నాయకులు దోచుకున్న దానిపై దృష్టి పెట్టాలని లేకపోతే రాబోవు రోజుల్లో ప్రజలే మీక బుద్ది చెబుతారని అన్నారు.



## చెడ్డి గ్యాంగుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**పుల్లలచెరువు, అక్టోబర్ 19, ప్రభాతవార్త**

చెడ్డిగ్యాంగ్‌ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పుల్లలచెరువు ఎస్సై సంపత్‌కుమార్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఎవరైనా దళారులు మోసం చేసే అవకాశం ఉంటే అటువంటి వారిని నమ్మి మోసపోవద్దని ఆయన తెలిపారు. ముఖ్యంగా మీ ప్రాంతానికి గుర్తు తెలియని వ్యక్తులు వస్తే వారి సమాచారం ఇవ్వండని అన్నారు. సైబర్ నేరస్తులు కూడా ఫోన్లలో మిస్డ్ కాల్స్ ఇచ్చి మీకు ఏవో కొత్త ఆశలు కల్పిస్తూ ఓటీపీలు చెప్పమని అడుగుతారని తెలిపారు. బ్యాంకు ఖాతా నెంబర్లు చెప్పుమన్న చెప్పకూడదన్నారు. పొలాల్లో గంజాయి లాంటి మొక్కలు నాటకూడదని అన్నారు. అది చాలా పెద్ద నేరం కిందకు వస్తోందని వివరించారు. ఒక వేళ ఎవరన్నా ప్రోత్సాహం ఇస్తూ నాటమని అంటే వెంటనే ఆలస్యం చేయకుండా అలాంటి వారి ఆచూకీ తెలయపరిచి వారిని జైలుకు పంపేవచ్చని తెలిపారు. పండుగలకు, పెళ్లిళ్లకు ఇతర ప్రాంతాలకు వెళ్లే వారు పోలీసులకు తెలియజేయాలన్నారు.



## గొర్రెలు చేల్లో పడ్డాయని వ్యక్తిపై దాడి

### - ఆసుపత్రి వర్గాల సమాచారం మేరకు కేసు నమోదు

**రాచర్ల, అక్టోబర్ 19, ప్రభాతవార్త**

గొర్రెలు తమ పంట చేల్లో పడ్డాయని యజమాని గొర్రెల కాపరిపై దాడి చేయగా అతనికి గాయాలు అయ్యాయి. వైద్యశాల వర్గాలు సమాచారం మేరకు ఈ సంఘటనపై కేసు నమోదు చేసినట్లు రాచర్ల ఎస్సై పి.కోటేశ్వరరావు తెలిపారు. ఆకివీడు గ్రామానికి చెందిన ఖాదర్‌భాషా అనే వ్యక్తి తన గొర్రెలు పొలంలో మేపుకుంటుండగా ఆ గొర్రెలు ఆవుల రాజు అనే రైతు పొలంలో పడ్డాయని ఆ రైతు తన అనుచరులతో కలిసి ఖాదర్‌భాషాపై కర్రతో దాడి చేశాడు. దీంతో ఖాదర్‌భాషాకు గాయాలు కాగా గిద్దలూరు ప్రభుత్వ వైద్యశాలకు తీసుకెళ్లారు. అక్కడ వైద్యశాల సిబ్బంది ఈ ఘటనపై రాచర్ల పోలీసులకు సమాచారం అందించగా రాచర్ల పోలీసులు కేసు నమోదు చేశారు. అంతే కాకుండా పొలం యజమాని ఆవుల రాజు కూడా ఖాదర్‌భాషా తను దుర్భాషలాడి తనపై దాడి చేశాడని ఫిర్యాదు చేయడంతో అతని ఫిర్యాదు మేరకు ఖాదర్‌భాషాపై కూడా కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.



## పల్లె పండుగతో గ్రామీణ రోడ్లకు మహర్ధశ - ఏపీవో లక్ష్మీదేవి

**చిన్నగంజాం, అక్టోబర్ 19, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ కార్యక్రమం ద్వారా గ్రామాల రోడ్లకు మహర్ధశ పడుతుందని మండల ఏపీవో లక్ష్మీదేవి అన్నారు మండలంలోని పెద్దగంజాం, నిలాయపాలెం గ్రామాల్లో పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా ఉపాధి హామీ నిధులతో నూతనంగా నిర్మించనున్న రూ.72లక్షల సీసీ రోడ్లకు పెద్దగంజాం సర్పంచ్ నక్కల కృష్ణ, నీలాయపాలెం సర్పంచ్ తూమాటి శ్రీనివాసరావు, కూటమి నాయకులు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌ఏఈ రామచంద్రుడు, ఏపీవో లక్ష్మీదేవి, ఈవోపీఆర్డీ సుబ్బారావు, టీడీపీ సీనియర్ నాయకులు అశోది సుబ్బారెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, డ్వామా సిబ్బంది పాల్గొన్నారు.



## అయ్యప్పదీక్షదారులకు భిక్ష ప్రారంభం

**చిన్నగంజాం, అక్టోబర్ 19, ప్రభాతవార్త**

నలభై ఐదు రోజులు ఎంతో భక్తిశ్రద్దలతో నియమనిష్టలతో అయ్యప్ప మాలలు ధరించిన వందకు పైగా అయ్యప్ప దీక్ష దారులకు శ్రీ బాలకోటేశ్వర అయ్యప్ప దీక్ష కమిటీ ఆధ్వర్యంలో శనివారం శ్రీ బాల కోటేశ్వరాలయం నందు శనివారం భిక్ష కార్యక్రమం ప్రారంభించారు. ఈ భిక్ష కార్యక్రమంలో ముందుగా గురుస్వాములు ఆధ్వర్యంలో పడి భజనలు చేసి అనంతరం భిక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ బాలకోటేశ్వర అయ్యప్ప భజన సమితి సభ్యులు మాట్లాడుతూ అయ్యప్ప దీక్ష దారులకు అక్టోబర్ 19 నుండి నవంబర్ 27న బిక్ష కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. వందమంది పైన అయ్యప్ప దీక్ష దారులు ఈ భిక్ష నందు పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు, శ్రీ బాలకోటేశ్వర అయ్యప్ప భజన సమితి సభ్యులు, అయ్యప్ప దీక్ష దారులు పాల్గొన్నారు.



## తుఫానుకు కూలిన రేకుల ఇల్లు : లక్ష నష్టం

**మర్రిపూడి, అక్టోబర్ 19,ప్రభాతవార్త**





ఇటీవల తుఫాన్ వలన కురిసిన వర్షానికి గాలికి రేకులు లేచిపోయి ఇల్లు కూలిపోయిన సంఘటన మండలంలోని జువ్విగుంట పంచాయతీలోని కృష్ణ బలిజ కాలనీలో చోటుచేసుకుంది. పసుపులేటి బ్రహ్మానందం యోగమ్మ లకు చెందిన ఈ గృహం వర్షానికి పడిపోవడంతో నివాసం ఉండేందుకు వీలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాపో యారు. బ్రహ్మానందం, యోగమ్మలు ప్రతి రోజు గ్రామాల్లో సిల్వరి సామాన్లు గాజులు, ప్లాస్టిక్ సామాన్లు తిరిగి అమ్ముకుని జీవనం సాగించే వారు. వచ్చే అరకొర సంపాదనతో కుటుంబ జీవనం సాగేది. జీవనం కష్టంగా ఉన్న తరుణంలో ప్రకృతి వైపరీత్యం కారణంగా తుఫాన్ వర్షానికి ఇంటి పై కప్పు రేకులు లేచిపోయి ఇబ్బందులకు గురిచేశాయి. ప్రస్తుతం సంసార జీవితం గడిపేందుకు ఇల్లు లేక నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ప్రభుత్వం నుండి పక్కా గృహం నిర్మించేందుకు నిధులు మంజూరు చేయాలని, తాత్కాలిక జీవన భృతి కల్పించాలని కోరారు.

## ఉత్తమ సేవలందించి ప్రజల మన్ననలు పొందండి

### - తహశీల్దార్ వెంకటేశ్వర్లు

**రాచర్ల, అక్టోబర్ 19, ప్రభాతవార్త**

ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు ఉత్తమ సేవలందించి ప్రజల మన్ననలు పొందాలని మండల తహశీల్దార్ ఎల్.వెంకటేశ్వర్లు అన్నారు. స్థానిక కార్యాలయంలో పని చేస్తూ బదిలీపై వెళ్తున్న మండల సర్వేయర్ షేక్ సిలార్, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్‌లను స్థానిక కార్యాలయంలో కార్యాలయ సిబ్బంది శనివారం సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తహశీల్దార్ మాట్లాడుతూ ఉద్యోగులకు బదిలీలు సర్వసాధారణమని కాబట్టి బదిలీ గురించి బాధపడాల్సిన అవసరం లేదని అన్నారు. ఎక్కడ పని చేసిన ప్రజల మెప్పు పొందాలని ప్రజల ఆదరాభిమానాలు మన్నల్ని ఉన్నత స్థానాల్లో నిలుపుతాయని అన్నారు. ఇక్కడ ఏ విధంగా ప్రజలకు సేవలు అందించి వారి మెప్పు పొందారు మీరు వెళ్తున్న మండలాల్లో కూడా అలాగే పొందాలనిఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ జి.భారతి బాయి, ఆర్ఐ బి.జాషువా, ఇమ్మానియేలు, జూనియర్ అసిస్టెంట్ టి.ప్రభాకర్ వినోద్, కంప్యూటర్ ఆపరేటర్ సునీల్, నాగార్జున, సర్వేయర్లు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. స్థానిక సర్వేయర్ సిలార్ కొమరోలు మండలానికి, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ పెద్దారవీడు మండలానికి బదిలీ కాగా వారి స్థానాల్లో పెద్దారవీడు మండల సర్వేయర్ వేటపాలెం శ్రీనివాసరావు, దోర్నాల మండల జూనియర్ అసిస్టెంట్ సోమేశుల అమృత వర్షిణి రాచర్లకు రావడం జరిగిందని, వారు కూడా ఇక్కడ బాధ్యతలు చేపట్టారని ఆయన తెలిపారు.





## నిల్వ ఉన్న నీరును వెంటనే బటయకి పంపాలి

### - ఉద్యానవన శాఖ అధికారి విషుప్రియ

**రాచర్ల, అక్టోబర్ 19, ప్రభాతవార్త**

మిరప పంట పొలాల్లో నిల్వ ఉన్న నీరును వెంటనే బయటకి పంపాలని ఉద్యానవన శాఖ అధికారి విష్ణు ప్రియ అన్నారు. మండలంలోని రామాపురం గ్రామంలో సాగులో ఉన్న మిరప పంటను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా పొలాల్లో నీరు నిల్వ ఉన్నాయని, వాటిని వెంటనే కాలువల ద్వాఅ బయటకు పంపాలని అన్నారు. పొలంలో తేమ ఆరడానికి 30 కేజీల యూరియా, 15 కేజీల పొటాష్‌ను పై పాటుగా చల్లాలన్నారు. వాలిపోయిన మొక్కలను నిల్వ పెట్టి మొదలు చుట్టూ మట్టిని ఎగదొయ్యాలన్నారు. నీరు నిల్వ ఉండడం వలన మొక్కలు భూమిలో నుంచి పోషకాలను తీసుకోలేదు. కాబట్టి యూరియా లీటరు నీటికి 5 గ్రాములు 13 0 45 లీటరు నీటికి 5 గ్రాములు కలిపి పిచికారి చేయాలన్నారు. సూక్ష్మదాతవుల మిశ్రమాన్ని లీటరుకి 5 గ్రాములు చొప్పున కలిపి పిచికారి చేయాలని సూచించాఉ. వేరు కుళ్ళు ఆశించకుండా లీటరు నీటిలో మూడు గ్రాముల కాపర్ ఆక్సైడ్ క్లోరైడ్ కలిపి మొక్క మొదలు వద్ద వేరు తడిచేలా పోయాలన్నారు. కొమ్మ ఎండు తెగులు వ్యాపించకుండా లీటర్ నీటికి 1 మీ.లీ ప్రొపికొనజోల్ లేదా 2.5 ఎంజీ సాఫ్ మందును కలిపి పిచికారి చేయాలని తెలిపారు. పూత రాలడాన్ని నియంత్రించడం కోసం ప్లాన్ ఫిక్స్ మందును 4.5 లీటర్ల నీటికి వన్ ఎంఎల్ చొప్పున పిచికారి చేయాలని తెలిపారు. అలాగే అరటి బొప్పాయి తోటలకు ముందు జాగ్రత్తగా మొక్కకు ఊతం అందించాలని అన్నారు. పండ్ల తోటల రైతులు పంటల సాగులో సంబంధిత అదికారుల సూచనలు తీసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## చెన్నకేశవస్వామికి వెండి తట్టలు బహకరణ

**మార్కాపురం, అక్టోబర్ 19, ప్రభాతవార్త**

శ్రీదేవి భూదేవి సమేత శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి వారికి రిటైర్డ్ డిప్యూటీ తహశీల్దార్ మండవేముల శివరామకృష్ణ దంపతులు వెండి తట్టలను శనివారం బహుకరించారు. 992 గ్రాములు గల వెండి తట్టలను దేవస్థాన ప్రధాన అర్చకులు అప్పనాచార్యులకు అందజేశారు.



# దంచికొట్టిన జడివాన

- భారీ వర్షానికి పొంగిన వాగులు, వంకలు - జలమయమైన వీధులు

**జరుగుమల్లి, అక్టోబర్ 19, ప్రభాతవార్త**




జరుగుమల్లి మండలంలోని శనివారం భారీ వర్షం కురిసింది. ఉదయం 7గంటల నుంచి మొదలుకొని మధ్యాహ్నం 12గంటల వరకు విడతల వారీగా వర్షం కురుస్తూనే ఉంది. దీంతో మండలంలోని పలు గ్రామాల్లో వాగులు, వంకలు పొంగిపొర్లాయి. దీంతో రోడ్లు జలమయమయ్యాయి. పలు గ్రామాల్లో ఇళ్లలోకి వర్షపు నీరు చేరింది. జరుగుమల్లి మండలంలో పలు గ్రామాల్లో అత్యధికంగా వర్షపాతం నమోదైనట్లు, ఈ వర్షం వలన పలు చోట్ల రాకపోకలకు అంతరాయం కలిగింది. చిరుకూరుపాడు నుంచి



కే.ఉప్పలపాడు వెళ్లే మార్గంలో ఉప్పు వాగు అధికంగా ప్రవహిస్తుండటంతో కొంతమేర ప్రయాణికులు అసౌకర్యానికి గురయ్యారు. వర్షంతో చిన్న వంకలు, కాలువలో సాగి చెరువుల్లోనే గుంతలకు మోస్తారుగా నీరు చేరుతున్నాయి. స్థానిక మండల కేంద్రమైన జరుగుమల్లిలో సిమెంటు రోడ్లపై వర్షపు నీరు అధికంగా చేరింది. ఇళ్లల్లోకి వర్షపు నీరు చేరి ఇబ్బందులు పడుతున్నట్లు పలువురు ఆవేదన వ్యక్తం చేశారు.

## వీధిలైట్లు లేక అంధకారంలో ఎస్సీ కాలనీ

**జరుగుమల్లి, అక్టోబర్ 19, ప్రభాతవార్త**



మండల కేంద్రమైన జరుగుమల్లి పంచాయతీ పరిధిలోని అరుంధతి కాలనీ అంధకారంలో చిక్కుకుంది. చాలా రోజుల నుండి గ్రామంలో వీధిలైట్లు వెలగడం లేదని సర్పంచ్‌కి, పాలకులకు విన్నవించిన ఇంత వరకు వారు స్పందించలేదని గ్రామప్రజలు ఆరోపిస్తున్నారు. రాత్రి సమయాల్లో బయటకు రావాలంటే ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. రెండు రోజుల క్రితం వీధిలైట్లు వెలగని అటువంటి స్తంభం దగ్గర త్రాచు పాము ఉన్నట్లు దానిని ఎవరు గమణించకుంటే ఎవరో ఒకరిని కాటు వేసేదని వారు వాపోయారు. సంబంధిత అధికారులు స్పందించి వీధిలైట్లు వెలగని స్తంభాలకు లైట్లు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## విద్యుత్ శాఖ విజిలెన్స్ తనిఖీలు

**కొండపి, అక్టోబర్ 19, ప్రభాతవార్త**



కందుకూరు డివిజన్‌లోని కొండపి సెక్షన్ పరిధిలో విద్యుత్ శాఖ జిల్లా విజిలెన్స్ అధికారి హైమావతి ఆధ్వర్యంలో విద్యుత్ శౌర్యంపై ముమ్మర తనిఖీలు నిర్వహించారు. మండలంలో 25 టీమ్‌లు ఏర్పాటుచేసి మండలంలో దాదాపు 1286 సర్వీసులు తనిఖీలు నిర్వహించగా నివాస గృహాల్లో అక్రమంగా విద్యుత్ వాడుకొంటున్న 4 కేసులు, నివాస గృహాల కోసం కనెక్షన్ తీసుకుని వ్యాపారానికి వాడుకుంటున్న 2కేసులు, తక్కువ లోడ్‌కు ఎక్కువ విద్యుత్ వాడుకుంటున్న కేసులు 93 గుర్తించి వారికి జరిమాన విధించినట్లు ఆమె తెలిపారు. మొత్తం 3,11,600 జరిమాన విధించినట్లు తెలిపారు.

## పారిశుధ్య పనులు సక్రమంగా నిర్వహించాలి

**కొండపి, అక్టోబర్ 19, ప్రభాతవార్త**



పంచాయతీలో పారిశుధ్య పనులు సక్రమంగా నిర్వహించాలని ఎంపీడీఓ రామకృష్ణ సూచించారు. శనివారం కొండపిలోని ప్రజా పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులకు, సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. పంచాయతీల్లో జరగాల్సిన పారిశుధ్య పనులు, అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ అధికారి పాల్గొన్నారు.

## అధిక వర్షాల సమయంలో పంటల సాగులో జాగ్రత్తలు వహించాలి

**సీఎస్‌పురం, అక్టోబర్ 19, ప్రభాతవార్త**



అధిక వర్షాలు పడుతున్న సమయంలో రైతులు పంటల సాగులో జాగ్రతలు పాటించాలి ఏడీఏ ఏ.వెంకటరమణ అన్నారు. మండలంలోని చెన్నపునాయునిపల్లి, రేగుల చలక గ్రామాల్లో శుక్రవారం పొలం పొలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వరి పంటను పరిశీలించి ఏడీఏ పలు సూచనలు చేశారు. ముఖ్యంగా వరిని ఆశించే అగ్గి తెగులు, ఆకుముడత, కాండం తొలుచు పురుగు యాజమాన్య పద్ధతులు, రైతులు వాడాల్సిన ఎరువులపై వివరించారు. కార్యక్రమంలో ఏఈఓ పి.శ్రీనివాసులు, ఎంఈపీఓ ఎం.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్ర అభివృద్ధికి దాతల సాయం అభినందనీయం

**సీఎస్‌పురం, అక్టోబర్ 19, ప్రభాతవార్త**

అంగన్‌వాడీ కేంద్రం అభివృద్ధికి దాతల సాయం అభినందనీయమని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కే.దేవకృపావరం, వాడా సరళారెడ్డిలు అన్నారు. మండల కేంద్రమైన సీఎస్‌పురం 4వ అంగన్‌వాడీ కేంద్రానికి చెందిన 3 తలుపులు పూర్తిగా శిథిలమైపోగా కేంద్రం అంగన్‌వాడీ కార్యకర్త, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. విషయం తెలుసుకున్న మండలంలోని ఉప్పలపాడు గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు చెరుకుపల్లి వెంకట రెడ్డి శుక్రవారం రూ.25వేల సొంత నిధులతో శిథిలమైన తలుపుల స్థానంలో కొత్త తలుపులు ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా దాతకు అంగన్‌వాడీ కార్యకర్త నారాయణమ్మ, పిల్లల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

## 8మంది పేకాట రాయుళ్ల అరెస్టు

**మర్రిపూడి, ప్రభాతవార్త**



మండలంలోని చిమట గ్రామంలో పేకాట ఆడుతున్నట్లు సమాచారం రావడంతో మర్రిపూడి ఎస్సై టి.రమేష్‌బాబు తన సిబ్బందితో కలిసి శిబిరంపై దాడి చేశారు. ఈ దాడిలో 8 మంది పేకాట రాయుళ్లను అరెస్టు చేశారు. వారి వద్ద నుండి రూ.72,170లు నగదును స్వాధీనం చేసుకుని సీజ్ చేసినట్లు ఎస్సై తెలియజేశారు.

## అధ్వాన్నంగా పెద్దారికట్ల అంతర్గత రోడ్లు

**కొనకనమిట్ల, అక్టోబర్ 19, ప్రభాతవార్త**



మండలంలోని పెద్దారికట్ల అంతర్గత రోడ్లు వర్షాలకు నీరు చేరి వాగును తలపిస్తున్నాయి. పెద్దారికట్ల బస్టాండ్ సమీపంలోని ఇరుసలగుండం రోడ్డుపై వర్షం నీరు చేరి వాగు తలపిస్తుంది. దీంతో రాకపోకలకు ఇబ్బందికరంగా మారింది. కనీసం నడక సాగించాలన్న ఇబ్బందులు పడుతున్నామని స్థానిక ప్రజలు వాపోతున్నారు. బాపతి బజారు రహదారి, చెన్నకేశవ స్వామి ఆలయ సమీప రోడ్డు కూడా అధ్వాన్నంగా మారాయి. గంటవానిపల్లి పోయే రహదారి వర్షపు నీరు చేరి ఛీద్రమైపోయింది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వర్షపు నీరు పోయే వీలుగా కాలువలు ఏర్పాటు చేయాలని గ్రామ ప్రజలు అభ్యర్థిస్తున్నారు.

# గృహ నివాసాలు, ఆలయాల మధ్య మద్యం షాపు వద్దని పలువురు నిరసన

**సంతనూతలపాడు, అక్టోబర్ 19, ప్రభాతవార్త**



సంతనూతలపాడు పెద్ద బజార్‌లోని పిచ్చియ్య హోటల్ సమీపంలో గల శిఖాకొల్లి రామకృష్ణారావు తన రేకుల షెడ్డును కొత్తగా ప్రభుత్వం కేటాయించిన మద్యం దుకాణానికి ఇచ్చినందే వలన శనివారం ఎక్సైజ్ శాఖ వారు వచ్చి కొలతలు వేస్తుండగా స్థానిక గృహ నివాసులు మహిళలు, దీనిపై మద్యం షాపు వద్దంటూ నిరసన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఈ ప్రాంతంలో కోదండ రామస్వామి ఆలయం సాయిబాబా సత్సంగం కేంద్రం నాగర్పమ్మ ఆలయం గ్రంధాలయం మహిళల టూషన్ సెంటర్ కూడా కలవు. స్థానికులు ఉమా శంకర్, ఎస్.సుధారాణి, ఎస్.వరలక్ష్మి, ఎస్.కేశవరావు, సీహెచ్ దాయి, ఎస్.మల్లేశ్వరరావు, పి.గిరి, ఎస్.కొండరావు, ఎస్.శ్రీనివాసరావు, పి.సతీష్, నాళం ప్రసాద్ నిరసన వ్యక్తం చేశారు. గృహ నివాసాలు ఆలయాల మధ్య పెట్టబోయే బ్రాందీ షాపును ఎక్సైజ్ శాఖ వారు రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. దీని వల్ల మహిళలు, భక్తులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడతారని వారు ఆందోళన వ్యక్తం చేసి అనంతరం డిప్యూటీ తహశీల్దార్ ఎన్.మాబు సుభానిని కలిసి ఈ ప్రాంతంలో మద్యం షాపు వద్దని వినతిపత్రం అందజేశారు. దీనిపై అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి ఈ ప్రాంతంలో మద్యం షాపును పెట్టకుండా అధికారులు, ప్రజాప్రతినిధులు చూడాలని వారు కోరారు.

## వాహనాల పెండింగ్ ఈ చలానాను తక్షణమే చెల్లించాలి


**సంతనూతలపాడు, అక్టోబర్ 19, ప్రభాతవార్త**



వాహనదారులు తప్పనిసరిగా తమ వాహనాలకు సంబంధించి ఈ చలానాలు పెండింగ్ ఉంటే తక్షణమే పేటియం ద్వారా చెల్లించాలని లేనిపక్షంలో వాహనాలను సీజ్ చేయనున్నట్లు ఎస్సై వేజెండ్ల అజయ్‌బాబు హెచ్చరించారు. సంతనూతలపాడు ఆర్టీసీ బస్టాండ్ సెంటర్లో శనివారం ఎస్సై అజయ్‌బాబు ఆధ్వర్యంలో ముమ్మరంగా వాహనాలు తనిఖీ చేసి వాహనదారులకు హెచ్చరికలు జారీ చేశారు. పేటీఎంలో ఉంటే ఈ చలానాలను చూసుకుని పేటీఎం ద్వారానే వాటిని చెల్లించాలని ఆయన కోరారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రమాదాలు నుండి రక్షణ పొందాలని కోరారు. వాహనాలు నడిపేటప్పుడు మద్యం సేవించరాదని ప్రమాదాలకు గురి కాకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. చలానా పెండింగ్ ఉంటే వీటిపై కేసులను నమోదు చేయనున్నట్లు హెచ్చరించారు. అదే విధంగా యువత వాహనాలకు సైలన్సర్‌లను తీసివేసి పెద్ద పెద్ద సౌండ్‌లతో నడిపితే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్క వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రమాదాలకు గురి కాకుండా కుటుంబ సభ్యులతో క్షేమంగా ఇంటికి చేరాలని వారు కోరారు.

## నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న ఎమ్మెల్యే విజయ్‌కుమార్

**సంతనూతలపాడు, అక్టోబర్ 19, ప్రభాతవార్త**



ఒంగోలులోని పీఏజీ కన్వెన్షన్ హాల్ నందు శనివారం సంతనూతలపాడు గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు వేమా అంకంశెట్టి కుమారుడు మణికంఠ కోడలు నాగలక్ష్మి రిసెప్షన్ వేడుకల కార్యక్రమానికి సంతనూతలపాడు నియోజకవర్గ శాసనసభ్యులు బీఎన్ విజయ్‌కుమార్ పాల్గొని నూతన వధూవరులైన మణికంఠ నాగలక్ష్మిలకు అక్షింతలు వేసి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేత వేమా అంకంశెట్టి, మాజీ సర్పంచ్ రంపతోటి అంకారావు, బీజేపీ నాయకులు దుంపా కోటిరెడ్డి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి అడకా స్వాములు, టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు మద్దినేని హరిబాబు, శ్రీరామ్ మూర్తి, బొడ్డు శంకర్‌బాబు, చిట్టెంశెట్టి శ్రీనివాసరావు, మట్టా పోలిశెట్టి, సీహెచ్ వెంకట సుబ్బయ్య, ఎం.బ్రహ్మయ్య,గుంటూరు రంగనాయకులు, ఎస్.ఉమామహేశ్వరరావు, ఆర్యవైశ్య నాయకులు నీలిశెట్టి వెంకట సుబ్బారావు, వేమా కృష్ణారావు, మాజీ జర్నలిస్టు జి.కోటేశ్వరరావు, ఏపీయూడబ్ల్యూజే జిల్లా కార్యదర్శి దాసరి కనకయ్య, సీనియర్ జర్నలిస్టు శిఖాకొల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## పిడుగు పడి మన్నంవారిపాలెంలో పలు గృహాల్లో రెండు లక్షలు పరికరాలు ధ్వంసం

**సంతనూతలపాడు, అక్టోబర్ 19, ప్రభాతవార్త**



సంతనూతలపాడు మండలం మున్నంవారిపాలెం గ్రామంలో శనివారం మధ్యాహ్నం కామేపల్లి సురేష్ గృహ ప్రాంగణ సమీపంలో పిడుగు పడి సమీపంలోని 10 గృహాల్లో రెండు లక్ష రూపాయలు విలువ చేసే విద్యుత్ పరికరాలు దెబ్బతిన్నాయి. టీవీలు, ఫాన్స్, హీటర్లు తదితర విద్యుత్ పరికరాలు ధ్వంసం అయ్యాయి.

## పంటలను పరిశీలించిన వ్యవసాయాధికారి కేవి రమణ

**హనుమంతునిపాడు, అక్టోబర్ 19, ప్రభాతవార్త**



వరుసగా కురుస్తున్న వర్షాల కాలరణంగా మండల పరిధిలోని ముప్పళ్లపాడు, హాజీపురం తదితర గ్రామాల్లో మిరప, కంది, వరి, సజ్జ, పొగాకు పంట పొలాలను శనివారం మండల వ్యవసాయాధికారి కేవి రమణ పరిశీలించి పంటలకు నష్టం వాటిల్లకుండా రైతులు పాటించాల్సిన పద్ధతుల గురించి వివరించి వర్షాల వలన వివిధ పంటల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలిపారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ గ్రామాల్లో వరి పెరుగుదల దశలో ఉందని, ఈ వర్షపు నీరు వలన ముంపుకు గురైతే త్వరగా నీటిని బయటకి పంపాలని, ఎకరాకు 30 కిలోల యూరియా, 15 కిలోల పొటాషియం పైపాటుగా వేయాలని, పాము పొడ తెగులు ఉధృతి ఎక్కువగా రావడానికి అవకాశం ఉన్నందున ఈ తెగులు దుబ్బు చేసే దశ నుండి ఆకులపై మచ్చలు ఏర్పడిన పెద్దవై పాము పొడ మచ్చలుగా మారుతాయి, ఉధృతి ఎక్కువైనచో మొక్కలు ఎండిపోతాయి. నివారణకు ప్రాఫికొనజోల్ రెండు మిల్లీ లీటర్లు లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని, అధిక నీటి ప్రవాహం వల్ల సుడిదోమ ఆశించే అవకాశం ఉన్నందున నివారణకు 1.5 గ్రాములు ఎసిఫేట్ లేదా 0.25 గ్రాములు ఇమిడాక్లోప్రిడ్ లేదా 0.2 గ్రాముల థయోమిథాక్సిన్ పిచికారి చేసుకోవాలని, కంది పంటలో వర్షపు నీరు ఎప్పటికప్పుడు పొలంలో నుండి తీసివేయాలని, మూడు గ్రాముల కాపర్ ఆక్సిక్లోరైడ్‌ను లీటరు కలిపి పైరు తడిచేలా పిచికారి చేయాలని , అలాగే పొటాషియం నైట్రేట్ 10 గ్రాములు ఒక లీటరు నీటికి కలిపి 200 లీటర్ల మందు ద్రావణంను పిచికారి చేయాలని, ఎండు తెగులు నివారణకు ఒక గ్రామం కార్బెండిజం లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని, అదే విధంగా మండలంలో సజ్జ కంకి దశలో కోతకు సిద్దంగా ఉన్నందువలన వర్షపు నీరు నిల్వకుండా ఎప్పటికప్పుడు పొలం నుండి తీసివేయాలి. వర్షాలు అధికమై నేలలో తేమ ఎక్కువగా ఉన్న పరిస్థితుల్లో పొటాషియం నైట్రేట్ లేదా ఒక శాతం నీటిలో కరిగే ఎరువులు అయినా 19:19:19 లేదా 20:20:20 పిచికారి చేయాలని, కోత కోసిన వైరులో గింజ మొలక రాకుండా పాడుకాకుండా ఉండాలంటే వర్షాలు తగ్గిన వెంటనే కంకులపై ఉప్పును ఒక లీటరు నీటికి 50 గ్రాములు కలిపి పిచికారి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విలేజ్ హార్టికల్చర్ దేవిరెడ్డి శారద, రైతు సేవ కేంద్రం సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బాలింతలకు రక్తహీనతపై అవగాహన

**పామూరు, అక్టోబర్ 19, ప్రభాతవార్త**



బాలింతలు, గర్భిణీ స్త్రీలు రక్తహీనత నివారణ కొరకు పౌష్టికాహారం తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ గోళ్ళ పద్మజా తెలిపారు. మండలంలోని బొట్లగూడూరు పంచాయతీ పరిధిలోని అబమందాపురం గ్రామంలో గ్రామీణ ప్రాంతాల్లోని గర్భిణీ స్త్రీలకు రక్తహీనత వల్ల తీవ్ర అనారోగ్యం పాలవుతుండటమే కాక పిండంలోని బిడ్డ ఎదుగుదల క్షీణిస్తుందని, తద్వారా పుట్టబోయే బిడ్డ బలహీనంగా ఉండటం జరుగుతుందన్నారు. వీటికి మునగ ఆకుతో చేసిన అనేక వంటకాలు శక్తి నివ్వడమే కాక రక్తాన్ని అభివృద్ధి చేసి బిడ్డ పౌష్టికంగా, ఆరోగ్యవంతంగా ఉండేందుకు సహకరిస్తుందన్నారు. మునగ ఆకుతో తయారు చేసిన పిండి వంటకాలు, కూరలు చేసుకుని సకాలంలో భుజించాలన్నారు. రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడిన తరువాత అంగన్‌వాడీ కేంద్రంలో ఎన్నో మార్పులు జరిగి పిల్లలకు నాణ్యమైన ,పౌష్టికాహారం అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం ప్రత్యూష, ఆశా వర్కర్ మంగమ్మ, అంగన్‌వాడీ కార్యకర్తలు మనెమ్మ, కుమారి, అరుణ, దీప్తి, కే.నాగదివ్య, పద్మ, ఏ.సావిత్రి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## టంగుటూరులో పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాల కార్యక్రమం

**టంగుటూరు, అక్టోబర్ 19, ప్రభాతవార్త**



మండల కేంద్రమైన టంగుటూరులోని పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాల కార్యక్రమం పంచాయతీ కార్యాలయం సమీపంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి, దామచర్ల సత్య అతిధులుగా రావాల్సి ఉండగా వర్షం కారణంగా టంగుటూరు మండల మాజీ ఎంపీపీ చదలవాడ చంద్రశేఖర్, మాజీ సర్పంచ్ బెల్లం జయంతిబాబు ముఖ్య అతిధులుగా విచ్చేసి పల్లె పండుగను ప్రారంభించారు. రోడ్లకు శంకుస్థాపన చేసి ఉపాధి హామీ పనుల ద్వారా మంచి కార్యక్రమాలు చేయవచ్చని బెల్లం జయంతిబాబు అన్నారు. అదే విధంగా మాజీ ఎంపీపీ చదలవాడ చంద్రశేఖర్ మాట్లాడుతూ గతంలో వైసీపీ ప్రభుత్వం అనేక విధాలుగా అభివృద్ధికి జరగకండా అడ్డుపడిందని, ఆగిపోయిన పనులు మన ప్రభుత్వంలో చేసుకోవచ్చని, ప్రభుత్వం వారు వచ్చే పథకాలన్నీ ప్రజలకు చేరువ అయ్యేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. దీపావళి కానుక అదే విధంగా బస్సు ప్రయాణం వాటి గురించి త్వరలో నిర్ణయం తీసుకుంటారని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు త్వరలోనే ప్రకటిస్తారని ఇచ్చిన హామీలు నిలబెట్టుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కామిని విజయ్‌కుమార్, టీడీపీ సీనియర్ నాయకులు బెజవాడ వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ తోకల భారతి, వార్డు సభ్యులు, ఎంపీడీఓ, డిప్యూటీ తహశీల్దార్ శ్రీనాథ్, మమత, ఈవో హరిబాబు, వెలుగు సిబ్బంది, ఏపీవో సుభాషిణి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వైసీపీ కార్యకర్తను పరామర్శించిన దద్దాల

**కనిగిరి, అక్టోబర్ 19, ప్రభాతవార్త**



అనారోగ్యం విశ్రాంతి తీసుకుంటున్న కనిగిరి మండల బుడ్డాయిపల్లి గ్రామానికి చెందిన వైసీపీ కార్యకర్త మద్దిరాల నాగార్జునరెడ్డిని శనివారం కనిగిరి వైసీపీ ఇన్‌ఛార్జ్ దద్దాల నారాయణయాదవ్ పరామర్శించారు. ఆరోగ్యం పట్ల శ్రద్ద చూపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కనిగిరి మండలం జడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, నియోజకవర్గ ఎస్సీ సెల్ నాయకులు కటికల రత్నం,నాగిరెడ్డిపల్లి సర్పంచ్ స్వర్ణ ఏడుకొండలురెడ్డి, సంగటి మహేంద్రరెడ్డి, తమ్మినేని ఉమాశంకర్, మిట్ట రమేష్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## రైన్‌కోట్స్ పంపిణీ చేసిన కమీషనర్ డానియల్ జోసఫ్

**కనిగిరి, అక్టోబర్ 19, ప్రభాతవార్త**



పురపాలక సంఘం పరిధిలో విధులు నిర్వహించే మున్సిపల్ కార్మికులకు వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని పురపాలక సంఘం కమీషనర్ డానియల్ జోసఫ్ మున్సిపల్ కార్యాలయంలో శనివారం మున్సిపల్ కార్మికులకు రైన్‌కోట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈసందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ ఎండనకా, వాననకా పురపాలక సంఘం పరిశుభ్రతకు పాటుపడే మున్సిపల్ కార్మికుల ఆరోగ్య పరిస్థితుల దృష్ట్యా వర్షా కాలంలో రైన్ కోట్లను అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ నాయబ్ రసూల్, హెల్త్ ఇన్‌స్పెక్టర్ చెన్నకేశవులు, సచివాలయ సిబ్బంది, మున్సిపల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## బాలికల ఉన్నత పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన జడ్జి భరత్‌చంద్ర

**కనిగిరి, అక్టోబర్ 19, ప్రభాతవార్త**



కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని పీఎం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలను రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఆదేశాల మేరకు కనిగిరి మండల న్యాయసేవాధికార సంస్థ చైర్మన్, జడ్జి కే.భరత్ చంద్ర శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాలలో ఆహారం, తాగునీరు, కిచెన్, క్లాస్ రూమ్స్, టాయిలెట్స్‌లను పరిశీలించారు. విద్యార్థినీలకు మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా, లేదా అనే విషయంలో నేరుగా విద్యార్థులతో సమాచారాన్ని సేకరించారు. మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారని, ఇప్పుడు ఇచ్చే బియ్యం కాకుండా సన్న బియ్యం ఏర్పాటు చేయాలని విద్యార్థులు జడ్జికి తెలియజేశారు. మధ్యాహ్నం భోజన పథకంలో నాణ్యమైన సన్నబియ్యం ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. పాఠశాలలో ఎలాంటి సమస్య ఉన్నా మండల న్యాయసేవాధికార సంస్థను సంప్రదించవచ్చని విద్యార్థులకు తెలియజేశారు. ప్రతి రోజు పాఠశాలకు వచ్చి విద్యాబుద్దులు నేర్చుకోవాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం పాఠశాల రికార్డ్సు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి పాల్గొన్నారు.

## : లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే చర్యలు - ఎస్సై కే.మాధవరావు

**హనుమంతునిపాడు, అక్టోబర్ 19, ప్రభాతవార్త**



వాహనదారులు ఎటువంటి లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే చట్టబద్ధమైన చర్యలు తీసుకుంటామని హెచ్‌ఎంపాడు ఎస్సై మాధవరావు హెచ్చరించారు. శనివారం కనిగిరి– వేములపాడు రోడ్డు వద్ద వాహన తనిఖీలు నిర్వహించారు. పలు ద్విచక్ర వాహనాలు ఆటో తదితర వాహనాలను తనిఖీ చేసి సరైన పత్రాలు లేని వాహనాల మీద కేసులు నమోదు చేశారు. వాహనాలకు సరైన అనుమతి పత్రాలు లేకుండా లైసెన్సులు లేకుండా వాహనాలు నడిపితే తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రతి ఒక్కరూ వాహనాలు నడిపే సమయంలో సరైన పత్రాలు కలిగి ఉండాలని, ద్విచక్రవాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. అనంతరం డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించి మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో ఎస్సై వెంట స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## పర్మిషన్ లేకుండా బాణసంచా అమ్మితే చర్యలు - ఎస్సై కే.మాధవరావు

**హనుమంతునిపాడు, అక్టోబర్ 19, ప్రభాతవార్త**



ప్రభుత్వం పర్మిషన్ లేకుండా బాణసంచా అమ్మితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హనుమంతునిపాడు ఎస్సై కే.మాధవరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎవరైనా షాపులు పెట్టుకోవాలంటే ప్రభుత్వ అనుమతి అవసరమని, పర్మిషన్ తీసుకోవాలని సూచించారు. పర్మిషన్ లేకుండా అక్రమంగా నిర్మించిన నివాస ప్రాంతంలో బాణసంచా నిల్వ ఉంచిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## బేస్తవారిపేట పట్టణంలో పల్లె పండుగ కార్యక్రమం

**బేస్తవారిపేట, అక్టోబర్ 19, ప్రభాతవార్త**

పల్లె పండుగ ప్రగతికి అండగా కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఉదయం 11గంటలకు గిద్దలూరు నియోజకవర్గం ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా బేస్తవారిపేట గ్రామం నందు సీసీ రోడ్ల నిర్మాణం కొరకు శంకుస్థాపన కార్యక్రమం మండల పరిషత్ కార్యాలయం వద్ద నిర్వహించబడును. బేస్తవారిపేట గ్రామ పంచాయతీలో మొత్తం రూ.93 లక్షల రూపాయలతో సీసీ రోడ్ల నిర్మాణం ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డిచే ప్రారంభోత్సవం చేయబడును.

## మంత్రి గొట్టిపాటి ఆదేశాలతో...

### - పుట్టవారిపాలెంలో శర వేగంగా విద్యుత్ సమస్యల పరిష్కార పనులు

**అద్దంకి రూరల్, అక్టోబరు 19, ప్రభాతవార్త**



రాష్ట్ర విద్యుత్ శాఖా మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదేశాలు విద్యుత్ శాఖ అద్దంకి ఈఈ నల్లూరి మస్తాన్‌రావు సూచనలతో సంతమాగులూరు ఏఈఈ దీపక్ రెడ్డి మరియు పుట్టవారిపాలెం సర్పంచ్ మరియు మండల సర్పంచుల సంఘ అధ్యక్షులు సన్నెబొయిన గురుబ్రహ్మం పర్యవేక్షణలో సంతమాగులూరు మండలం పుట్టవారిపాలెం లో లో ఓల్టేజ్ సమస్య పరిష్కారానికి పనులు శర వేగంగా జరుగుతున్నాయి. గ్రామంలో విద్యుత్ లోఓల్టేజ్ సమస్యలు పరిష్కరించాలని పుట్టవారిపాలెం ప్రజలు గత కొంతకాలంగా ఎదుర్కొంటున్న లోఓల్టేజ్ సమస్యను గ్రామ సర్పంచ్ సన్నెబొయిన గురుబ్రహ్మం మంత్రి రవికుమార్ దృష్టికి తీసుకు పోయారు. ప్రజాసమస్యపై స్పందించిన మంత్రి రవికుమార్ అద్దంకి ఈఈ మస్తాన్‌రావుకు తక్షణమే పుట్టవారిపాలెంలో లో ఓల్టేజ్ సమస్యకు శాస్వత పరిష్కాం చేయాలని ఆదేశించారు. మంత్రి ఆదేశాలమేరకు ఈనెల 16న ఈఈ మస్తాన్‌రావు, ఏఈఈ దీపక్‌రెడ్డి లు పుట్టవారిపాలెం విచ్చేసి సర్పంచ్ గురుబ్రహ్మం తో కలసి గ్రామస్తులు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకుని వారం రోజుల్లో సమస్యలకు శాస్వత పరిష్కారం చూపుతామని తెలిపారు. ఈమేరకు సమస్య పరిష్కారానికై పనులు వరవేగంగా జరుగుతున్నాయి. పనులను శనివారం ఈఈ మస్తాన్‌రావు, ఏఈఈ దీపక్‌రెడ్డి, పుట్టవారిపాలెం సర్పంచ్ గురుబ్రహ్మంలు పరిశీలించారు. ఈ సందర్భంగా ఈఈ మాట్లాడుతూ సోమవారం లోగా పుట్టవారిపాలెం విద్యుత్ సమస్యలు లేకుండా చేస్తామని తెలిపారు. పుట్టవారిపాలెం పరిధిలోనే అద్దంకి-నార్కెట్‌పల్లి కాసుబ్రహ్మానందరెడ్డి నామ్ ఎక్స్‌ప్రెస్ వే లో మసీదు వద్ద రోడ్డు మధ్యలో ఉన్న విద్యుత్ స్థంభం ప్రమాదకరంగా ఉందని దాని స్థానే మరో స్థంభం ఏర్పాటు చేసి ప్రమాదాలు జరుగకుండా చూడాలని మసీదు వద్ద ట్రాన్స్ ఫార్మర్ వద్ద ఫీజు క్యారియర్లు కూడా ప్రమాదకరంగా ఉన్నాయని తెలుపడంతో ఆ పనులు కూడా రెండు రోజుల్లో పూర్తి చేయిస్తానని ఈఈ మస్తాన్ రావు తెలిపారు.

## బొంతా సువర్ణరాజుకు అమెరికా గ్లోబల్ హ్యూమన్ పేస్ యూనివర్సిటీ గౌరవ 'డాక్టరేట్' ప్రధానం

**అద్దంకి రూరల్, అక్టోబరు 19, ప్రభాతవార్త**



సంతమాగులూరు మండలం కామేపల్లి గ్రామంలోని కామేపల్లి క్రీస్తు సంఘం ప్రార్ధనా మందిరం బోదకులు జొంతా సువర్ణరాజుకు అమెరికా లోని దిలావర్ స్టేట్ కు చెందిన గ్లోబల్ హ్యూమన్ పేస్ యూనివరిటీ అనుబంధంగా పాండిచ్చేరికి చెందిన యూనివర్సిటీ వారు గౌరవ డాక్టరేట్ ప్రధానం చేశారు. ఈమేరకు పాండిచ్చేరిలో శనివారం నాడు జరిగిన వేదికలో యూనివర్శిటీ ప్రతి నదులు డాక్టర్ పి.మూన్యేల్,కె.వెంకటేశన్, పాండిచ్చేరి వ్యవసాయ శాఖా మంత్రి సి.డీజేకోమర్ తదితరుల సమక్షంలో బొంతా సువర్ణరాజు కు గౌరవ డాక్టరేట్ పట్టాను అందజేసినట్లు సువర్ణరాజు తెలిపారు. సువర్ణరాజుకు గౌరవ డాక్టరేట్ దక్కడం పట్ల కామేపల్లి గ్రామస్థులు, సంఘ సభ్యులు పలువురు ప్రజా ప్రతి నిధులు, మందిర భక్తులు తదితరులు అభినందించారు.

## నాడు పేద విద్యార్ధిని ఉన్నత చదవులకు ప్రోత్సాహం

### - నేడు 108 వాహన సిబ్బందికి సహకారం

### - మంత్రి గొట్టిపాటి స్పూర్తి - చేవూరి వాసురెడ్డి ప్రజాసేవపై ఆసక్తి

**అద్దంకి రూరల్, అక్టోబరు 19, ప్రభాతవార్త**






ప్రజా సేవేతన పరమావదిగా ఎన్నికల సమయంలో తప్ప రాజకీయాలకు తావులేకుండా సేవలు అందించే రాష్ట్ర విద్యుత్ శాఖా మంత్రి గొట్టిపాటి రవికుమార్ అడుగు జాడల్లో నడిచే సంతమాగులూరు కు చెందిన చేవూరి వాసురెడ్డి టీడీపీ రాష్ట్ర నాయకులు అట్లా చిన్న వెకంటరెడ్డి సూచనలతో తమ నేత గొట్టిపాటి స్పూర్తిగా పలు సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. సంతమాగులూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గత మార్చిలో జరిగిన పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ తో మార్కులు సాదించిన పాతమాగులూరు గ్రామానికి చెందిన షేక్ సుహనా తన కుటుంభ ఆర్థిక పరిస్థితుల నేపద్యంలో ఉన్నత చదువులు చదివించలేని సుహనా తల్లి ముస్లిం మతానికి చెందిన మదర్సా లో చేర్పించిందని తెలుసుకున్న వాసు రెడ్డి ఉత్తమ మార్కులు సాదించి పేద విద్యార్థిని భవిష్యతు మదర్సాలకు పరిమితం కాకూడదని ఉన్నత చదువులు చదవి దేశ ఉజ్వల భవిష్యత్తులో భాగస్వామ్యురాలు కావాలని ఆకాంక్షించారు.షేక్ సుహనా ఉన్నత చదువులకు తాను పూర్తిగా ఆర్థిక సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు. వెను వెంటనే నరసరావుపేటలో ఉత్తమ కార్పోరేట్ కళాశాల ఆక్స్ ఫర్డ్ జూనియర్ కళాశాల యాజమాన్యంతో మాట్లాడి పేద విద్యార్ధిని ఉన్నత చదువులకు కళాశాల యాజమాన్యం కూడా కొంత రాయితీతో విద్య అందించేందుకు ఒప్పించి ఇంటర్‌లో ఐఐటి విభాగంలో చేర్పించారు. వాసురెడ్డి తన వంతుగా చెల్లించాల్సి న పీజులు కూడా చెల్లించారు. అదే స్పూర్తితో సంతమాగులూరు 108 వాహన సిబ్బంది విశ్రాంతి తీసుకునే గదిలో ఫ్యాన్‌కూడా లేదని సిబ్బంది ద్వారా తెలుసుకున్న చేవూరి వాసురెడ్డి వెంటనే శనివారం వారికి సీలింగ్ ఫ్యాను అందజేశారు.పమాజమే దేవాలయమని భావించే తమ నాయకుడు మంత్రి గొట్టిపాటి రవికుమార్ తమకు స్పూర్తిగా నిలుస్తారని వాసురెడ్డి పేర్కొన్నారు.

## విద్యార్ధులకు అర్ధమయ్యే రీతిలో బోధించండి

### - ఎంపీడీఓ వెంకటరామిరెడ్డి

**రాచర్ల, అక్టోబర్ 19, ప్రభాతవార్త**



విద్యార్ధులకు అర్ధమయ్యే రీతిలో బోధించాలని మండల ఎంపీడీఓ ఎస్.వెంకట రామిరెడ్డి అన్నారు. మండలంలోని జేపీ చెరువు ప్రాధమిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల పరిసరాలు ఉపాధ్యాయులు విద్యార్ధుల రికార్డులు, మధ్యాహ్న భోజనం అన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యమైన విద్యతో పాటు నాణ్యమైన భోజనం కూడా అందించాలని మెనూ ప్రకారం అందించాలన్నారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించి సక్రమంగా విధులకు హాజరు కావాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి, సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించి కార్యక్రమాలు చేపడుతుందని వాటిని సద్వినియోగం చేసుకుని పాఠశాలను అభివృద్ధి చేసుకోవాలని, సమస్యలు పరిష్కరించుకోవాలని అన్నారు. ప్రతి విద్యార్ధి ఉత్తమ ఫలితాలు సాధించేందుకు అవసరమైన విద్యను అందించాలని, అర్ధమయ్యే విధంగా బోధించాలని అన్నారు. మధ్యాహ్న భోజనాన్ని విద్యార్ధులతో పాటు రుచి చూచి చాలా బాగుందని, ఇలాగే అందించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విస్తరణాధికారి ఐ.వెంకటేష్, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా అట్లతద్దె పర్వదిన వేడుకలు

**బల్లికురవ, అక్టోబర్ 19, ప్రభాతవార్త**



ఆడపడుచులకు అత్యంత పవిత్ర పండుగగా భావించే అట్లతద్ది పర్వదినం వేడుకలు శనివారం మండలంలో ఘనంగా నిర్వహించారు. వివాహిత స్త్రీల సామరస్య పూర్వకమైన దీర్ఘకాలిక సంబంధాల కోసం ఆశీర్వాదాలు కోరుతూ వారి ఆధ్యాత్మిక బలం, సానుకూల ప్రభావాన్ని జరుపుకుంటూ గౌరీ దేవిని గౌరవిస్తుంది. అట్లతద్ది వ్రతంలో అంతటి ప్రాముఖ్యత గౌరీదేవికి ఉంటుంది. పురాణాల ప్రకారం అట్లతద్ది అనేది గౌరీ దేవి సూచించిన ఒక ఆచారం. ఇది పెళ్లి కాని యువతులందరూ తగిన వరుడి కోసం ఆమె ఆశీర్వాదం కోసం ఆచరించాలని సూచించారు. పురాతన కాలంలో, ఒక పెద్దరాజ్యానికి చెందిన ఒక యువరాణి అట్ల తద్దిని వ్రతం చేసి దేవిని ఆరాదించాలనుకుంది, కానీ ఆమె దాహం మరియు ఆకలితో మూర్ఛపోవడంతో అది పూర్తి చేయలేకపోయింది. ఆమె పరిస్థితిని చూసి, ఆమె సోదరులు ఆమెను రక్షించాలని నిర్ణయించుకున్నారు. నిండు చంద్రుని పోలిన అగ్ని ప్రతిబింబం ఉన్న అద్దాన్ని ఆమెకు చూపించారు. చాలా సంవత్సరాల తరువాత యువరాణి పెద్దయ్యాక ఆమె కోసం తగిన జోడిని వెతుకుతున్నప్పుడు, యువవరుడు ఎవరు కనుగొనబడలేదు. చివరికి, ఆమె సోదరులు ఆమెకు ఒక వృద్ధుడితో వివాహం నిశ్చయించారు. నిరాశ, కోపంతో యువరాణి అడవికి పారిపోయి ఒక మర్రి చెట్టు కింద ఏడవడం ప్రారంభించింది. ఆమె పరిస్థితిని చూసిన పరమశివుడు, పార్వతీదేవి ఆమె ఎదురుగా ఆవిర్భవించి, అట్లతది వ్రతం సరిగ్గా పూర్తి చేయకపోవడంతో ఈ పరిస్థితి వచ్చిందని వివరించారు. ఈ సంఘటన తరువాత, యువరాణి తిరిగి వెళ్లి ఆదేశానుసారం పండుగ యొక్క వ్రతాన్ని పూర్తి చేయడంతో మంచి వరుని వివాహం జరుగుతుంది. అందుకే తెలుగింటి ఆడపడుచులకు అట్లతది అంటే అంతటి అభిమానం.

## చెరువులను తలపిస్తున్న రహదారి

**హనుమంతునిపాడు, అక్టోబర్ 19, ప్రభాతవార్త**



కనిగిరి నుండి కంభం వరకు పోవు హనుమంతునిపాడు మండలం రహదారి చెరువులను తలపిస్తున్నాయని సీపీఎం మండల నాయకులు బడుగు వెంకటేశ్వర్లు తెలిపారు. రొయ్యల చెరువులు, చేపల చెరువులు లాగా ఆర్అండ్‌బి రోడ్డు పెద్దపెద్ద నీటి కుంటలుగా మారిపోయాయని తెలిపారు. ఓవి రోడ్డును డబల్ రోడ్డుగా నిర్మాణం చేపట్టే క్రమంలో గత ప్రభుత్వ కాలంలో నేల చట్టాలను బ్రిడ్జిలను తీసివేసి వాటి స్థానంలో కొత్తవి నిర్మించే క్రమంలో రోడ్లు గుంతలమయమయ్యాయని తెలిపారు. వేములపాడు బస్టాండ్, హనుమంతునిపాడు బస్టాండ్ హనుమంతునిపాడు నుండి అడ్డరోడ్డు వరకు పెద్ద పెద్ద నీటి కుంటలు ఏర్పడ్డాయని మోటారు వాహనాలు ఆటోలు గుంతల్లో తిరగబడే పరిస్థితి ఏర్పడిందని నీళ్లు నిండి ఉండటం వలన వాహనదారులకు ఎక్కడ రోడ్డు ఉంది.. ఎక్కడ గుంత ఉంది అని అర్ధం కాక పడిపోతున్నారని వెంటనే హనుమంతునిపాడు మండలం రోడ్డును నిర్మాణం చేపట్టి ప్రయాణికుల అవస్థలు తీర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం చేసినటువంటి నిర్లక్ష్యాన్ని నూతన ప్రభుత్వం కొనసాగింపు చేయవద్దని విజ్ఞప్తి. గత పది సంవత్సరాల కాలంలో ఇద్దరు శాసనసభ్యులకు హనుమంతునిపాడు మండల ప్రజలు మొరపెట్టుకున్నా వీరి మొరాలకించలేదని గుర్తు చేశారు. తక్షణమే అవసరమైన నిధులు కేటాయించి రోడ్డును సంపూర్ణంగా వేయించేందుకు జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకోవాలని ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## కొండచిలువను పట్టుకున్న అటవీశాఖ అధికారులు

**అర్ధవీడు, అక్టోబర్ 19, ప్రభాతవార్త**



అర్ధవీడు మండలంలోని స్థానిక అప్పలస్వామి అనే వ్యక్తి పొలం దగ్గర పని చేస్తూ ఉండగా చెట్ల చాటున కొండ శిలువను గుర్తించి స్థానికంగా ఉండే అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న అటవీశాఖ సిబ్బంది మురళీకృష్ణ వచ్చి కొండచిలువను బంధించి అటవీ ప్రాంతంలో వదిలిపెట్టారు. కొండచిలువను అడవి ప్రాంతంలో వదిలిపెట్టినందుకు గాను స్థానిక రైతులు అటవీశాఖ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

## దుకాణాన్ని ముట్టడించిన ప్రజలు

**బల్లికురవ, అక్టోబర్ 19, ప్రభాతవార్త**




మండలంలోని కొప్పెరపాడు గ్రామంలో అప్పుఇచ్చిన తమ సొమ్ము ను వసూళ్లు చేసుకునేందుకు వడ్డికి సొమ్ములు ఇచ్చిన వారంతా దుకాణాన్ని ముట్టడించారు. వివరాల్లోకి వెళ్తే.. కొప్పెరపాడు గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ప్రధాన రహదారి పక్కనే సిమెంటు ఇనుప కొట్టు నిర్వహిస్తున్నాడు. ఈ దుకాణం నిర్వహణ కోసం గ్రామంలోని పలువురు వద్ద నుండి భారీగా అప్పులు చేసినట్లు తెలిసింది. సంవత్సరాలు గడుస్తున్నా తమ అప్పు తీర్చకపోవడంతో సొమ్ములు ఇచ్చిన వారికి ఆగ్రహం వచ్చింది. దీంతో శనివారం ఒక్క సారిగా ఆ దుకాణాన్ని ముట్టడించారు. తమకు రావాల్సి న సొమ్ము ఇవ్వాల్సిందే పట్టుబట్టడంతో అప్పు తీసుకున్న వారు తనదైన శైలిలో స్పందించారు. బల్లికురవ ఎస్సై జీవీ చౌదరి ఇరువర్గాలను పిలిపించి ఈ వివాదానికి సంబంధించి కోర్టులో కేసు నడుస్తున్నందున కోర్టులోనే పరిష్కరించుకోవాలని మందలించి పంపించారు.

## అభివృద్ధి కార్యక్రమాల ద్వారా పల్లెల్లో పండుగ వాతావరణం కనిపిస్తుంది - ఎంపీడీఓ వెంకటరామిరెడ్డి

**రాచర్ల, అక్టోబర్ 19, ప్రభాతవార్త**



అభివృద్ధి కార్యక్రమాల ద్వారా పల్లెల్లో పండుగ వాతావరణం కనిపిస్తోందని మండల ఎంపీడీఓ సూర వెంకటరామిరెడ్డి అన్నారు. పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలు కార్యక్రమంలో భాగంగా మండలంలోని గుడిమెట్ల, గౌతవరం, అనంపల్లి, జేపీ చెరువు గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి శనివారం ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి మన ప్రభుత్వం మండలానికి రెండు కోట్ల యాభై లక్షల నిధులు మంజూరు చేసిందన్నారు. అందులో భాగంగా 60 లక్షల రూపాయల నిధులతో గుడిమెట్ట, గౌతవరం, జేపీ చెరువు, అనంపల్లి గ్రామాల్లో రోడ్డు పనులు ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. మంజూరైన నిధులతో గ్రామాల అభివృద్ధి చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల విస్తరణాధికారి ఐ.వెంకటేష్, పంచాయతీ ఆజ్ ఏఈఈ రంగస్వామిరెడ్డి, ఉపాధి హామీ ఏపీవో పి.మోషే, ఈసీ జే.నాగేశ్వరరావు, టెక్నికల్ అసిస్టెంట్లు, సచివాలయ కార్యదర్శులు వి.అనిల్ కుమార్, ఏవీ సురేష్, జి.ప్రతాప్ రెడ్డి, సీహెచ్ స్వప్న, వీరగురుడు, కే.నారాయణస్వామి, సచివాలయ ఉపాధి సిబ్బంది, నాయకులు కే.యోగానంద్, జి.జీవనేశ్వర్‌రెడ్డి, కాశిరెడ్డి, ఎం.చంద్రశేఖర్‌రెడ్డి, పి.శ్రీనివాసులు, ఎస్.రామకోటయ్య, ఎం.మురళీమోహన్, బి.శివ, ఎం.రామయ్య, వై.గోవిందయ్య, ఎస్.వెంకటపతి, బి.కాశయ్య, వై.పుల్లారావు, బి.రమేష్, కే.బాలయ్య, ఎన్.నరసింహులు, టి.రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## యుడైస్ అప్డేషన్ గురించి అవగాహన కలిగి ఉండాలి - ఎంఈఓ

**రాచర్ల, అక్టోబర్ 19, ప్రభాతవార్త**



యుడైస్ అప్డేషన్ గురించి ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని మండల విద్యాశాఖాధికారి వి.గిరిధర్ శర్మ అన్నారు. స్థానిక ఎంఈఓ కార్యాలయంలో శనివారం ఆయన ప్రాధమిక ప్రాధమికోన్నత ఉన్నత కేజీబీవీ గురుకుల ఏపీ మోడల్ స్కూల్ ప్రధానోపాధ్యాయులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యుడైస్ అప్డేషన్ 9, 10 తరగతి విద్యార్ధులకు యాప్ ఏఆర్ నెంబర్స్ ఎలా కేటాయించాలో ఎలా అప్లోడ్ చేయాలో అనే విషయాలపై తెలియజేశారు. అదే విధంగా ఫిర్‌కి యాప్ వీర గాథ ప్రశస్తయాన్ టీచర్స్, స్టూడెంట్స్ అటెండెన్స్ సక్రమంగా వేయాలని, బడి మానివేసిన పిల్లల వివరాలు, ఇతర విషయాల గురించి ఆయన వారితో చర్చించారు. కాబట్టి యుడైస్, తదితర సమాచారం ప్రకారం అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పూర్తిగా అధ్యయనం చేసుకుని కార్యక్రమాలు నిర్వహించుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రైమరీ అప్పర్ ప్రైమరీ జెడ్‌పీహెచ్‌ఎస్, కేజీబీవీ, గురుకుల మోడల్ స్కూల్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక అధికారులు, ప్రిన్సిపాల్‌లు, సీఆర్పీలు, ఐఈఆర్టీ తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ ప్రభుత్వం విధ్వంశాల ప్రభుత్వం

### - త్వరలో దర్శిలో అన్న క్యాంటీన్ ఏర్పాటు - టీడీపీ ఇన్‌ఛార్జీ గొట్టిపాటి లక్ష్మీ

**ముండ్లమూరు, అక్టోబర్ 19, ప్రభాతవార్త**



ముండ్లమూరు మండలంలో శనివారం దర్శి టీడీపీ ఇన్‌ఛార్జీ గొట్టిపాటి లక్ష్మీ పల్లె పండుగ వారోత్సవాల్లో భాగంగా శంకరాపురం, నూజల్లపల్లి, మారెళ్ళ, జమ్మలమడక, పూరిమెట్ల గ్రామాల్లో రోడ్లు, డ్రైన్‌ల నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా గొట్టిపాటి లక్ష్మీ మాట్లాడుతూ ఐదేళ్లలో రాష్ట్రాన్ని వైసీపీ సర్వనాశనం చేసిందని, మనం తిరిగి రాష్ట్రాన్ని పురోగతి వైపు నడిపించేందుకు సమిష్టిగా కృషి చేయడం అవసరమన్నారు. నిన్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధికి తాను చేస్తున్న నిరంతర కృషిని, పడుతున్న తపనను మాకు వివరించడం జరిగిందన్నారు. ఆయన స్పూర్తితో మన ప్రాంతాన్ని కూడా అభివృద్ధి ప్రాంతంగా మార్చుకునేందుకు కలిసికట్టుగా పని చేద్దామన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గ్రామాల అభివృద్ధికి గ్రామ పంచాయతీ వారోత్సవాలు పేరుతో పల్లె పండుగను నిర్వహిస్తూ పల్లెల్లో ప్రగతి కోసం సంక్షోభంలో ఉన్న ఈ సమయంలో అభివృద్ధి కోసం నిదులను కేటాయించి రోడ్లు, డ్రైన్లు నిర్మించుకునే ఒక సదవకాశాన్ని మనకు అందజేశారన్నారు. ప్రభుత్వం ఇచ్చిన నిధులతో గ్రామాల్లో అభివృద్ధి పనుల నాణ్యత, ప్రజల జవాబుదారితనంతో ప్రజా సంక్షేమం కోసం మంచి చేయాల్సి న అవసరం బాధ్యత మనపై ఉందన్నారు. అధికారులు, పార్టీ నేతలు, కూటమి నేతలు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో అభివృద్ధి కోసం పాటుపడదామన్నారు. నాలుగు నెలలు కూటమి ప్రభుత్వం అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ముందుకు తీసుకెల్లడం జరిగిందని, ఆనాడు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేసే దిశగా ఒక్కొక్కటి ప్రారంభిస్తూ ముందుకు వెళ్తుందన్నారు. త్వరలో దర్శి పట్టణంలో మనం కూడా అన్న క్యాంటీన్ ను ఏర్పాటు చేయబోతున్నామని, దీపావళి కానుకగా మహిళలకు ఇచ్చిన ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం కూడా అమల్లోకి వస్తుందని ప్రకటించారు.ఇటీవల కురిసిన వర్షాలకు తాళ్లూరు, ముండ్లమూరు మండలాల్లో అనేక వాగులపై లెవల్ బ్రిడ్జిలు ఉండడం వల్ల రాకపోకలకు చాలా ఇబ్బందిగా మారిందని, వెంటనే ఆ బ్రిడ్జిలు నిర్మాణానికి సంబంధిత అధికారులతో మాట్లాడి కృషి చేస్తానని, డాక్టర్ లక్ష్మీ హామీ ఇచ్చారు. తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. దొనకొండ ప్రాంతంలో వలసలు నివారించే పారిశ్రామిక వాడ పనులు తిరిగి ప్రారంభమయ్యే విధంగా ముఖ్యమంత్రితో మాట్లాడతానన్నారు. దర్శి ప్రాంతంలో ఇంటర్నేషనల్ డ్రైవింగ్ స్కూల్, దొనకొండలో పారిశ్రామిక వాడ, కళ్యాణ మండపం నిర్మాణం, రైతు బజార్ నిర్మాణం, ప్రభుత్వ డిగ్రీ కాలేజీ నిర్మాణం ఇలా అనేక కార్యక్రమాలను గత తెలుగుదేశం ప్రభుత్వం ప్రారంభిస్తే వైసీపీ ప్రభుత్వం పట్టించుకోకుండా వర్గా బేధాలు, వైశమ్యాలలు ప్రాధాన్యతనిచ్చి ప్రజా సంక్షేమాన్ని, అభివృద్ధిని గాలికి వదిలేసిందని అన్నారు. వాటన్నింటిని తిరిగి ప్రారంభమయ్యే దిశగా దర్శి అభివృద్ధి సమాధానంగా ముందుకు వెళ్దామని వివరించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అన్ని అమలవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మందలపు వెంకటరామయ్య, మాజీ జడ్పీటీసీ కొక్కెర నాగరాజు, మాజీ మండల టీడీపీ అధ్యక్షులు, క్లష్టర్ సుంకర రాఘవరెడ్డి, ముండ్లమూరు మండలంలోని వివిద హోదాల్లో ఉన్న టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, మహిళలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## డాక్టరేట్ అందుకున్న వేముల వాసి శ్రీనివాసరావు

**ముండ్లమూరు, అక్టోబర్ 19, ప్రభాతవార్త**



ముండ్లమూరు మండలంలోని వేముల గ్రామానికి చెందిన దేవ వరపు శ్రీనివాసరావు తమిళనాడు రాష్ట్రంలోని అన్నామలై విశ్వవిద్యాల యం నుండి గురువారం జరిగిన 86వ స్నాతకోత్స వం నందు గౌరవ డాక్టరేట్ పట్టా తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవి చేతుల మీదుగా తీసుకున్నారు. వేముల గ్రామానికి చెందిన దివంగత దేవవరపు వెంకటేశ్వర్లు, హెడ్ మాస్టర్ కుమారుడు దేవవరపు శ్రీనివాసరావుకు అన్నామలై విశ్వవిద్యాలయంలో డాక్టరేట్ ఎస్ అను హెచ్ నాయర్ పర్యవేక్షనలో కంప్యూటర్ సైన్స్, ఇంజనీరింగ్ విభాగంలో వివిధ అభ్యసన నామాలను ఉపయోగించి ఆటోమేటిక్‌గా న్యూమోనియా వర్గీకరణ కోసం వ్యవస్థను రూపొందించారు. ప్రస్తుతం హైదరాబాద్‌లోని శ్రీనిధి ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ కాలేజీలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. డాక్టరేట్ పొందిన దేవవరపు శ్రీనివాసరావును కళాశాల యాజ మాన్యం,అధ్యాపకులు, మండలంలోని పలు ఉపాధ్యాయులు,బంధువులు,గ్రామస్తులు అభినందించారు.

## రైతులకు టార్పాలిన్ పట్టలు అందజేత

**దర్శి, అక్టోబర్ 19, ప్రభాతవార్త**



దళిత బహుజన రిసోర్సు సెంటర్ ఆధ్వర్యంలో కృషి విజ్ఞాన కేంద్రం వారి సహకారంతో ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల ద్వారా 10 మంది ఎస్సీ రైతులకు టార్పాలిన్ పట్టలను లామ్‌ఫారం డీఈ, కేవీకే ఫ్రోగ్రాం కోఆర్డినేటర్, డీబీఆర్సీ ప్రతినిధులు అందజేశారు. తదుపరి ఉద్యాన పరిశోధన కేంద్రం సందర్శించడం జరిగింది. అక్కడ ఎస్సీ,ఎస్టీ రైతులకు మొక్కలపై, యాంత్రిక వస్తువులు, కూరగాయాలు, పూల మొక్కలపై సబ్సిడీ విధానంపై శాస్త్రవేత్తలతో మాట్లాడటం జరిగింది.

## కొత్తపల్లి, త్రిపురిసుందరిపురం గ్రామాల్లో పల్లెపండుగ పంచాయతీ వారోత్సవాలు

**దర్శి, అక్టోబర్ 19, ప్రభాతవార్త**




పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా శనివారం దర్శి మండలంలోని కొత్తపల్లి , త్రిపురిసుందరిపురం గ్రామ పంచాయతీల్లో సీసీ రోడ్డు, సైడు కాలువల నిర్మాణానికి భూమి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కనిగిరి డీఎల్‌డీఓ వెంకటేశ్వరరెడ్డి, ఎల్.కృష్ణమూర్తి, పీఓఆర్డీ ఏ.సుధాకరరావు, పంచాయతీ కార్యదర్శులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీల బలోపేతమే లక్ష్యం

**తాళ్లూరు, అక్టోబర్ 19, ప్రభాతవార్త**

పంచాయతీల బలోపేతమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి గొల్లపూడి వేణుబాబు పేర్కొన్నారు. శనివారం మండలంలోని కొర్రపాటివారిపాలెం పంచాయతీల్లో నిర్వహించిన పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాల్లో పాల్గొని రూ.15 లక్షలతో నిర్మిసూత్తున్న సీసీ రోడ్డు అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొర్రపాటి శ్రీదేవి, నాయకులు కొర్రపాటి రామయ్య, కోట చిరంజీవి, ఏపీవో మురళీ, ఈసీ ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి కళ్యాణ్, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.



20-10Pg5.qxd:20-10Pg5.qxd 01/01/01 7:04 AM Page 1



# ఇండియా కూటమి సీట్ల కేటాయింపులు ఖరారు



## సోరెన్ మళ్లీ సిఎం కావాలన్న లక్ష్యంతో వ్యూహాలు

**రాంచి, అక్టోబరు 19:** ఇండియాకూటమి పార్టీలు జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల్లో సమిష్టిగా పోటీచేసి గెలవాలని నిర్ణఇంచాయి. ముఖ్యమంత్రి హేమంత్‌సోరెన్ ఈమేరకు కూటమి ఆధ్వర్యంలో సీట్ల పంపకాలను ఖరారుచేసినట్లు తెలిపారు. మొత్తం 81 అసెంబ్లీ స్థానాలకుగాను జార్ఖండ్ ముక్తిమోర్చా 70 మంది అభ్యర్థులను పోటీకి దించుతోంది. సీట్ల పంపకాలపై సంఖ్యాపరంగా ఇప్పటికిప్పుడు చెప్పలేమని, మా కూటమి భాగస్వామి ఇపుడు మాతో లేనందున ఇప్పటికిప్పుడు చెప్పలేమన్నారు. ఎన్ని సీట్లలో ఏఏ పార్టీలు పోటీచేస్తాయనేది తర్వాత వెల్లడిస్తామన్నారు. ఆర్జేడి, వామపక్ష పార్టీలు మిగిలిన 11 స్థానాల్లో పోటీచేస్తాయని ఆయన అన్నారు. వచ్చే నవంబరు 13, 20 తేదీల్లో జార్ఖండ్‌లో పోలింగ్ జరుగుతుంది. ఓట్లలెక్కింపు నవంబరు 23వ తేదీ జరుగుతుంది. గత ఎన్నికల్లో జెఎంఎం 43 స్థానాలకు పోటీచేస్తే కాంగ్రెస్ 31 స్థానాల్లో పోటీచేసింది. ఈ సారి కాంగ్రెస్ కేవలం 27 లేదా 28 స్థానాల్లో మాత్రమే పోటీచేయనున్నట్లు తెలిసింది. జెఎంఎం తాను పోటీచేసేస్థానాలను పెంచుకోవాలని బలంగా విశ్వసిస్తున్నారు. మహాకూటమి ఆయనపేరుతో ప్రచారంచేస్తే ఓటుబ్యాంకు కూడా భారీగా పెరుగుతుందని చెపుతున్నారు. సిపిఐఎంఎల్ మార్క్సిస్టు కోఆర్డినేషన్‌కమిటీ కూడా ఈసారి జెఎంఎంతో చేతులు కలుపుతోంది. కాంగ్రెస్ జెఎంఎం, సిపిఐఎంఎల్‌లు కలిసి పోటీకి వస్తున్నాయి.

ఆర్జేడి ఏడుస్థానాల్లో గత అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేస్తే ఈసారి కొద్దిస్థానాలకే పరిమితం అవుతోంది. బాగోదార్ స్థానాన్ని సిపిఐఎంఎల్‌కు, నిరాస్స స్థానం ఎంఎంసికి ఇచ్చేందుకు అంగీకరించినట్లు సమాచారం. ఓపక్క ఎన్డీయే కూటమి ఇప్పటికే సీట్ల సర్దుబాటుచేసుకుంది. బిజెపి 68 స్థానాలు, మిత్రపక్షాలు అజ్‌సూ 10స్థానాలు, జనతాదళ్ యునైటెడ్ రెండు, ఎల్జేపీ ఛాత్రాస్థానంనుంచి పోటీచేయాలని నిర్ణయించారు. ఆమరుసటిరోజే శనివారం జెఎంఎం కూడా సీట్ల పంపకాలను ఒక కొలిక్కి తెచ్చుకోవడం విశేషం. నాలుగుపార్టీలు ఒక్కటిగా వచ్చి పోటీచేయడం జార్ఖండ్ చరిత్రలో ఇప్పటివరకూ లేదు. అందులోనూ ఎన్డీయే పరంగా లేనేలేదు. ఈసారి మొత్తం ఎలాగైనా సీట్లు సాధించుకోవాలన్న లక్ష్యంతో నాలుగుపార్టీలు ఏకమై పోటీచేస్తున్నాయి. అదేవిధంగా ఈపర్యాయం ఇండియా కూటమి పార్టీలు కూడా ఎన్డీయేకు ఎట్టిపరిస్థితుల్లోను స్థానం కల్పించకూడదన్న లక్ష్యంతో పోటీకి దిగుతున్నాయి. అంతేకాకుండా జెఎంఎంతోపాటు హేమంత్ సోరెన్ ప్రభుత్వం మొత్తం అవినీతిలో కూరుకునిపోయిందని ప్రచారంలో కీలకంగా చెపుతూ ఓటు బ్యాంకును రాబట్టుకోవాలని చూస్తోంది. గత ఎన్నికల్లో జెఎంఎం 81 స్థానాలకుగాను 30, కాంగ్రెస్ 16, ఆర్జేడి ఒక స్థానం గెలిచింది. మూడు పార్టీలు కూటమిగా ఏర్పడి ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసాయి. బిజెపి 25 స్థానాలు గెలిచింది. 2014లో 37 నుంచి 2019లో 25కి పడిపోయింది. అజ్‌సూ పార్టీ ఒంటరిగాపోటీచేసి రెండు మాత్రమే సీట్లు సాధించింది. ఈ సారి రాజకీయాలు మొత్తం మారిపోవడంతో జార్ఖండ్ ఎన్నికలు అటు ఎన్డీయే, ఇటు ఇండియా కూటమికి సైతం సవాల్‌గా మారుతున్నాయి.



శనివారం శ్రీనగర్‌లో 'కాశ్మీర్ మారథన్' సందర్భంగా ఒకరు హత్యకు గురవ్వడంతో భారీ బందోబస్తు ఏర్పాటు చేసిన దృశ్యం

# భారత్ దౌత్యవేత్తలపై నిఘా ఉంచాం

## కెనడా దురుసు వ్యాఖ్యలు



**ఒట్టావా, అక్టోబరు 19:** భారత్‌తో దౌత్య సంబంధాలు తీవ్రస్థాయిలో దెబ్బతింటున్నా కెనడా వైఖరిలో మాత్రం మార్పు రాలేదు. ఆ దేశ ప్రధాని జస్టిన్ ట్రూడో మాటల్నే విదేశాంగమంత్రి మెలానీ జోలీ వల్లెవేశారు. అక్కడున్న మిగిలిన దౌత్యవేత్తలపై నిఘా ఉంచామంటూ భారత్‌పై బురదజల్లే ప్రక్రియను కొనసాగించారు. అంతటితో ఆగకుండా భారత్‌ను రష్యాతో పోలుస్తూ అక్కసు వెళ్లగక్కారు. వియన్నా కన్వెన్షన్ ఒప్పంద ఉల్లంఘనకు పాల్పడితే సహించేది లేదని మెలానీ వ్యాఖ్యలు చేశారు. సిక్కుల అతివాద నేత హర్దీప్‌సింగ్ నిజ్జర్ హత్యకేసు అనుమానితుల జాబితాలో ఏకంగా భారత హైకమిషనర్ సంజయ్‌కుమార్ వర్మనుచేర్చింది. ఈ పరిణామం రెండు దేశాల మధ్య అగ్గిరాజేసింది. తాజా పరిణామాల నేపథ్యంలో ఆయన్ని, మరికొందరు అధికారుల్ని అక్కడి నుంచి వెనక్కి తెచ్చేయాలని కేంద్రం నిర్ణయించింది. ఢిల్లీలోని కెనడా తాత్కాలిక హైకమిషనర్ సహా ఆరుగురు దౌత్యవేత్తల్ని బహిష్కరించింది. ప్రతిగా కెనడా సైతం అదే తరహా నిర్ణయం తీసుకుంది. ఇలా ఉద్రిక్తతలు కొనసాగుతోన్న తరుణంలో మెలానీ మాట్లాడుతూ రష్యా, భారత్‌మధ్య పోలిక తెచ్చారు. మా దేశ చరిత్రలో ఇలాంటి పరిస్థితి ఎప్పుడూ చూడలేదు. అంతర్జాతీయ శక్తులు కెనడా గడ్డపై ఇలాంటి అణచివేతకు పాల్పడటాన్ని మేం జరగనివ్వం. ఐరోపాలో ఇలాంటివి మేం చూశాం. జర్మనీ, యూకేలో రష్యా ఆ పని చేసింది. ఇలాంటివాటికి వ్యతిరేకంగా దృఢంగా నిలబడాల్సి ఉంది అని జోలీ వెల్లడించారు. కెనడాలో మిగిలిన భారత దౌత్యవేత్తలను కూడా బహిష్కరిస్తారా? అనే అడగ్గా వారిపై నిఘా ఉంచాం. ఒట్టవా హైకమిషనర్ సహా ఆరుగురు దౌత్యవేత్తలను బహిష్కరించాం. మిగిలినవారు వాంకోవర్, టొరంటోలో ఉన్నారు. వియన్నా కన్వెన్షన్‌కు విరుద్ధంగా వ్యవహరించే దౌత్యవేత్తలను మేం సహించబోం అంటూ వ్యాఖ్యలు చేశారు. నిజ్జర్ హత్యకేసులో భారత్ ఏజెంట్ల ప్రమేయం ఉందంటూ గతేడాది ట్రూడో చేసినప్పటి నుంచి రెండుదేశాల సంబంధాలు దెబ్బతిన్నాయి. అయితే కేవలం నిఘా సమాచారం ఆధారంగా అప్పుడు భారత్‌పై ఆరోపణలు చేశానని, ఆ సమయంలో ఎటువంటి ఆధారాలు లేవని ట్రూడో ఇటీవల అంగీకరించిన సంగతి తెలిసిందే.




## కిమ్ రాజ్యంలోకి దక్షిణ కొరియా డ్రోన్!

**న్యూఢిల్లీ, అక్టోబరు 19:** ఉత్తర, దక్షిణ కొరియాల మధ్య శత్రుత్వం గురించి ప్రపంచమంతటా తెలిసిందే. ఇరుదేశాలమధ్య వైరం నానాటికీ తీవ్రతరమవుతూనే ఉంది. ఈ క్రమంలో తాజాగా దక్షిణ కొరియాకు చెందిన ఓడ్రోన్ తమ భూభాగంలో కనిపించిందని కిమ్‌సర్కార్ పేర్కొంది. ఇందుకు సంబంధించిన ఫొటోను ఆ దేశ అధికారిక మీడియా విడుదల చేసింది. రాజధాని ప్యాంగాంగ్‌లో జరిపిన సాధారణ సోదాల్లో దక్షిణ కొరియాకు చెందిన డ్రోన్‌ను కనుగొన్నట్లు కిమ్ సర్కార్ పేర్కొంది. ఈ నెలలో మూడు సార్లు దక్షిణకొరియా ఇలాంటి డ్రోన్‌లతో ప్రచార కరపత్రాలను వదిలినట్లు ఆరోపించింది. అదే విధంగా తమ భూభాగంలో కనిపించిన డ్రోన్ గతనెల దక్షిణ కొరియా సైనిక కవాతుతో కనిపించిన రకమేనని ఉత్తరకొరియా మిలిటరీ, స్టేట్ సెక్యూరిటీ ఏజెన్సీలు సంయుక్తంగా నిర్ధారించాయి. మరోవైపు డ్రోన్‌లను ఉపయోగించి తమ భూభాగంలో కరపత్రాలు వదలడాన్ని ఉత్తర కొరియా మంత్రిత్వశాఖ తీవ్రంగా పరిగణించింది. మరోసారి తమ గగనతలంలో శత్రుదేశం డ్రోన్‌లు ఎగిరినా, సరిహద్దుల్లో నిబంధనలు ఉల్లంఘించినా యుద్ధప్రకటనగా పరిగణిస్తామని హెచ్చరించింది.

# హమాస్ కంటే ఇజ్రాయెల్, హెజ్‌బొల్లా కాల్పుల విరమణ ఒప్పందమే సులభం

## అమెరికా అధ్యక్షుడు జో బైడెన్



**బెర్లిన్, అక్టోబర్ 19:** మధ్యప్రాచ్యంలో సంఘర్షణలు తగ్గించడానికి చర్చలు జరిపిన అనంతరం అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇజ్రాయెల్, హమాస్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదర్చడం కంటే ఇజ్రాయెల్, హెజ్‌బొల్లా మధ్య డీల్ తీసుకురావడమే సులభమని ఆయన పేర్కొన్నారు. బెర్లిన్‌లో జరిగిన సమావేశంలో అమెరికా అధ్యక్షుడు జోబైడెన్, బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్, జర్మన్ ఛాన్సలర్ ఒలాఫ్‌షోల్జ్ పాల్గొన్నారు. అనంతరం బైడెన్ మాట్లాడుతూ పైవిధంగా మాట్లాడారు. మధ్యప్రాచ్య దేశాలలో సంఘర్షణను ముగించే మార్గం గురించి మేము చర్చించాం. ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్తతలకు కొంతకాలం పాటు నిలిపివేయడానికి మా వద్ద ఓ ప్రణాళిక ఉంది. దాన్ని మా మిత్ర దేశాలు కూడా అంగీకరించాయి. ఇక, ప్రస్తుతం జరుగుతున్న చర్చల నేపథ్యంలో లెబనాన్‌తో ఇజ్రాయెల్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం త్వరలోనే సాధ్యమయ్యే అవకాశాలు కనిపిసున్నాయి. కానీ గాజాపై మాత్రం డీల్ కుదరడం కష్టంగా కనిపిస్తోంది. అయినా కూడా ఈ చర్చలతో తప్పకుండా ఫలితం ఉంటుందని భావిస్తున్నాం అని బైడెన్ పేర్కొన్నారు. అయితే హమాస్ అధినేత సిన్వర్ మరణం తర్వాత ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు బైడెన్‌కు ఫోన్ చేసి బందీల విడుదల, కాల్పుల విరమణ ఒప్పందాలపై చర్చల గురించి మాట్లాడినట్లు వార్తలు వచ్చాయి. వీటిపై అమెరికా అధ్యక్షుడిని ప్రశ్నించగా స్పందించడానికి ఆయన నిరాకరించారు. మరోవైపు, బ్రిటన్ ప్రధాని స్టార్మర్ మాట్లాడుతూ మధ్యప్రాచ్యదేశాలలో ఉద్రిక్తతలను నివారించడానికి తాము కృషి చేస్తున్నామని తెలిపారు.

ఈ ఘర్షణకు సైనిక చర్యలు పరిష్కారం కాదని దౌత్య చర్చలతోనే సమస్యకు పరిష్కారం లభిస్తుందని అన్నారు. ప్రస్తుతం గాజాలో కాల్పుల విరమణ, బందీలను తక్షణమే విడుదల చేయడం, తక్షణ మానవతా సాయం అందించడం అవసరమని, ఇరుదేశాల మధ్య దీర్ఘకాల శాంతి, భద్రతల స్థాపనకు ఇదే ఏకైక మార్గమని పేర్కొన్నారు. ఇజ్రాయెల్, హెజ్‌బొల్లా మధ్య భీకర దాడులు కొనసాగుతున్నాయి. కాగా హమాస్ మిలిటెంట్ సంస్థ అధినేత యాహ్యా సిన్వర్‌ను ఇజ్రాయెల్ దళాలు మట్టుపెట్టడంతో హమాస్‌కు కోలుకోలేని దెబ్బ తగిలింది. ఇకపై హామాస్ యుద్ధాన్ని మరింత తీవ్రం చేస్తుందా? లేదంటే కాల్పుల విరమణ ఒప్పందానికి మొగ్గు చూపుతుందా? అని ప్రపంచదేశాలు అనుమానం వ్యక్తం చేస్తున్నాయి.

# నాలుగు నెలల సమయం ఇవ్వండి..

## జూనియర్ డాక్టర్లతో బెంగాల్ సిఎం మమతా బెనర్జీ



**కోల్‌కతా, అక్టోబరు 19:** పశ్చిమబెంగాల్‌లోని ఆర్జీకర్ ప్రభుత్వ ఆసుపత్రి ఘటనలో న్యాయం చేయాలని, తమ డిమాండ్లు నేరవేర్చాలని జూనియర్ వైద్యులు చేపట్టిన నిరవధిక నిరాహార దీక్ష కొనసాగుతోంది. కాగా ఈ విషయంపై బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ స్పందిస్తూ జూనియర్ వైద్యులు దీక్షను వీడాలని విజ్ఞప్తి చేశారు. ప్రతిఒక్కరికీ నిరసన తెలిపే హక్కు ఉందని, అయితే వైద్యారోగ్యసేవలపై దాని ప్రభావం పడకూడదని ఆమె వ్యాఖ్యానించారు. వైద్యులు తమ ముందుకు తెచ్చిన డిమాండ్లను ఇప్పటికే నెరవేర్చామని, మిగతా వాటికోసం 3,4 నెలల సమయం ఇవ్వాలని మమత వైద్యులను కోరారు.

ఈ విషయంపై చర్చలకు రావాలని మరోసారి జూనియర్ వైద్యులకు పిలుపునిచ్చారు. జూనియర్ డాక్టర్లు ప్రభుత్వంతో చర్చలు జరిపేందుకు రావాలని మమత మరోసారి ఆహ్వానించారు. ఆర్జీకర్ ఆసుపత్రి వద్ద నిరవధిక నిరాహార దీక్ష చేస్తున్న వైద్యుల వేదిక వద్దకు చీఫ్ సెక్రటరీ మనోజ్ పంత్ శనివారం వెళ్లారు. ఈ సమయంలో సిఎం వైద్యులతో ఫోన్‌లో మాట్లాడారు.

వైద్యులు చేసిన పలు డిమాండ్లను నెరవేర్చడానికి విధానపరమైన నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఆమె పేర్కొన్నారు. ఏం చేయాలి? ఏం చేయకూడదు? అనే విషయాలను ప్రభుత్వానికి వైద్యులు నిర్దేశించడం సరికాదని వ్యాఖ్యానించారు. వైద్యుల డిమాండ్లపై చర్చించిన అనంతరం నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు. కోల్‌కతాలోని ఆర్జీకర్ ప్రభుత్వ కళాశాల ఆసుపత్రిలో ఆగస్టు 9న జూనియర్ వైద్యురాలిపై జరిగిన హత్యాచార ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే.

బాధితురాలి కుటుంబానికి న్యాయం చేయాలని వైద్య విద్యార్థులు పెద్దఎత్తున నిరసనలు కొనసాగించారు. సిఎం మమతా బెనర్జీ తమ డిమాండ్లను నెరవేర్చేందుకు హామీ ఇవ్వడంతో 42 రోజులపాటు కొనసాగిన నిరసనలు విరమించి గత నెల 21న పాక్షికంగా విధుల్లో చేరారు. అయితే ప్రభుత్వం నుంచి సానుకూల చర్యలు లేకపోవడంతో నిరవధిక నిరాహార దీక్షచేస్తున్నారు. దీక్షలో పాల్గొన్న పలువురు అనారోగ్యానికి గురవతుండడంతో సీనియర్ వైద్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం త్వరగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# పన్నూ హత్యకు కుట్రకేసులో అభియోగాల వేళ..

## రా మాజీ అధికారి అరెస్టు వెలుగులోకి!

**న్యూఢిల్లీ, అక్టోబరు 19:** సిక్కువేర్పాటువాది గురుపత్వంత్‌సింగ్ పన్నూ హత్యకు కుట్ర జరిగిందన్న ఆరోపణలపై అమెరికా దర్యాప్తు జరుపుతున్న సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా భారత మాజీ ఇంటెలిజెన్స్ అధికారి వికాస్ యాదవ్‌పై ఇటీవల అభియోగాలు నమోదవ్వడం చర్చనీయాంశమైంది. వికాస్ పరారీలో ఉన్నట్లు అమెరికా దర్యాప్తు సంస్థ ఎఫ్‌బిఐ నోటీసులు జారీ చేసింది. ఈ తరుణంలో కీలక విషయం వెలుగులోకి వచ్చింది. ఆ అధికారిని ఢిల్లీ పోలీసులు గతేడాది ఓ కిడ్నాప్, దోపిడీ కేసులో అరెస్టు చేసినట్లు జాతీయ మీడియాల్లో కథనాలు వెల్లడించాయి. ఢిల్లీలోని రోహిణీ ప్రాంతానికి చెందిన ఓ వ్యక్తి గతేడాది డిసెంబర్‌లో వికాస్‌యాదవ్‌పై ఫిర్యాదు చేశాడు. వికాస్‌తో తనకు 2023 నవంబరులో పరిచయం ఏర్పడిందని, కొంతకాలం పాటు టచ్‌లో ఉన్నామని చెప్పారు. అయితే గతేడాది డిసెంబర్‌లో ఓ హోటల్‌కు పిలిచి తనపై దాడి చేసి దోపిడీకి యత్నించాడని పేర్కొన్నారు. దీంతో గతేడాది డిసెంబరు 18న వికాస్, అతడి అనుచరుడిని ఢిల్లీ పోలీసులు అరెస్టు చేసినట్లు సదరు కథనాలు పేర్కొన్నాయి. దీనిపై ఈ ఏడాది మార్చిలో చార్జిషీట్ దాఖలు చేయగా ఆ మరుసటి నెలలోనే వికాస్‌కు బెయిల్ మంజూరైనట్లు తెలుస్తోంది. పన్నూహత్యకు కుట్ర కేసులో అతడిపై అభియోగాలు నమోదైన వేళ ఈ వార్తలు రావడం ప్రాధాన్యం సంతరించు కుంది. ఈకుట్ర కేసుకు సంబంధించి న్యూయార్క్‌లోని కోర్టులో న్యాయశాఖ చార్జిషీట్ దాఖలు చేసింది.

అందులో భారత పౌరుడైన వికాస్‌యాదవ్ (39)పై మనీలాండరింగ్, కుట్రకు వ్యక్తులను నియమించడం, పన్నూ హత్యకు ప్రణాళిక రచించడం వంటి అభియోగాలు మోపారు. ప్రస్తుతం ఆయన ఆచూకీ తెలియరావడం లేదని అందులో పేర్కొన్నారు. వికాస్ గతంలో భారత విదేశీ ఇంటెలిజెన్స్ విభాగం, రా విభాగాన్ని నిర్వహించే కేబినెట్ సెక్రటేరియట్‌లో ఉద్యోగిగా పనిచేశారు. అమెరికా గడ్డపై పన్నూ హత్యకు కుట్ర జరిగిందని, దాన్ని తాము భగ్నం చేశామని అగ్రరాజ్యం గతేడాది ఆరోపించిన సంగతి తెలిసిందే.

అటు ఈ కేసు వ్యవహారంపై అమెరికా కోర్టు భారత ప్రభుత్వానికి సమన్లు కూడా జారీ చేసింది. అయితే ఈ ఆరోపణలను తీవ్రంగా ఖండించిన భారత్ దీనిపై విచారణ జరిపేందుకు స్వదేశంలో ఓ దర్యాప్తు కమిటీని ఏర్పాటు చేసింది. ఈ అభియోగాల్లో పేర్కొన్న భారత అధికారి ప్రస్తుతం ప్రభుత్వంలో పనిచేయడం లేదని న్యూఢిల్లీ తమకు వెల్లడించినట్లు అమెరికా విదేశాంగ శాఖ మంత్రి మాథ్యూమిల్లర్ తెలిపారు.

## జమ్ముకాశ్మీర్ అసెంబ్లీ ప్రొటెం స్పీకర్‌గా ముబారక్‌గుల్

**శ్రీనగర్, అక్టోబరు 19:** దశాబ్దకాలం తర్వాత ఎన్నికలుజరిగిన జమ్ముకాశ్మీర్‌లో ప్రభుత్వం ఏర్పాటవుతోంది. కాంగ్రెస్, ఎన్సీపీ ఇతర మిత్రుల ఆధ్వర్యంలో ఒమర్ అబ్దుల్లా మూడోసారి వరుసగా ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసారు. ఇపుడు అసెంబ్లీ తొలి సమావేశాలకుగాను నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ సీనియర్ నాయకుడు ముబారక్ గుల్‌ప్రొటెం స్పీకర్‌గా ప్రమాణస్వీకారం చేసారు. శ్రీనగర్‌లోని రాజ్‌భవన్‌లో ఈప్రమాణస్వీకారం జరిగింది. జమ్ముకాశ్మీర్ గవర్నర్ మనోజ్ సిన్హా ముబారక్‌గుల్‌తో ప్రమాణం చేయించారు. కొత్తగా కొలువుదీరే అసెంబ్లీలో ఎమ్మెల్యేలందరిచేత ఆయన ప్రమాణస్వీకారాలుచేయిస్తారు. ఆ తర్వాత స్పీకర్ డిప్యూటీ స్పీకర్‌ల ఎన్నిక జరుగుతుంది. ఒమర్ అబ్దుల్లా కేబినెట్ ఇటీవల సమావేశం అయి జమ్ముకాశ్మీర్‌కు రాష్ట్రహోదా కల్పించాలని తీర్మానంచేసింది. అసెంబ్లీ ఎన్నికల్లో మొత్తం 90స్థానాలకుగాను ఎన్సీ 42స్థానాలు గెలిచింది. కాంగ్రెస్, ఆప్ స్వతంత్రులమద్దతుతో ప్రభుత్వం ఏర్పాటుచేస్తోంది.



## గెడ్డంలేని అబ్బాయిలే మాకు ముద్దు..

### ఇండోర్‌లో యువతుల ర్యాలీ


**ఇండోర్, అక్టోబరు 19:** గుబురు గెడ్డాలుపెంచుకునే అబ్బాయిలంటే అమ్మాయిలకు భలేమోజు అన్న రోజులు పోయాయి. మాకు క్లీన్‌షేవ్‌తో చూడచక్కని మొఖాలతో ఉన్న అబ్బాయిలే కావాలంటూ ఇండోర్‌లోని అమ్మాయిలు ప్లకార్డులతో నిరసనప్రదర్శన ర్యాలీ నిర్వహించడం చూపరులకు ఆసక్తిని కలిగించింది. మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో కొందరు అమ్మాయిలు కృత్రిమ గెడ్డాలుపెట్టుకుని ప్లకార్డులు పట్టుకుని రోడ్లపైకి వచ్చారు. గడ్డం గీసుకునే అబ్బాయిలే కావాలంటూ నిరసన తెలిపారు. నో క్లీన్‌షేవ్; నోలవ్, బియర్డ్ హటావో, గర్ల్‌ఫ్రెండ్ భూల్‌జావో(గడ్డాన్ని వదులుకో..లేదా గర్ల్‌ఫ్రెండ్‌ను వదులుకో), బియర్డ్ హటావో ప్యార్ బచావో గడ్డం తీసేయండి ప్రేమను కాపాడుకోండి అంటూ నినాదాలతో అమ్మాయిలు ప్లకార్డులు పట్టుకుని ఇండోర్ వీధుల్లో ర్యాలీ తీసారు.

## విఫలమైన పవర్ గ్రిడ్.. అంధకారంలో క్యూబా

**హవానా, అక్టోబరు19:** ద్వీప దేశం క్యూబాలో ఒక్కసారిగా అంధకారం అలముకుంది. దేశంలోని ప్రధాన విద్యుత్‌ప్లాంట్‌లలో ఒకటి విఫలం కావడంతో జాతీయ పవర్ గ్రిడ్ ఒక్కసారిగా కుప్పకూలింది. దీంతో దేశంలో తీవ్ర విద్యుత్ సంక్షోభం తలెత్తిందని దేశ విద్యుత్ శాఖ మంత్రి పేర్కొన్నారు. విద్యుత్ లేకపోవడంతో దేశంలోని పాఠశాలన్నింటిని మూసివేశారు. అత్యవసరం కాని పరిశ్రమలను మూసివేసి కార్మికులను ఇళ్లకు పంపించారు. పవర్ ప్లాంట్ విఫలం కావడానికి కారణాలు తెలియలేదు. విద్యుత్ పునరుద్ధరణ చర్యలు చేపట్టేవరకు విశ్రాంతి లేదని క్యూబా అధ్యక్షుడు మిజల్‌డియాజ్ కేనల్ పేర్కొన్నారు. ఒక్కసారిగా ఆహారం, నీళ్లు, ఇంధనం, ఔషధాల సరఫరా దెబ్బతినడంతో దాదాపు కోటి మంది క్యూబా వాసులు ఇబ్బందులు పడుతున్నారు. తీవ్రమైన ఉక్కపోతతో ద్వీపదేశవాసులు, పర్యాటకులు అల్లాడుతున్నారు. పునరుద్ధరణ చర్యలు చేపట్టినప్పటికీ విద్యుత్ సరఫరా ఆలస్యం అయ్యే అవకాశం ఉందని అక్కడి అధికారులు పేర్కొంటున్నారు.

# హమాస్ అధినేత సిన్వర్ మృతి..

## పోస్టుమార్టంలో సంచలన విషయాలు



**హమాస్, అక్టోబరు19:** హమాస్ అధినేత యాహ్యాసిన్వర్ మృతదేహానికి నిర్వహించిన పోస్టుమార్టం నివేదికలు పలు కీలక విషయాలు వెల్లడయ్యాయి. అతడి తలపై బుల్లెట్‌గాయం ఉందని, దాని కారణంగానే అతడు మరణించి ఉంటాడని తెలుస్తోంది. ఈ మేరకు పోస్టుమార్టం నిర్వహించిన ఇజ్రాయెల్ వైద్యుడు డాక్టర్ చెన్ కుగేల్ పేర్కొన్నారు. ఈ మేరకు న్యూయార్క్ టైమ్స్ కథనాన్ని ప్రచురించింది. వైద్యుడు మీడియాతో మాట్లాడుతూ సిన్వర్ చేతికి గాయమైంది. ట్యాంక్ లేక మిస్సైల్ నుంచి వచ్చిన షెల్ వల్ల ఆ గాయమై ఉండవచ్చు. రక్తాన్ని ఆపేందుకు అతడు చేతిచుట్టూ ఒక వైర్‌ను చుట్టుకున్నాడు అని పేర్కొన్నారు. గన్‌షాట్ వల్ల అతడు మరణించాడని వెల్లడించారు. అయితే ఎవరు, ఎప్పుడుకాల్చారనేది మాత్రం తెలియాల్సి ఉంది. మరో అంతర్జాతీయ మీడియా సంస్థ సిఎన్‌ఎన్ కూడా ఇదే తరహా కథనాన్ని ప్రచురించింది. సిన్వర్ మృతిని ధృవీకరించేందుకు డిఎన్‌ఎ పరీక్ష నిమిత్తం ఇజ్రాయెల్ బలగాలు అతడి చేతి వేలును కత్తిరించినట్లు పేర్కొంది. మృతుల్లో ఒకరికి సిన్వర్ పోలికలు ఉన్నట్లు అనుమానం కలగడంతో అతడు ఇజ్రాయెల్ జైల్లో ఉన్నప్పుడు సేకరించిన డిఎన్‌ఎ ప్రొఫైల్‌తో పోల్చాం. చివరకు ఆ మృతదేహం అతడిదేనని ధృవీకరించుకున్నాం అని కుగేల్‌ను ఉటంకిస్తూ ఆ కథనం వెల్లడించింది. ఈ హమాస్ అధినేత మృతివార్తలు వచ్చిన తర్వాత కొన్ని వీడియోలు వెలుగులోకి వచ్చాయి. అందులో ఒకటి సిన్వర్ చివరిక్షణాలు కాగా మరోదానిలో అతడి మృతదేహం పక్కన ఇద్దరు ఇజ్రాయెల్ సైనికులు నిలబడి ఉన్న దృశ్యాలు బయటికొచ్చాయి. అలాగే ఆ మృతదేహం ఎడమచేతి చూపుడువేలు తొలగించినట్లు అందులో ఉంది.

కానీ మరో వీడియోను ఉటంకిస్తూ అతడి చేతికి అయిదువేళ్లు ఉన్నాయని సిఎన్‌ఎన్ కథనం పేర్కొనడం గమనార్హం. ఇదిలా ఉండగా సాధారణంగా నిర్వహించే పెట్రోలింగ్‌లో భాగంగా ఒక భవనంపై ఇజ్రాయెల్ సైన్యం దాడులు చేసింది. శిథిలమైన భవనం లోపల హమాస్ మిలిటెంట్లు ఎవరైనా ఉన్నారా? అనేది తెలుసుకునేందుకు డ్రోన్‌ను పంపి పరిశీలించింది. తొలుత ఆ వ్యక్తిని సిన్వర్ అనుకోలేదు. కేవలం మిలిటెంట్ అనే భావించాం. ఆ తర్వాత భవనంపై మరోసారి బాంబు దాడి చేశాం. దీంతో భవనం కుప్పకూలి అతడు మరణించాడు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్న తర్వాతే అతడు సిన్వర్ అని తెలిసింది. అతడి శరీరంపై బుల్లెట్‌ప్రూఫ్ జాకెట్, గ్రెనేడ్లు ఉన్నాయి అని ఇజ్రాయెల్ మిలిటరీ అధికార ప్రతినిధి డేనియల్ హగారీ వెల్లడించిన సంగతి తెలిసిందే. ఆ వీడియోలో ఒక సోఫాలో సిన్వర్ కూర్చుని ఉండగా డ్రోన్ అతడిని చిత్రీకరించింది. ఆ డ్రోన్‌ను గమనించిన అతడు ఓ కర్రలాంటి వస్తువును దానిపైకి విసిరినట్లు వీడియో ఉంది. ఆ సోఫాలో ఉన్న వ్యక్తి సజీవంగా ఉండటాన్నిగుర్తించి మరోసారి దాడి చేయడంతో భవనంకూలి, తలకు గాయమై అతడు మృతి చెందాడని ఐడిఎఫ్ తెలిపింది.

# మణిపూర్ సిఎంను మార్చాలంటూ 19 మంది ఎమ్మెల్యేల డిమాండ్



**ఇంఫాల్, అక్టోబరు 19:** జాతివైరంతో అట్టుడికిపోతున్న మణిపూర్‌లో ఇపుడు రాజకీయ సంక్షోభం ఏర్పడింది. అధికార బిజెపిలో స్పీకర్ సహా పలువురు ఎమ్మెల్యేలు అసమ్మతిరాగం వినిపిస్తున్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి ఎన్ బీరేన్‌సింగ్‌ను వెంటనే పదవినుంచి తప్పించాలని 19 మంది బిజెపి ఎమ్మెల్యేలు డిమాండ్‌చేస్తున్నారు. ఈమేరకు అసెంబ్లీ స్పీకర్ తోక్చోమ్ సత్యవ్రత్‌సింగ్, మంత్రి తోంగమ్ విశ్వజిత్‌సింగ్ సహా 19 మందిఎమ్మెల్యేలు ప్రధానిమోడీకి లేఖలు రాసారు. రాష్ట్రంలో శాంతిభద్రతలను పునరుద్ధరించి పూర్వపు స్థితికి తీసుకురావడంలో బీరేన్‌సింగ్ ప్రభుత్వం విఫలం అయిందని, ప్రస్తుత సంక్షోభానికి పరిష్కారం చూపాలంటూ క్షేత్రస్థాయిలో తమపై తీవ్ర ఒత్తిడి వస్తున్నట్లు వారు తెలిపారు. అటు రాష్ట్రాన్ని ఇటు పార్టీని కాపాడాల్సిన బాధ్యత తమపై ఉందని భద్రతా దళాలపై ఆధారపడినంత మాత్రాన శాంతి భద్రతలు పునరుద్ధరణ కావని, రాష్ట్రంలో దిగజారిన పరిస్థితులు మెరుగడవ్వాలంటే ముఖ్యమంత్రిని తొలగించడమొక్కటే మార్గమనివారు తెలిపారు. ప్రస్తుత పరిస్థితులపై తగిన చర్యలు తీసుకోకపోతే మణిపూర్‌కు తీవ్రనష్టం జరగడమే కాక ప్రపంచ దేశాల్లో భారత్ ప్రతిష్ట దెబ్బతింటుందని వారు హెచ్చరించారు.

20-10Pg6exHMNWJQE.qxd:20-10Pg6exHMNWJQE.qxd 01/01/01 9:22 AM Page 1



# దేవిచౌక్ కనకదుర్గమ్మ ఆలయ అభివృద్ధికి కోటి రూపాయలు విరాళం



**- అయ్యప్ప స్వాములకు 41 రోజుల పాటు మధ్యాహ్నం భోజనం ఏర్పాటు**

**- విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన**

అధ్యక్షుడు కంబాల శ్రీనివాసరావు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అక్టోబర్ 19, ప్రభాతవార్త:** గోకవరం దేవిచౌక్ శ్రీ కనకదుర్గమ్మ ఆలయం వద్ద తొమ్మిది రోజులు పాటు నిర్వహించిన నవరాత్రి ఉత్సవాలు ఎంతో ఘనంగా జరిగాయని, ఆలయ అభివృద్ధికి దాదాపు కోటి రూపాయలు విరాళం అందజేయడం జరిగిందని, విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు తెలిపారు. స్థానిక దేవిచౌక్ ఆలయం వద్ద నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కనకదుర్గ అమ్మవారి మహిమలు చాలా గొప్పవన్నారు. అమ్మవారి ప్రతీ కార్యక్రమం కూడా ఎంతో వైభవంగా నిర్వహించడం జరిగిందన్నారు. భక్తులు కూడా తండోపతండాలుగా హాజరయ్యారని, ఇటీవలే భక్తులు ఇచ్చిన ఏడు లక్షల విరాళంతో పాటు తాను 14 లక్షలు విరాళం ఇచ్చి 21 లక్షల రూపాయలతో అమ్మవారికి స్వర్ణ కిరీటం, తాడు, మంగళ సూత్రం చేయించడం జరిగిందన్నారు. అలాగే వచ్చే ఏడాది అమ్మవారికి 75 లక్షలు వ్యయంతో బంగారు చీర, అస్తముద్రిక చేయించడానికి సంకల్పించామని, భక్తుల నుంచి కూడా విరాళాలు వస్తున్నాయన్నారు. గత ఏడాది అమ్మవారి రథం తయారీకి తాను 15 లక్షల రూపాయలు కమిటీకి అందజేశానని తెలిపారు. త్వరలోనే అత్యంత సుందరంగా రథం తయారవుతుందని పేర్కొన్నారు. అలాగే ధ్వజస్తంభం ఏర్పాటుకు కూడా 10 లక్షల రూపాయలు ఇవ్వడం జరిగిందన్నారు. అమ్మవారి ఉత్సవాలకు, అన్నసంతర్పణ, ప్రోగ్రామ్స్ నిర్వహించిన కళాకారులకు సుమారు 15 లక్షల రూపాయలు ఇవ్వడడం జరిగిందన్నారు. కనకదుర్గమ్మ వారి ఆలయానికి దాదాపు కోటి రూపాయల వరకు విరాళం ఇచ్చానని తెలిపారు. అలాగే వీరభద్ర గద్దెలోని దుర్గమ్మ ఆలయం వద్ద అన్న సంతర్పణకు లక్ష 70వేల రూపాయలు విరాళం అందజేసినట్లు తెలిపారు. ఆలయ కమిటీ సభ్యులు ఎంతో ఘనంగా అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహించారన్నారు.

అలాగే గణపతి నవరాత్రులకు వివిధ మండపాలకు ఆరు లక్షల రూపాయలు విరాళం ఇచ్చానన్నారు. కుల మతాలకతీతంగా కష్టమని తన వద్దకు ఎవరు వచ్చిన వారికి సాయం చేసి తిరిగి పంపిస్తున్నానని అన్నారు. అలాగే గోకవరం మండలంలో అయ్యప్ప మాలధారణ చేపట్టిన స్వాములందరికీ 41 రోజులు పాటు స్థానిక సత్యకృష్ణ కళ్యాణ మండపం వద్ద ప్రతీరోజూ మధ్యాహ్నం భిక్ష కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నానని, బుధవారం నుంచి ఈ కార్యక్రమం ప్రారంభవుతుందన్నారు. అయ్యప్ప దీక్షలో పాల్గొని అన్న ప్రసాదాలు స్వీకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు మామిడి అయ్యప్ప, ఇనకోటి బాపన్న దొర, తామర్ల రాంబాబు, వరసాల ప్రసాద్, డాక్టర్ వల్లూరి జగన్నాథరావు శర్మ, కట్టా నుకేశ్వర విజయ కళ్యాణ్, దేవిచౌక్ సేవకులు తదితరులు పాల్గొన్నారు.

# దేవుని దర్శనాలకు ఢోకా లేదు!

**- ఇక వారంలో ఆరురోజులు సిఫార్సులే**

**- ఎమ్మెల్యే లేఖలకు టిటిడిలో మరింత ప్రాధాన్యత**

**తిరుమల,అక్టోబర్ 19ప్రభాతవార్తప్రతినిధి:** ప్రముఖుల దర్శనాలపై పెద్దగా స్పందించొద్దు....అతిగా దుబారా ఖర్చుచేయకండి అంటూ ఇటీవలే టిటిడి అధికారులకు మౌఖిక ఆదేశాలిచ్చిన సిఎం చంద్రబాబునాయుడు అందుకు భిన్నంగా ఎమ్మెల్యేల సిఫార్సులేఖలకు ప్రాధాన్యతనివ్వాలని ఆలోచన చేయడం పై అటు భక్తుల్లోనూ ఇటు టిటిడిలోనూ భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. తిరుమలకు వచ్చే సామాన్యభక్తుల దర్శనాలకే అధిక ప్రాధాన్యతనివ్వాలని, సకల సౌకర్యాలు కల్పించాలని, భక్తులకు కనీస ఏర్పాట్లు ఉండాలని ఆదేశించిన ముఖ్యమంత్రి ఇప్పుడు ఎమ్మెల్యేల లేఖలపై దర్శనాలకు సిఫార్సులను మరింత పెంచడం దేనికి నిదర్శనమని భక్తుల్లో చర్చ మొదలైంది. సహజంగానే కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం అంటే సామాన్యభక్తులకు కష్టాలు తప్పవనే నానుడి ఉంది. విఐపిలకు సముచిత ప్రాధాన్యత ఉంటుందనే వాదనలు లేకపోలేదు. గతంలో వైసిపి ప్రభుత్వంలో కొందరు ఎమ్మెల్యేలు, మంత్రులు ఏకంగా తమవెంట నియోజకవర్గం ప్రజలను, తమకు కావలసిన వారిని, అనుచరగణాన్ని, బంధవుమిత్రులను పెద్దసంఖ్యలో దర్శనాలకు తమవెంట తీసుకురావడం విమర్శలకు తావిచ్చింది. అప్పట్లో ప్రతిపక్ష పార్టీగా ఉన్న ప్రస్తుతం అధికారంలో ఉన్న తెలుగుదేశం ప్రభుత్వం నేతలే పెదవివిరిచారు. మరీ ఇప్పుడు అధికారంలోకి వచ్చిన తరువాత తాజాగా ఎమ్మెల్యేల సిఫార్సులేఖలను వారంలో ఆరురోజులు అనుమతించాలని సూచాయప్రాయంగా ఎమ్మెల్యేలతో సిఎం చెప్పినట్లు గుప్పుమంటోంది. గతంలో వారంలో నాలుగురోజులు సోమవారం నుండి గురువారం వరకు మాత్రమే ప్రజాప్రతినిధుల లేఖలపై ,సిఫార్సులేఖలపై భక్తులకు విఐపి బ్రేక్ దర్శనాలు, ఆర్జితసేవల దర్శనాల టిక్కెట్లు జారీచేసేవారు. వారాంతం, రద్దీవిపరీతంగా ఉంటుందనే కారణంతో శుక్ర,శని,ఆదివారాల్లో పూర్తిగా విఐపి బ్రేక్ దర్శనాలు జారీచేసేవారు కాదు. సిఫార్సులేఖలు కూడా ప్రజాప్రతినిధులవేగాక హోదాలో ఉన్న ఉన్నతాధికారుల లేఖలు కూడా స్వీకరించరు. ఆ మూడురోజులు పూర్తిగా సామాన్యభక్తుల దర్శనాలకే సమయం కేటాయించేవారు. వారంలో శుక్రవారం రోజుమాత్రమే ప్రోటోకాల్ పేరుతో ప్రముఖులకు స్వామివారి దర్శనాలు కల్పించడం జరిగేది. ఆరోజు దేవదేవుడు శ్రీవేంకటేశ్వరస్వామి మూలవిరాట్టుకు అబిషేకసేవ జరుగుతుంది. ఈ సేవకు చాలాసమయం నిర్వహిస్తారు. ఆ తరువాత స్వామివారిని సర్వాలంకారుడ్ని చేసి భక్తులకు దర్శనం కల్పిస్తారు. ఇప్పుడు ఏకంగా ఆరురోజులు సిఫార్సులేఖలు అనుమతివ్వడమంటే సామాన్యభక్తులకు ఇబ్బందులు కలిగించడమా? లేక సిఫార్సులేఖలపై కేవలం పరిమితంగానే దర్శనాలకు టిక్కెట్లు జారీచేయడమా!అనేది స్పష్టత రావాల్సి ఉంది. ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేల నుండి ప్రజలు తమకు కావలసిన విఐపి బ్రేక్‌లకు సిఫార్సులేఖలు తీసుకోవడానికి రెండునెలలు ముందుగానే తమతమ పేర్లు ఇస్తుంటారు. అదీ ఎమ్మెల్యేల దయాదాక్షిణ్యాలపై ఆధారపడిఉంటుంది.

ఇప్పటికే రోజువారీగా 85వేలమందికిపైగా భక్తులకు దర్శనాలు చేయిస్తున్న టిటిడి అధికారులు వారాంతంలో పూర్తిగా సామాన్యభక్తుల సంఖ్య అనూహ్యంగా 1.30లక్షలమంది వరకు కూడా చేరుకుంటుంది. ఇదేగాక వారాంతం పూర్తిగా సామాన్యభక్తుదే వెంకన్న ఆలయం అని తెలుస్తుంది. అంతేగాక ఇప్పుడు రోజువారీగా ఎమ్మెల్యే సిఫార్సులేఖలపై రోజుకు ఆరులెక్కన సుపథం(300 రూపాయలు టిక్కెట్)దర్శనాలు కేటాయింపుకు సానుకూల దోరణి ఉందనేది ఎమ్మెల్యే అనుచరుల సమాచారం. మరీ సిఎం చంద్రబాబునాయుడు ఉత్తర్వులు రూపంలో ఆదేశాలు వెలువడితేగానీ పూర్తిస్థాయిలో శ్రీవారి దర్శనాలపై స్పష్టత ఉండదనేది టిటిడి వర్గాలు కూడా చెబుతున్నాయి.

# మైనర్ బాలికకు న్యాయం చేయాలి

**- రాష్ట్ర రజక సంఘం నేతలు షణ్ముగం, సిఆర్ మోహన్**

**- నిందితుడిని కఠినంగా శిక్షించాలి..**

**- బాధితురాలికి ప్రభుత్వం 50లక్షల సాయం అందించాలి!**



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర నేతలు షణ్ముగం,సిఆర్ మోహన్

**కుప్పం, అక్టోబర్ 19 ప్రభాతవార్త:** చిత్తూరు జిల్లా శాంతిపురం మండలం శెట్టిగానికురుబూరు గ్రామంలో మాజీ వాలంటీర్ వెంకటాచలం చేతుల్లో మోసపోయిన మైనర్ బాలికకు పోలీసు అధికారులు న్యాయం చేయాలని రాష్ట్ర రజక సంఘం నాయకులు షణ్ముగం, సిఆర్ మోహన్ డిమాండ్ చేశారు. శనివారం కుప్పంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. పాఠశాలకు వెళ్తున్న మైనర్ బాలికను తొమ్మిది నెలలక్రితం దారిలో అడ్డుకాచి బలవంతంగా ఎత్తుకెళ్లి మాజీ వాలంటీర్ వెంకటాచలం బాలికపై అత్యాచారం చేశాడన్నారు. ఈ విషయం బయటకు చెబితే చంపేస్తానని హెచ్చరించడంలో బాలిక మిన్నకుండిపోయిందన్నారు. మరలా మరోమారు బాలిక ఇంటి వద్ద ఎవరూ లేని సమయంలో అత్యాచారం చేసి బాలికను గర్భవతిని చేశాడని పేర్కొన్నారు. ఇటీవల బాలిక కడుపునొప్పితో బాధపడుతుండగా తల్లిదండ్రులు ప్రశ్నించగా బాలిక జరిగిన విషయాన్ని తెలిపిందన్నారు. ఈవిషయంగా గ్రామపెద్దలను ఆ శ్రయిస్తే మూడు లక్షల రూపాయలు చెల్లిస్తాం ఊరు వదిలి వెళ్లిపోండి అంటూ బెదిరించడం దారుణమన్నారు. జరిగిన విషయంగా పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు బాధితులు వస్తే వారిని వెంటపడి బెదిరించారన్నారు. ఈ విషయంలో నిందితుడిపై చర్యలు తీసుకోవాలని డిఎస్పీ పార్థసారథిని రజక సంఘం నేతలు కోరగా నిందితుడిపై పోక్సోయాక్ట్ కింద కేసు నమోదు చేశారన్నారు. ప్రభుత్వం మైనర్ బాలికకు యాభై లక్షల ఆర్థికసాయం చేసి ఆదుకోవాలన్నారు. సమావేశంలో రజక సంఘం నేతలు రంగనాథ్, దయాకర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు. కాగా ఈ విషయంగా జిల్లా కలెక్టర్ స్పందించి బాలికను ఐసిడిఎస్ అధికారుల పర్యవేక్షణలో ఉంచాలని సోమవారం ఉదయం 10గంటలకు చిత్తూరు కలెక్టర్ కార్యాలయానికి రావాలని పేర్కొన్నారు.

## దుర్గమ్మకు కూచిపూడి బృందాల నృత్యనీరాజనం



కూచిపూడి నృత్యంతో అలరిస్తున్న కళాకారులు

**ఇంద్రకీలాద్రి, అక్టోబర్ 19, ప్రభాత'వార్త' :** దుర్గమ్మ ఆలయంలో కళావేదికపై శనివారం సుగమ్య శంకర్ బృందం, సిహెచ్ అజయ్‌కుమార్ బృందం, దువ్వి హేమసుందరరావు బృందంలు అందించిన కూచిపూడి నృత్యకార్యక్రమం భక్తులను అలరించింది.

## బిజెపి సభ్యత్వ నమోదు వేగం పెంచండి

**హైదరాబాద్, అక్టోబరు 19 ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన సభ్యత్వ నమోదుపై నేతలు దృష్టిసారించాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, రాష్ట్ర ఇంచార్జ్ సునిల్ బన్సాల్ సూచించారు. శనివారం సభ్యత్వ నమోదుపై రాష్ట్ర కార్యాలయంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, సునిల్ బన్సాల్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యనేతలు పాల్గొన్నారు. సభ్య త్వ నమోదుపై అందరూ దృష్టి సారించాలన్నారు.

# బొబ్బిలిలో రోడ్డు ప్రమాదం

**ఇద్దరు మృతి.. మరో ఇద్దరికి తీవ్ర గాయాలు**



**బొబ్బిలి (విజయనగరం జిల్లా) అక్టోబరు 19 ప్రభాతవార్త :** బొబ్బిలిలో శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందగా మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. బొబ్బిలి రైల్వే వంతెనపై జరిగిన ఈ ఘోర రోడ్డు ప్రమాదానికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. బొబ్బిలి మండలం మెట్టవలస గ్రామానికి చెందిన కర్రి సత్యనారాయణ(33) అనే వ్యక్తి తన కుమార్తెతో న్యూడిల్స్ తినేందుకు బొబ్బిలి వచ్చాడు. తిరుగు ప్రయాణంలో రైల్వే వంతెన వద్ద తమ గ్రామానికి చెందిన అరసాడ విశాల్, సింగారపు జస్వంత్ అనే విద్యార్థులను సత్యనారాయణ తన వాహనంపై ఎక్కించుకుని వెళుతుండగా రాయగడ నుంచి విశాఖ వెళుతున్న కంటైనర్ లారీ వెనుక నుంచి సత్యనారాయణ వాహనాన్ని బలంగా ఢీ కొట్టింది. లారీ చక్రాలు సత్యనారాయణ తలపై నుంచి దూసుకెళ్ళడంతో అతడు అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ సంఘటనలో తీవ్రంగా గాయపడిని అరసాడ విశాల ్‌ను చికిత్స నిమిత్తం విజయనగరం తీసుకు వస్తుంగా అతడు మార్గ మధ్యంలోనే తుది శ్వాస విడిచాడు. సత యనారాణ కుమార్తెతో పాటు జస్వంత్‌ను మెరుగైన చికిత్స కోసం విశాఖకు తరలించారు. కాగా ప్రమాదం జరిగిన తర్వాత కూడా లారీ డ్రైవర్ తన వాహనాన్ని ఆపకుండా సుమారు ఒక కిలోమీటరు వరకూ తీసుకెళ్ళాడు. ఈ సమయంలో సత్యనారాయణ ద్విచక్ర వాహనం లారీ కిందనే ఉండడం గమనార్హం. స్థానికులు స ్పందించి వెంబడించి మరీ లారీని ఆపారు. లారీ డ్రైవర్ బీహార్‌కు చెందిన హరిచరణ్ బిందేగా గుర్తించామని పోలీసులు తెలిపారు. ఈమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు.

## పత్తి అమ్మకానికి వాట్సాప్‌లో స్లాట్ బుకింగ్

**హైదరాబాద్, అక్టోబరు 19, ప్రభాతవార్త:** పత్తి అమ్మకాలకు వాట్సాప్ టాప్ యాప్ రైతులకు అందుబాటులోకి వచ్చింది. మార్కెటింగ్ శాఖకు అనుసం ధానించిన ఈ యాప్‌లో తెలంగాణ వ్యాప్తంగా సిసిఐ కేంద్రాల వివరాలను అందుబాటులో ఉంచుతున్నారు. ఈ సదుపాయాన్ని తొలుత పైలట్ ప్రాజెక్టుగా నిర్మల్ మార్కెట్‌లో అమలు చేయనున్నారు. కాగా ప్రస్తు తం స్లాట్ బుకింగ్ సదుపాయం లేని జిల్లాల్లోని మార్కె ట్లలో కొనుగోలు ప్రక్రియవివరాలను రైతులు తెలుసు కునేందుకు వాట్సాప్ నెంబరును అదుబాటులోకి తీసుకొచ్చారు.

## కోర్టు తీర్పు వరకు గ్రూప్ 1 పరీక్ష వాయిదా వేస్తే తప్పేముంది: మాజీ మంత్రి కేటీఆర్

**హైదరాబాద్ (తార్నాక), అక్టోబరు19 ప్రభాతవార్త:** గ్రూప్ 1 పరీక్ష కొద్ది కాలం వాయిదా వేస్తే కొంపమునిగేది ఏమి లేదని ప్రభుత్వం ఈ విషయంలో మొండిగా వ్యవహరిస్తుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కే ఆర్ ఆరోపించారు. తార్నాక శనివారం ఐఐసీటీలో జరిగిన సదస్సుకు ప జరైన నందర్భంగా కేటీఆర్ మాటా ్లడుతూ జీవో నెం.29 వలన ఎస్సీ, ఎస్టీ, బీసీ,ఈడబ్ల్యూఎస్ వర్గాలకు చెందిన అభ్యర్థులు భారీగా నష్టాపో తారన్నారు. కేసీఆర్ హాయాంలో తీసుకొచ్చిన 95 శాతం లోకల్ రిజ ర్వేషన్‌ను తుంగలో తొక్కుతున్నా రన్నారు. తెలుగు మీడియా పుస్తకా లను కాకుండా వికీపీడియాను ప్రామాణికంగా తీసుకోవాలనే పద్ధతి అర్థం లేని వాదనలన్నారు. గ్రూప్ 1అభ్యర్థులు నాలుగు రోజులుగా ఆం దోళన చేస్తున్నా పరీక్షలను ఎందుకు వాయిదా వేయడంలేదన్నారు. గతంలో రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి అశోక్‌నగర్‌కు వెళ్లి ప్రభుత్వం ఏర్పాటైన సంవత్సరంలోనే రెండు లోల ఉద్యోగాలు ఇస్తామని పొం కనాలు కొట్టారని నేడు కనీసం వారి మాటలకు పట్టించుకోలేని పరిస్థితి అన్నారు. బండి సంజయ్ ఏమి చదువుకున్నాడని గ్రూప్ 1 పరీక్షల గురించి మాట్లాడుతున్నాడని ఎద్దేవ చేశారు. శిఖండి రాజకీయాల్లో భా గంగా బండి సంజయ్‌ను ముందు పెట్టి గ్రూప్ 1 అభ్యర్థుల గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. ప్రభుత్వం ఇప్పటికైన ముందుకు వచ్చి అభ్యర్థులతో చర్చలు జరుపాలని డిమాండ్ చేశారు.

# తెలంగాణ విద్యా కమిషన్‌కి సలహా కమిటీ ఏర్పాటు

**ఆరుగురు సభ్యులను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు, వారిలో నలుగురు విశ్రాంత ప్రొఫెసర్లు, ఇద్దరు విద్యారంగ నిపుణులు**

**హైదరాబాద్, అక్టోబరు 19, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగాన్ని బలోపేతం చేయడం కోసం రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ విద్యా కమిషన్‌ను ఏర్పాటు చేయగా కమిషన్‌కి సంబంధించి శనివారం అడ్వైజరీ కమిటీని ఏర్పాటు చేయడంతో కమిషన్ ఏర్పాటును పూర్తి చేసింది రాష్ట్ర ప్రభు త్వం. మొదట విద్యా కమిషన్‌ను ఏర్పాటు చేస్తు న్నట్టు ప్రకటించి.. అందుకు సంబంధించిన మార్గ దర్శకాలను సెప్టెంబర్ నెలలో జారీ చేసింది. ఆ తరువాత కమిషన్ ఛైర్మన్‌ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నెల 18న(శుక్రవారం) కమిషన్‌కి సంబంధించి ముగ్గురు సభ్యులను నియమించిన రాష్ట్ర ప్రభుత్వం శనివారం అడ్వైజరీ కమిటీని ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణ విద్యా కమిషన్‌కి అడ్వై జరీ కమిటీలో ఆరుగురు సభ్యులను నియమిస్తూ విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం శనివారం మెమో నంబర్ 1367ను జారీ చేశారు. రాష్ట్రంలో తెలంగాణ విద్యాకమిషన్ ఏర్పాటు చేస్తూ సెప్టెంబర్ 3న జీవో ఎంఎస్ నంబర్ 27ను రాష్ట్ర సర్కార్ జారీ చేసింది. తరువాత సెప్టెంబర్ 6న కమిషన్ ఛైర్మన్‌గా విశ్రాంత ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళిని నియమిస్తూ జీవో ఆర్‌టీ నంబర్ 1192ను జారీ చేసింది. ఆ తరువాత శుక్రవారం కమిషన్‌కి ముగ్గురు సభ్య లను నియమిస్తూ జీవో ఆర్‌టీ నంబర్ 194ను జారీ చేశారు. శనివారం అడ్వైజరీ కమిటీ సభ్య లుగా ప్రొఫెసర్ జి హరగోపాల్‌ను, ప్రొఫెసర్ మురళీ మనోహర్, ప్రొఫెసర్ కె వెంకట నారా యణ, ప్రొఫెసర్ ఎస్ సుజాత, ఎంవీఎఫ్ నేష నల్ కన్వీనర్ ఆర్ వెంకట్‌రెడ్డి, యూనిసెఫ్‌కి చెం దిన విద్యారంగ నిపుణులు కెఎం శేషగిరిని నియ మిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణ విద్యా కమిషన్ ఛైర్మన్‌గా విశ్రాంత ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళిని నియ మించిన ప్రభుత్వం ఇప్పుడు ముగ్గురు సభ్యులను నియమిస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. కమిషన్ సభ్యులుగా ప్రొఫెసర్ పిఎల్ విశ్వేశ్వర రావుతోపాటు చారగొండ వెంకటేష్, కె జ్యోత్స్న శివారెడ్డిని నియమిస్తూ విద్యాశాఖ ముఖ్య కార్య దర్శి బుర్రా వెంకటేశం శుక్రవారం జీవో ఆర్‌టీ నంబర్ 194ను జారీచేశారు. రాష్ట్రంలోని ప్రీ ప్రైమరీ విద్యనుంచి ఉన్నత విద్య వరకు బలోపే తం చేయడం కోసం తెలంగాణ విద్యా కమిషన్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఇందుకు సంబంధించిన జీవో ఎంఎస్‌నంబర్ 27 ను విద్యశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం జారీ చేశారు. విద్యా కమిషన్‌లో ఛైర్మన్‌తోపాటు ముగ్గురు సభ్యులు ఉంటారు. విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి కమిషన్‌కి సభ్య కార్యదర్శిగా కొనసాగు తారు. కమిషన్ పదవి కాలం రెండేళ్లపాటు కొన సాగుతుంది. రాష్ట్రంలోని విద్యా వ్యవస్థలో విప్ల వాత్మకమైన మార్పులు తీసుకురావాలనే ఉద్దేశం తో కమిషన్‌ను ఏర్పాటు చేశారు.

## ఢిల్లీ లిక్కర్ కేసు విచారణ నవంబరు 8కి వాయిదా

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,అక్టోబరు19:** ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసు విచారణ సందర్భంగా బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు ముందు వర్చువల్‌గా హాజరయ్యారు. లిక్కర్ కేసులో సిబిఐ దాఖలు చేసిన చార్జ్‌షీట్‌పై రౌస్ ఎవిన్యూ కోర్టులో విచారణ జరిపింది. స్పెషల్ కోర్డు న్యాయమూర్తి కావేరి భవేజా విచారణ జరిపారు.

తదుపరి కేసు విచారణ నవంబర్ 8కి వాయిదా వేశారు. లిక్కర్ కేసు సిబిఐ చార్జ్‌షీట్‌పై జరిగిన విచారణకు వర్చువల్‌గా ఢిల్లీ మాజీ సిఎం అరవింద్ కేజ్రీవాల్,మాజీ డిప్యూటీ సిఎం మనీష్ సిసోడియా,ఎమ్మెల్సీ కవిత... ఇతర లిక్కర్ కేసు నిందితులు హాజరయ్యారు. కాగా, గత విచారణలో నిందితులకు సిబిఐ ఇచ్చిన చార్జిషీట్ కాపీలు సరిగా లేవని న్యాయవాదులు కోర్టుకు తెలిపారు. తమకు అందజేసిన చార్జిషీటు కాపీల్లో చాలా పేజీలు ఖాళీగా ఉన్నాయన కవిత తరపు న్యాయవాది మోహిత్‌రావు కోర్టుకు తెలిపారు.

# మూసీ రివర్ ఫ్రంట్‌పై ప్రజలను తప్పుదోవపట్టిస్తున్న కెటిఆర్, హరీష్‌లు

**తెలంగాణ అప్పులపై ఎల్‌బి స్టేడియంలో చర్చకు సిద్ధమా?హరీష్‌కు సవాల్**

**బిఆర్ఎస్ పాలకుల అవినీతి అక్రమాలు రుజువు చేస్తా: మంత్రి జూపల్లి కృష్ణారావు**




శనివారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న ఆబ్కారీ మంత్రి జూపల్లి

**హైదరాబాద్, అక్టోబరు 19,ప్రభాతవార్త:** మూసీ రివర్ ఫ్రంట్‌లో లక్షా యాభై వేల కోట్లు దోపిడి జరిగిందని ప్రజలను కెటిఆర్,హరీష్‌రావులు తప్పుదోవ పట్టిస్తున్నారని అబ్కారీ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆరోపించారు. శనివారం గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ కెసిఆర్,కెటిఆర్,హరీష్‌రావులు నీతిలేని మంత్రులు వాళ్ళే నిజాయితీగా పాలన అందిస్తామని అనడం హాస్యాస్పదం అని అన్నారు. తెలంగాణను మొత్తం దోచుకొంది వాళ్ళే ఇపుడు ఇస్టమన్ కలర్ లాగా బావబామ్మర్దులు రక్తికటిస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు.రాజకీయంగా దివాళా తీసింద్రు కనుక వారిని పట్టించుకోవాల్సిన అవసరం లేదని ఆయన కొట్టిపడేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రతిష్ఠను దిగజార్చడానికి హరీష్‌రావు కెటిఆర్‌లు మాట్లాడు తున్నారని ఆయన ఆరోపించారు. పదినెలలు అయినా ఇంకా ఓటమిని వాళ్ళు అంగీకరించినట్లులేదని ఆయన అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం 2016లో మూసి ఒడ్డు నుంచి 50మీటర్లు బఫర్‌జోన్‌గా జీవో నెంబర్ 7 విడుదల చేసిందని ఆయన గుర్తుచేశారు. కెసిఆర్ హైదరాబాద్‌ను డల్లాస్,లండన్, ఇస్తాంబుల్‌చేస్తా అన్నాడు హుస్సేన్ సాగర్‌లోని నీళ్ళను కొబ్బరినీళ్ళ వలే మార్చుతానని ఆయన అన్నారు. హైదరాబాద్‌ను మార్చాలనే కెటిఆర్ మాటలను మేం స్వాగతిస్తున్నామని కృష్ణా రావు ప్రకటిం చారు. మూసి రివర్‌ఫ్రంట్ డెవలప్ కావాల్సిందే మూసీ మురికి కూపం నుంచిపేదలకు విముక్తి కల్పించాల్సిందే అని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇంటికి వస్తా అంటూ హరీష్‌రావు చేసిన సవాల్‌ను నేను స్వీకరిస్తున్నాను హరీష్‌రావు సిఎం ఇంటికి రావాల్సిన అవసరంలేదు లాల్ బహుద్దూర్ స్టేడియంలో 50వేల మంది ప్రజల సమ క్షంలో చర్చచేద్దాం తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించినప్పుడు ఆదాయం ఎంత? అప్పులు ఎంత?? ఎవరెంత దోచుకున్నారు? చర్చచేద్దాం రండి అని ఆయన పిలుపునిచ్చారు. నాదగ్గర మొత్తం మీ అవినీతి పై ఆధారాలు ఉన్నాయి.నేను మీ అవినీతిని,అక్రమాలను, దోపిడిని రుజువు చేస్తాను అని ఆయన హెచ్చరించారు.

రేవంత్‌రెడ్డి ఢిల్లీకి కప్పం కడుతుండు అంటున్నావ్ కెసిఆర్ ఇతర రాష్ట్రాలకు ఇచ్చిన డబ్బులు ఎక్కడివి అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ఔదార్యంతో ఎమ్మెల్యే కూడా కాకుండా హరీష్‌రావు మంత్రి అయిండని జూపల్లి కృష్ణారావు తెలిపారు.

# ముంబైలో మంత్రులు ఉత్తమ్,సీతక్క

**మహారాష్ట్ర ఎన్నికలపై చర్చ**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,అక్టోబరు19:** రాష్ట్ర పంచాయతీ రాజ్,గ్రామీణాభివృద్ధి శాఖమంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మహారాష్ట్రలోని ముంబాయికి వెళ్లారు. మహారాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కీలక నేతలతో భేటీ అయ్యారు. ముంబైలోని తిలక్ భవన్‌లో మహారాష్ట్ర కీలక నేతలతో సమావేశమయ్యారు. నవంబర్ 20న జరగనున్న మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలపై చర్చించారు. ప్రచారం,పోలింగ్ వంటి అంశాలపై చర్చించారు. ప్రజలను ఆకట్టుకునేందుకు చేయాల్సిన కార్యక్రమాలు వంటి వాటిపై చర్చించారు. ఎఐసిసి పరిశీలకుల హోదాలో సీతక్క,ఉత్తమ్‌లు సమీక్షించారు. ఈ సమీక్షలో మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల వార్ రూమ్ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే వంశీచందర్‌రెడ్డి, మాజీ సిఎంలు అశోక్ గెహలట్, భూపేష్ భగెల్, చన్నీ,పృధ్వీరాజ్ చవాన్,మహారాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ రమేష్ చన్నితల, మహారాష్ట్ర పిసిసి అధ్యక్షులు నానా పటోలె,ఎంపీ వర్షా,గైక్వాడ్ తదితర సీనియర్ నేతలు పాల్గొన్నారు.

# బంగారంతో ఉడాయించిన మణపురం బ్యాంకు మేనేజర్

**15 రోజుల్లో అందరికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చిన అధికారులు: కేసు నమోదు చేసిన పోలీసులు**



శనివారం మణపురం బ్యాంకులో ఆందోళనకు దిగిన ఖాతాదారులు

**వికారాబాద్,అక్టోబరు 19, ప్రభాతవార్త:** మా వద్ద బంగారం తాకట్టు పెడితే ఇట్టే మీ చేతిలో డబ్బు పెడతామని, తక్కువ వడ్డీకి రుణాలు ఇస్తామని ప్రకటనలు ఇచ్చేస్తుంటాయి. ఇది నమ్మి పేద, మధ్య తరగతి వారు బంగారు రుణాల కోసం కొన్ని ప్రైవేటు బ్యాంకులను ఆశ్రయిస్తుంటారు. ఆ బ్యాంకులో పని చేసే అధికారులు తాకట్టు పెట్టిన బంగారంతో ఉడాయిస్తే సంబంధిత ఖాతాదారుల్లో ఎనలేని ఆందోళన నెలకొంటుంది. అలాంటి సంఘటనే వికారాబాద్ జిల్లా కేంద్రంలో శనివారం చోటు చేసుకుంది. జిల్లా కేంద్రంలోని మణపురం బ్యాంకు బంగారు రుణాలు ఇవ్వడంలో ముందు వరుసలో ఉంటుంది. దీనిలో భాగంగానే ఖాతాదారులు సైతం మణపురం బ్యాంకులో ప్రతి నిత్యం బంగారు రుణాల కోసం భారులు తీరుతారు. వికారాబాద్ బ్రాంచి బ్యాంకు మేనేజర్ గా విశాల్ 18 నెలల క్రితం బదిలీపై రావడం జరిగింది. విశాల్ బ్యాంకు అభివృద్ధికి ఎంతగానో కృషి చేయడంతో పాటు బ్యాంకు అధికారులు, సిబ్బంది మెప్పులు పొందాడు. ఇదే అదనుగా భావించిన బ్యాంకు మేనేజర్ విశాల్ బ్యాకులో తాకట్టు పెట్టిన బంగారంపై కన్ను పడింది. బ్యాంకు లో ఉన్న లాకర్లలోంచి 63 మంది ఖాతాదారులకు సంబంధించిన తాకట్టు బంగారాన్ని తీసుకుని పరారయ్యాడు. ఈ విషయం ఖాతాదారులకు తెలియడంతో ఒక్కసారిగా మణపురం బ్యాంకు వద్దకు చేరుకుని ఆందోళనకు దిగారు. విషయం తెలుసుకున్న బ్యాంకు ఉన్నతాధికారులు బ్యాంకుకు చేరుకుని లాకర్లలోని తాకట్టు బంగారు ఆభరణాలను తనిఖీ చేశారు.

దీంతో 63 మంది ఖాతాదారుల తాకట్టు బంగారు ఆభరణాలను మేనేజర్ విశాల్ తీసుకుని పరారైనట్లు ఖాతా దారులకు తెలిపారు. మిగతా వారి తాకట్టు బంగారు ఆభరణాలు భద్రంగా ఉన్నాయని, ఎలాంటి ఆందోళన చెందవద్దని బ్యాంకు అధికారులు స్పష్టం చేశారు. మేనేజర్ విశాల్ తీసుకెళ్ళిన బంగారు ఆభరణాలకు పూర్తి భాద్యత మణపురం బ్యాంకు యాజమాన్యం భాద్యత వహిస్తుందని, ఎలాంటి ఆం దోళన చెందవద్దని హామీ ఇచ్చారు. ఈ మేరకు బ్యాంకు మేనేజర్ విశాల్‌పై స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు బ్యాంకు అధికారులు తెలిపారు.

## స్కూల్స్‌లో గర్ల్‌చైల్డ్ ఎంపవర్‌మెంట్ క్లబ్‌లు ఏర్పాటు

**హైదరాబాద్, అక్టోబరు 19, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ స్కూల్స్ తోపాటు కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో గర్ల్‌చైల్డ్ ఎంపవర్‌మెంట్ క్లబ్స్‌ను ఏర్పాటు చేయనున్నారు. పాఠశాలల్లోని ఎదుగుతున్న బాలికల్లో వయస్సు రీత్యా వచ్చే మార్పులపై అవగాహన కల్పించడం కోసం ఈ క్లబ్స్‌ను ఏర్పాటు చేయనున్నారు. రాష్ట్రంలోని గుర్తించిన 3300 స్కూల్స్, కేజీబీవీల్లో క్లబ్స్‌ను ఏర్పాటు చేయనున్నారు. నవంబర్ 4 లోపు ఎంపవర్‌మెంట్ క్లబ్స్‌ను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని డీఈవోలను ఆదేశిస్తూ పాఠశాల విద్య డైరక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

20-10P[illegible]g7exHMNWJQE.qxd:20-10P[illegible]g7exHMNWJQE.qxd 01/01/01 9:20 AM Page 1



# కెటిఆర్ ఏకపాత్రాభినయం అట్టర్‌ఫ్లాప్

## టిపిసిసి అధికార ప్రతినిధి బండి సుధాకర్‌గౌడ్

**హైదరాబాద్, అక్టోబరు 19,ప్రభాతవార్త:** మూసీ నది పునర్జీవనం అంశంపై బిఆర్ఎస్ ఎమ్మెల్యే కెటిఆర్ చేసిన పవర్ పాయింట్ ప్రజంటేషన్ అంతా ఆత్మస్తుతి పరనిందలాగా ఉందని టిపిసిసి అధికార ప్రతినిధి బండి సుధాకర్ విమర్శించారు. శనివారం గాంధీభవనం మీడియాతో మాట్లాడుతూ కెటిఆర్ వాస్తవాలు వక్రీకరించి అవాస్తవాలు వల్లెవేస్తూ తెలంగాణ సమాజాన్ని తప్పుదోవపట్టిస్తున్నారని ఆరోపించారు. కెటిఆర్ చేస్తున్న ఏకపాత్రాభినయం అట్టర్ ఫ్లాప్ అయ్యిందని తెలిపారు. ఏ ప్రభుత్వమైనా ఏదైనా ప్రాజెక్టును ప్రారంభించే ముందే ప్రాధాన్యతలను తెలియజేస్తే, నిపుణులు విధివిధానాలను పునరావలోకనం చేసి ప్యాకేజీలను, బడ్జెట్ అంచనాలను రూపొందించి నివేదిక సమర్పిస్తారు. అప్పుడు ప్రభుత్వం ఆ నివేదికపై స్థాయి సమీక్ష జరిపి పరిపాలన అనుమతులు మంజూరు చేస్తుంది, మాజీ మంత్రి కెటిఆర్‌కు ఈ మాత్రం తెలియదా అని బండి సుధాకర్ ప్రశ్నించారు. మూసీ నది పునర్జీవనంపై సూత్రప్రాయంగా ముఖ్యమంత్రి చెప్పగానే కెటిఆర్ లక్షా 50వేల కోట్లు లూటీ జరిగిందని గోబెల్స్ ప్రచారంకు తెరలేపారని ఆయన దుయ్యబట్టారు. కెటిఆర్ అర్బన్‌శాఖ మంత్రిగా ఉన్నప్పుడే మూసీనదిపై సమీక్ష చేసి ఎఫ్‌టిఎల్ బఫర్‌జోన్ ఫిక్స్ చేసి నిర్వాసితులకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు ఇవ్వాలని నిర్ణయించింది నిజంకాదా అని ఆయన ప్రశ్నించారు.

వికారాబాద్ అనంతగిరి కొండల నుంచి నల్లగొండ జిల్లాలో కృష్ణానదిలో కలిసే వరకు దాదాపు 3లక్షల 25వేల ఎకరాలకు సాగునీరు అందించే మూసీనది ప్రక్షాళన చేస్తే భాగ్యనగర జలాలు కూడా కలుషితం కాకుండా అడ్డుకోవడం జరుగుతుందన్నారు. మూసీనదిని అవహేళన చేయడం కెటిఆర్ దురహంకారానికి నిదర్శనం అని ఆయన అన్నారు. ప్రజలు కెటిఆర్ తప్పుడు ప్రచారాలను నమ్మరని, సరైన సమయంలో గుణపాఠం బిఆర్ఎస్‌కు ప్రజలు తెలుపుతారని సుధాకర్‌గౌడ్ తెలిపారు.

# కాంట్రాక్ట్ లెక్చరర్లను క్రమబద్ధీకరించాలి

## ప్రభుత్వానికి సిపిఎం విజ్ఞప్తి

**హైదరాబాద్, అక్టోబరు 19, ప్రభాతవార్త:** గత ఏడాది రెగ్యులరైజ్ చేయగా మరికొంత మంది కాంట్రాక్ట్ లెక్చరర్లు వివిధ కారణాలతో రెగ్యులరైజ్ చేయలేదని, కాబట్టి వారిని రెగ్యులరైజ్ చేయాలని సీపీఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం డిమాండ్ చేశారు. గత రెండు దశాబ్దాలుగా ప్రభుత్వ జూనియర్ మరియు డిగ్రీ కాలేజీల్లో కాంట్రాక్ట్ లెక్చరర్లుగా పనిచేస్తున్న వారిలో కొంతమంది అర్హతలున్నప్పటికీ ఎన్నికల కోడ్ మరియు వివిధ కారణాలతో రెగ్యులరైజ్ చేయలేదన్నారు. వారు మానసిక క్షోభకు గురవుతున్నారని తమ్మినేని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే వారిని రెగ్యులరైజ్ చేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. గత ఏడాది కొంతమంది కాంట్రాక్ట్ లెక్చరర్లను జీవో నంబర్ 16 ద్వారా ప్రభుత్వం రెగ్యులరైజ్ చేసిందని తమ్మినేని గుర్తుచేశారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ఒకేషనల్ వృత్తి విద్యకోర్సుల్లో లెక్చరర్లుగా పనిచేస్తున్న 410 మందిని జనరల్ విభాగంలో 23 మందిని ఉర్దూ మీడియం లాంగ్వేజ్ సమస్య ఉన్న 13 మందిని, ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో నెట్, స్లెట్, పీహెచ్‌డీ అదనపు అర్హతలున్న 150 మందిని, 2014 జూన్ 2 తరువాత అర్హతలున్న 24 మందిని, 2024 జూన్ 2 తరువాత అదనపు అర్హతలు సాధించిన 11మందిని రెగ్యులరైజ్ చేయలేదని తమ్మినేని వీరభద్రం తెలిపారు. వారితోపాటు కాంట్రాక్ట్ లెక్చరర్లుగా నియామకం సమయంలో సరైన అర్హతలున్నప్పటికీ ప్రస్తుతం అదనపు అర్హతల కోసం మరో 515 మందిని కూడా రెగ్యులరైజ్ చేయలేదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్ట్ పద్ధతిలో ఉన్న లెక్చరర్స్‌ను రెగ్యులరైజ్ చేయాలని తమ్మినేని వీరభద్రం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ఒ.యు ప్రతిష్టను మరింత ఇనుమడిస్తా

## విసి ప్రొ.కుమార్ మొలుగారం



శనివారం విసిగా బాధ్యతలను స్వీక రిస్తున్న ప్రొ.కుమార్ మొలుగారం

**హైదరాబాద్ (తార్నాక),అక్టోబరు 19 ప్రభాతవార్త:** ఉస్మానియా యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్‌గా కుమార్ మొలుగారం శనివారం భాధ్యతలను స్వీకరించారు. 107 ఏళ్ల ఒ.యూ వీసీగా అవకాశం ఇచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టు విక్రమార్కకు కృతజ్ఞతలన్నారు. ఈ సందర్భంగా ఆయనను కలిసి అభినందనలు తెలిపిన ఒ.యూ అధ్యాపకులకు, బోధనేతర సిబ్బంది, విద్యార్థుల నుద్దేశించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రానికే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా పేరు ప్రఖ్యాతులున్న ఒ.యూ ఖ్యాతిని నిలబెట్టేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

నాణ్యమైన విధ్య, పరిశోధనలకు ప్రాధాన్యతే తన ముందున్న కర్తవ్యమని, ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా సమస్యలను అదిగమిస్తూ ఒ.యూ ఔనత్యాన్ని నిలబెడతానన్నారు. అందరం కలిసి కట్టుగా పనిచేద్దామని పిలుపునిచ్చారు. ప్రభుత్వ విధానాలకు అను గుణంగా విద్యారంగంలో చేపట్టాల్సిన చర్యలపై దృష్టి సారిస్తామని చెప్పారు. న్యాక్ గుర్తింపు ప్రక్రియను పూర్తి చేయడం తక్షణ కర్తవ్యం అన్నారు. నాణ్యమైన పరిశోధనలతో నూతన ఆవిష్కరణల దిశగా ఒ.యూను తీసుకెళతానన్నారు.

ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొ.లక్ష్మినారాయణ, ప్రొ.రెడ్యా నాయక్, ఆయా కళాశాల ప్రిన్సిపల్స్, డీన్లు డైరెక్టర్లు,అధ్యాపకులు ఉద్యోగ సంఘాల నాయ కులు,ఉద్యోగులు పాల్గొన్నారు.

# సమష్టిగా వ్యవసాయ వర్సిటీ అభివృద్ధికి కృషి: జానయ్య



శనివారం ఉప కులపతిగా బాధ్యతలు స్వీకరించిన ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య

**అత్తాపూరు అక్టోబరు19,ప్రభాతవార్త :** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం నూతన ఉప కులపతిగా నియమితులైన ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య శనివారం బాధ్యతలు చేపట్టారు. విశ్వవిద్యాలయం పరిపాలనా భవనంలోని ఉపకులపతి ఛాంబర్‌లో ఈ కార్యక్రమం జరిగింది. ఇన్‌చార్జ్ ఉపకుల పతి,రాష్ట్ర వ్యవసాయశాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి, వ్యవసాయ ఉత్పత్తి కమిషనర్ ఎం.రఘునందన రావు (ఐఎఎస్) నుంచి జానయ్య బాధ్యతలు స్వీకరించారు. అనంతరం విశ్వవిద్యాలయం అధికారులతో సమావేశమయ్యారు. ఇన్నాళ్లు ఇన్‌చార్జ్ ఉపకులపతిగా విశ్వవిద్యాలయ పనితీరు మెరుగుపర్చటానికి సాధ్యమైనంత కృషి చేస్తానని రఘునందనరావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి వ్యవసాయ రంగం అత్యంత ప్రాధాన్యత రంగం అని ఆయన వివరించారు. రైతాంగం, వ్యవసాయరంగ సంక్షేమానికి అనేక చర్యలు తీసుకుంటున్నదని విశ్వవిద్యాలయం ప్రభుత్వ లక్ష్యాలకి అనుగుణంగా పనిచేయాలన్నారు. అధునాతన టెక్నాలజీలని, డిజిటల్ విధానాలని అందిపుచ్చుకోవాలని రఘునందన రావు సూచించారు. జాతీయ,అంతర్జాతీయసంస్థల్లో, వ్యవసాయ విశ్వవిద్యాలయంలోనూ ఇప్పటికి 15హోదాల్లో బాధ్యతలు నిర్వర్తించానని ఉపకులపతి జానయ్య తెలిపారు. తాను ప్రతి హోదాను అధికారంలా కాకుండా బాధ్యతగా భావిస్తానని వివరించారు. సమిష్టి కృషితో విశ్వవిద్యాలయాన్ని అగ్ర స్థానానికి తీసుకెళ్లదామని జానయ్య పిలుపునిచ్చారు. బోధన, భోదనేతర సిబ్బంది,ఉపకులపతి జానయ్యని కలిసి పుష్పగుచ్ఛాలు అందించి అభినందించారు.



శనివారం మీడియాతో మాట్లాడుతున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు

# రాజ్యాంగ, రిజర్వేషన్ల స్ఫూర్తికి కాంగ్రెస్ ప్రభుత్వం తూట్లు

## జీవో 29తో ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీలకు అన్యాయం నిరుద్యోగులు, విద్యార్థుల పట్ల కర్కశంగా వ్యవహరిస్తున్న సీఎం: మాజీ మంత్రి హరీష్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో సిఎం రేవంత్‌రెడ్డి సర్కారు రాజ్యాంగం ప్రకారం రిజర్వేషన్లు అమలు చేయకుండా జీవో 29 తీసుకవచ్చి రాజ్యాంగ స్ఫూర్తికి తూట్లు పొడుస్తున్నారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కెసిఆర్ నిరుద్యోగల సంక్షేమానికి జీవో 55 అమలు చేస్తే ప్రస్తుత సిఎం రేవంత్‌రెడ్డి జీవో 55 రద్దు చేసి రిజర్వేషన్లను తప్పుదారి పట్టిస్తూ కొత్తగా 29 జీవో తెచ్చారని మండిపడ్డారు. జీవో 29తో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. రాహుల్‌గాంధీ రాజ్యాంగాన్ని చేతిలో పట్టుకొని తిరుగు తుంటే, రాజ్యాంగంలో దళిత,బడుగు బలహీన వర్గాలకు ఇచ్చిన హక్కులను కాపాడేలా మంత్రులు, ఎమ్మెల్యేలు కృషి చేయాలన్నారు.

ఎన్నికల సమయంలో అశోకన్‌నగర్‌లో నిరుద్యోగులు, విద్యార్థుల వద్దకు వెళ్లి లేనిపోని హామీలు ఇచ్చి ఓట్లు దండుకొని గద్దెనెక్కిన సిఎం రేవంత్‌రెడ్డి దమ్ముంటే ఇప్పుడు సెక్యూరిటీ లేకుండా

ఆశోక్‌నగర్ వచ్చి విద్యార్థులతో మాట్లాడాలని సవాల్ విసిరారు. సమావేశంలో పార్టీ నాయకులు ఫారూఖ్‌హుస్సేన్ గుండు భూపేష్, రాజనర్సు, సాయిరాం, రాధాకృష్ణ శర్మ, కాముని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచానికి శాంతి సందేశాన్ని అందించిన దేశం భారత్

## అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్



శనివారం వికారాబాద్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్

**వికారాబాద్,అక్టోబరు 19, ప్రభాతవార్త:** ప్రపంచానికి శాంతి సందేశాన్ని అందించిన దేశం భారతదేశమని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు. శనివారం వికారాబాద్ పట్టణంలోని సత్యభారతి ఫంక్షన్ హాల్‌లో అఖిల భారత శాంతి సంఘీభావ సంఘం (ఎఐపీఎస్‌ఓ) ప్రథమ మహాసభ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు. ప్రపంచ శాంతి కోసం ఐక్య రాజ్య సమితి పిలుపు మేరకు జరుగుతున్న ఈ సమావేశాలు మన జిల్లాలో జరగడం చాలా సంతోషకరమన్నారు. బుద్ధుడు, మహాత్మాగాంధీల శాంతి సందేశం ప్రపంచానికి మార్గదర్శనమని ఆయన తెలిపారు. వేల సంవత్సరాల క్రితమే శాంతి సందేశాన్ని తీసుకుని బౌద్ధ మతం, ఇతర దేశాలలో ఆదరణ పొందిందని పేర్కొన్నారు. మహాత్మాగాంధీ అహింస అనే ఆయుధంతో పోరాటం చేసి దేశానికి స్వాతంత్ర్యం సాధించారని గుర్తు చేశారు. మొదటి నుంచి మనది పరమత సహనం కలదేశమని పేర్కొన్నారు. గతంలో యుద్ధాలు సామ్రాజ్యవాదం, రాజ్య విస్తరణ, ఆధిపత్యం కోసం జరిగేవని, నేడు మతం పేరుతో, వ్యాపార అవకాశాల కోసం యుద్ధాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచంలో శాంతి స్థాపన కోసం కృషి చేస్తున్న ఏఐపీఎస్‌ఓ సంస్థను అభినందిస్తున్నానని తెలిపారు. ప్రపంచ శాంతి ఉద్యమంలో తాను భాగస్వామిగా ఉంటానని,సభ్యత్వం తీసుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్‌చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, మున్సిపల్ చైర్‌పర్సన్ చిగుళ్ళపల్లి మంజుల ఏఐపీఎస్‌ఓ జాతీయ నాయకులు కె.యాదవ రెడ్డి, నేషనల్ ప్రిసీడియం మెంబర్ డాక్టర్ దిడ్డి సుధాకర్, రాష్ట్ర కోఆర్డినేటింగ్ జనరల్‌సెక్రటరీ కెవిఎల్, జి రఘుపాల్, ప్రొఫెసర్ సమత తదితరులు పాల్గొన్నారు.

# భారత ప్రజాస్వామ్యమంటే ప్రపంచ దేశాలకు గౌరవం: గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ



శనివారం ఫోరమ్ ఫర్ గుడ్ గవర్నెస్ 15వ వ్యవస్థాపక దినోత్సవాన్ని ప్రారంభిస్తున్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

**హైదరాబాద్ (పంజగుట్ట),అక్టోబరు19 ప్రభాతవార్త:** భారతదేశ ప్రజాస్వామ్యమంటే ప్రపంచదేశాలు ఎంతో గొప్పగా చెప్పుకుంటాయని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ వ్యాఖ్యానించారు. శనివారం ఖైరతాబాద్‌లోని విశ్వేశ్వర్యభవన్‌లో ఫోరమ్ ఫర్ గుడ్ గవర్నెన్స్ వారి 15 వ వ్యవస్థాపక దినోత్సవ ఉత్సవాలలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో ప్రతి ఒక్కరికీ అన్నిరకాలుగా స్వేచ్ఛా స్వాతంత్ర్యాలుంటాయని, ప్రతి రంగంలోను పౌరులు ముఖ్యంగా యువత దూసుకు పోతున్నారని, ఇది శుభపరిణామమన్నారు. ప్రధాని నరేంద్రమోడి దేశ ప్రతిష్టను ప్రపంచదేశాలలో ఇనుమడింప చేస్తున్నారని, సబ్‌కా వికాస్ నినాదంతో ముందుకుపోతున్నారని ఆయన వివరించారు. లోక్‌సత్తా వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ జయప్రకాష్ నారాయణ మాట్లాడుతూ నిరంతరం లక్ష్యం దిశగా ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ ముందుకు పోతుందన్నారు. చిత్తశుద్ధి, దీర్ఘకాల దృక్పథం, రాజీలేని పోరాటం, వాస్తవాల ఆధారంగా విషయాల పరిశోధన, సమగ్రంగా అధ్యయనం చేసి పౌరసమాజం ఏవిధంగా మంచి మార్పుకు దోహదం చేయగలదని లోతుగా ఆలోచించి అందుకు తగ్గట్టుగా వీరు కృషి చేశారని వ్యాఖ్యానించారు. ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ అధ్యక్షులు యం, పద్మనాభరెడ్డి మాట్లాడుతూ ప్రజాప్రతినిధుల ఆదాయపున్ను ప్రభుత్వం భరించడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. తాము కట్టిన పన్నులు ఈ విధంగా పాలకులు అనుభవిస్తున్నారనే విషయం ప్రజలకు కూడా తెలియ డంలేదన్నారు.

సమా వేశంలో రిటైర్డ్ ఐపిఎస్ అధికారి ఆంజనేయరెడ్డి, రిటైర్ట్ ఐఎఎస్ అధికారి ఆకుమూరి మురళి, సోమ శ్రీనివాసరెడ్డి తదితరులు ప్రసంగించారు.

# పెరిగిన ధరల ప్రకారం మెస్ చార్జీలు పెంచాలి:ఆర్. కృష్ణయ్య

## సంక్షేమ భవన్‌ను ముట్టడించిన విద్యార్థులు, తీవ్ర ఉద్రిక్తత, తోపులాట



శనివారం మాసబ్‌ట్యాంక్‌లోని సంక్షేమ భవన్ ముందు ధర్నా చేస్తున్న బీసీ సంఘం నాయకులు

**హైదరాబాద్ (మెహిదీపట్నం), అక్టోబరు 19, ప్రభాతవార్త :** పెరిగిన ధరల ప్రకారం గురుకుల పాఠశాల, కాలేజీ హాస్టల్ విద్యార్థుల మెస్ చార్జీలను పెంచాలని మాజీ రాజ్యసభ సభ్యులు, జాతీయ బి.సి సంక్షేమ సంఘం అధ్య క్షులు ఆర్. కృష్ణయ్య డిమాండ్ చేశారు. గత 6 సంవత్సరాల క్రితం నిర్ణయించిన ధరలనే నేటికి అమలు చేయడంతో విద్యార్థులు అనేక అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 8 లక్షల మంది కాలేజీ, పాఠశాలలు, గురుకుల హాస్టల్ విద్యార్థుల మెస్ చార్జీలను పెరిగిన ధరలకు అనుగుణంగా పెంచాలని కోరుతూ శనివారం మాసబ్‌ట్యాంక్‌లోని సంక్షేమ భవన్ ముందు బి.సి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వేముల రామక్రిష్ణ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ధర్నాకు విద్యార్థులు పెద్ద ఎత్తున తరలిరావడంతో సంక్షేమ భవన్ పరిసరాలన్ని విద్యార్థుల నినాదాలతో దద్దరిల్లాయి. కార్యక్రమంలో ఆర్.కృష్ణయ్య పాల్గొని మాట్లా డుతూ రాష్ట్రంలో 8 లక్షల మంది విద్యార్థులు ఎస్సీ, ఎస్టీ, బి.సి హాస్టల్‌లలో విద్యనభ్యసిస్తున్నారని, వారికి ప్రభుత్వం సంవత్సరానికి 5500 రూపాయలు మాత్రమే ఇస్తుందని, అవి ఎటూ సరిపోవడం లేదన్నారు. పెరిగిన ధరల ప్రకారం మెస్ చార్జీలను పెంచాలని అనేక మార్లు ధర్నా కార్యక్రమాలు చేస్తుంటే ప్రభుత్వం స్పందించకపోవడం సిగ్గుచేటన్నారు. ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగుల జీతాలు పెంచుతారు కానీ, విద్యార్థుల మెస్ చార్జీలు పెంచరా అంటూ ప్రశ్నించారు. ఇప్పటికే రాష్ట్రంలో 4వేల కోట్ల ఫీజు బకాయిలు ఉన్నాయని, వాటిని ప్రభుత్వం చెల్లించక పోవడంతో విద్యార్థులు అనేక అవస్థలు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పక్కనే ఉన్న ఆంధ్రప్రదేశ్ లో విద్యార్థుల మెస్ చార్జీల కోసం రూ.20 వేలు ఇస్తున్నారని గుర్తు చేశారు. ధర్నాలో బి.సి సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ క్రిష్ణ, నాయకులు నీల వెంకటేష్, నంద గోపాల్, రాజేందర్, రఘుపతి, అనంతయ్య, ఉదయ్‌నేత, మహేష్, శివ, రవికుమార్ బలరామ్‌లతో విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జెఎన్‌ఎఎఫ్‌ఏయుకి భూకేటాయింపుపై వర్సిటీ ఉద్యోగుల సమ్మె

## సమ్మె నోటీసుని రిజిస్ట్రార్‌కి ఇచ్చిన జెఎసి నేతలు

## 21 నుంచి నిరసన కార్యక్రమాలు ప్రారంభం

## నవంబర్ 11 నుంచి నిరవధిక నిరాహార దీక్ష

**హైదరాబాద్, అక్టోబరు 19, ప్రభాతవార్త:** డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయానికి చెందిన భూములను జవహర్‌లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీకి కేటాయించడంపై యూనివర్సిటీకి చెందిన బోధన, బోధనేతర సిబ్బంది భగ్గుమంటున్నారు. వెంటనే ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీకి 10 ఎకరాల ఓపెన్ యూనివర్సిటీ స్థలాన్ని కేటాయించాలన్న ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా వర్సిటీకి చెందిన ఉద్యోగులు, సిబ్బంది సమ్మె చేయాలని జేఏసీ నేతలు నిర్ణయించారు. అందులో భాగంగా సమ్మె నోటీసును యూనివర్సిటీ రిజిస్ట్రార్‌కి శనివారం జేఏసీ నేతలు అందజేసినట్టు జేఏసీ చైర్‌పర్సన్ ప్రొఫెసర్ పల్లవీ కాబ్డే, సెక్రటరీ జనరల్ మహేష్ గౌడ్ తెలిపారు. సమ్మెలో భాగంగా నిర్వహించనున్న కార్యక్రమాల వివరాలను సమ్మె నోటీసులో రిజిస్ట్రార్‌కి వివరించినట్లు తెలిపారు. శనివారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో యూనివర్సిటీ పరిపాలన భవనం, అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన తెలిపినట్టు చెప్పారు. 21 నుంచి నిరసన కార్యక్రమాలను కొనసాగించనున్నట్టు చెప్పారు. 21న నల్లబ్యాడ్జిలతో నిరసన, 24 నుంచి 26 వరకు భోజన విరామ సమయంలో లంచ్‌అవర్ నిరసన కార్యక్రమం చేపట్టనున్నారు. ఈ నెల 28న పెన్‌డౌన్ చేయాలని, నవంబర్ 1న ర్యాలీ నిర్వహించాలని, నవంబర్ 2న మీడియా సమావేశం ఏర్పాటు చేసి తమ నిరసనను కొనసాగిస్తున్నట్టు మరోసారి ప్రకటించాలని నిర్ణయించారు. నవంబర్ 4న యూనివర్సిటీ మెయిన్‌గేట్ దగ్గర ధర్నా చేపట్టాలని, 5న ర్యాలీలు, 6న వంటా వార్పును చేయాలని, నవంబర్ 7న రాస్తారోకో చేయాలని, 8న భిక్షాటన చేయాలని, నవంబర్ 9న అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇవ్వాలని, ఇక నవంబర్ 11 నుంచి నిరవధిక నిరాహారదీక్షను చేపట్టాలని నిర్ణయించినట్టు వారు తెలిపారు.

# ఉస్మాన్‌నగర్‌లో జంట రిజర్వాయర్ల ట్రయల్ రన్

## హాజరైన ఎండి అశోక్‌రెడ్డి, 1.27లక్షల మందికి లబ్ధి

## నవంబరు మొదటి వారంలోగా ప్రారంభం చేయాలని ఆదేశం

**హైదరాబాద్, అక్టోబరు 19 ప్రభాతవార్త:** ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో విస్తరించిన గ్రామాలు, కాలనీలు, గెటెడ్ కమ్యునిటీలకు తాగునీటి సరఫరా చేసేందుకు జలమండలి చేపట్టిన ప్రాజెక్టు రెండోదశ, ప్యాకేజీ 2లో ఉన్న పటాన్ చెరువు నియోజకవర్గంలోని ఉస్మాన్‌నగర్‌లో నిర్మిస్తున్న4.2 ఎంఎల్ సామర్థ్యం ఉన్న జంట రిజర్వాయర్ల ట్రయల్ రన్‌ను ఎండి అశోక్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎండి మాట్లా డుతూ పటాన్‌చెరువు నియోజకవర్గంలోని తెల్లాపూర్ మున్సిపాలిటీలో తాగునీటిని ఈ రెండు రిజర్వాయర్ల నుంచి సంఫరా చేస్తామని తెలిపారు. డిస్ట్రిబ్యూషన్ పైప్‌లైన్ పూర్తయి, రిజర్వాయర్ల నిర్మాణం దాదాపు చివరి దశకు చేరుకుందన్నారు. ఇప్పటికే 2ఎంఎల్ రిజార్వయర్ ఇన్‌లెట్, అవుట్‌లెట్ నిర్మాణం పూర్తికావడంతో ప్రయోగాత్మకంగా ట్రయల్ రన్ నిర్వహించా మన్నారు. మిగిలిన ఎలక్ట్రికల్ పనులు, క్లోరిన్ రూం, 4ఎంఎల్ రిజర్వాయర్‌కు సంబంధించిన పెండింగ్ పనులు పూర్తిచేసి నవంబరు మొదటి వారంలోగా ప్రారంభానికి సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. రూ.30కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న ఈ రెండు రిజర్వాయర్లు అందుబాటులో వస్తే దాదాపు లక్షల మంది జనాభాకు శుద్ధి చేసిన తాగునీరు లభిస్తుందన్నారు.120 కనెక్షన్‌లు రానున్నట్లు, అందుకోసం ఇప్పటికే 22కిలోమీటర్ల డిస్ట్రిబ్యూషన్ లైన్లను నిర్మిస్తున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా తెల్లాపూర్‌లో ఎస్‌టిపి నిర్మాణానికి స్థల పరిశీలన చేశారు. తెల్లాపూర్‌లోని మేళ్ల చెరువు, వనం చెరువు పరివాహక ప్రాంతాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామపెద్దలతో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా పరిస్థితులను వారికి వివరించడంతో స్థానిక ప్రజలు సూత్రప్రాయంగా అంగీకరించి,ఎస్‌టిపి నిర్మాణానికి సహకరిస్తామని తెలిపారు. నల్లగండ్లలో నిర్మిస్తున్న ఏడు ఎమ్మెల్డీ సామర్థ్యంఉన్న ఎస్‌టిపిని సైతం సందర్శించారు.

# చిరుధాన్యాలకు సబ్సిడీ, ప్రోత్సాహం: వ్యవసాయ మంత్రి తుమ్మల

**హైదరాబాద్, అక్టోబరు 19, ప్రభాతవార్త:** రాష్ట్రం లో చిరుధాన్యాల సాగుకు తమ ప్రభుత్వం సబ్సిడీలు, ప్రోత్సాహకాలను ఇచ్చేందుకు సిద్ధంగా ఉందని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు తెలిపారు. ఇప్పటికే ప్రైవేటు సంస్థలను మిల్లెట్ ఆధారిత ప్రాసెసింగ్ యూనిట్లను నెలకొల్పడలో ప్రోత్సాహాన్ని అందిస్తున్నట్లు చెప్పారు. హైదరాబాద్‌లో శనివారం జరిగిన అంతర్జాతీయ చిరుధాన్యాల సమ్మేళనంలో పాల్గొని మాట్లాడుతూ తెలంగాణలో ఒక్కో వ్యక్తి రోజుకు సగటున కేవలం 20 గ్రాముల చిరుధాన్యాలను మాత్రమే వినియోగిస్తున్నారన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని రోజువారీ ఆహారంలో మళ్లీ చిరుధాన్యాలను తీసుకురావడానికి మన వంతు ప్రయత్నం చేయాలని పిలుపునిచ్చారు. చిరుధాన్యాలు కేవలం ఆరోగ్యానికి మాత్రమే కాదని, వ్యవసాయ ప్రాధాన్యతను కూడా కలిగిఉందని వెల్లడించారు. మిగిలిన వాటి కంటే చిరుధాన్యాలు 70 శాతం తక్కువ నీటిని వినియోగించుకుంటాయన్నారు. అంతేకాకుండా వీటికి రసాయన ఎరువులు, పురుగు మందులు తక్కువ పరిమాణంలో వాడితే సరిపోతుందని, మంచి దిగుబడిని కూడా సాధించవచ్చని చెప్పారు. ముఖ్యంగా వర్షాభావం, అనిశ్చిత వాతావరణ పరిస్థితులు కలిగిన ప్రాంతాల్లో చిరుధాన్యాలను సులువుగా సాగ చేసుకునే అవకాశం ఉంటుందని వివరించారు.

# చేవెళ్ల అభివృద్ధికి కృషి చేస్తా: స్పీకర్

**చేవెళ్ల అక్టోబరు19,ప్రభాతవార్త:** చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని శనివారం చేవెళ్ల మండల కేంద్రంలో కెజిఆర్ గార్డెన్‌లో స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్పికర్ గడ్డం ప్రసాద్ కుమార్, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో స్పికర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో ఉన్న కార్యకర్తలందరికీ తప్పకుండా న్యాయం జరుగుతుందని పెంటయ్య గౌడ్‌ని అభినందిస్తూ తెలిపారు. హైదరాబాద్‌కు అతి సమీపంలో ఉన్నటువంటి చేవెళ్లను అభివృద్ధి చేయడంలో ఎమ్మెల్యే యాదయ్య నేను ఇద్దరం కలిసి మార్కెట్ విషయంలో మంత్రివర్గానికి తెలియజేసి స్థానికంగా ఉన్న మార్కెట్‌ను అభివృద్ధి పరచే విధంగా కృషి చేస్తారని అన్నారు. చేవెళ్ల ప్రాంతంలో కూరగాయలు ఎక్కువగా పండుతాయని ఈ ప్రాంతానికి కావాల్సిన మార్కెట్ యార్డుకు సంబంధించిన కోల్డ్ స్టోరేజ్‌కి ప్రపోజల్ పంపిస్తే దాని గురించి వ్యవసాయ మంత్రి దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి ఎమ్మెల్యే యాదయ్యతో కలిసి కృషి చేస్తామని తెలిపారు.

# యువతి గొంతు కోసిన ప్రేమోన్మాది

## పోలీసుల అదుపులో నిందితుడు

**హైదరాబాద్ (సంజీవ్‌రెడ్డినగర్), అక్టోబరు 19, ప్రభాతవార్త:** నడిరోడ్డుపై ఓ ప్రేమోన్మాది యువతిపై బ్లేడ్‌తో దాడికి పాల్పడిన సంఘటన ఎస్‌ఆర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాళహస్తి సమీపంలోని చోడవరానికి చెందిన మధుసూదన్‌రెడ్డి (22), అదే ప్రాంతానికి చెందిన యువతి (21) నెల్లూరు జిల్లాలోని ఓ కళాశాలలో ఇటీవల ఇంజనీరింగ్ పూర్తి చేశారు. ఒకే కళాశాల అయినా వేరు వేరు విభాగాల్లో చదువుకున్నారు. వీరు ఇన్‌స్టాగ్రామ్ ద్వారా పరిచయమై ప్రేమలో పడ్డారు. తర్వాత అమీర్‌పేట సత్యం థియేటర్ సమీపంలో ఓ సంస్థలో ఐటీ కోర్సులో శిక్షణ తీసుకుంటూ ఎస్‌ఆర్‌నగర్‌లో వేర్వేరు హాస్టళ్లలో నివాసం ఉంటున్నారు. కాగా ఇటీవల మద్యం, ఇతర వ్యసనాలకు బానిసైన మధుసూదన్‌రెడ్డిని యువతి దూరం పెడుతుండడంతో అతడు కోపం పెంచుకున్నాడు. గురువారం సాయంత్రం మధుసూదన్‌రెడ్డి ఎస్‌ఆర్‌నగర్ పోలీసు స్టేషన్‌కు సమీపంలో నిలబడి ఉన్న ఆ యువతిపై బ్లేడ్‌తో దాడి చేశాడు. ఈ ఘటనలో ఆమె మెడకు గాయమైంది. అప్పుడే అటుగా వెళ్తున్న పోలీస్ పెట్రోలింగ్ సిబ్బంది నిందితుడిని పట్టుకున్నారు. బాధితురాలిని ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు ఎస్‌ఆర్‌నగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# ఇక్రిశాట్ డైరక్టర్ జనరల్‌గా హిమాన్షు

**హైదరాబాద్, అక్టోబరు 19, ప్రభాతవార్త:** అంతర్జాతీయ పంటల పరిశోధన సంస్థ సెమీ ఎరిడ్ ట్రాపిక్స్ (ఇక్రిశాట్) డైరక్టర్ జనరల్‌గా డాక్టర్ హిమాన్షు పాఠక్ నియమితులయ్యారు. ప్రస్తుతం ఆయన ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ (ఐసిఎఆర్) డైరక్టర్ జనరల్‌గా పనిచేస్తున్నారు. ఇక్రిశాట్ ఆవిర్భావం తర్వాత డైరక్టర్ జనరల్‌గా నియమితులైన తొలి భారతీయుడిగా హిమాన్షు చరిత్ర సృష్టించారు. దేశంలోని పలు ఐసీఎఆర్ సంస్థల్లో వివిధ హోదాలోలన పనిచేశారు. 1994లో ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ అసోసియేషన్ యంగ్ సైంటిస్ట్ అవార్డును తెలుచుకున్నారు. 1998లో ఇండియన్ సొసైటీ ఆఫ్ సాయిల్ సైన్స్ గోల్డెన్ జూబ్లీ మెమోరేషన్ యంగ్ సైంటిస్ట్ అవార్డు సైతం ఆయన్ను వరించింది. 2001లో ఐఆర్ఆర్ఐ అత్యుత్తమ అడ్మినిస్ట్రేషన్ సపోర్టు అవార్డు, 2007ల ఐఎస్‌సిఎ ప్రెసిడెంట్, అగ్రికల్చర్ అండన ఫారెస్ట్రీ సైన్సెస్ విభాగంలో అవార్డులను కైవసం చేసుకున్నారు. భారత్ వ్యవసాయ పరిశోధనా సంస్థ, న్యూఢిల్లీ నుండి సాయిల్ సైన్స్, అగ్రికల్చరల్ కెమిస్ట్రీలో, న్యూఢిల్లీలోని ఇండియన్ అగ్రికల్చరల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ నుండి సాయిల్ సైన్స్ అండ్ అగ్రికల్చరల్ కెమిస్ట్రీలో ఎంఎస్సీ పూర్తి చేశారు. వారణాసిలోని బనారస్ హిందూ విశ్వవిద్యాలయం నుండి వ్యవసాయంలో బిఎస్సీ పూర్తి చేశారు.

# మొక్కజొన్న కొనుగోలుకు రూ.1,800 కోట్లు

**హైదరాబాద్,అక్టోబరు19,ప్రభాతవార్త:** ప్రస్తుత మార్కెటింగ్ సీజనులో మొక్కజొన్న కొనుగోలుకు 1,800కోట్ల రూపాయలు అవసరం ఉంటాయని రాష్ట్ర సర్కార్‌కు మార్క్‌ఫెడ్ ప్రతిపాదనలు పంపించింది. ఈ సీజనులో రాష్ట్రంలో 5.47లక్షల ఎకరాల్లో మొక్కజొనసాగు చేయగా, తద్వారా 9.63 టన్నులు దిగుబడి వస్తుందని అంచనా. రాష్ట్రంలో 102 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం ద్వారా 7.22 లక్షల టన్నుల మొక్కజొన్న వస్తుందని మార్క్‌ఫెడ్ ప్రతిపాదనల్లో పేర్కొంది. కాగా క్వింటాలుకు 2,225 రూపాయల మేర మద్దతు ధరను కేంద్రం ప్రకటించింది. మార్కెట్‌లోకి వచ్చే మొక్కజొన్నలో 50 వేల టన్నులు కొనుగోలు చేసేందుకు నాఫెడ్ ముందుకొచ్చింది. ఇక శనివారం నుండే రాష్ట్రంలోని జగిత్యాలలో 9 కేంద్రాలు, నిర్మల్‌లో 2, ఆదిలాబాద్‌లో 1 కలిపి తొలివిడత 12 చోట్ల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు మార్కెఫెడ్ అధికారులు తెలిపారు.

# ఆట



## వరల్డ్ బ్యాడ్మింటన్‌లో సింధు ఓటమి

**ఢిల్లీ:** డెన్మార్క్ ఓపెన్ ఒరల్డ్ టూర్ సూపర్-750 బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో భారత్ కథ ముగిసింది. బరిలో మిగిలిన స్టార్ ప్లేయర్ పీవీ సింధు క్వార్టర్ ఫైనల్ అడ్డంకిని అధిగమించ లేకపోయింది. ఒడెన్స్‌లో జరిగిన మహిళల సింగిల్స్ క్వార్టర్ ఫైనల్లో ప్రపంచ 18వ ర్యాంకర్ సింధు 13-21, 21-16, 9-21తో ప్రపంచ 8వ ర్యాంకర్, పారిస్ ఒలిపింక్స్ కాంస్య పతక విజేత, ఇండనేషియాకు చెందిన గ్రెగోరియా మరిస్కా టున్‌జుంగ్ చేతిలో ఓడిపోయింది. 57 నిముషాలపాటు జరిగిన ఈ మ్యాచ్‌లో సింధు తొలి గేమ్‌ను కోల్పోయినా వెంటనే తేరుకొని రెండో గేమ్‌ను దక్కించుకుంది. అయితే నిర్ణయాత్మక మూడో గేమ్‌లో గ్రెగోరియా ధాటికి సింధు చేతులెత్తేసింది. గతంలో గ్రెగోరియాపై 10 సార్లు గెలిచిన సింధు మూడుసార్లు ఓటమిని మూడగట్టుకుంది. క్వార్టర్ ఫైనల్లో ఓడిన సింధుకు 4,675 డాలర్లు (3 లక్షల 92 వేల రూపాయలు) ప్రైజ్‌మనీతో పాటు, 6,050 ర్యాంకింగ్ పాయింట్లు లభించాయి.

## పవర్‌లిఫ్టింగ్‌లో భారత్‌కు కాంస్యం



**ఢిల్లీ:** గోవా వేదికగా జరుగుతున్న ఎక్విప్డ్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ టోర్నమెంట్‌లో తెలంగాణకు పతకం లభించింది. ఈ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో తెలంగాణ యువ లిఫ్టర్ తేజావత్ సుకన్యా భాయ్ కాంస్య పతకంతో మెరిసింది. మహిళల 76 కిలోల విభాగం ఫైనల్స్‌లో సుకన్య 100 కిలోలు ఎత్తి మూడో స్థానంలో నిలిచింది. ఇదే కేటగిరీలో మహారాష్ట్రకు చెందిన సేజల్ మోనికర్, కర్నాటకకు చెందిన వెనిజుల అన్నె వరుసగా స్వర్ణ, రజత పకాలు కైవసం చేసుకున్నారు.

## మాస్టర్స్ కప్ ఛాంపియన్‌గా అర్జున్



**ఢిల్లీ:** ఆద్యాంతం అద్భుతంగా ఆడిన భారత్ నంబర్ వన్, తెలంగాణ గ్రాండ్ మాస్టర్ అర్జున్ డబ్ల్యూ ఆర్ చెస్ మాస్టర్స్ కప్ టోర్నీలో ఛాంపియన్‌గా అవతరించాడు. 16 మంది క్రీడాకారుల మధ్య నాకౌట్ పద్దతిలో ఈ టోర్నీ జరిగింది. ఫైనల్లో అర్జున్ అర్మగెడాన్ గేమ్‌లో ఫ్రాన్స్ గ్రాండ్ మాస్టర్ మాక్సిమి లాషశ్రీర్ లగ్రేవ్‌పై విజయం సాధించాడు. అంతకు ముందు వీరిద్దరి మధ్య జరిగిన రెండు గేమ్‌లు డ్రాగా ముగిశాయి. తొలి గేమ్ 30 ఎత్తుల్లో, రెండో గేమ్ 38 ఎత్తుల్లో డ్రా అయ్యాయి. దాంతో విజేతను నిర్ణయించేందుకు అర్మగెడాన్ గేమ్‌ను నిర్వహించారు. ఈ టోర్నీ నిబంధనల ప్రకారం అర్మగెడాన్ గేమ్‌లో తెల్ల పావులతో ఆడే ప్లేయర్‌కు 10 నిముషాలు, నల్ల పావులతో ఆడే ప్లేయర్‌కు 6 నిముషాలు కేటాయిస్తారు. తెల్ల పావులతో ఆడే ప్లేయర్ కచ్చితంగా విజయం సాధించాల్సి ఉంటుంది. నల్ల పావులతో ఆడే ప్లేయర్ కనీసం డ్రా చేసుకున్నా విజేతగా ప్రకటిస్తారు. అర్మగెడాన్ గేమ్‌లో లగ్రేవ్ తెల్ల పావులతో, అర్జున్ నల్ల పావులతో ఆడారు. అయితే అర్జున్ ఈ గేమ్‌ను డ్రా చేసుకోకుండా 69 ఎత్తుల్లో లగ్రేవ్‌ను ఓడించాడు. కాగా సెమీ ఫైనల్లో అర్జున్ 1.5-0.5తో భారత్‌కే చెందిన ప్రజ్ఞానందపై, క్వార్టర్ ఫైనల్లో 1.5-0.5తో విదిత్ సంతోష్ గుజరాతిపై గెలిచాడు. విజేతగా నిలిచిన అర్జున్ 20 వేల యూరోలు (భారత్ కరెన్సీలో 18 లక్షల 25 వేల రూపాయలు) ప్రైజ్ మనీగా లభించాయి. ఈ టోర్నీలో చేసిన ప్రదర్శన ద్వారా అర్జున్ ఎలో రేటింగ్ 2796 పాయింట్లకు చేరుకుంది.

# ఒక్క మ్యాచ్‌తో కెరీర్ ఫినిష్

### టి20 తర్వాత క్రికెట్‌కు గుడ్ బై

### ప్లేయర్ల అంచనాలన్నీ తలకిందులు



**ఢిల్లీ:** ప్రస్తుతం టీ20 క్రికెట్‌కు ఎక్కువ మక్కువ ఉంది. ప్రధానంగా ఇండియన్ ప్రీమియర్ లీగ్ నుండి పలువురు ప్లేయర్లు టీమ్ ఇండియాలోకి అడుగుపెట్టేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇప్పటికే చాలా మంది క్రికెటర్లు ఐపీఎల్‌లో రాణించి భారత్ జట్టులో మంచి అవకాశాలు కూడా పొందారు. అయితే ఒక్కోసారి టీ20 క్రికెట్‌లో ఒక్క మ్యాచ్‌తోనూ అంచనాలు తలకిందులు అవుతాయి. ఇండియన్ ప్రీమియర్ లీగ్, డొమెస్టిక్ క్రికెట్‌లో అదరగొట్టి అంతర్జాతీయ క్రికెట్‌లో అరంగేట్రం చేసిన కొందరు కేవలం ఒక్క మ్యాచ్‌కే పరిమితమయ్యారు. మళ్లీ టీమిండియా తరపున టీ20 కోసం ఆడే అవకాశం రాలేదు. అటువంటి వారిలో స్వింగ్ బౌలర్ సందీప్ వారియర్ ఒకే అంతర్జాతీయ టీ20 మ్యాచ్ ఆడాడు. 2021లో లంకపై టీ20లో అరంగేట్రం చేశాడు. ఈ మ్యాచ్‌లో అతడు 3 ఓవర్లలో 23 పరుగులు ఇచ్చాడు. ఒక్క వికెట్ కూడా తీయలేకపోయాడు. ఆ తర్వాత అతడికి మళ్లీ అవకాశం రాలేదు. అలాగే ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో లెగ్ స్పిన్నర్ కరణ్ శర్మ అద్భుతంగా రాణించాడు. భారీ అంచనాలతో 2014లో ఇంగ్లండ్‌పై టీ20ల్లో అరంగేట్రం చేశాడు. ఈ మ్యాచ్‌లో 4 ఓవర్లలో కేవలం 28 పరుగులు ఇచ్చి ఒక్క వికెట్ తీశాడు. అతడి నైపుణ్యాలు ప్రదర్శించడానికి టీమిండియాలో మరో అవకాశమే లభించ లేదు. ఇక పేస్ బౌలర్ రిషి ధావన్ డొమెస్టిక్ క్రికెట్ ద్వారా వెలుగులోకి వచ్చాడు. భారీ అంచనాలతో టీ20లో అరంగేట్రం చేశాడు. అవకాశం లభించడంతో 2016లో జింబాబ్వేపై ఏకైక మ్యాచ్ ఆడాడు. ఇందులో 4 ఓవర్లలో 42 పరుగులు ఇచ్చి 1 వికెట్ పడగొట్టాడు. రెడ్ ఆర్మ్ లెగ్ బ్రేక్ బౌలర్ మయాంక్ మార్కండే ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో అద్భుత ప్రదర్శనలతో సెలక్టర్ల దృష్టిని ఆకర్షించడంతో 2019లో ఆస్ట్రేలియాపై అంతర్జాయతీ టీ20ల్లో అడుగు పెట్టాడు. ఇందులో 4 ఓవర్లలో 31 పరుగులు ఇచ్చి ఒక్క వికెట్ కూడా తీయలేకపోవడంతో మరో అవకాశం దక్క లేదు. కాగా స్టార్ బ్యాటర్ సుబ్రహ్మణ్యం బద్రీనాద్ టీ20ఐ అరగేట్రం చేసే సమయానికి డొమెస్టిక్ క్రికెట్‌లో సీనియర్ ప్లేయర్‌గా ఉన్నాడు. 2011లోనే వెస్టిండీస్‌పై టీ20ల్లో అరంగేట్రం చేశాడు. ఈ మ్యాచ్‌లో 37 బంతుల్లో 43 పరుగులు చేశాడు. యువ ప్లేయర్లకు ఎక్కువ అవకాశాలు లభించే టీ20లో బద్రీనాథ్ ఒకే మ్యాచ్‌కి పరిమితం కావాల్సి వచ్చింది.

# టెస్ట్ సిరీస్‌లో ముగిసిన భారత్ ఇన్నింగ్స్

### 106 పరుగుల ఆధిక్యంతో ఆలౌట్

### న్యూజిలాండ్ చివరి ఇన్నింగ్స్‌లో తేలనున్న ఫలితం





**ఢిల్లీ:** న్యూజిలాండ్‌తో స్వదేశంలో జరుగుతున్న టెస్ట్ సిరీస్‌లో భారత్ ఇన్నింగ్స్ ముగిసింది. తొలి టెస్టులో టీమిండియా కష్టాల్లో కూరుకుపోయింది. రెండో ఇన్నింగ్స్‌లో బ్యాటరులన విజృంభించినా వారి పోరాటం సరిపోయేలా కనిపించడం లేదు. భారతమంతా ఇప్పుడు బౌలర్లపైనే ఉంది. ఏదైనా అద్భుతం జరిగితేనే టీమిండియా ఈ మ్యాచ్ గెలుస్తుంది. లేదంటే రోహిత్ సేన వరుస విజయాలకు బ్రేక్ పడుతుంది. బెంగుళూరు చిన్న స్వామి స్టేడియంలో నాలుగో రోజు శనివారం నాటి మ్యాచ్‌లో భారత్ 462 పరుగులు చేసి ఆలౌట్ అయింది. భారత్ బ్యాటర్ సర్పరాజ్ ఖాన్ 150 పరుగులు చేసి భారీ శతకం, రిషబ్ పంత్ 99 పరుగుల విధ్వంసక బ్యాటింగ్‌తో కోలుకున్న టీమిండియా అనూహ్యంగా ఆఖరి సెషన్‌లో ఆలౌట్ అయ్యింది. మొత్తంగా 105 బంతులు ఎదుర్కొన్న పంత్, రూర్కే బౌలింగ్ 99 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద బౌల్డ్ అయ్యాడు. వీరిద్దరూ నిష్క్రమించిన తర్వాత టీమిండియా టపటపా వికెట్లు కోల్పోయింది. కేఎల్ రాహుల్ 12 పరుగులు, రవీంద్ర జడేజా 5 పరుగులు, రవిచంద్రన్ అశ్విన్ 15 పరుగులు, జస్‌ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్‌లు ఒక్క పరుగూ లేకుండానే వెవిలియన్‌కు క్యూ కట్టారు. కులదీప్ యాదవ్ 6 పరుగులతో అజేయంగా నిలవగా, టీమిండియా రెండో ఇన్నింగ్స్‌లో 462 పరుగులు చేసి ఆలౌట్ అయింది. న్యూజిలాండ్ పేసర్లు విలియం ఓ రూర్క్ 9/23, మ్యాట్ హెన్రీ 102/3తో విజృంభణతో టీ సెషన్ తర్వాత 462 పరుగులకే రోహిత్ సేన కుప్పకూలింది. దీంతో న్యూజిలండ్‌పై 106 పరుగుల ఆధిక్యంలో టీమిండియా ఉంది. కాగా భారత్-కివీస్ మధ్య బుధవారం మొదలు కావాల్సిన మ్యాచన తొలి రోజు వర్షం కారణంగా టాస్ పడకుండానే ముగిసిపోయింది. ఈ క్రమంలో గురువారం వాన తెరిపివ్వగా టాస్ గెలిచిన భారత్ తొలుత బ్యాటింగ్ చేసి బోర్లా పడింది. పేసర్లకు అనుకూలిస్తునన పిచ్‌పై పరుగులు రాబట్ట లేక 46 స్కోరుకే ఆలౌట్ అయింది. అనంతరం న్యూజిలాండ్ తమ తొలి ఇన్నింగ్స్‌లో ఏకంగా 402 పరుగులు చేసి 356 స్కోరుతో ఆధిక్యంలో నిలిచింది. అయితే రెండో ఇన్నింగ్స్‌లో భారత్ బ్యాటర్లు మెరుగ్గా రాణించారు. ఓపెనర్లలో యశస్వి జైస్వాల్ 35 పరుగులతో ఫర్వాలేదనిపించగా, కెప్టెన్ రోహిత్ శర్మ 52 పరుగులు, వన్‌డౌన్ బ్యాటర్ కోహ్లీ 70 పరుగులతో అర్ధ శతకాలు చేశారు. ఈ క్రమంలో శనివారం నాటి నాలుగో రోజు ఆటలో టీమిండియా మిడిలార్డర్ బ్యాటర్ సర్ఫరాజ్ విశ్వరూపం ప్రదర్శించాడు. ఆట పూర్తయ్యే సరికి కివీస్ విజయానికి 107 పరుగులు, టీమిండియా 10 వికెట్ల దూరంలో నిలిచాయి.

# వాణిజ్యం

## టెక్ మహీంద్రా లాభం రూ.1,250 కోట్లు

**న్యూఢిల్లీ, అక్టోబరు 19:** ప్రముఖ ఐటి సంస్థ టెక్ మహీంద్రా రెండో త్రైమాసిక ఫలితాలను శనివారం ప్రకటించింది. లాభాల్లో అదరగొట్టింది. సెప్టెంబరుతో ముగిసిన త్రైమాసికంలో కంపెనీ ఏకీకృత నికర లాభం 153.1శాతం పెరిగి రూ.1,250 కోట్లుగా నమోదైంది. గతేడాది ఇదే త్రైమాసి కంలో కంపెనీ నికర లాభం రూ.493.9 కోట్లుగా ఉంది. ఆదా యం కూడా పెరిగిందని టెక్ మహీంద్రా తన రెగ్యులేటరీ ఫైలింగ్‌లో తెలిపింది. సెప్టెం బర్‌తో ముగిసిన త్రైమాసికంలో కంపెనీఆదాయం రూ.13,313.2 కోట్లుగా నమోదైంది. గతేడాది ఇదే సమయంలో నమోదైన రూ.12,863.9 కోట్లతో పోలిస్తే 3.49శాతం వృద్ధి నమోదైంది. ఈ సందర్భంగా షేర్లపై మధ్యంతర డివిడెండ్‌ను కంపెనీ ప్రకటించింది. అర్హులైన షేర్‌హోల్డర్లకు ఒక్కో ఈక్విటీ షేరుకు రూ.15 చొప్పును డివిడెండ్ చెల్లించాలని బోర్డు నిర్ణయించింది. దీని రికార్డు తేదీని ఇంకా ప్రకటించలేదు. రానున్న త్రైమాకంలోనూ మెరుగైన వృద్ధి నమోదు చేయనున్నట్లు కంపెనీ సిఇఒ మోహిత్ జోషి ధీమా వ్యక్తంచేశారు. సమీక్షా త్రైమాసికంలో టెక్ మహీంద్రా పుణె ప్రధాన కార్యాలయంలో కొత్తగా 6,653 ఉద్యోగులను నియమించింది. దీంతో మొత్తం ఉద్యోగుల సంఖ్య 1,54,273కు చేరింది.



## గరిష్టాలను చేరిన అమెరికా ఆర్థిక లోటు!

**వాషింగ్టన్, అక్టోబరు 19:** అమెరికా దేశ బడ్జెట్ లోటు గరిష్టాలను చేరుకుంది. సెప్టెంబరు 30 నాటికి ఇది రూ.1,538 లక్షల కోట్లను చేరింది. కొవిడ్ మహమ్మారి కాలంతో పోల్చినా ఈ లోటు అధికంగా నమోదవ్వడం ఆందోళనలు కలిగిస్తుంది. రుణ వడ్డీ, విద్యార్థుల సంక్షేమానికి ఖర్చు వంటివి ఇందుకు కారణమని యుఎస్ ట్రెజరీ విభాగం తెలిపింది. అయితే ఫెడ్ ఇటీవల వడ్డీరేట్లను తగ్గించిన నేపధ్యంలో రానున్న రోజుల్లో ఈ లోటు తగ్గే అవకాశం ఉన్నట్లు పేర్కొంది. యుఎస్ అధికారిక ట్రెజరీ డేటా ప్రకారం, సెప్టెంబరు 30 నాటికి యుఎస్ ఆర్థిక లోటు 1.83 లక్షల కోట్ల డాలర్లకు చేరుకుంది. ఇది అంతకుముందు 2020-21 కాలంలో గరిష్టంగా 1.7 లక్షల కోట్ల డాలర్లుగా ఉండేది. 2023 మధ్యలో బైడెన్ ప్రభుత్వ ప్రతిపాదనలతో యుఎస్‌అత్యున్నత న్యాయ స్థానం విద్యార్థుల రుణాన్ని రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. దాంతో ఆర్థికలోటు మరింత పెరిగినట్లయింది. యుఎస్ ఆర్థిక లోటు స్థూల దేశీయోత్పత్తిలో 6శాతానికి మించిపోయింది. ఆర్థిక మాంద్యం, అంతర్జాతీయ యుద్ధ భయాల కారణంగా 2023లో 6.2శాతం, 2024 సెప్టెంబర్ 30 నాటికి 6.4శాతానికి చేరింది. వడ్డీ చెల్లింపులు కూడా భారీగా పెరిగాయి. గతేడాదితో పోలిస్తే ఈ సారి వడ్డీ ఖర్చులు 254 బిలియన్ డాలర్లు పెరిగి 1.1 లక్షల కోట్ల డాలర్లకు చేరాయి. ఇది గతంలో కంటే 29శాతంఅధికం. జిడిపిలో ఈ వడ్డీ చెల్లింపులు 3.93 శాతంగా ఉన్నాయి. అయితే ఈ ఆర్థిక సంవత్సరంలో ఆదాయాలు 11 శాతం పెరిగాయి. అమెరికా ఫెడరల్ రిజర్వ్ బ్యాంకు ఇటీవల కీలకవడ్డీరేట్లను 25బేసిన్ పాయింట్లు తగ్గించింది. దాంతో రానున్నరోజుల్లో కొంత వడ్డీఖర్చులు తగ్గేఅవకాశంఉంది. దేశీయంగా పెరుగుతున్న అప్పు ఆందోళనకరమే. అయితే ఆ అప్పు మౌలిక సదుపాయాల కల్పనకు వెచ్చిస్తే దాని ప్రతిఫలాలు సమీప భవిష్యత్తులోఉంటాయి. కాబట్టి దాంతో కంగారుపడాల్సిన అవసరంలేదు. దానికి సంబంధించి వడ్డీతో సహాభవిష్యత్తులో అప్పుతీర్చే ప్రణాళికలు ఉంటాయి. కానీ సంక్షేమ పథకాల పేరుతో ప్రభుత్వాలు ఒకవేళ అవినీతికిపాల్పడితే దాని కోసం ఇతర సంస్థల నుంచి తీసుకొచ్చిన అప్పు భారంగా మారుతుంది.




## సాఫ్ట్‌వేర్ సేవల ఎగుమతులు పెంపు

**ముంబై, అక్టోబరు 19:** దేశీయ సాఫ్ట్‌వేర్ కంపెనీల ఎగుమతులు పెరుగుతున్నాయి. 2023-24ఆర్థిక సంవత్సరంలో రూ.17.2 లక్షల కోట్ల విలువైన సాఫ్ట్‌వేర్ సేవలను ఇతర దేశాలకు ఎగుమతి చేశారు. దేశీయ కంపెనీలు విదేశాల్లోని వాటి అనుబంధ సంస్థలతో కలిసి ఈ ఘనత సాధించాయి. ఆర్‌బిఐ తెలిపిన వివరాల ప్రకారం, 2022-23 ఆర్థిక సంవత్సరంలో దేశీయ సాఫ్ట్‌వేర్ కంపెనీల సేవల ఎగుమతులు రూ.200.6 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. 2023-24లో ది రూ.17.2 లక్షల కోట్లకు పెరిగింది. దేశీయ కంపెనీలు విదేశాల్లోని తమ అనుబంధ సంస్థలతో కలిసి ఈ ఘనత సాధించాయి. రూ.17.2 లక్షల కోట్ల నుంచి విదేశీ అనుబంధ సంస్థల సేవలను మినహాయిస్తే కేవలం దేశీయ కంపెనీలే రూ.16 లక్షల కోట్ల విలువైన సేవలను ఎగుమతి చేశాయి. ఇది గతేడాదితో పోలిస్తే 2.8 శాతం ఎక్కువ. భారత కంపెనీలు అధికంగా అమెరికాకు ఈ సేవలను ఎగుమతి చేస్తున్నాయి. మొత్తం భారత కంపెనీల ఎగుమతుల్లో అమెరికా వాటా 53శాతం కాగా, యూరప్ వాటా 31శాతంగా ఉంది. అంతర్జాతీయ అనిశ్చితులు, భౌగోళిక అస్థిరతలు పెరగడం వల్ల యుద్ధ భయాలు నెలకొంటున్నాయి. దాంతో బ్యాంకింగ్ రంగ సంస్థలతో పాటు ఇతర కంపెనీలు సాఫ్ట్‌వేర్ సేవలను అప్‌డేట్ చేయడంలో కొంత వెనుకంజ వేస్తున్నట్లు నిపుణులు చెబుతున్నారు. ఇటీవల కాలంలో ప్రపంచ వ్యాప్తంగా పెరిగిన ద్రవ్యోల్బణం రేటు కొంత స్థిరంగా కదలాడుతోంది. దాంతో సెంట్రల్ బ్యాంకులు కీలక వడ్డీరేట్లను తగ్గిస్తున్నాయి. ఫలితంగా లోన్లు పెరిగి బ్యాంకింగ్ రంగ సంస్థలు తమ సాఫ్ట్‌వేర్ కేటాయింపులకు నిధులు పెంచే అవకాశం ఉంటుంది. దాంతో రానున్న రోజుల్లో సాఫ్ట్‌వేర్ ఎగుమతులు మరింత పెరుగుతాయని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.



## హిందుస్థాన్ జింక్ లాభాల్లో 35% వృద్ధి

**ముంబై, అక్టోబరు 19:** వేదాంత గ్రూప్ కంపెనీ అయిన హిందుస్థాన్ జింక్ తన సెప్టెంబర్ త్రైమాసిక ఫలితాలను విడుదల చేసింది. రెండవ త్రైమాసికంలో కంపెనీ నికరలాభం యేడాది ప్రాతిపదికన 34.5శాతం పెరిగి రూ.2,327 కోట్లకు చేరుకుంది. గత సంవత్సరం ఇదే సమయంలో కంపెనీ లాభం కేవలం రూ.1,729కోట్లుగా ఉంది. ఇదే క్రమంలో సెప్టెంబరు త్రైమాసికంలో కంపెనీ ఆదాయం యేడాది ప్రాతిపదికన రూ.7,014 కోట్ల నుంచి రూ.8,522 కోట్లకు పెరిగింది. ఈ క్రమంలో కంపెనీ వెండి ద్వారా రూ.1,550 కోట్ల ఆదాయాన్ని పొందగా, ఇతర ఖనిజాల ద్వారా రూ.6,403 కోట్లను ఆర్జించింది. కంపెనీ భారీ లాభాలను చూసిన తర్వాత బ్రోకరేజీలు కూడా ఈ కంపెనీ షేర్లపై దృష్టి సారించాయి. హిందుస్థాన్ కంపెనీ షేర్లు ఈ వారం చివరి రోజుల ఒక్కోటి రూ.507.50 రేటు వద్ద స్థిరపడ్డాయి. ఈ క్రమంలో దేశీయ బ్రోకరేజీ సంస్థ ఆనంద్ రాఠీ కంపెనీ షేర్లను దీపావళికి కొనుగోలు చేసేందుకు అనుకూలంగా ఉన్నాయంటూ బై సిఫార్సును అందించింది. ఈ క్రమంలో బ్రోకరేజ్ కంపెనీ షేర్ల టార్గెట్ ధరను రూ.680-750గా నిర్ణయించింది. ఇదే క్రమంలో షేర్లకు స్టాఫ్ లాస్ ధరను రూ.380గా ప్రకటించింది. ప్రస్తుతం కంపెనీ ప్రపంచంలో రెండవ అతిపెద్ద జింక్ ఉత్పత్తిదారుగా కొనసాగుతోంది. అలాగే వెండి ఉత్పత్తిలో ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఉత్పత్తిదారు స్థానాన్ని పొందింది. ఇదే క్రమంలో కంపెనీ బోర్డు సెరెంటికా రెన్యూవబుల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, దాని అనుబంధ సంస్థల్లో కనీసం 26శాతం వాటా కొనుగోలుకు రూ.327 కోట్లు పెట్టుబడి పెట్టేందుకు ఆమోదం తెలిపింది. హిందుస్థాన్ జింక్ దీర్ఘకాలిక విద్యుత్ అవసరాలను తీర్చడానికి పునరుత్పాదక ఇంధన విద్యుత్ ప్రాజెక్టును అమలు చేయడానికి సెరెంటికా రెన్యూవబుల్ స్థాపించబడింది.




## ఇపిఎఫ్ఒ కార్మికశాఖ కీలక నిర్ణయం..

**న్యూఢిల్లీ, అక్టోబరు 19:** ఉద్యోగుల డిపాజిట్ లింక్డ్ ఇన్సూరెన్స్ పథకం కింద ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (ఇపిఎఫ్ఒ) సభ్యులందరికీ బీమా ప్రయోజనాలను పెంచుతున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. మెరుగుపరిచిన ఈ పథకం రూ.7 లక్షల వరకు జీవిత బీమా రక్షణను అందిస్తుంది. 1976లో ప్రారంభమైన ఈ పథకం ఇపిఎఫ్ఒ సభ్యులు మరణించినప్పుడు వారి కుటుంబాలకు ఆర్థిక రక్షణగా నిలుస్తోంది. ఈ స్కీమ్ కింద కనీసంగా రూ.1.5 లక్షలు, గరిష్టంగా రూ.6 లక్షల బీమా కవరేజీని 2018లో ప్రవేశపెట్టారు. ఇది 2021 ఏప్రిల్ వరకు కొనసాగింది. మళ్లీ 2021 ఏప్రిల్ 28 నుంచి పొడిగిస్తూ కనీస బీమా ప్రయోజనాన్ని రూ.2.5 లక్షలకు, గరిష్ట కవరేజీని రూ.7 లక్షలకు పెంచారు. అంతేకాకుండా ఈ లబ్ధి పొందాలంటే చివరి 12 నెలలు ఒకే సంస్థలో పని చేసి ఉండాలన్న నిబంధనను కూడా ప్రభుత్వం సడలించింది. వేర్వేరు కంపెనీల్లో పనిచేసి ఉన్నా సరిపోతుంది. ఈ పథకం చెల్లుబాటు ఈ యేడాది ఏప్రిల్ 27తో ముగియగా ఈ ప్రయోజనాన్ని పొడిగిస్తున్నట్లు కేంద్ర కార్మిక మంత్రి మన్సుఖ్ మాండవియా ఇటీవల వెల్లడించారు. ఈ చౌరవ ఇప్పుడు 6కోట్లకుపైగా ఇపిఎఫ్ఒ సభ్యులకు రూ.7 లక్షల వరకు జీవిత బీమాను అందిస్తుంది.




## హెచ్‌డిఎఫ్‌సి నికర లాభం రూ.16,821 కోట్లు

**న్యూఢిల్లీ, అక్టోబరు 19:** ప్రైవేట్ రంగానికి చెందిన అతిపెద్ద బ్యాంకు హెచ్‌డిఎఫ్‌సి త్రైమాసిక ఫలితాలను ప్రకటించింది. జులై-సెప్టెంబరు త్రైమాసికంలో స్టాండలోన్ ప్రాతిపదికన రూ.16,821 కోట్ల నికర లాభాన్ని నమోదుచేసింది. గతేడాది ఇదే సమయంలో రూ.15,976 కోట్లతో పోలిస్తే ఇది 5శాతం మేర వృద్ధి చెందింది. సమీక్షా త్రైమాసికంలో బ్యాంకు మొత్తంఆదాయం కూడా రూ.78,406 కోట్ల నుంచి రూ.85,500కోట్లకు పెరిగినట్లు బ్యాంకు తన రెగ్యులేటరీ ఫైలింగ్‌లో తెలిపింది. వడ్డీ ఆదాయం రూ.67,698 కోట్ల నుంచి రూ.70,017 కోట్లకు పెరిగినట్లు పేర్కొంది. నికరంగా రూ.30,110 కోట్లు వచ్చినట్లు తెలిపింది. బ్యాంకు స్థూల ఎన్‌పిఎలు 1.34 శాతం నుంచి 1.36శాతానికి పెరగ్గా, నికర ఎన్‌పిఎలు కూడా 0.35శాతం నుంచి 0.41శాతానికి చేరినట్లు తెలిపింది. ఏకీకృత ప్రాతిపదికన బ్యాంకు 6శాతం వృద్ధితో రూ.17,826 కోట్లు లాభాన్ని నమోదు చేసింది. అదేవిధంగా ప్రైవేట్ బ్యాంకు అయిన కోటక్ మహీంద్రా బ్యాంకు రెండో త్రైమాసికంలో 5శాతం వృద్ధిని నమోదు చేసింది. స్టాండలోన్ ప్రాతిపదికన రూ.3,344 కోట్ల లాభాన్ని ఆర్జించింది. గతేడాది ఇదే త్రైమాసికంలో బ్యాంకు లాభం రూ.3,191 కోట్లుగా ఉంది. మొత్తం ఆదాయం కూడా రూ.13,507 కోట్ల నుంచి రూ.15,900 కోట్లకుపెరిగినట్లు తెలిపింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd, at Plot Nos. 56&58, 9th line, Ramnagar, Ongole - 523001, ph: 2312451, Fax: 08592-236879, RNI No, 64847/96, Editor.Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act, Regd. No.H/SD/337/12-14 Air Surcharge:Delhi:40 Ps